ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం 5 జనవరి 2018 పేజీలు 16



# బ్యాంకర్ల దొంగాట!



- సంక్షేమ రుణాలకు అడ్డు
- బ్యాంకుల్లో మూలుగుతున్న సబ్సిడీ
- రుణం ఇవ్వాలంటే.. డిపాజిట్ చేయాలని లంకె
- ప్రైవేటు రుణాల కోసం
- లబ్ధిదారుల పరుగులు

ఈనాడు నెల్లూరు

ఈ చిత్రంలో ఉన్న వ్యక్తి పేరు సాబ్జాన్. అతని భార్య పేరు బీబీజాన్. బీసీ వర్గాలకు చెందిన వీరిది ఆత్మకూరు. దుకాణం ఏర్పాటు చేయటానికి రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారు.



లబిదారుల జాబితాలో పేరు చేరింది. రూ.లక్ష మొత్తం రుణం మంజూరైంది. ఆత్మకూరులోని ఒక బ్యాంకునకు ప్రభుత్వం ఇవ్వాల్సిన 50 శాతం సబ్సిడీ మొత్తం బ్యాంకులో జమైంది. దాదాపు ఏడాది అయింది. ఇప్పటికీ బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా రుణం మాత్రం ఇవ్వటం లేదు. అధికారుల దగరకు వెళ్తే రుణం మంజూరు చేసినట్లు చెప్పి పంపుతున్నారు.

సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందటం లేదు. సబ్సిడీ మొత్తాన్ని బ్యాంకర్లు కుర్చీల కింద వేసుకుని పైసా వడ్డీ చెల్లించకుండా దర్జాగా అనుభవిస్తున్నారు. ఇలా ఏటా రూ. వందల కోట్ల మొత్తం బ్యాంకుల్లో మూలుగుతోంది. స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులు మాత్రం ఆర్థిక సాయం కోసం బ్యాంకుల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. ఇలా ఏళ్లుగా ప్రభుత్వం సబ్సిడీ మొత్తం బ్యాంకుల్లో మూలుగుతున్నాయి. వాటిని బ్యాంకర్లు ఇతర రుణాలు ఇచ్చుకుంటూ లావాదేవీలు నిర్వహిస్తున్నారు. వెరసి బడుగులు మాత్రం ఆర్థిక సాయం కోసం అంగలార్చే పరిస్థితి నెలకొంది. సంక్షేమ పథకాల మాటున లబ్ధిదారులకు సంబంధించి జరుగుతున్న అన్యాయంపై 'ఈనాడు' బృందం లోతైన పరిశోధన చేసింది. ఇందులో బ్యాంకర్లు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న నిర్వాకం బహిర్గతమైంది. దీంతో వేల సంఖ్యలో లబ్ధిదారులు సాయం కోసం ఎదురుచూపులు చూస్తూనే ఉన్నారు. మొత్తం వ్యవహారంపై 'ఈనాడు' అందిస్తున్న ప్రత్యేక కథనం..

### ఏటా వేల మందికి నిరాశ

సంక్షేమ పథకాల మాటున నిర్లక్ష్యమే ..7లో



నెల్లూరు: కోటమిట్టలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న మంత్రి నారాయణ






నెల్లూరు: అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం రంగనాథునికి వైకుంఠ ద్వారంలో జరిగిన ఊంజల్‌సేవ .. వివరాలు 6లో

# సంక్రాంతి కలల గృహం..!

విదేశీ పరిజ్ఞానం షేర్‌వాల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఇళ్లను దశల వారీగా పూర్తి చేస్తాం.. అందులో భాగంగా సంక్రాంతి పండగ సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా గృహ ప్రవేశాలు చేయిస్తాం. అక్కడి నుంచి నెల వారీగా లబ్ధిదారులకు కేటాయింపులు చేపట్టి 155 నెలల వ్యవధిలో ఎన్టీఆర్ గృహ సముదాయాల్లో ప్రజలకు ఆవాసం కల్పిస్తాం. - పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తరచూ లబ్ధిదారుల సమావేశంలో చెప్పే మాటలివి..

- మొదటి డీడీకే దిక్కులేదు
- స్థలసేకరణలో కొన్ని
- పునాదుల్లో మరికొన్ని
- లబ్ధిదారుల్లో అయోమయం



షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మించిన గృహ సముదాయం

**నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే:** పట్టణాల్లో ప్రజలందరికి సొంతింటి కలను నిజం చేసేందుకు శ్రీకారం చుట్టిన అందరికీ గృహాలు జనవరిలో లబ్ధిదారులకు అందించడం కలగానే కన్పిస్తోంది. అందరికీ ఇళ్లు పథకంలో గృహాలు సంక్రాంతికి లబ్ధిదారులకు అందే అవకాశాలు కన్పించడం లేదు. ఇంతకీ మొదటి విడతలో డీడీలు తీసిన వారంతా ఈ పథకానికి అర్హులేనా..? అంటే చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే అర్హుల జాబితాలే విడుదల చేయలేదు. నచ్చిన వారిని డీడీలు తీయమన్నారు. రెండో వాయిదా ఎప్పుడంటే చెప్పేవారు లేరు.. చెప్పలేకపోతున్నారు.

### చేయాల్సిందిలా..

పట్టణాల్లో అర్హులను గుర్తించి లబ్ధిదారుల పేరున డీడీలు తీయించాలి. వారు భవిష్యత్తులో బ్యాంకు రుణం సకాలంలో చెల్లించగలరని, గతంలో ఎక్కడా రుణ ఎగవేత చర్యలకు పాల్పడలేదని అధికారుల ఆమోదం పొందాలి. ప్రస్తుతం దానికి విరుద్ధంగా తొలి జాబితాలో ఎంపిక ..7లో

# ముందు జాగ్రత్తే మందు

దప్పిక వేశాక బావి తవ్వేకంటే ముందే తవ్వితే దాహం తీరుతుంది.. అలాగే నీరు వృథా అయ్యాక పొదుపు చర్యలు చేపట్టడం కంటే ముందే పొదుపు చర్యలు చేపడితే ఆయకట్టుకు నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడవచ్చు.. జిల్లాలో సోమశిల జలాశయం కింద సాగునీటి వినియోగంలో ఇప్పటి నుంచీ జాగ్రత్తలు తీసుకోకపోతే చివరిలో సాగునీటికి ఆందోళనలు తప్పవు.. ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాల్సి ఉంది.

- నీటి పొదుపుతోనే ఆయకట్టుకు మనుగడ
- 4.92 లక్షల ఎకరాల్లో వరిసాగు
- 36.138 టీఎంసీల నీటినిల్వ



సంగం ప్రాంతంలో ఇప్పటికీ సాగుతున్న వరినాట్లు

న్యూస్‌టుడే, సంగం

సోమశిల జలాశయంలో గురువారం నాటి నీటి నిల్వను పరిశీలిస్తే ఇక నుంచి సాగునీటిని అత్యంత సమర్థంగా, పొదుపుగా వినియోగించాలనేది స్పష్టంగా అర్థమవుతుంది. జిల్లాలో ఇప్పుడు 4.92 లక్షల ఎకరాల్లో పంట సాగు అవుతోంది. గురువారం నాటికి సోమశిల జలాశయంలో 36.138 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంది. ఇందులో డెడ్ స్టోరేజి 7.5 టీఎంసీలను మినహాయిస్తే 29 టీఎంసీలకన్నా తక్కువే ఆయకట్టుకు అందుబాటులో ఉంటాయి. సోమశిల జలాశయం నుంచి ఇప్పుడు తొలి పంటకు సాగునీటిని విడుదల చేసే సమయానికి జలాశయంలో 51.25 టీఎంసీల నీటి నిల్వ ఉండేది. ఇప్పటికే ఇందులో 20.59 టీఎంసీల నీటి వినియోగం జరిగింది. ఈ పరిస్థితుల్లో మిగిలిన ప్రతీ నీటిబొట్టును సమర్థంగా వినియోగించుకునేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి.

### ఇప్పటికీ వరినాట్లు

సంగం ప్రాంతంలో ఇప్పటికీ వరినాట్లు వేస్తున్నారు. ఇలా వరినాట్లు వేస్తే ఏప్రిల్ నెలాఖరు వరకు సాగునీటిని ఆయకట్టుకు అందించాల్సి ఉంది. ఈశాన్యంలో వర్షాలు లేవు. ఇప్పుడు వర్షాలు వచ్చే అవకాశాలు లేవు. ఈ పరిస్థితుల్లో వేసవి కాలంలో తాగునీటి అవసరాలు, ఇతర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సోమశిల జలాశయంలో నీటిని జాగ్రత్తగా వినియోగించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉంది.

### 2015లో రికార్డు స్థాయి సాగు

2015 సంవత్సరం జనవరి నాలుగో తేదీ నాటికి సోమశిల జలాశయంలో 39.233 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉండింది. ఆ ఏడాది 4.4 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా సాగు ప్రారంభమైంది. 37.99 టీఎంసీల నీటిని వినియోగించి సుమారు అయిదు లక్షల ఎకరాల్లో తొలిపంట సాగు చేశారు. ఇలా సాగు ..7లో

# ఆసక్తి దాయకం..సృజనాత్మకం!

## చిన్నారుల్లో వెల్లివిరిసిన శాస్త్రీయ దృక్పథం ❖ రెండో రోజు కొనసాగిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలు

**నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే:** విజ్ఞాన, గణిత శాస్త్ర అభివృద్ధి ద్వారా సామాజిక, పర్యావరణ, ఆర్థికాభివృద్ధి సాధించగలమని బుడి బుడి ఆలోచనలతో చిన్నారులు తమ సృజనాత్మకమైన నమూనాలతో చాటి చెప్పారు..పిల్లలు శాస్త్రీయంగా రూపొందించిన ఆసక్తిదాయక ప్రయోగాలు వారి అందరి ఆదరణను నోచుకొంటున్నాయి. విజ్ఞానం, గణితం, భిన్న సంస్కృతులు, నాగరికతలు, వ్యక్తుల వైరుధ్యాలను ప్రభావితం చేస్తూ రూపొందించిన పలు పరిశోధనాత్మక నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, పర్యావరణ సమతుల్యం, భూతాపాలు, వాతావరణ కాలుష్యం, వ్యవసాయం, ఆహార శుద్ధీకరణ, గ్రీన్ ఎనర్జీ, సమాచార సాంకేతిక, క్రీడలు తదితర రంగాల్లో ఎదుర్కొంటున్న సవాళ్లపై చిట్టి శాస్త్రవేత్తలు ఉన్నతమైన ఆలోచనలతో సహజ వనరులను సద్వినియోగం చేసుకొని అతి తక్కువ ఖర్చుతో చేపట్టిన ప్రయోగాల్లో అపారమైన శాస్త్రీయత చోటుచేసుకుంది. నెల్లూరు నగరం సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిషుమీడియం హైస్కూల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన గురువారం రెండో రోజు కొనసాగాయి. వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన విద్యార్థులు పలు అంశాల్లో తక్కువ ఖర్చుతో చేపట్టిన ప్రయోగాలు ఆలోచింపజేశాయి. ఈ ప్రదర్శనల్లో ఉపాధ్యాయులు రూపొందించిన నమూనాలు ఉంచారు. ఈ ప్రయోగాలను తిలకించేందుకు విద్యార్థులు అధిక సంఖ్యలో క్యూ కట్టారు.

### పరిశీలించిన ఎస్‌సీఈఆర్‌టీ బృందం

రెండో రోజు జరిగిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలను రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) బృందం, రాష్ట్ర పరిశీలకుడు, డీఆర్‌డీఏ శాస్త్ర వేత్తలు పరిశీలించారు. ప్రాంగణంలోని 13 గదుల్లో చిన్నారులు పలు అంశాల్లో ఏర్పాటు చేసిన నమూనాలను క్షుణ్ణంగా పర్యవేక్షించి పరిశీలించారు. ఆయా ప్రయోగాలు ఎలా రూపొందించారు, వాటి వల్ల ఉపయోగాలు ఒనగూరే ప్రయోజనాలపై ఆయా విద్యార్థులను ప్రశ్నలు అడి వారిలోని సైన్స్ సామర్థ్యాన్ని గుర్తించి ముచ్చటపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు మువ్వా రామలింగం, ఎస్‌సీఈఆర్‌టీ సభ్యులు ఎన్‌వీఎస్ లక్ష్మి, వనజాక్షి, దిల్లీ డీఆర్‌డీవో శాస్త్రవేత్త కంబంపాటి సబ్బరాయ వరప్రసాద్, నాయుడమ్మ సెంటర్ ఫర్ రిసోర్స్ డెవలప్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ జగదీష్, జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, సైన్స్ అధికారిణి రాధారాణి తదితరలు పాల్గొన్నారు.



విజ్ఞానంతో కూడిన మంత్రజాలాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం



వాహన చోదకుడు నిద్రమత్తులోకి జారుకుంటే అప్రమత్తం చేసే ప్రయోగం



ప్రయోగాన్ని ప్రదర్శిస్తున్న కృష్ణాజిల్లా కలదిండికి చెందిన ఆశ, రాజేశ్వరి



శాస్త్ర వేత్తలు జగదీష్, ప్రసాద్

### పరిశోధనలవైపు విద్యార్థులను ప్రోత్సహించాలి

**నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే:** విద్యార్థులను ప్రయోగాలు, పరిశోధనల వైపు ఆసక్తి చూపేలా సైన్స్ ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని న్యూ దిల్లీ డీఆర్‌డీవో ప్రయోగశాల డైరెక్టర్ డాక్టర్ కంభంపాటి సుబ్బరాయ వరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన వైజ్ఞానిక ప్రదర్శనలను పరిశీలించారు. ఆసక్తికరంగా ఉన్న పలు ప్రయోగాలను చరవాణిలో బంధించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. మన దగ్గరలో ఉన్న వనరులను వినియోగించుకొని విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రయోగాలు విద్యార్థులకు, ప్రజలు తెలియ పరచాల్సిన అవసరం ఉందన్నారు. నాయుడమ్మ సెంటర్ ఫర్ రిసోర్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ గతంలో సాంకేతిక పరిజ్ఞానం కోసం ఇతర దేశాలను ఆశ్రయించాల్సి వచ్చేదని, నేడు మనమే ఇతర దేశాలకు అందిస్తున్నామన్నారు. విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానం పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. తరచూ ప్రయోగాలు, పరిశోధనలు చేపట్టాలని సూచించారు.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన పలు జానపద నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఉపాధ్యాయులు సైతం పలు వేషధారణలు, పాటలు ,పద్యాలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచనా పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతి అందజేశారు.

### నేటితో ముగియనున్న ప్రదర్శనలు

బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావర్న రాష్ట్ర స్థాయి ప్రదర్శనలు శుక్రవారం మధ్యాహ్నంతో ముగియ నున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ , జిల్లా సైన్స్ అధికారిణి రాధారాణి తెలిపారు. ఇక్కడ ప్రదర్శించిన నమూనాలను ప్రత్యేక న్యాయనిర్ణేతలు పరిశీలించి ఉత్తమ నమూనాలుగా నిలిచిన 50 ప్రయోగాలను జాతీయ స్థాయి ప్రదర్శనలకు ఎంపిక చేస్తారు. ముగింపు కార్యక్రమంలో జాతీయ స్థాయికి ఎంపికైన నమూనాలను ప్రకటిస్తారని తెలిపారు.



సెన్సార్ సాయంతో రహదారి ప్రమాదాలను అప్రమత్తం చేసే ప్రయోగం



వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకిస్తున్న విద్యార్థులు



తిలకించడానికి వచ్చిన బాలికలు



పర్యవేక్షిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్

# అందంగా లేవని వేధింపులు

## వివాహిత బలవన్మరణం

**పూడిపర్తి(వెంకటాచలం), న్యూస్‌టుడే:** 'నీవు లావుగా ఉన్నావ్. అందంగా లేవు. నా పక్కన నిన్ను ఎక్కడికైనా తీసుకెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. నీవు నాకు వద్దు. వెళ్లిపో' అంటూ నిత్యం భర్త వేధించడంతో వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన వెంకటాచలం మండలంలోని పూడిపర్తి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వెంకటాచలం మండలంలోని ఎగువమిట్టకు చెందిన ముక్కు రమణయ్య కుమార్తె గౌతమి (20) ని సమీపంలోని పూడిపర్తి గ్రామానికి చెందిన అన్నం గంగాధర్‌తో ఏడాది కిందట వివాహం చేశారు. గౌతమి తండ్రి రమణయ్య కుమార్తె వివాహ సమయంలో ఉన్నంతలోనే కట్నకానుకలు ఇచ్చారు. పెళ్లైన కొత్తలో వీరి కాపురం సజావుగా సాగింది. తరువాత వేధింపులు మొదలయ్యాయి. లావుగా ఉన్నావని, అదంగా లేవని, నీతో కలిసి బయటకి రాలేనంటూ గౌతమిని నిత్యం భర్త గంగాధర్, అత్త రమాదేవి శారీరకంగా మానసికంగా హింసించారు. కొద్ది రోజులకు వేధింపులు తగ్గుతాయని నిరీక్షించినా ఫలితం లేకుండా పోయింది. రోజురోజుకు వేధింపులు తీవ్రం కావటంతో ఆమె తల్లిదండ్రులకు కూడా చెప్పింది. అయినా గంగాధర్ మారలేదు. దీంతో గౌతమి గురువారం ఉదయం ఇంట్లోనే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఈ విషయం తెలిసిన ఆమె తల్లిదండ్రులు తీవ్రంగా రోదిస్తున్నారు. నెల్లూరు గ్రామీణ వలయాధికారి శ్రీనివాసులురెడ్డి, ఎస్సై తన్నీరు నాగరాజు, తహసిల్దార్ సోమ్లానాయక్ సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని మరణాంతర పరీక్షల నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంకటాచలం పోలీసులు మృతురాలి తండ్రి రమణయ్య ఫిర్యాదు మేరకు గంగాధర్‌తోపాటు అతని తల్లి రమాదేవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గౌతమి మృతదేహం

# నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష

**నెల్లూరు(లీగల్) న్యూస్‌టుడే :** మహిళను తన కోరిక తీర్చాలంటూ వెంబడించి ఆమెపై దాడిచేశాడని నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో నెల్లూరు సురేంద్ర అనే వ్యక్తికి రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ ప్రత్యేక రైల్వే కోర్టు న్యాయమూర్తి అరుణశ్రీ గురువారం తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. ముత్తుకూరు మండలం పిడతాపోలూరు గ్రామ మజరా కట్టకింద వడ్డిపాళెం గ్రామానికి చెందిన నెల్లూరు అనుష భర్త మృతిచెందడంతో తన పిల్లలతో నివసిస్తోంది. ఆమె ఒంటరిగా ఉండడాన్ని గమనించిన అదే గ్రామానికి చెందిన నెల్లూరు సురేంద్ర తరుచూ ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. ఈ క్రమంలో 28-2-2016న మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో అనుష చిల్లర అంగడికి వెళ్లి వస్తుండగా నిందితుడు మోటార్ బైకుపై వెంబడించి తన కోరిక తీర్చాల్సిందిగా గొడవ పడగా నిరాకరించిన ఆమెను కొట్టాడు. ఆమె అక్కడ నుంచి వెళుతుండగా వెంబడించి రెండోసారి దాడి చేశాడు. స్థానికులు కల్పించుకుని వారిని అక్కడ నుంచి పంపారు. ఈ సంఘటనపై ఆమె ముత్తుకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీటు దాఖలా చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో నెల్లూరు సురేంద్రకు పైమేరకు న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ కళావతి కేసు వాదించారు.

# బాలికపై అత్యాచార యత్నం

**కావలి, న్యూస్‌టుడే:** నలుగురు యువకులు బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన కావలి పట్టణం లోని ముసునూరు టీచర్స్ కాలనీలో గురువారం జరిగింది. పట్టణంలోని ఒక పాఠశాలలో చెందిన బాలిక ఎనిమిదో తరగతి చదువుతోంది. ఈ బాలికకు మాయమాటలు చెప్పిన యువకులు ఆటోలో టీచర్స్ కాలనీ లోని పొదల్లోకి తీసుకెళ్లారు. కారులో మరో ఇద్దరు యువకులు అక్కడికి చేరుకున్నారు. వీరు బాలికపై అత్యాచారానికి యత్నించారు. దీంతో బాలిక కేకలు వేసింది. స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా ఆటో, కారులో యువకులతో బాలిక వాగ్వాదం చేస్తుండడాన్ని గమనించారు. వెంటనే బాలికను రక్షించి, యువకులను పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన గ్రామీణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికులు పట్టుకున్న ఇద్దరితోపాటు కారులో పారిబోతున్న మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని గ్రామీణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆటో, కారుని స్వాధీనం చేసుకున్నారు. వీరంతా తుపాన్ నగర్‌కు చెందిన వారని తెలిసింది. ఈ విషయమై ఎస్సై పుల్లారావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా వారంతా ప్రేమికులని చెబుతున్నారని, పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని వివరించారు.





పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు, ఆటో

# నీట మునిగి వృద్ధుడి మృతి

**చెర్లోవంగల్లు(సంగం), న్యూస్‌టుడే :** సంగం మండలం చెర్లోవంగల్లు గ్రామానికి చెందిన ఎం.పెద్దిరాజు(65) నీట మునిగి మృతి చెందిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ఈయన కొద్ది రోజులుగా మానసిక అనారోగ్యంతో అదృశ్యమయ్యారు. ఈయన ఎక్కడికైనా వెళ్లి ఉంటారని కుటుంబసభ్యులు భావించారు. ఆచూకీ కోసం వెతికారు. ఫలితం లభించ లేదు. గురువారం సాయంత్రం వీరి ఇళ్ల సమీపంలో ఉన్న దువ్వూరు చెరువులో పెద్దిరాజు మృతదేహం కనిపించింది. ధరించిన దుస్తుల ఆధారంగా గుర్తించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. ప్రమాదవశాత్తు మృతి చెంది ఉండవచ్చని కుటుంబసభ్యులు భావిస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

## సమాచార స్రవంతి

### బంగారం ధరలు

| | |
|---|---|
| గ్రాము ధర: | రూ. 2806 |
| సవర ధర: | రూ. 22,448 |
| వెండి కిలో: | రూ. 41,900 |
| వెండి గ్రాము: | రూ. 41.90 |

### నిమ్మమార్కెట్ ధరలు

**గూడూరు**

| | | |
|---|---|---|
| సన్నవి | రూ॥ | 500 |
| పెద్దవి | రూ॥ | 1,000 |

**పొదలకూరు**

| | | |
|---|---|---|
| సన్నవి | రూ॥ | 700 |
| పెద్దవి | రూ॥ | 1000 |

### వెంకాబ్ కోళ్ల ధరలు

| | |
|---|---|
| బ్రాయిలర్ (రైతుధర) | 89 |
| రిటైల్ | 104 |
| లేయర్ | 54 |
| బ్రాయిలర్స్ | 146 |
| బ్రాయిలర్స్ స్కిన్‌లెస్ | 172 |
| లేయర్ మాంసం | 92 |

**నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్**

| | |
|---|---|
| బ్రాయిలర్ | 96 |
| లేయర్ | 60 |
| బ్రాయిలర్స్ | 156 |
| బ్రాయిలర్స్ స్కిన్‌లెస్ | 182 |
| లేయర్ మాంసం | 102 |




సీఎం సభాస్థలిని పరిశీలిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి, అధికారులు.. పోలీసులతో సమీక్షిస్తున్న ఎస్పీ రామకృష్ణ

# కోడూరుపాడులో సీఎం సభ ఏర్పాట్లు

## పర్యవేక్షించిన జిల్లా అధికారులు, ఆదాల ● బందోబస్తుపై ఎస్పీ రామకృష్ణ పరిశీలన

**కోడూరుపాడు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి-మాఊరు సభ కోడూరుపాడులో నిర్వహించనున్న దృష్ట్యా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. జిల్లా ఉన్నతాధికారులు సహా.. రాజకీయ ప్రముఖులు గ్రామానికి వరుస కడుతున్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుబోయే వరకూ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు పటిష్ఠమైన బందోబస్తును ఏర్పాటు చేసేందుకు ఎస్పీ రామకృష్ణ హెలీప్యాడ్ ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. బందోబస్తు దృష్ట్యా పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్, జనాల తరలింపు వాహనాల రూట్లు, పార్కింగ్ తదితర అంశాలపై ఆరాతీశారు. నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి.. అధికారులతో మాట్లాడారు. సీఎం సభ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ అధికారుల నుంచి వివరాలను సేకరించారు. స్టాల్స్ ఏర్పాటు, వీఐపీ పార్కింగ్, రహదారుల అనుసంధానం తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఆర్డీవో హరిత, తెలుగు గంగ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీడీవో వసుమతి, ఆర్‌డబ్ల్యూఎస్, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. దాదాపు 18 కళాజాతాలను సీఎం సభ వద్ద ఏర్పాటు చేయనున్నారు. 50 వరకూ వివిధ శాఖల ప్రత్యేక స్టాళ్ల ప్రదర్శన ఉంటోంది. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 100 బస్సుల్లో ప్రజలను తరలించేందుకు నాయకులు ఏర్పాట్లను చేస్తున్నారు. ఉదయం నుంచి బాంబ్, డాగ్ స్క్వాడ్‌లు హెలీప్యాడ్, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.



డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ

# ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ ఖరారు

**నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే:** జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొనేందుకు ఈనెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు రానున్నారు. నెల్లూరు గ్రామీణం మండలం కోడూరుపాడులో జరిగే గ్రామసభకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జిల్లా పర్యటన షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరేట్‌కు గురువారం సాయంత్రం పంపారు. ఇందులో భాగంగా 6వ తేదీన ఉదయం 10.40 గంటలకు వెలగపూడిలోని తన ఇంటి నుంచి హెలికాప్టర్లో బయలుదేరి 12.30 గంటలకు వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమసింహపురి యూనివర్సిటీ ప్రాంగణంలోని ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ వీఎస్‌యూ నూతన భవనాలను చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారు. 1.15 గంటలకు హెలికాప్టర్లో బయలుదేరి 1.30 గంటలకు కోడూరుపాడులో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 1.30 నుంచి 2 గంటల వరకు కోడూరుపాడులోని గ్రామసభా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాళ్లు, సంక్రాంతి సంబరాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటలవరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం 4.45 గంటలకు హెలికాప్టర్లో బయలుదేరి రేణిగుంట విమానాశ్రయానికి వెళ్లి అక్కడ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకొని రోడ్డుమార్గాన తన స్వగృహానికి చేరుకుంటారు. ఈ మేరకు జిల్లాలో భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి.

# 8న మంత్రి లోకేష్ రాక

**తుమ్మలపెంట(కావలి గ్రామీణం), న్యూస్‌టుడే :** ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల ఎనిమిదో తేదీ కావలికి రానున్నారని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని తుమ్మలపెంట గురుకుల పాఠశాల ప్రాంగణంలో సోమవారం జరిగే జన్మభూమి కార్యక్రమంలో లోకేష్ పాల్గొంటారన్నారు. ఈ విషయమై సోమవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి లోకేష్ జిల్లాలో మొదటి పర్యటన కావలి నియోజకవర్గంలో జరుగుతుందన్నారు. తమ శాఖల పరిధిలోని ప్రగతిపై నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆ రోజు వ్యవసాయం, అనుబంధ రంగాలపై ప్రదర్శనలు ఏర్పాటుచేయాలన్నారు. మంత్రి లోకేష్ మధ్యాహ్నం ఒంటి గంటకు మద్దూరుపాడులోని ఎన్టీఆర్ గృహకల్పలో నిర్మించే బహుళ అంతస్తుల భవనాలకు శంకుస్థాపన చేస్తారన్నారు. ముసునూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం తుమ్మలపెంటలోని గురుకుల పాఠశాలలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో భక్తవత్సలరెడ్డి, డ్వామా పీడీ శ్రీనివాసరావు, డీఎస్పీ రఘు, కమిషనర్ వెంకటేశ్వర్లు, పుర అధ్యక్షురాలు అలేఖ్య, ఎంపీపీ పర్రి మహేశ్వరి, నుడా డైరెక్టర్ పాలడుగు రంగరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీద రవిచంద్ర

# విజయ డెయిరీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నిక

**వ్యవసాయం, న్యూస్‌టుడే:** విజయ డెయిరీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నూతన అధ్యక్షులుగా పీసీ కృష్ణమోహన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఆపాలకవర్గానికి తొమ్మిది మంది డైరెక్టర్లను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి పి.మహబూబ్ ఖాన్ గురువారం ప్రకటించారు. ఈ పాలక వర్గానికి తొమ్మిది మంది డైరెక్టర్ల పదవుల కోసం ఈనెల 3న తొమ్మిది మంది నామినేషన్లు వేశారు. వీరి మధ్య పోటీ లేక పోవడంతో గురువారం ఎన్నికల అధికారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షులుగా ఎన్నుకొన్న పీసీ కృష్ణమోహన్ నెల్లూరు డెయిరీలో అడ్మినిస్ట్రేషన్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డెయిరీ పాలకవర్గంతో, కార్మికులు, ఉద్యోగులతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నందున ఆయన్ని డైరెక్టర్లలంతా కలిసి అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా పి.మధుసూదన్‌రెడ్డి, ఎం.దుర్గారావు, యు.శ్రీనివాసులు, ఎం.పుల్లయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.శ్రీరామమూర్తి, ఎంవీ నారాయణ, కె.కోమలి ఎన్నికయ్యారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకొనేందుకు సహకరించిన బీఎంఎస్, సీఐటీయూ, టీఎన్‌టీయూసి ట్రేడ్ యూనియన్ల అధ్యక్షులు సీహెచ్ వెంకటేశ్వర్లు, పి.శివకుమార్, ఎం.రామలింగయ్యలకు వారు ధన్యవాదాలు తెలిపారు.



అధ్యక్షులుగా ఎన్నికైన కృష్ణమోహన్

# 7న స్వర్ణభారత్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

***వెంకటాచలం, న్యూస్‌టుడే:*** *స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 7న నెల్లూరులోని సర్వోదయ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు ట్రస్టు డైరెక్టర్ కోటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మూడు విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. మొదటి విభాగంలో 6వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అంశంపై, రెండో విభాగంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు 'అంకుర భారతం- అభ్యుదయ భారతం' అనే అంశంపై, మూడో విభాగంలో ఇతర విద్యార్థులు, సాధారణ పౌరులకు 'నగదురహిత భారతం' అనే అంశంపై తెలుగు, ఆంగ్ల భాషల్లో పోటీలు జరుపుతామని వెల్లడించారు. అన్ని విభాగాల్లోని విజేతలకు మొదటి బహుమతి రూ.6 వేలు, రెండో బహుమతి రూ.4 వేలు, మూడో బహుమతి రూ.3 వేలు ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. విజేతలకు ఈనెల 12న మధ్యాహ్నం వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో జరిగే సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు బహుమతి ప్రదానం చేస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.*

# కావలి

## జన్మభూమిని వినియోగించుకోవాలి

**కావలి గ్రామీణం,న్యూస్‌టుడే:** జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పర్రి మహేశ్వరి పేర్కొన్నారు. గురువారం చెంచుగానిపాలెం, చౌదరిపాలెం గ్రామాల సర్పంచులు నాశిన రమాదేవి, లత అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు జరిగాయి. చౌదరిపాలెం గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందజేస్తున్న పథకాలను అందజేయడంలేదని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, తదితరలు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై పట్టు ఉంటే ఉన్నత స్థానం

**కడనూతల(బిట్రగుంట), న్యూస్‌టుడే:** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు జీవీ ప్రసాదరావు మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలు చేరుకోవాలంటే వ్యక్తిత్వ వికాసంపై పట్టు అవసరమని పేర్కొన్నారు. పరీక్షలు, ఇంటర్వ్యూల సమయంలో ఒత్తిడి అధిగమించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై విశదీకరించారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఏఎస్‌రావు, డైరెక్టర్ ఆచార్య రాజారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



బోధిస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రసాదరావు

# స్వచ్ఛ పట్టణంతో సంపూర్ణ ఆరోగ్యం: అలేఖ్య

**కావలి, న్యూస్‌టుడే:** పరిసరాలు శుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోగలిగితే పట్టణవాసులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పుర అధ్యక్షురాలు అలేఖ్య పేర్కొన్నారు. పట్టణంలోని 8, 10, 11, 12 వార్డుల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ వార్డుల్లో సంక్షేమ పథకాలు అమలుకు మొదటి ప్రాధాన్యం ఉండేలా చూస్తామని తెలిపారు. 11వ వార్డు ఇన్‌ఛార్జి, తెదేపా పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నివేశన స్థలాలు, పక్కాగృహాలు, రుణాల మంజూరు, వివిధ అభివృద్ధి పనుల విషయంలో 11వ వార్డు పూర్తిగా వివక్షతకు గురయిందన్నారు. 2014లో తెదేపా అధికారంలోకి రాగానే రేషన్‌కార్డులు, రుణాలు, పింఛన్లు మంజూరయ్యాయన్నారు. రూ.1.50 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి టెండర్లు పిలిచామన్నారు. వార్డు వైకాపా ఇన్‌ఛార్జి ప్రభాకర్ మాట్లాడుతూ 11వ వార్డు కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరిగిందని, ప్రస్తుతం ఏకపక్షంగా పథకాలు అమలవుతున్నాయనడంతో వాగ్వాదం జరిగింది. దీంతో కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, తెదేపా అధికార ప్రతినిధి ఆత్మకూరు బ్రహ్మయ్య తదితరులు సర్దుబాటు చేశారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు అమరా వేదగిరిగుప్తా, పుర ప్రతిపక్ష నేత కనమర్లపూడి వెంకటనారాయణ, కౌన్సిలర్ శేషమ్మ, డేగా రాము, కోఆప్షన్ సభ్యురాలు శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు. పదో వార్డులో కౌన్సిలర్ కుందుర్తి సునీత నిరసన గళం విప్పారు. వార్డులో ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి మంజూరుచేసిన నిధులతో జరిగిన అభివృద్ధి మినహా పురపాలక సంఘం నుంచి నిధులు కేటాయించలేదన్నారు. ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులకు ఎదురుచూడడం బాధకరమన్నారు. డ్వాక్రా మహిళల రుణమాఫీకింద పెట్టుబడి నిధి మంజూరు చేసిన రూ.4వేలు ఇప్పటికి అందలేదన్నారు.



11వ వార్డులో మాట్లాడుతున్న పుర అధ్యక్షురాలు అలేఖ్య

## గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

**ఊచగుంటపాళెం(దగదర్తి) :** గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఆర్డీఓ భక్తవత్సల రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఊచగుంట పాళెం, చవటపుత్తేడులలో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల్లో సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నవ్యాంధ్ర రాజధాని నిర్మాణ సలహా మండలి సభ్యులు మస్తాన్‌రావు మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యురాలు పద్మజ , రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు డైరెక్టరు రవీంద్రనాయుడు, పెన్నార్ డెల్టా ఆయకట్టు ఉపాధ్యక్షులు సుబ్బానాయుడు, మాజీ సర్పంచి వెంకట్రామయ్య, ఎంపీడీఓ పరంధామయ్య, తహశీల్దార్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**కడనూతల, జువ్వలదిన్నె(బిట్రగుంట) :** బోగోలు మండలంలోని అల్లిమడుగు పంచాయతీలోని కడనూతల, జువ్వలదిన్నె గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. తహశీల్దార్ హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన కడనూతల గ్రామసభలో కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రమణ్యం ప్రసంగించారు. సర్పంచి నీలిమ, జన్మభూమి కమిటీ సభ్యులు ప్రసాద్, సాగునీటి సంఘం అధ్యక్షులు మేక రవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జువ్వలదిన్నెలో ఎంపీడీవో శేషయ్య ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. మండల ప్రత్యేకాధికారి సుమలత, సర్పంచి పద్మ, జన్మభూమి కమిటీ సభ్యులు మేకల కొండయ్య, నాగులవరం సింగిల్‌విండో ఉపాధ్యక్షులు గోవిందు, పైడేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షులు వెంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ, మస్తాన్‌రావు.. కడనూతలలో ప్రసంగిస్తున్న దేవరాల సుబ్రమణ్యం

## సాంస్కృతిక కళా వేదిక ప్రారంభం


**పాతబిట్రగుంట దళితవాడ(బిట్రగుంట), న్యూస్‌టుడే:** మండలంలోని పాతబిట్రగుంట దళితవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ప్రవాస భారతీయురాలు అంజలి దాతృత్వంతో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కళావేదికను మండల సరస్వతీ నమస్తుభ్యం కార్యక్రమం అధ్యక్షులు ఎం.ప్రసాదరావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేశభక్తులు, దేవతామూర్తుల వేషధారణలోని విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎంఈవో జయంత్‌బాబు మాట్లాడుతూ కుగ్రామం దళితవాడలో ప్రభుత్వ పాఠశాల దాతల సహకారంతో సకల సౌకర్యాలు ఏర్పడుతున్న తీరును చూసి ప్రవాస భారతీయురాలు అంజలి సాంస్కృతిక కళావేదిక ఏర్పాటుకు రూ.20 వేలు విరాళంగా పంపడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ లోకేష్‌రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్.గంగాధర్‌రావు, టి.సుగుణావతి, లూర్దురాజు పాల్గొన్నారు.



నూతన వేదిక వద్ద ప్రముఖులు, దేవతామూర్తుల వేషధారణలో విద్యార్థులు

## ఇనాం భూముల ఆక్రమణపై అట్రాసిటీ కేసు

**తిరువీధిపాడు(దగదర్తి),న్యూస్‌టుడే:** మండలంలోని తిరువీధిపాడు ఇనాం భూముల వ్యవహారంలో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ భూములను బుచ్చిరెడ్డి పాళెం గ్రామానికి చెందిన సోము సమిడిరెడ్డి, సోము వెంకటకృష్ణారెడ్డి ఆక్రమించడంపై గ్రామస్థులు, సీపీఎం కార్యకర్తలు పలుమార్లు ఆందోళన చేశారు. ఈ క్రమంలో తహశీల్దార్ జయప్రకాష్ ఇనాం భూములపై విచారణ చేసి ఈనాందారులెవరో తేలుస్తామన్నారు. దీనిపై అర్హులందరికీ నోటీసులు జారీ చేసి గత నవంబరు 21న విచారణ జరిపామన్నారు. ఈనాందారులు తమ వద్ద ఉన్న పత్రాలు ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలో భూముల్లోకి ఎవరు ప్రవేశించినా చర్యలు తీసుకుంటామని చెప్పి తదుపరి పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. ఈనేపథ్యంలో సమిడిరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి భూఆక్రమణలు కొనసాగించినట్లు గ్రామస్థులు తెలిపారు. దీంతో గ్రామానికి చెందిన తాటిపర్తి హరిబాబు తదితరులు ఆక్రమణలపై ప్రశ్నించడంతో వారిపై సోము సమిడిరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి దౌర్జన్యం చేసి కులం పేరుతో దూషించినట్లుగా పోలీసులకు ఫిర్యాదు అందింది. ఫిర్యాదు మేరకు సమిడిరెడ్డి, వెంకటకృష్ణారెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



**కావలి**
**వెంకటేశ్వర :** హలో
**లత :** ఒక్క క్షణం
**స్రవంతి :** 2కంట్రీస్

# సాగు సమరం!

**ఫోకస్**

కరవులో కన్నెర్ర చేసింది. వరుణుడు అలకబూనాడు. దీంతో కరవు మేఘాలు కమ్ముకున్నాయి. నీటికి అన్నదాతలు నానాఅగచాట్లు పడుతున్నారు. కాలువల ద్వారా నీరు ఇస్తామని పాలకులు చెప్పిన మాటలు నమ్మారు. నారు పోసి నాట్లు వేశారు. అయినా కాలువల్లో తగినంత నీరు రాలేదు. చెరువుల్లో చుక్కనీరు లేదు. మరోవైపు నీరు లేక నాటిన నాట్లు ఎండిపోతున్నాయి. వీటిని చూసిన రైతన్న గుండె చెరువైంది. కళ్ల ముందే ఎండిపోతున్న నాట్లను ఎలాగైనా బతికించుకోవాలని అలనాటి భగీరథుల్లా మారారు. ఎక్కడో దూరాన ఉన్న నీటిని తరలించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అందుకు నిదర్శనమే ఈ చిత్రాలు. బోగోలు మండలంలోని శివారు గ్రామాల్లో అన్నదాతలు పడుతున్న కష్టాలకు ప్రతిరూపాలు. పాతబిట్రగుంట పడమటి చెరువులో సాగునీరు జాడ లేదు. కొండబిట్రగుంట, పాతబిట్రగుంట, తాళ్లూరు గ్రామాలతో పాటు దామవరం, చామదల మైనర్ కాలువలు, ఎస్వీపీఎం ఛానల్ శివారులో నీరు అందక వరి ఎండుముఖం పట్టింది. దీంతో ఎలాగైనా బతికించుకోవాలని ఆర్థిక భారాన్ని లెక్కచేయని అన్నదాతలు వరికి ప్రాణం పోసేందుకు నానాకష్టాలు పడుతున్నారు. ఎస్వీపీఎం ఛానల్‌కు సాగునీరు తగ్గకుండా దగదర్తి-ముంగమూరు కాలువ పనులు శరవేగంగా పూర్తిచేసి సాగునీరు అందిస్తేనే కఠోర స్థితి నుంచి అన్నదాత బయట పడే పరిస్థితి ఉంది. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ దిశగా చర్యలు తీసుకుంటేనే నష్టాల ఊబి నుంచి గట్టెక్కే పరిస్థితి ఉంది. లేకుంటే రెండేళ్లు పాటు కరవు కోరల్లో చితికిన రైతుపై రోకలిపోటు పడే పరిస్థితి లేకపోలేదు.

– బిట్రగుంట, న్యూస్‌టుడే



ఇంజన్లతో వాగులో నీటిని తరలింపు





రెండున్నర కిలోమీటర్ల పొడవున వేసిన పైపులు.. గిడసబారుతున్న వరి

# కావలి

## 13 నుంచి పుల్లాయపల్లిలో క్రికెట్ పోటీలు

**సీతారామపురం, న్యూస్‌టుడే:** ఉదయగిరి మండలం పుల్లాయపల్లిలో సంక్రాంతిని పురస్కరించుకుని కంచంరెడ్డి సూర్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఈనెల 13 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సీతారామపురం ఎల్వీఆర్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఆదినారాయణరెడ్డి తెలిపారు. పోటీల్లో విజేత జట్టుకు రూ.5,116, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3,116 నగదు బహుమతులు అందిస్తామన్నారు. ఆసక్తిగల వారు 94904 27488, 99636 75666 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## పవిత్రతను కాపాడాలి

**బిట్రగుంట, న్యూస్‌టుడే:** పుణ్యక్షేత్రాలు, ఆలయాల్లో పవిత్రతను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భాజపా రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గసభ్యులు బి.జనార్దన్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలోని కనకదుర్గమ్మ అమ్మ వారి ఆలయంలో క్షుద్ర పూజలు, అన్యమత ప్రచారాలు నిర్వహించడం విద్రోహ చర్యలతో సమానమంగా గుర్తించి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. హిందువుల దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

# రుణం.. సద్వినియోగం

### ఆర్థిక శక్తిగా మహిళలు చేతివృత్తి

### వ్యాపారంలో రాణిస్తున్న పొదుపు మహిళలు

### సహచర మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న వైనం



పొదుపు మహిళలు

**ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించేందుకు అవకాశాలు కల్పిస్తోంది. ఈ అవకాశాలను ఎంతోమంది మహిళలు అందిపుచ్చుకుంటున్నారు. దీంతో ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా ఎదుగుతున్నారు. స్వయం ఉపాధి పొంది కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. పొదుపు మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్న లక్ష్యంతో అనేక సదుపాయాలు, ఆర్థిక తోడ్పాటుగా బ్యాంకు లింకేజి రుణాలు, స్త్రీనిధి, పెట్టుబడి మూల నిధి తదితర రూపాల్లో ప్రభుత్వం ఆర్థికంగా సాయం అందిస్తోంది. ఇలా వచ్చిన రుణాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందుతున్న మహిళలు ఆర్థిక శక్తిగా ఎదుగుతున్నారు. పట్టణంలోని మెప్మా ద్వారా పొదుపు రుణం తీసుకుని ఉపాధి పొందుతున్న మహిళలపై న్యూస్‌టుడే 'స్ఫూర్తిదాయక కథనం'.**

పట్టణంలోని మెప్మాలో 1562 పొదుపు సంఘాలున్నాయి. వీటిల్లో 15 వేల మందికి పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 483 పొదుపు సంఘాలకు రూ.18.26 కోట్లు రుణాలు అందించారు. తీసుకున్న రుణాలను అధికంగా మహిళలు వ్యక్తిగత ఖర్చులకు అధికంగా ఉపయోగించుకుంటున్నారు. దీంతో చాలా మంది తీసుకున్న రుణాన్ని ఉపాధి రంగంపై వెచ్చించలేకపోతున్నారు. ఫలితంగా తిరిగి రుణం చెల్లించేందుకు మరో అప్పు చేస్తున్నారు. వీరికి ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించినా మార్పు కానరావడం లేదు. ఒక పొదుపు సంఘం ఐక్యంగా ఉండి ఏదో ఒక యూనిట్ ద్వారా అందరూ ఉపాధి పొందే అవకాశం కానరావడం లేదు. ఇలా తీసుకున్న రుణంతో గౌసియాబేగం, దారా వనజ, సర్వేపల్లి ఉషారాణి, ఉప్పుటూరి శేషమ్మ, కొండూరు అరుణ తదితరులు రుణాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందుతున్నారు.

### ఉపాధితో ఆత్మస్థైర్యం



పట్టణంలోని కచ్చేరిమిట్టకు చెందిన షేక్ గౌసియాబేగం అనే పొదుపు మహిళ రూ.75 వేలు రుణం తీసుకున్నారు. ఈనగదును సద్వినియోగం చేసుకుని ఇస్త్రీ దుకాణం పెట్టుకుంది. ఇంటిల్లపాదిని చక్కబెట్టుకుంటూనే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దుస్తులు ఇస్త్రీ చేస్తూ ఆర్థికంగా కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. కుటుంబ పోషణ, ఇతర ఖర్చులు పోను నెలకు రుణం చెల్లించేందుకు రూ.3 వేలు ఏ ఇబ్బంది లేకుండా సంపాదించుకోగలుగుతున్నారు. రుణం తీసుకోకముందు ఇస్త్రీ దుకాణం పెట్టుకునేందుకు అప్పు పుట్టలేదు. ఈమె పేదరికం కారణంగా పైసా కూడా ఇవ్వలేదు. పొదుపు రుణం రావడంతో ఏ ఇబ్బంది లేకుండా చేతివృత్తి అయిన ఉపాధి రంగంలో రాణిస్తున్నారు.

### సరకుల దుకాణంతో భరోసా



పట్టణంలోని ముసునూరు ఇందిరమ్మ కాలనీకి చెందిన దారా వనజ నిరుపేదరాలు. పైగా భర్త కొన్నాళ్ల క్రితం మృతి చెందాడు. రెక్కల కష్టమే జీవనానికి ఆధారం. రోజంతా కష్టపడి సంపాదించిన దాంట్లో కొంత పొదుపు చేస్తున్నారు. పొదుపు తీసుకున్న రుణం సద్వినియోగం చేసుకుని తన కాళ్లపై తాను నిలబడే స్థాయికి చేరారు. ఉపాధి పొందాలనే పట్టుదలతో లక్ష రూపాయలు పొదుపు రుణం తీసుకుని సరకుల దుకాణం పెట్టుకున్నారు. దీంతో కుటుంబపోషణతో పాటు, కుమారుడిని ఇంటర్ చదివిస్తున్నారు. సరకుల దుకాణం నిర్వహిస్తూ నెలనెలా సక్రమంగా పొదుపు రుణం చెల్లిస్తున్నారు. ఇలా తన వ్యాపారాన్ని అంచెలంచలుగా పెంచుకుని ఆదాయం దిశగా రాణించాలనే పట్టుదలతో ఉన్నారు. ఎప్పటికైనా తనకుమారుడిని పోలీసు ఉద్యోగం సంపాదించేలా ప్రోత్సాహాన్ని అందిస్తానని వనజ తెలుపుతున్నారు.

### కుటుంబానికి ఆసరాగా



పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన సర్వేపల్లి ఉషారాణి పొదుపు రుణం సద్వినియోగం చేసుకుని కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. భర్త ఆటో డ్రైవర్ కావడంతో వచ్చే సంపాదన అంతంత మాత్రమే. కుటుంబం గడవడం కష్టంగా మారింది. దీంతో ఉషారాణి తనవంతుగా కుటుంబానికి అండగా నిలవాలన్న తపనతో పొదుపు రుణంతో కుట్టుమిషన్ పెట్టుకున్నారు. కుట్టుతోపాటు ఇందుకు అవసరమయ్యే పాల్స్, లైనింగ్ దుస్తులు విక్రయిస్తున్నారు. లాభం దిశగా అడుగులువేస్తున్నారు. పెద్దదుకాణం పెట్టుకుని నలుగురికి ఉపాధినిచ్చే విధంగా ఎదగాలనే పట్టుదలతో ఉన్నారు.

### సహచర మహిళలకు ఉపాధి కల్పిస్తూ ..



పట్టణంలోని రైల్వేరోడ్డులో నివసిస్తున్న ఉప్పుటూరి శేషమ్మ కుట్టులో రాణిస్తున్నారు. పొదుపు రుణం ద్వారా తన కుట్టు కేంద్రం పరిధిని పెంచుకుంటూ తనతోపాటు మరో 10 మంది మహిళలకు ఆమె వద్దనే ఉపాధిని కల్పిస్తున్నారు. ఎప్పటికప్పుడు మహిళల అభిరుచిని గమనిస్తూ ఆధునిక డిజైన్లలో చీరలు, జాకెట్లు, మగ్గం వర్క్, ఫ్యాన్సీ డ్రస్‌లు తదితర వాటిపై శిక్షణ ఇస్తున్నారు. అలాగే ఈపనిలో మరికొంతమదికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.

### పాల వ్యాపారంలో రాణించాలని..



పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కొండూరు అరుణ పొదుపు సంఘంలో కొత్తగా చేరారు. ఈమె గేదెలను పోషించుకుని ఉపాధి పొందాలనే ఆలచనలు చేస్తున్నారు. ఈ దిశగా పాల వ్యాపారంలో రాణించాలనే పట్టుదలతో పొదుపు చేస్తున్నారు. ఇంతవరకు రుణం తీసుకోకపోయినా త్వరలో వచ్చే రుణంతో గేదెలను కొనుగోలు చేసి పాలవ్యాపారం పెంచుకోవాలని చూస్తున్నారు.

## స్వచ్ఛభారత్‌పై ర్యాలీ



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**అల్లూరు, న్యూస్‌టుడే:** మండలంలో గురువారం స్వచ్ఛ భారత్‌పై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రామకృష్ణ కళాశాల విద్యార్థులు పాత బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఇస్కపల్లి, నార్తుమోపూరు తదితర ప్రాంతాల్లో కూడా ఈ ప్రదర్శన చేశారు. స్వచ్ఛ భారత్ గురించి వినాదాలు చేశారు. మరుగుదొడ్ల వినియోగంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై వినాదాలు చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రావు, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు వింటున్న కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

**తెల్లగుంట(బిట్రగుంట), న్యూస్‌టుడే:** బోగోలు మండలంలోని అల్లిమడుగు పంచాయతీ పరిధిలోని తెల్లగుంటలో గురువారం రాత్రి వైకాపా నేతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రచ్చబండ- పల్లె నిద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. వైకాపా అజెండాను హాజరైన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బోగోలు ఎంపీపీ పత్రి సులోచనమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు బాపట్ల కామేశ్వరి, జిల్లా, మండల వైకాపా నేతలు టి.పెంచలయ్య, ఎం.వీరరఘు, టి.రమణయ్యానాయుడు, వెంకటపతి, సాల్మన్‌రాజ్, బి.రామచంద్రారెడ్డి, మార్కేండేయులు, బి.రమణయ్య, సునీల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రసన్నుడి గుడిలో వ్యాపారాలకు వేలం పాటలు




వేలంపాటలు నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి రవీంద్రరెడ్డి

**కొండబిట్రగుంట(బిట్రగుంట), న్యూస్‌టుడే:** బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రసన్నుడి బ్రహ్మోత్సవాల సందర్భంగా వ్యాపారాల నిర్వహణకు వేలం పాటలు జరిగాయి. ప్రత్యేకాధికారి రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.వెంకటేశ్వర్లు పాటలు నిర్వహించారు. కొబ్బరి కాయలు, పూజా సామగ్రి విక్రయం, కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవడానికి జరిగిన పాటల్లో గుత్తేదారు రూ.3.85లక్షలకు సొంతం చేసుకున్నారు. చెరకు విక్రయానికి రూ. 3.80లక్షలు, రంగుల రాట్నాలకు రూ.3.33లక్షలు, ఏడాది పాటు కొబ్బరికాయలు, పూజాసామగ్రి విక్రయానికి రూ.1.03 లక్షలకు వేలంపాటలు జరిగాయి. భక్తులు ఇచ్చిన బియ్యం ఆరు టన్నులకు వేలంపాట జరగాల్సి ఉంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పాశం రవీంద్రబాబు, సభ్యులు గాదంశెట్టి వేణుగోపాల్, ఆలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# CLASSIFIEDS

## BIRTHDAY GREETINGS







## BUSINESS SERVICES

### FOR SALE

**విజేత కలెక్షన్స్‌లో** ఫెస్టివల్ & భారీ డిస్కౌంట్ సేల్స్. నిర్ణయించిన శారీస్‌పై డిస్కౌంట్ సేల్స్. SRK స్కూల్ ప్రక్కన, కార్పొరేషన్ బ్యాంకు బిల్డింగ్, మాగుంట లేఅవుట్, నెల్లూరు. ✆ 90303 99977

## EDUCATION

**శ్రీ వెంకటేశ్వర** ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

## FURNITURE & FURNISHING

### FURNITURE FOR SALE




## REAL ESTATE




### FLAT FOR SALE

**రూ.50 వేలకే** నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

**నెల్లూరు రైల్వేస్టేషన్‌కి** 4KM దూరంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK 15 లక్షలకే లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ ✆ 97032 87999

### PLOT FOR SALE

**నెల్లూరు రైల్వేస్టేషన్‌కి** 7 km దూరంలో DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మబడును. అం॥ 35 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం కలదు. 91214 52347

**సంక్రాంతి ఆఫర్:** నెల్లూరులో బాలాజీనగర్ నుండి 2KM దూరంలో ఇళ్ళ ప్రక్కన ప్రస్తుతం ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్లు కలవు. 20, 25, 30 అం॥. అం॥ 31,000/-, 500 గ్రా॥ వెండి ఫ్రీ. ✆ 90102 13107

**సంక్రాంతి బంపర్** ఆఫర్: నెల్లూరు సిటీ, బాలాజీనగర్, పద్మావతి గ్రీన్ సిటీ దగ్గర్లో 20, 30 అం॥ ప్లాట్లు కలవు. అం॥ 30 వేలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ క్లియర్ టైటిల్. ✆ 99662 60969

## JOBS

**బొటిక్‌లో పనిచేయుటకు** Female స్టాఫ్ కావలెను. కంప్యూటర్ ఆపరేటర్ (F)-1, సేల్స్‌గర్ల్స్ (F)-2, టైలర్స్ (F)-2, ఫ్యాషన్ డిజైనర్ (F)-1. ✆ 90303 99977, 90520 59777

**TATA ACEకి** EICHER (6 Ton) లారీకి, డ్రైవర్లు కావలెను. అనుభవం, లైసెన్స్ బ్యాడ్జ కలిగి యుండవలెను. శ్రీ దుర్గ ఫుడ్స్ నవలాకుల గార్డెన్స్ 3వ మైలు దగ్గర, నెల్లూరు. ✆ 94929 33247, 94902 46506

**మా హాస్పిటల్** నందు Work చేయుటకు Lady Receptionist With Computer Knowledge గల వారు & Lady Lab Technician కావలెను. విజయ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, పొగతోట, నెల్లూరు. ✆ 93984 41684.

## AGRIBUSINESS

**రొయ్యలు (ఒనామి)** ఏకౌంట్ అయిన స్పాట్ క్యాష్‌కి కొనబడును. రైతులు, మీడియేటర్స్, మేత (Feed) కెమికల్స్ వ్యాపారస్తులకు పెట్టుబడి సౌకర్యం కలదు. 7306233333

## BUSINESS SERVICES

### BUSINESS OFFER

**శ్రీమారుతి క్యాండిల్స్:** మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73973 21499, 99401 39053.

## EDUCATION

**M.B.A., M.A.,** M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D, D-Parmacy, Paramedical Courses. Blise, Mlise, Clise. Noble Institute of Education, Dargamitta, Nellore. 0861-2330812, 80083 03655

## HEALTH CARE

**Dr.I.L.N. Reddy,** MD (Neuro, Psy) త్రాగుడు, గుట్కా మాన్పించబడును. నరముల బలహీనత, సెక్స్ బలహీనతలకు ప్రత్యేక చికిత్స. విజయ క్లినిక్, నెల్లూరు. ✆ 89780 78377




## PEOPLE CARE

### OLD AGE HOME

**వీర వృద్ధుల** ఆశ్రమం, వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలిక వ్యాధులు, కోమ స్థితి, అంతిమదశ వారికి ఆశ్రమంలో మెడికల్, ఫిజియో థెరపి సేవలు, మిని బైపాస్, NLR. ✆ 0861-6521666, 95424 45666

**అమరావతి ఓల్డేజ్** హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

## REAL ESTATE

### PLOT FOR SALE

**సంక్రాంతి బంపర్** ఆఫర్, నగరవనం, స్పోర్ట్‌విలేజ్, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గర్లో 16 1/2 అం॥ ప్లాట్ 1లక్ష 69వేలు స్పాట్ రిజిస్ట్రేషన్ పై 1/4KG వెండి కొద్దిరోజులు మాత్రమే. ✆ 94915 02699

## JOBS

**Wanted Doctors** MBBS, DCH & Skin specialist. Ramachandra Hospital, Rajampet. ✆ 9666100254, 9866862008.

**Golden Opportunity** We are Offering Business Opportunity in Nellore for Part / Full Time 30K/ Month. Rtd Employees, Housewife. ✆ 76800 74620

**Wanted young** Enthusiastic computer professionals with MCA/B.Tech/MSC(comp) with good technical skills for creative work on youtube etc., Nature of work will be multitasking of works realated to computers & opportunity to learn rare skills needed for our hospital part time/Full time/housewives(work from home) can also contact. only passionate, willing to learn with right attitude & advancing their career along with earning are preferred. cont: Dr.Andal Lakshmi Fertility Clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. PH: 99088 54316, 0861-2328914

**Wanted lady** accountant with right attitude with knowledge of accounts & experience. Qualification: B.com/any degree with knowledge of computers and tally necessary. Salary according to skills & experience. Cont: Dr. Andal Lakshmi Fertility Clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914

**Req Civil** Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail: irpinfratech@yahoo.in.

**Mars Pharma** Pvt Ltd - area Sales Manager with relevant experience for H.Q Nellore send Resume to email Id hr@marspharma.com

**Wanted** good looking female receptionist for a reputed schools in Nellore & Rajahmundry. Salary 10K to 15K Cell: 77806 21124.

**A** Reputed Company Dealing in Industrial Aircompressors Requires Resident Sales Engineers/ Executives. ✆ 98481 13083.

**Wanted Experienced** Sales Manager / Boys/ Girls with Inter and Above @ Avatar (Toys & Gifts) 3rd Floor, M.G.B.mall, Nellore. ✆ 95423 41452

**కొత్తగా ప్రారంభించిన** మా కంపెనీ (2వ బ్రాంచ్) నందు జాబ్ చేయుటకు 28 మంది స్త్రీ / పులు అర్జెంట్‌గా కావలెను. జీ॥ 9,600+ DA 4,200+ ఫ్రీ రూమ్, 30 సం॥లోపు వారు వెంటనే సంప్ర॥. సింధు ప్రమోషన్స్, పత్తి వారి స్కూల్ ప్రక్కన, నవాబుపేట, నెల్లూరు. ✆ 97016 15063

**DS-MAXనందు** 27 సం॥లోపు ఇంటర్ to PG యువకులు 15,000/- పైన వెంటనే కావలెను. ఉచిత వసతి కలదు. ✆ 80964 25651, 90323 23256.

**బెంగుళూరు** & మీ జిల్లాలో పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్, రూరల్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, లేడీ టెలికాలర్స్, హెల్పర్స్, ITI & డిప్లొమా ఆల్ ట్రేడ్స్ M/F కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. జీతం: 12-18,000. ✆ 91647 79321, 91646 58147.

**నెల్లూరు బాంబే** కార్పొరేషన్ (ITC డిస్ట్రిబ్యూటర్స్) నందు పనిచేయుటకు డ్రైవర్స్, డెలివరిబాయ్స్, అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. ✆ 94933 55415, 96033 18832

**MAX LIFE** కంపెనీలో పనిచేయుటకు యువకులు, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ కావలెను. Age: 25 to 65 లోపు, Qly: 10th to Degree. జీతం: 20,000/- 93470 33063, 99854 16172

**శ్రీ లక్ష్మీశ్రీనివాస** డిజిటల్ ప్లాజాలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. ట్రంకురోడ్, నెల్లూరు. 0861-2321766. ఇంటర్వ్యూ తేది : 5-1-2018న షాపులో సంప్రదించండి.

**మహేశ్వని మోటార్స్** (స్వరాజ్ ట్రాక్టర్) నెల్లూరు, కావలి బ్రాంచీల నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ (F) కావలెను. ✆ 0861-2341798, 76809 02249, 94407 65047.

**Indusind Bank** Nellore నందు పనిచేయుటకు కలెక్షన్ ఏజెంట్లు కావలెను. విద్యార్హత : 10వ తరగతి ఇంటర్వ్యూ తేది : 4,5,6 జనవరి 2018. ✆ 90001 38576.

**కందుకూరు, మేదరమెట్ల,** నరసరావుపేట పరిసర ప్రాంతాలలో సెక్యూరిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. జీ: 10,000/- ఫ్రీరూం, సబ్సిడీ భోజనం. ✆ 77020 87713, 99661 90918.

**కొత్తగా ప్రారంభించిన** కంపెనీకి పనిచేయుటకు యువతి / యువకులు కావలెను. 100% జాబ్, 10th to Any Qly. రూమ్ + భోజనం. సమీమ్. ✆ 72880 06874, 84999 79320

**మేఘన బజాజ్** 3 వీలర్ ఆటో షోరూం కావలి, నెల్లూరు, గూడూరు, నాయుడుపేట బ్రాంచీలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. 2 వీలర్ తప్పనిసరి, లోకల్ వారికి ప్రాధాన్యత. నెల్లూరు షోరూంలో వాటర్‌వాష్ చేయుటకు సర్వీస్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. ✆ 96039 99899, 81212 32626

**ప్రముఖ సిగరేట్** కంపెనీలో పనిచేయుటకు సూపర్ వైజర్స్ కావలెను. సంప్ర॥ ✆ 93911 34488

**లేడీ పేషంట్‌ని** చూసుకొనుటకు ఒక లేడీ సెక్యూరిటీ & లేబర్ పనికి భార్యభర్తలు, హోటల్‌లో పనిచేయుటకు అనుభవమున్న కెప్టన్స్, వెయిటర్స్ కావలెను. ✆ 76800 77930

**SBI Life** Insuranceకి అడ్వైజర్స్ కావలెను. నెలకు రూ.30,000/- సంపాదించే అవకాశం. ఉద్యోగ, విదేశీయాన సువర్ణవకాశం. అర్హత: ఇంటర్ / డిగ్రీ, వయస్సు: 30 సం॥పైబడి Stipend Rs. 1000X3 Months. ✆ 99898 08871

**శ్రీరామ్ గ్రూప్‌లో** పార్ట్ టైం జాబ్. గూడూరు, నాయుడుపేట, చిట్టమూరు, కోట, సైదాపురం మండలాల నుండి డెవలప్‌మెంట్ ఆఫీసర్లు - 20, అసిస్టెంట్ మేనేజర్లు -2 కావలెను. Qlf: 5th to డిగ్రీ. Age: 28y- 60y. మార్కెటింగ్ అనుభవం ఉన్న లీడర్స్, స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం+ Incentives 10,000-17,000. Contact: 91210 90939

**ప్రముఖ కార్పొరేట్** సంస్థ నందు పనిచేయుటకు ఫుల్ టైం (9 గం॥లు మాత్రమే). Qlf: 10th Pass. Sal: 8100/-(PF+ESI). ✆ 94945 85237

**శ్రీరామ్ సిటీ** యూనియన్ ఫైనాన్స్ నందు ఇంటర్నల్ ఆడిట్‌లో ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేయుటకు యువకులు కావలెను. Age: 28 సం॥ అర్హత: డిగ్రీ. Place: నెల్లూరు. Audit Manager, U.Dorosanaiah. ✆ 90526 64672, 90100 03144

**ప్రముఖ ప్రైవేట్** బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు క్యాషియర్స్ మరియు క్లర్క్ కావలెను. Age: 26y లోపు (M/F), అర్జంట్‌గా కావలెను. ✆ 70323 96111

**టోల్ ప్లాజా** నందు కం. ఆపరేటర్స్‌గా చేయుటకు, 8 గం॥ డ్యూటీ, ఆకర్షణీయమైన జీతం, ఉచిత భోజనం. Qly: 10th to P.G, (Only Male) అర్జెంటుగా కావలెను. Ph: 70323 96111.

## MARKETING / SALES

**Reavired Sales** Executive for A Reputed Brand in Food Products (preferred popcorn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 76809 44361, Email your Resume. exceltrading.ind@gmail.com

## SECURITY GUARDS

**AN ISO** సర్టిఫైడ్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ శ్రీసిటీ తడ నందు పనిచేయుటకు SO, ASO & సెక్యూరిటీగార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గంటలు, భోజనం ఫ్రీ. నెట్ జీతం: SG Rs. 10,400/- సం॥ Action & Protection Security Forces, Survey No. 30/5A, 31/9, No.H1, NH-5, Guru Raghavendra Complex 1st Floor, TADA, SPSR Nellore Dist AP- 524401 ✆ 9010320486/ 9959529922

## TOURS & TRAVELS

**గోవా, కర్ణాటక** 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

**యమునోత్రి, గంగోత్రి,** కేదార్‌నాద్, బద్రినాద్, హరిద్వార్, డిల్లి, మధుర, ఆగ్రా 12-05-18 తేది 16 రోజులు. టిక్కెట్ 1కి 20,999/(రైలు, బస్సు రూం-భో) K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504.






బాబాకు పుష్పాలను సమర్పిస్తున్న ఉపరాష్ట్రపతి సతీమణి ఉషమ్మ


# సాయిదర్బార్‌ను సందర్శించిన ఉపరాష్ట్రపతి సతీమణి

**సాంస్కృతికం, న్యూస్‌టుడే:** బాలాజీనగర్ సమీపంలోవున్న పద్మావతినగర్‌లోని సాయిదర్బార్ అద్దాల సాయిబాబా మందిరాన్ని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సతీమణి ఉషమ్మ గురువారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు మందిర ఛైర్మన్ మధుసూదనసాయి దంపతుల ఆధ్వర్యంలో వేదపండితులు ఆధ్యాత్మిక భాస్కర కోట కృష్ణమూర్తిస్వామి పూర్ణకుంభంతో మంగళవాయిద్యాల నడుమ స్వాగతం పలికారు. ఆమె మందిరంలోని సాయినాథుని దర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. విశేష పూజల అనంతరం జరిగిన సాయిసంకీర్తనల్లో పాల్గొన్నారు. వేదపండితుల ఆశీర్వాదంతో పాటు బాబా శేష వస్త్రాలను, ప్రసాదాలను ఆమెకు అందజేసి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. సాయిదర్బార్ సత్సంగ సేవా దళ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రంగనాథ ఆలయంలో రాపత్తు ఉత్సవం

**సాంస్కృతికం, న్యూస్‌టుడే:** అధ్యయనోత్సవాలలో భాగంగా జరుగుతున్న రాపత్తు వేడుకల్లో గురువారం రాత్రి రంగనాయకులపేటలోని శ్రీరంగనాథస్వామి దేవస్థానంలోని రంగనాథుడు శ్రీదేవి భూదేవి సమేతంగా వైకుంఠ ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం జరిగిన ఉత్సవంలో ఊరేగుతూ భక్తుల పూజలు అందుకున్నారు. తొలుత రంగనాథునికి వైకుంఠ ద్వారంలో కమనీయంగా ఊంజల్‌సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవిశెట్టి వెంకట సుబ్బయ్యశెట్టి ఉభయకర్తగా వ్యవహరించారు. దేవస్థానం ధర్మకర్తలు, ఆలయ అధికారుల పర్యవేక్షణలో ఈ వేడుక జరిగింది.

**మూలాపేట, సాంస్కృతికం:** మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరుగుతున్న రాపత్తు ఉత్సవంలో గురువారం రాత్రి వేణుగోపాలస్వామి రుక్మిణీ సత్యభామ సమేతంగా రాపత్తు ఉత్సవంలో ఊరేగారు. దేవస్థానంలో జరుగుతున్న ధనుర్మాస వేడుకల్లో గోదాదేవికి ఊంజల్‌సేవ నిర్వహించారు. దేవస్థానం ప్రధానార్చకులు తిరుప్పావై పాశుర ప్రవచనాన్ని అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


రాపత్తు ఉత్సవంలో ఊరేగుతున్న వేణుగోపాలుడు

# రేపు త్యాగరాజస్వామి ఆరాధన

**సాంస్కృతికం, న్యూస్‌టుడే:** త్యాగరాజ సేవా సమితి ఆధ్వర్యంలో వేదాయపాళెం త్యాగరాజనగర్‌లోని శ్రీ త్యాగరాజస్వామి మందిరంలో శనివారం త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి వ్యవస్థాపకులు యనమండ్ర నాగదేవి ప్రసాద్ తెలిపారు. వేడుకలలో భాగంగా ఉదయం 7 గంటలకు త్యాగరాజస్వామివారికి అభిషేకాలు జరుగుతాయన్నారు. 8.30 గంటల నుంచి ఔత్సాహిక గాయకులు, ప్రముఖ సంగీత విద్వాంసుల ఆధ్వర్యంలో త్యాగరాజకృతులు, పంచరత్న కీర్తలను గానం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటలకు మాచవోలు సోదరుల ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధన, అన్నప్రసాదాల వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో సంగీతాభిమానులు పాల్గొనాలని కోరారు.

# చెంగాళమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**సూళ్లూరుపేట, న్యూస్‌టుడే :** సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయంలో గురువారం హుండీలను లెక్కించారు. భక్తులు సమర్పించిన కానుకలు రూ.22,04,470 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. లెక్కింపు ప్రక్రియలో ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, ఈవో శ్రీనివాసులురెడ్డి, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి కలల గృహం..!

**(మొదటిపేజీ తరువాయి)** చేసి డీడీలు తీయించారు. దాంతో ప్రస్తుతం ఎవరు అర్హులో కాదో తెలియదు.

## త్రిసభ్యుల అంగీకారం ఎక్కడా..?

లబ్ధిదారుడు, బ్యాంకరు, ఏపీ టిడ్కో అధికారులు సమావేశమై డీడీ తీసిన లబ్ధిదారుడు అర్హుడేనని, అతనికి రుణం ఇచ్చేందుకు ఎటువంటి ఇబ్బందుల్లేవని అంగీకారం జరగాలి. పరిశీలనానంతరం ఎంపిక పత్రాన్ని పురపాలకాధికారుల నుంచి లబ్ధిదారునికి ఇస్తారు. ఇదంతా ఇంకా పూర్తిచేయలేదు. బ్యాంకర్లను నేరుగా భవన నిర్మాణ ప్రాంతాలకు తీసుకెళ్లి స్థల విలువ, నిర్మాణ కృతులను చూపిస్తున్నా.. స్థానిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రుణ విషయమై జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎందుకంటే గతంలో రాజీవ్ గృహకల్ప నిర్మాణాలోల రుణాలు తీసుకున్న వారు ఇప్పటికీ చెల్లించలేదు. బ్యాంకుల నుంచి రుణం తీసుకుని తప్పించుకుంటున్న వారి జాబితా ఎక్కువగా ఉంది. ఆ సమయంలో రుణం మంజూరు చేసిన అధికారులదే బాధ్యతగా నిబంధన విధించడం ప్రస్తుతం మంజూరుకు వెనుకంజకు కారణంగా తెలుస్తోంది. తుది పరిశీలనలో అనర్హులుగా గుర్తిస్తే ఎంత నగదుకు డీడీ తీశారో అంత తిరిగి లబ్ధిదారుని ఖాతాకు మళ్లించేస్తారు.

**కేటాయించిన ఇళ్లు ఇలా..**

| పురపాలకం | కేటాయింపు |
|---|---|
| **మొదటి విడత** | |
| నెల్లూరు | 4,800 |
| ఆత్మకూరు | 1,028 |
| గూడూరు | 5,103 |
| కావలి | 3,510 |
| **రెండో విడత** | |
| నెల్లూరు | 20,200 |
| ఆత్మకూరు | 958 |
| కావలి | 4,000 |
| గూడూరు | 751 |
| వెంకటగిరి | 3,200 |
| నాయుడుపేట | 2,742 |
| సూళ్లూరుపేట | 1,851 |

### పండుగకు కష్టమే..!

జిల్లాలో ఇంకా కొన్ని చోట్ల గృహ నిర్మాణాలు పునాదుల్లోనే ఉన్నాయి. మరికొన్ని చోట్ల స్థల సేకరణ కూడా జరగలేదు. ఒకవేళ ఏదైనా భవనం పూర్తిచేసి గృహప్రవేశాలు చేసినా ఆయా కాలనీల్లో రహదారులు, విద్యుత్తు, నీటి సరఫరా తదితర వసతులు లేకుండా ఏ విధంగా ఉండగలమని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే ప్రస్తుతం ఇళ్ల కేటాయింపు కష్టమని మార్చి నాటికి కొంత రూపం సంతరించుకునే వీలుంటుందంటున్నారు. నెల్లూరునగరంలోని జనార్దన్‌రెడ్డి కాలనీలో నిర్మిస్తున్న గృహసముదాయమే ఇంకా పూర్తి కాలేదు. అల్లీపురం, అక్కచెరువుపాడు ప్రాంతాల్లో గృహ నిర్మాణాల కోసం డీడీలు కట్టించేసుకుంటున్నారు. ఇంకా పనులు ప్రారంభం కాని చోట డీడీలు కట్టించుకోవడంపై లబ్ధిదారుల్లోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


పునాదుల దశలోనే మొదటి విడత సముదాయం

### ఇంటి నిర్మాణ విభాగాలు ఇలా..

నిర్మాణ వ్యయంలో రూ.1.5 లక్షలు కేంద్రం, మరో రూ.1.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నాయి. ఇటీవల జీఎస్టీ భారాన్నిదృష్టిలో ఉంచుకుని ఆర్థిక భారం మరింత తగ్గించేలా చర్యలు తీసుకున్నామని ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. 300 చదరపు అడుగుల్లో రూ.2.65 లక్షలు, 365 చదరపు అడుగుల్లో రూ.3.65 లక్షలు, 430 చదరపు అడుగుల్లో రూ.3.65 లక్షలు బ్యాంకు రుణం అందించనుంది. తీసుకున్న బ్యాంకు రుణం 15 ఏళ్లలో చెల్లించాల్సి ఉంటుంది.

ఈనాడు–ఈటీవీ

**ఆంధ్రప్రదేశ్**

నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

**జనవరి 3, 2018 విజేతలు**

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీ సాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

## సీఎం రాకపై ఏర్పాట్ల పరిశీలన

**కాకుటూరు(వెంకటాచలం), న్యూస్‌టుడే:** వెంకటాచలం మండలంలోని కాకుటూరు వద్ద నూతనంగా నిర్మించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ భవనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు గురువారం కాకుటూరులోని వీఎస్‌యూ వద్దకు వచ్చి పరిశీలించారు. ముఖ్యమంత్రి నేరుగా హెలికాప్టర్‌లో వీఎస్‌యూకు చేరుకోనుండటంతో హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేయాలన్న విషయంపై చర్చించి, స్థలాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి వీఎస్‌యూ భవనాలను ప్రారంభించిన తరువాత విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. కలెక్టర్ వెంట వీఎస్‌యూ ఉపకులపతి వీరయ్య, రిజిస్ట్రార్ చంద్రయ్య, అధ్యాపకులున్నారు. వీఎస్‌యూ భవన నిర్మాణం పూర్తయి ఏడాదిన్న గడుస్తోంది. రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సూచనల మేరకు గత ఏడాది తరగతులు, పరిపాలన, వసతిగృహాలను నెల్లూరు నుంచి కాకుటూరుకు మార్చిన విషయం తెలిసిందే.


వీఎస్‌యూలో పరిశీలిస్తున్న కలెక్టర్

# ముందు జాగ్రత్తే మందు

**(మొదటిపేజీ తరువాయి)** చేయడానికి సాగునీటిని ప్రణాళికాబద్ధంగా, పొదుపుగా వినియోగించడమే ప్రధాన కారణం. ఈ సాగును ప్రామాణికంగా తీసుకుని ఇప్పుడు కూడా పొదుపుగా సాగునీటిని వినియోగిస్తే ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంట సాగు పూర్తవుతుంది.

**2016 సంవత్సరంలో :** 2015 సంవత్సరంలో నవంబరు నెల నుంచి భారీగా వర్షాలు వచ్చాయి. ఈశాన్య రుతు పవనాల ప్రభావం ఎక్కువగా ఉంది. దీంతో 2016 సంవత్సరం జనవరి నాలుగో తేదీకి సోమశిల జలాశయంలో 58.538 టీఎంసీల నీటినిల్వ ఉంది. దీంతో అయిదు లక్షల ఎకరాల ఆయకట్టులో తొలిపంట సాగు కోసం 37.99 టీఎంసీల నీటిని వినియోగించారు. తిరిగి రెండో పంట సాగు 2.2 లక్షల ఎకరాల్లో జరిగింది. ఇందుకు 25.315 టీఎంసీల నీటిని వినియోగించారు. సోమశిల జలాశయానికి భారీగా ఇన్‌ఫ్లో ఉండటం, జిల్లాలోని సాగునీటి వనరుల్లో నీరు పుష్కలంగా నిల్వ ఉండటంతో ఇది సాధ్యమైంది.

### ఇప్పటి వరకు పొదుపు చర్యలు లేవు

జిల్లాలో ప్రస్తుతం పాపిరెడ్డి కాలువ, కనుపూరు కాలువ, కండలేరు జలాశయం పరిధిలోని తెలుగు గంగ కాలువలు, ఇతర కాలువలకే అధికారులు, అధికార యంత్రాంగం పరిమితమైంది. ఈ కాలువలకు సాగునీటి తరలింపుపైనే దృష్టి పెట్టారు. సోమశిల జలాశయం పరిధిలోని ఉత్తర, దక్షిణ కాలువలు, పెన్నా డెల్టా పరిధిలో సాగునీటి వినియోగం గురించి ఎటువంటి చర్యలు లేవు. సాగునీటిని పొదుపుగా వినియోగించేందుకు అధికారులు కార్యాలయాలు వదిలి రాలేదు. సోమశిల జలాశయం నుంచి నీరు వస్తుంది. కాలువలకు తరలిస్తున్నామనే ధోరణి ప్రస్తుతం అధికార యంత్రాంగంలో నెలకొని ఉంది.


సంగం ఆనకట్ట వద్ద కనుపూరుకాలువ రైతుల ఆందోళన (పాతచిత్రం)

### ఫిబ్రవరి నెల నుంచి ఎండ తీవ్రత

ఫిబ్రవరి నెల నుంచి ఎండ తీవ్రత బాగా పెరిగేందుకు అవకాశం ఉంది. అప్పుడు వరికి సాగునీటి డిమాండ్ ఒకేసారి పెరుగుతుంది. ఫలితంగా సరఫరాలో ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఇప్పటి నుంచే ఈ విషయంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. సోమశిల జలాశయంలో నిల్వ ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించాలి. సాగునీటికి డిమాండ్ ఏర్పడిందనే సమాచారం వ్యాపిస్తే రైతులు ఎవరికి వారు తమ పొలాల్లో నీటిని ఎక్కువ నిల్వ చేసుకునేందుకు చూస్తారు. దీంతో సాగునీటికి కొరత తీవ్రమవుతుంది. వరిసాగుకు తక్కువగా నీటిని వినియోగించి ఎక్కువ దిగుబడులు పొందేందుకు అవకాశం ఉన్నా, రైతులు అందుకు అంగీకరించరు. ఈ పరిస్థితుల్లో చివరి ఆయకట్టుకు సాగునీటి ఎద్దడి ఏర్పడుతుంది. చివరి దశలో పంటసాగుకు నష్టం కలుగుతుంది.


సాగునీటి కాలువలో అవసరానికి మించి నీరు వెళుతున్న దృశ్యం

జిల్లాలో ఇప్పటి నుంచే జలవనరుల శాఖ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బందితో సాగునీటి పొదుపు గురించి రైతులకు అవగాహన కల్పించాలి. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలోను ఈ విషయం గురించి రైతులకు తెలియజేయాలి. అప్పుడు రైతుల్లో సాగునీటి వినియోగంపై అవగాహన కలుగుతుంది.

**వారబంధీ విధానం :** ఇదే సమయంలో సాగునీటి వినియోగం వారబంధీ విధానంలో (ఆన్ అండ్ ఆఫ్) చేయాలి. జలవనరుల శాఖ ప్రతీ కాలువ పరిధిలో ఈ విధానాన్ని ప్రణాళికాబద్ధంగా అమలుచేయాలి. ఒక్కో కాలువకు ఇన్ని రోజుల పాటు మాత్రమే సాగునీటి సరఫరా జరుగుతుందని, మిగిలిన రోజుల్లో సరఫరా ఉండదని రైతులకు తెలియజేయాలి. ఈమేరకు రైతులతో కలసి ప్రణాళిక తయారుచేయాలి. దీంతో సాగునీటి వినియోగం గణనీయంగా మెరుగుపడుతుంది. వృథా తగ్గుతుంది. పంట పొలాల్లోను సాగునీరు అవసరమైన మేరకు మాత్రమే నిల్వ ఉంటుంది. దీంతో పంట దిగుబడులు కూడా పెరుగుతాయి.

### ఇప్పటికే వృథా

ప్రధానంగా పెన్నాడెల్టాలో ఇప్పటికే సాగునీటి వినియోగం ఎక్కువగా ఉంది. దీన్ని క్రమబద్ధీకరించాలి. పెన్నానది నుంచి సాగునీటిని తరలించే ఏటి కాలువలను నియంత్రించాలి. అప్పుడు సాగునీటి వినియోగం అదుపులోకి వస్తుంది. సోమశిల జలాశయం నుంచి తక్కువగా నీటి వినియోగం జరుగుతుంది.

### కదలిక లేని సాగునీటి సంఘాలు

సాగునీటి సంఘాలు ప్రస్తుతం నిధులు, పనులకే పరిమితమై ఉన్నాయి. వాటి యాజమాన్య కమిటీ సభ్యులు ఎక్కువ మందికి తాము సభ్యులమనే సంగతి గుర్తులేదు. ఇప్పటికైనా జలవనరుల శాఖ సాగునీటి సంఘాలను చైతన్యం చేయాలి. సాగునీటి సద్వినియోగంపై అవగాహన కల్పించాలి. సమర్థ వినియోగం జరిగేలా వారి ద్వారా రైతులకు తెలియజేయాలి.

### క్షేత్రస్థాయి పరిశీలన సంయుక్తంగా..

జలవనరులశాఖ అధికారులు, సాగునీటి సంఘాల సభ్యులు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. కాలువల ద్వారా సాగునీటి సరఫరా, ఆయకట్టు అవసరాలు తదితర విషయాలను పరిశీలించాలి. అందుకు తగినట్లుగా ప్రణాళికలు తయారుచేసి సాగునీటి వినియోగం జరిగేలా చర్యలు చేపడితే జిల్లాలో తొలి పంట సాగు ఇబ్బందులు లేకుండా పూర్తవుతుంది.

# బ్యాంకర్ల దొంగాట!

**(మొదటిపేజీ తరువాయి)** కనిపిస్తుంది. బగుడులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి.. వారికి స్వయం ఉపాధి కల్పించాలన్న ఆలోచనతో రుణాలను మంజూరు చేస్తోంది. వివిధ సంక్షేమ శాఖల లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 37,434 మందిని వివిధ పథకాల కింద ఎంపిక చేశారు. వారికి బ్యాంకర్లు రుణాలను అందించి.. యూనిట్లను ఏర్పాటు చేసే విధంగా సహకారం అందించాల్సి ఉంది. కానీ, వివిధ కార్పొరేషన్ల లెక్కల ప్రకారం జిల్లాలో గడచిన మూడేళ్లలో సుమారు 17 వేలకు మించి లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు జారీ చేయలేదు. కానీ, ప్రభుత్వానికి పంపిన జాబితా ప్రకారం 37 వేల మందికి లబ్ధి చేకూరినట్లు చూపుతున్నారు. అంటే 20 వేల మందికి సంబంధించి సబ్సిడీ మొత్తం బ్యాంకుల్లోనే ఏళ్లుగా మూలుగుతోంది. దీనిపై బ్యాంకర్లు పైసా కూడా వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదు. అంటే బ్యాంకరు సబ్సిడీ మొత్తాన్ని తీసుకుని.. లబ్ధిదారులకు మాత్రం రుణాలు ఇవ్వకుండా ఏళ్ల తరబడి రూ.కోట్ల మొత్తంతో వ్యాపారం చేసుకుంటున్నారు.

- ఇటీవల ప్రత్యేక ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహిస్తే కేవలం ఏడు నియోజకవర్గాల్లో అన్ని వర్గాలకు కలిపి 2,285 మంది లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లు ఉన్నా.. బ్యాంకర్లు రుణాలను ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని వేల సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. దీన్నిబట్టి బ్యాంకర్లు ఎంతగా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విషయం అర్థం అవుతోంది. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలు సూళ్లూరుపేటలో 464 మంది ఫిర్యాదు చేశారు. అలాగే ఆత్మకూరులో 457 మంది, గూడూరులో 268 మంది నుంచి ఫిర్యాదులు అందాయి. దీన్నిబట్టి లబ్ధిదారులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారనే విషయం అర్థం అవుతోంది.

### హామీ డిపాజిట్ల కోసం పట్టు!

గడచిన మూడేళ్లలో లబ్ధిదారులగా ఎంపికైన వాళ్లు ఇప్పటికీ రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఎస్సీలకు 60 శాతం, ఎస్టీలకు 90 శాతం, బీసీలు, మైనార్టీలకు 50 శాతం సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేస్తోంది. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన వెంటనే సంబంధిత కార్పొరేషన్ల నుంచి బ్యాంకర్లకు సబ్సిడీ మొత్తం వచ్చి జమ అవుతోంది. మిగిలిన మొత్తాన్ని బ్యాంకర్లు రుణాలుగా అందించి యూనిట్లను ఏర్పాటు చేసే విధంగా పర్యవేక్షించాల్సి ఉంది. కానీ, జిల్లాలో ఇలాంటి పరిస్థితి లేదు. వచ్చిన నిధులను బ్యాంకర్లు ఇతర రుణాలకు మళ్లించుకుంటున్నారు.

- బ్యాంకులు ఇచ్చే రుణాలకు సంబంధించిన మొత్తానికి సరిపడా లబ్ధిదారుడు బ్యాంకులో డిపాజిట్ చేయాల్సి ఉంది. ఇలా డిపాజిట్ చేసిన వారికి మాత్రమే బ్యాంకర్లు రుణాన్ని ఇస్తామంటూ లంకె పెడుతున్నారు. డిపాజిట్ చేసే విధంగా ఆర్థిక పరిస్థితి సహకరిస్తే.. ప్రభుత్వం ఇచ్చే రుణాల కోసం లబ్ధిదారులు ఎందుకు ఎదురు చూస్తారు? దీంతో ప్రైవేటు రుణాలను తీసుకుని కొందరు ఎలాగోలా డిపాజిట్ చేసి రుణం తీసుకుంటున్నారు. డిపాజిట్ చేయటానికి ఆర్థిక పరిస్థితి సహకరించని లబ్ధిదారులు మాత్రం అలాగే పెండింగ్‌లో ఉన్నారు. జిల్లాలో గడచిన మూడేళ్లలో పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులందరిదీ ఇదే పరిస్థితి.
- ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ.. లబ్ధిదారులు చేసే డిపాజిట్ మొత్తం.. రెండూ కలిపి మాత్రమే రుణాలుగా బ్యాంకర్లు ఇవ్వటం గమనార్హం. దీంతో బ్యాంకర్లు స్వయం ఉపాధి పథకాలకు ఎలాంటి మొత్తాన్ని ఇవ్వటం లేదు. దీంతో యూనిట్లు క్షేత్రస్థాయిలో ఏర్పాటు కావటం కష్టంగా మారింది.
- లబ్ధిదారులు యూనిట్ల మంజూరు కోసం బ్యాంకులో డిపాజిట్లు చేయటానికి ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి అప్పు తీసుకోవాల్సి వస్తోంది. అధిక వడ్డీకి తీసుకువచ్చి.. వాటిని చెల్లించటానికి ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సబ్సిడీ రుణాలు పక్కనపెడితే ప్రైవేటు వడ్డీ వ్యాపారులకు వడ్డీ కట్టాల్సి వస్తోంది.

### బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహిస్తున్నాం: కలెక్టర్

వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేసిన వెంటనే క్షేత్రస్థాయిలో యూనిట్లను గ్రౌండింగ్ చేయటంపై దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు చెప్పారు. ఆయన 'ఈనాడు'తో మాట్లాడుతూ.. ఇప్పటికే బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి జాబితా ప్రకారం యూనిట్లకు రుణాలు జారీ చేయాలని హెచ్చరించినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న జాబితాను పరిశీలించి వీలైన మేరకు మొత్తం పూర్తి చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

**రుణాల మంజూరు తీరు ఇదీ**

| సం॥ | కేటగిరి | లబ్ధిదారుల | గ్రౌండింగ్ |
|---|---|---|---|
| 2015-16 | కాపు | 2,462 | 1,755 |
| 2016-17 | | 2,665 | 2,424 |
| 2017-18 | | 3,132 | - |
| 2015-16 | ఎస్సీ | 3,714 | 2,713 |
| 2016-17 | | 3,518 | 3,211 |
| 2017-18 | | 6,505 | -- |
| 2015-16 | ఎస్టీ | 638 | 529 |
| 2016-17 | | 62 | 603 |
| 2017-18 | | 934 | -- |
| 2015-16 | మైనారిటీ | 1,796 | 579 |
| 2016-17 | | 1,038 | 978 |
| 2017-18 | | 1,953 | - |
| 2015-16 | బీసీ | 3,235 | 2,591 |
| 2016-17 | | 3,020 | 2,421 |
| 2017-18 | | 2,528 | - |

# ధనవంతుల ఆట.. సింహపురి ఇంట



పోటీల్లో ఆడుతున్న క్రీడాకారులు

**గోల్ఫ్.. బిలియర్డ్స్.. ఇదేమిటీ జిల్లాలో లేని క్రీడల పేర్లు చెబుతున్నారు.. పైగా ఇవి ధనవంతులు ఆడే ఆటలు కదా అని అనుకుంటున్నారు కదూ! అయితే మీరు తప్పులో కాలేశారు. ఇవి కోటీశ్వరులు ఆడే ఆటలే. కానీ జిల్లాలో సామాన్యులు కూడా వీటిని ఆడుతున్నారు. అందునా బిలియర్డ్స్ క్రీడ జిల్లాలో ఎన్నో దశాబ్దాలుగా ఉంది. గతంలో ఒక వెలుగు వెలిగింది. ఆంగ్లేయుల పాలనలో జిల్లాలో ఈ క్రీడకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. వారు వెళ్లాక కూడా దీన్ని ఆదరిస్తున్నారు. వారి మాదిరిగానే ఈక్రీడలో పోటీలు నిర్వహిస్తున్నారు. దీని ప్రాచుర్యానికి కృషి చేస్తున్నారు. ఇదీ బిట్రగుంట కేంద్రంగా ఆంగ్లో ఇండియన్లు ప్రవేశపెట్టిన బిలియర్డ్స్ క్రీడ చరిత.**

## ఆంగ్లో ఇండియన్లు తెచ్చిన బిలియర్డ్స

### దశబ్దాలుగా ఆదరణ

న్యూస్‌టుడే, బిట్రగుంట

జిల్లాలో బిట్రగుంట కేంద్రంగా ఆంగ్లేయులు ఎంతో మంది నివసించారు. ఇక్కడి నుంచే వారు నాడు పాలన సాగించారు. పైగా రైల్వే అభివృద్ధికి చిహ్నంగా మారింది. ఈప్రాంతంలో ఉన్న నాటి ఆంగ్లేయులు తమ ఆచార వ్యవహారాలను పాటించేవారు. వీరు జీవన విధానంలో క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చేవారు. అయితే వీరు ఎక్కువగా ఫుట్‌బాల్ ఆడేవారు. దీంతో పాటు ఉన్నత స్థాయిలోని అధికారులు బిలియర్డ్స్ కూడా ఆడేవారు. ఇందుకు వీరు ప్రత్యేకంగా సౌకర్యాలు ఏర్పాటు చేసుకున్నారు. ఆంగ్లేయుల హయాంలోనే జాతీయ స్థాయిలో ఇందులో ఎంతోమంది పోటీల్లో పాల్గొన్నారు. వారు దేశం నుంచి వెళ్లాక ఈక్రీడకు ప్రాధాన్యం తగ్గింది. అయినా ఆనాటి సౌకర్యాలు అలాగే ఉన్నాయి. అయితే దీన్ని ఇప్పటికీ కొంతమంది కొనసాగిస్తున్నారు.

### నిత్యం సాధనకు అవకాశం

ఆటకు ప్రాచుర్యం కల్పించేందుకు ఇన్‌స్టిట్యూట్‌లో సౌకర్యాలు కల్పించారు. ఇందులో ఆసక్తి ఉన్న వారు వచ్చి సాధన చేయవచ్చు. అనుభవం ఉన్న వారు వీరికి సలహా సూచనలు ఇస్తున్నారు. దీంతో ప్రతిరోజు సాయంత్రం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఈక్రీడలో సాధన చేస్తున్నారు. ఇలా దీనికి ఈప్రాంతవాసులు జీవం పోస్తున్నారు. దీనికితోడు ఏటా పోటీలు నిర్వహిస్తున్నారు.



క్రీడలకు వేదిక ఈ రైల్వే ఇన్‌స్టిట్యూట్

ఏటా పోటీలు నిర్వహిస్తున్నారు.

**160 ఏళ్ల నాటి బిలియర్డ్స్ టేబుల్ :** బిట్రగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్న బిలియర్డ్స్ టేబుల్‌కు పెద్ద చరిత్రే ఉంది. 1857లో మద్రాస్‌లో తయారుచేసినట్లు ఆధారాలు ఉన్నాయి. ఆంగ్లో ఇండియన్లు ప్రథమంగా ఈ క్రీడ పట్ల మక్కువ చూపి ఏర్పాటు చేశారని తెలుస్తోంది. ఈప్రాంతంలోని పలువురు జాతీయ స్థాయిలో కూడా రాణించి బిట్రగుంట కీర్తిప్రతిష్ఠలు పెంచారని పెద్దలు చెబుతున్నారు. కాలానుగుణంగా రైల్వే ప్రాధాన్యత తగ్గినందున ఆంగ్లో ఇండియన్లు 60 శాతం మందికి పైగా స్వదేశాలకు వెళ్లిపోయారు. మరో 40 శాతం చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా బిట్రగుంటలో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొనేందుకు వస్తుంటారు. ఆ సమయంలో ఈక్రీడలో పోటీలు నిర్వహిస్తున్నారు.

### నాటి క్రీడలకు జీవం పోస్తున్న సీనియర్ క్రీడాకారులు

బిలియర్డ్స్ క్రీడతో సీనియర్ క్రీడాకారులకు విడదీయలేని బంధముంది. కావలి, నెల్లూరు, బిట్రగుంట తదితర ప్రాంతాల్లో ఉన్నవారు ఏదో ఒక సమయంలో వచ్చి బిలియర్డ్స్ ఆట ఆడుతుంటారు. కొత్తవారిని ప్రోత్సహిస్తుంటారు. దీన్ని సంప్రదాయంగా పాటిస్తున్నారు. సంపన్న వర్గాలు నగరాల్లో సరదా కోసం ఆడే ఈ ఆట బ్రిటీష్ పాలకుల హయాం నుంచి బిట్రగుంటలో ఉందని ఘన చరిత్ర ఉందని సీనియర్ క్రీడాకారులు భావించి ఆటకు ప్రాణం పోస్తున్నారు. కొత్తవారికి ప్రోత్సాహం ఇస్తున్నారు.

**ఏటా పోటీలు :** లుల్లా, శ్యామియేలు, సాబ్జాదా, చంద్రశేఖర్, మధుసూదనరావు, శ్రీనివాసరావు, సీనియర్ క్రీడాకారులు

బిలియర్డ్స్ క్రీడలో అలనాటి ప్రాభవాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇకపై ఏటా బిలియర్డ్స్ పోటీలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎక్కువ మందికి ఆటలో శిక్షణ ఇచ్చి మేటిగా తయారుచేస్తాం. పెద్దలు, క్రీడాకారులు, ప్రోత్సాహకకర్తల సహకారం తీసుకొని వైభవంగా నిర్వహిస్తాం. ఆటను సామాన్యులకు మరింత అందుబాటులోకి తెస్తాం.



# తొలగని మంచు తెర!

సంగంలో గురువారం మంచు తీవ్రత ఎక్కువగా ఉంది. వేకువ జాము నుంచి ఉదయం తొమ్మిదిన్నర గంటల వరకు మంచు తీవ్రత కొనసాగింది. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నెల్లూరు-ముంబయి జాతీయ రహదారి, ఇతర రహదారులపై వాహనాలు దీపాలు వెలిగించుకుని రాకపోకలు సాగించాయి. సంగం ఆనకట్ట మీద వాహనాల రాకపోకలకు మంచు కారణంగా జాప్యం ఏర్పడింది. ఆనకట్ట ఉనికి కనపడనంతగా మంచు కురిసింది. ప్రజలు ఇళ్లలో నుంచి వెలుపలకు రావాలన్నా ఆందోళనకు గురయ్యారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా మంచు కారణంగా అసౌకర్యం ఏర్పడింది. ఉదయం తొమ్మిదిన్నర గంటల తరువాత మాత్రమే మంచు తొలగింది. అప్పటి వరకు ప్రజలు మంచు బాధలకు గురయ్యారు. – న్యూస్‌టుడే, సంగం



ఉదయం తొమ్మిది గంటల వరకు తొలగని మంచు



దీపాలు వేసుకుని వస్తున్న వాహనం



సంగం పంచాయతీ కార్యాలయం వద్ద మంచు కమ్మిన దృశ్యం

# పంచరత్నాలు

- రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డులు అందుకున్న ఉపాధ్యాయినులు
- విధి నిర్వహణలో ఒక్కొక్కరిది ఒక్కో ప్రత్యేకత..

**తమ పనితీరుతో అందరి మన్ననలు పొందారు వారు. అంకితభావంతో విధి నిర్వహణలో రాణిస్తూ.. విద్యార్థులకు బంగరు భవిష్యత్తును అందిస్తున్న వారిని కృషిని ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయినులుగా అవార్డులు ప్రదానం చేసింది. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన నలుగురు ఉపాధ్యాయినులు ఈ అవార్డులు అందుకున్నారు. వారిపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.**



మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి అవార్డు అందుకుంటున్న కలిగిరి కస్తూర్బా ప్రత్యేకాధికారిణి బి.శ్రీలక్ష్మి

## అన్నింటా ఆమె విజయం

### రాష్ట్ర ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిగా కేజీబీవీ ప్రిన్సిపల్‌కు అవార్డు

**కలిగిరి, న్యూస్‌టుడే :** ఒకటా.. రెండా.. ప్రతి అంశంలోనూ కలిగిరి కస్తూర్బా విద్యాలయం ఆదర్శమే.. విద్యాలయంలోని విద్యార్థినులు చదువులో ఉత్తమ ప్రతిభ.. దస్త్రాల నిర్వహణ బాగుండటం.. పాఠశాల నిర్వహణ తీరు.. క్రీడా పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యార్థినులు రాణించడం... దాతల సాయంతో పాఠశాలలో సౌకర్యాలు కల్పించడం.. తదితర కార్యక్రమాల్లో కలిగిరి కస్తూర్బా విద్యాలయం ప్రత్యేకాధికారిణి శ్రీలక్ష్మి తనదైన శైలిలో రాణిస్తున్నారు. ఆమె సొంతూరు పొదలకూరు మండలం మహమ్మదాపురం. 2013లో జరిగిన కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేకాధికారుల నియామక పరీక్షల్లో పాల్గొన్నారు. జిల్లాలో మూడో ర్యాంకు సాధించారు. అలా కలిగిరిలోని కస్తూర్బా విద్యాలయంలో ప్రత్యేకాధికారిణిగా బాధ్యతలు చేపట్టారు.



● కలిగిరిలోని కస్తూర్బాలో ఎస్వోగా శ్రీలక్ష్మి బాధ్యతలు చేపట్టే సమయానికి ఆ విద్యాలయంలో మౌలిక వసతులు సక్రమంగా లేవు. పాఠశాలకు వచ్చే నిధులు సదుపాయాల కల్పనకు సరిపోలేదు. దాతలను అన్వేషించి వారిని ప్రోత్సహించారు. విద్యాలయానికి దాతల సాయంతో ఎన్నో వసతులను ఏర్పాటు చేయించారు. ప్రధానంగా కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన దాత చేకూరి కొండపనాయుడు దాతృత్వంతో జిల్లాలో ఏ కస్తూర్బా విద్యాలయంలో లేని వసతులు ఇక్కడ సమకూర్చారు. విద్యార్థినులకు కావాల్సిన అవసరాలతో పాటు విద్యాలయం మొత్తానికి రంగులు వేయించడం, తల్లిదండ్రులకు విశ్రాంతి గృహం, పాఠశాల ప్రధాన గేటు దగ్గర బస్సులు ఎక్కేందుకు షెడ్ ఏర్పాటు.. క్రీడా సామగ్రి, పాఠశాలకు అవసరమైన కొంత సామగ్రి.. ఇలా ఎన్నో సదుపాయాలు కొండపనాయుడు ద్వారా కల్పించారు.

**విద్యార్థుల ముందంజ :** శ్రీలక్ష్మి ప్రత్యేక చొరవతో నాలుగేళ్లుగా పాఠశాలలోని పదోతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత 95 శాతంగా నమోదైంది. అనేక ప్రతిభ పరీక్షల్లోనూ విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో విజయాలు సాధించారు. వేసవి శిక్షణ శిబిరాలు ఆమె ఆధ్వర్యాన జరిగాయి. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ఇక్కడి విద్యార్థినుల ప్రత్యేకత. ఎస్వోగా పాఠశాల నిర్వహణను చక్కగా నిర్వర్తించారు. పాఠశాల, ఇతరత్రా దస్త్రాల నిర్వహణ చక్కగా చేస్తున్నారు. పిల్లలు, తల్లిదండ్రులు, పాఠశాలలోని ఉపాధ్యాయినులు, సిబ్బందితో సత్సంబంధాలు కొనసాగిస్తూ విద్యార్థినుల బంగరు భవితకు కృషి చేస్తున్నారు. ఆమె ఆధ్వర్యాన జిల్లాస్థాయిలో కేజీబీవీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌మీట్ పోటీలు కలిగిరిలోనే జరుగుతున్నాయి. ఆమె హయంలో కలిగిరి కస్తూర్బా విద్యాలయం అన్నివిధాలా సాధించిన ప్రగతిని గుర్తించిన ప్రభుతం ఆమెకు సావిత్రీబాయి పూలే ఉత్తమ మహిళా ఉపాధ్యాయిని అవార్డును ప్రదానం చేసింది. దీన్ని బుధవారం ఈమె విశాఖపట్నంలో విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి అందుకున్నారు. సన్మానంతో పాటు ప్రశంసాపత్రం, పతకం, ట్యాబ్, రూ.10 వేల చెక్కు అందుకున్నారు.

### చాలా ఆనందంగా ఉంది

బి.శ్రీలక్ష్మి, ప్రత్యేకాధికారిణి, కస్తూర్బా విద్యాలయం, కలిగిరి

తొలిసారిగా రాష్ట్ర ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిగా ఎస్వో కేటగిరీలో అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. మా కుటుంబం, పాఠశాల సిబ్బంది ప్రోత్సాహం, దాతల సహకారం బాగుండటమే అవార్డు రావడానికి ప్రధాన కారణం. దీన్ని అందుకోవడంతో బాధ్యత మరింత పెరిగింది. ముమ్ముందు విద్యాలయం అభివృద్ధికి మరింత కృషి చేస్తాను. రాష్ట్రంలోనే ఈ విద్యాలయాన్ని అన్నివిధాలా మొదటిస్థానంలో నిలిపేందుకు కృషిచేస్తాను.



మంత్రి నుంచి అవార్డు అందుకొంటున్న స్వతంత్రకుమారి

## విశిష్ట సేవలకు గుర్తింపు

న్యూస్‌టుడే, చిల్లకూరు

విద్యాశాఖలో విశిష్ట సేవలందించినందుకు తగిన గుర్తింపు లభించింది. సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్ కింద ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన ఉత్తమ పురస్కారానికి చిల్లకూరు పంచాయతీ పరిధిలోని క్రిష్ణాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వతంత్రకుమారి ఎంపికయ్యారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా బుధవారం విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును అందుకొన్నారు.

చిల్లకూరులోని క్రిష్ణాపురం గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న పారిచర్ల స్వతంత్రకుమారి 1997లో ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. తొలుత చిట్టమూరు మండలంలోని ఆరూరు దళితవాడలోని ప్రాథమిక పాఠశాలలో విధులు చేపట్టారు. అనంతరం చిల్లకూరు మండలంలోని వరగలి, గూడూరు మండలంలోని కాంద్ర, పోటుపాలెం పాఠశాలల్లో పనిచేశారు. ఓజిలి మండలం వజ్జావారిపాలెం నుంచి బదిలీపై 2014లో చిల్లకూరులోని క్రిష్ణాపురం గిరిజన కాలనీ పాఠశాలలో చేరారు. ఇక్కడ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. బడిఈడు పిల్లల్ని గుర్తించి పాఠశాలలో చేర్పించడం, దాదాపు రూ.లక్ష వరకు దాతల నుంచి విరాళాలను సేకరించి పాఠశాల అభివృద్ధికి దోహదపడ్డారు. సొంత నిధులను వెచ్చించి విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రిని అందజేయడంలో చొరవ చూపారు. పాఠశాలలో దాదాపు 35 మంది విద్యార్థులు ఉండేలా, పిల్లలు క్రమం తప్పకుండా బడికి వచ్చేలా ఎనలేని కృషిచేశారు. సహచర ఉపాధ్యాయులతో సఖ్యతగా మెలుగుతూ విద్యాభివృద్ధికి పాటుపడ్డారు. ఈ క్రమంలోనే సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు.

### అవార్డు బాధ్యతను పెంచింది

పి.స్వతంత్రకుమారి, ప్రధానోపాధ్యాయురాలు



సావిత్రిబాయి పూలే అవార్డును అందుకోవడం ఆనందంగా ఉంది. ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు మరింత బాధ్యతను పెంచింది. పేద పిల్లల విద్యాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా. చిట్టమూరు మండలంలోని ఆరూరు పాఠశాలలో చదివే పదోతరగతి విద్యార్థులకు ఏటా క్రమం తప్పకుండా విద్యాసామగ్రిని అందజేస్తున్నా. పుట్టిన రోజు, ఇతరత్రా వేడుకలను వెంకటాచలం మండలంలోని అనాథ శరణాలయంలో దివ్యాంగుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. మండల విద్యాశాఖాధికారి జీసీ మధుసూదన్‌రావు స్ఫూర్తితోనే పాఠశాల అభివృద్ధికి చొరవ చూపుతున్నా.

## ఉత్తమ పనితీరు

### రచనలు, శిక్షణలో మేటి శశి



ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకుంటున్న శశి

**సూళ్లూరుపేట, న్యూస్‌టుడే :** సూళ్లూరుపేట సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో గణిత ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న తన్నీరు శశి బోధనలో మేటి. విద్యార్థినులకు వివిధ రకాల అంశాల్లో తర్ఫీదునిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఆమె పనితీరును ప్రభుత్వం గుర్తించి పలుమార్లు పురస్కారాలు, ప్రశంసలతో అభినందించింది. తాజాగా ఆమెను రాష్ట్రస్థాయి ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిగా ఎంపిక చేసి సావిత్రిబాయి పూలే పురస్కారాన్ని అందుకున్నారు.

### అందుకున్న అవార్డులు. ప్రశంసలు

● ఈమె పనితీరును గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం 2015లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డుకు ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ● ఉత్తమ సేవలు అందించినందుకు 2013లో ప్రభుత్వం నుంచి అప్పటి రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని తీసుకున్నారు. ● నెల్లూరు జూనియర్ ఛాంబర్ నుంచి కూడా ఉత్తమ మహిళ పురస్కారాన్ని అందుకున్నారు. 2011లో ఉగాది పర్వదినం సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టర్ రాంగోపాల్ ఆమె ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంపిక చేశారు. ● 2017లో జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు చేతుల మీదుగా ఉగాది సన్మానం అందుకున్నారు. ● పదో తరగతి పరీక్షల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో పాటు మంచి మార్కులు సాధించినందుకు తన్నీరు శశిని 2004, 2005, 2006లో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ సొసైటీ నుంచి, ఆ శాఖ మంత్రి నుంచి ప్రశంసలు అందుకున్నారు. ● బోధన ఉపకరణాలు తయారీలో ఎస్‌సీఈఆర్టీ వారి నుంచి బహుమతులు అందుకున్నారు. జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలోనూ బహుమతులు తీసుకున్నారు. ● లీడ్ ఇండియా 2020లో శిక్షణ పొందారు. పిల్లలను ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నారు. రీసోర్స్ పర్సన్‌గా కూడా పనిచేశారు. ● జాబిలి తునకలు, స్వర్ణముఖీ సవ్వడులు, దశదిశలు లాంటి కవితలు రాశారు. ఏటా మట్టి వినాయకుల తయారీలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి పర్యావరణ పరిరక్షణ నినాదాన్ని సమాజానికి తెలియజేస్తున్నారు.

## అంకితభావానికి అవార్డు

### బుద్ధిమాంద్యం చిన్నారులకు ప్రత్యేక బోధన

**వెంకటగిరి, న్యూస్‌టుడే :** బుద్ధిమాంద్యం చిన్నారులకు తామేమి చేస్తున్నామో తెలియని పరిస్థితి వారికి ఆసరాగా ఉంటూ వారిలో మార్పు తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు పంచాక్షరి రాజ్యలక్ష్మి. వెంకటగిరి పట్టణం సాలెవీధికి చెందిన చిరుద్యోగి నాగేశ్వరరావు, పుణ్యవతి మూడో కుమార్తె రాజ్యలక్ష్మి తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయంలో బీఎడ్‌లో సహిత విద్య కోర్సును పూర్తి చేశారు. అంతకముందు ఎంఏలో సోషల్ వర్కర్ కోర్సును చదివారు. ఈ కోర్సులో కళంకారీ, తొలుబొమ్మ ప్రదర్శనపై ప్రాజెక్ట్ వర్క్ చేశారు. దీనికి అనుసంధానంగా సహిత విద్య కోర్సును పూర్తిచేశారు. తొలి నుంచి బుద్ధిమాంద్యం, చెవిటి, మూగతో బాధపడుతున్న వారి పరిస్థితిని రాజ్యలక్ష్మి గ్రహించారు. తన సొంత బంధువులు చెవుడు, మూగతో ఇబ్బంది పడటాన్ని గమనించారు. ఇంటి సమీపంలో ఓ చిన్నారి కూడా ఇదే పరిస్థితిలో ఉండటాన్ని గుర్తించి తన వంతుగా వారికి తోడ్పాటునందించారు. సహిత విద్య కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉద్యోగవేటలో ఉండగా వెంకటగిరిలోనే భవిత పాఠశాలలో ఖాళీ ఉండటాన్ని గుర్తించి దరఖాస్తు చేసి ఉద్యోగంలో చేరారు. ఆమె సేవలకు పాఠశాలల్లోని 10 మంది విద్యార్థుల సంఖ్య 18 మందికి చేరింది. వీరికి ప్రతినిత్యం స్పీచ్‌థెరపీ, చెవిటి, మూగవారికి ప్రత్యేక సంజ్ఞల ద్వారా సమస్యను వివరించే విధానం, వారు రోజు దినచర్య కార్యక్రమం నిర్వహణ, తదితర అంశాలపై తర్ఫీదునిస్తున్నారు. జిల్లా నుంచి సహిత విద్యా రీసోర్స్ పర్సన్ విభాగంలో రాజ్యలక్ష్మి ఒక్కరే ఎంపికయ్యారు. విశాఖపట్టణంలో మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయిని పురస్కారాన్ని అందుకున్నారు.



చిన్నారికి స్పీచ్‌థెరపీపై శిక్షణ ఇస్తున్న రాజ్యలక్ష్మి

### ఉన్నత స్థాయికి చేరుకోవడమే లక్ష్యం

– రాజ్యలక్ష్మి, సహిత విద్య రీసోర్స్‌పర్సన్, వెంకటగిరి



ప్రస్తుతం 1 నుంచి 8వ తరగతి స్థాయి విద్యార్థుల వరకు బోధన చేస్తున్నాను. భవిష్యత్తులో 9, 10 తరగతుల వారికి విద్యాబోధన చేయడమే లక్ష్యం. ఇందుకు ఐఈడీఎస్ఎస్ కోర్సు చేసేందుకు సమాయత్తమవుతున్నాను. బుద్ధిమాంద్యం చిన్నారులకు ఎలాంటి విషయాలు తెలియవు. వయస్సు పెరిగిన వారు చిన్నారులతో సమానం. వారితో ఓపికగా సమయం కేటాయించి బోధన చేస్తే నేర్చుకునే శక్తి ఉంటుంది. ప్రధానంగా ఓపిక అవసరం. ఇలాంటి పిల్లలపై ప్రేమతో వ్యవహరిస్తే వారు సంతోషంగా ఉంటారు.

## నిరంతర కృషి ఫలితం

### దక్కిన రాష్ట్రస్థాయి అవార్డు

అను

**మనుముద్రంపేట , న్యూస్‌టుడే :** పేద వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఆమె విద్యార్థులకు ఉపాధ్యాయురాలిగా సేవలందించాలని కలలు కన్నారు. అవి సాకారమయ్యాయి. దాంతో పగలనక, రాత్రనక విద్యార్థులతోనే గడిపారు. నిరంతరం విద్యార్థుల శ్రేయస్సుకు ఆమె చేసిన కృషికి గుర్తింపు లభించింది. ఆమే ఎ.ఎస్.పేట మండలం కస్తూర్బా గాంధీ (కేజీబీవీ)విద్యాలయంలోని ఉపాధ్యాయురాలు కాకుటూరు మాలిని.

కాకుటూరు మాలిని 2009లో ఎ.ఎస్.పేట కేజీబీవీ పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయురాలిగా చేరారు. అప్పటికి పాఠశాల ఏర్పాటై రెండేళ్లయినా విద్యార్థినుల సంఖ్య మాత్రం పెరగలేదు. అంతా 50 మంది లోపే ఉండేవారు. అధికారులు మాత్రం వందమందికి తక్కువ ఉండకూడదని, లేదంటే పాఠశాల మనుగడ కష్టమని చెబుతుండేవారు. దాంతో మాలిని తమ తోటి ఉపాధ్యాయినులతో కలసి ఊరూరా తిరిగేవారు. మధ్యలో బడి మానేసిన ఆడపిల్లల తల్లిదండ్రులతో మాట్లాడేవారు. వారిని ఒప్పించేవారు. ఇలా విద్యార్థినులను ముఖ్యంగా మధ్యలో బడి మానేసిన బాలికలను చేర్పించారు మాలిని. అంతేకాదు విద్యార్థినులకు నూతన ఒరవడితో పాఠాలు చెప్పేవారు. తన సబ్జెక్టులో వందశాతం ఫలితాలతోపాటు విలువలతో కూడిన విద్యను, ప్రయోగాత్మక విద్యను అందించారు.

### అవార్డుకు ఎంపిక

రాష్ట్రప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అవార్డులను ప్రకటించింది. అందులో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి మొత్తం 86 మంది ఈ అవార్డుకు ఎంపికయ్యారు. జిల్లా నుంచి ఐదుగురిని ఈ అవార్డు వరించింది. వారిలో మాలిని ఒకరు. దీంతో పది వేల రూపాయల నగదు, షీల్డ్, బంగారు పతకం, ట్యాబ్, ప్రశంసాపత్రం అందజేశారు.

### మరికొన్ని..



2015లో మాలిని ఉపాధ్యాయురాలిగా రాష్ట్ర అప్లికేషన్ అవార్డును, 2015లో రీజినల్ అప్లికేషన్ అవార్డును పొంది ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అవార్డు రావడానికి తమ పాఠశాల ఎస్వో లక్ష్మీదేవి, తోటి సైన్సు ఉపాధ్యాయురాలు జ్యోతి సహకారం లభించిందని తెలిపారు.





అవార్డును అందుకుంటున్న మాలిని.. విద్యార్థినులకు పాఠాలు బోధిస్తూ..

# హాయ్! బుజ్జీ!!

## నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


honest - ఆనెస్ట్

honor - ఆనర్



కొన్ని రకాల చెట్లున్నాయి...
ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు...
ఎందుకో ఏమిటో?
వెంటనే తెలుసుకోవాలనుందా?
ఆలస్యం దేనికి చదివేయండి మరి!

# ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనొప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.




## సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?


### కనుక్కోండి!



## పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి







## మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

## స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌వివిఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com


## ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

## అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

# టెన్నిస్ రాకెట్లు.. తెలుగు తేజాలు

## జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణింపు

**కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే**

**టెన్నిస్.. కొంచం కష్టమైన ఆట.. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఆడే సౌకర్యం ఉన్న క్రీడ.. శక్తినంతా కూడదీసుకుని బాల్‌ను కొట్టగలగడంతోపాటు, అవతలి కోర్టులోని ప్రత్యర్థిని బురిడి కొట్టించేలా చాకచక్యంగా వ్యవహరించే నైపుణ్యం ఉండాలి. ఈ క్రీడలో ఎంతో మంది దేశానికి చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. సానియా మీర్జా, లియాండర్‌ఫేస్, భూపతి, నాదెండ్ల మనోహర్ తదితర ఎంతోమంది క్రీడాకారులు టెన్నిస్‌కు ప్రాచుర్యం తీసుకొచ్చారు. నిరంతరం సాధన, పట్టుదలతోనే ఈ ఆటలో రాణించగలుగుతారు. దీనికితోడు ఈ క్రీడకు కోచ్ ఆధ్వర్యంలో శిక్షణ కూడా అవసరం. ఇంతటి కష్టమైన ఆటలో ఎంతోమంది బాలబాలికలు రాణిస్తున్నారు. పెద్దగా సౌకర్యాలు లేకున్నా కష్టపడి నైపుణ్యం సంపాదిస్తున్నారు. వీరిలో కొంత మంది పట్టణంలో జరుగుతున్న డీఆర్ మెమోరియల్ 16 సంవత్సరాల లోపు విభాగంలో జరుగుతున్న జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చారు. 14 రాష్ట్రాల నుంచి సుమారు 148 మంది టెన్నిస్ క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన టెన్నిస్ క్రీడాకారులు సత్తాచాటుతున్నారు. వీరికి క్రీడపై ఉన్న ఆసక్తి.. ఇందుకు తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహం, వారు సాధించిన విజయాలు, భవిష్యత్తులో వీరి లక్ష్యాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.**



పోటీలో తలపడుతున్న క్రీడాకారిణులు

### ఐ.పి.ఎస్. కావాలని..



విశాఖపట్నానికి చెందిన రవి, భారతి కుమార్తె **ఎ.జ్ఞానిత** టెన్నిస్‌లో సత్తా చాటుతోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో టెన్నిస్ క్రీడను ఎంచుకుంది. స్టేట్ ఛాంపియన్‌షిప్ 16 సంవత్సరాల లోపు పోటీలు విజయవాడలో జరగగా విజయం సాధించింది. విశాఖపట్నంలో 18 సంవత్సరాల లోపు పోటీల్లోనూ విజేతగా నిలిచింది. భీమవరంలో ద్వితీయ స్థానం,లో నిలిచింది. భువనేశ్వర్‌లో జరిగిన పోటీల్లో 16సంవత్సరాల లోపు , 18సంవత్సరాల లోపు పోటీల్లో విజేతగా, హైదరాబాద్‌లో జరిగిన 18సంవత్సరాల లోపు పోటీల్లో సింగిల్స్, డబుల్స్‌లో విజయాలు సాధించింది. ఎప్పటికైనా ఐ.పి.ఎస్. అయి సమాజానికి సేవా చేయాలనేది తన లక్ష్యమని జ్ఞానిత తెలిపింది.

### గ్రాండ్‌స్లామ్ పోటీల్లో సత్తా చాటుతా



ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన బండారు శ్రీనివాసులు, లావణ్య కుమార్తె **బి.కుందనశ్రీ.** ప్రస్తుతం వీరు తమిళనాడులో ఉంటున్నారు. ఇక్కడ నుంచే టెన్నిస్ పోటీల్లో ఈమె పాల్గొంటుంది. జాతీయ స్థాయిలో ముంబయిలో 12 సంవత్సరాల లోపు పోటీల్లో విజేతగా నిలిచింది. హైదరాబాద్‌లో 14, 16 సంవత్సరాల లోపు విభాగాల్లో విజయం సాధించింది. మధురైలో జరిగిన ఛాంపియన్ షిప్ సిరీస్ 7లో 14, 16 సంవత్సరాల లోపు విభాగాల పోటీల్లో సెమీస్ వరకు వెళ్లింది. తమిళనాడులో ఛాంపియన్‌షిప్ సిరీస్ 16 సంవత్సరాల లోపు పోటీల్లో విజేతగా రాణించింది. తండ్రి శ్రీనివాసులు కోచ్ కావడంతో ఆటలో అన్ని మెలకువలు నేర్చుకుంటుంది. ఎప్పటికైనా గ్రాండ్ స్లామ్ పోటీల్లో పాల్గొనాలనేది తన లక్ష్యమని కుందనశ్రీ చెబుతోంది.

### ఒలింపిక్స్‌లో ఆడాలనేది లక్ష్యం




హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణ, మంజులల కుమార్తె **సంస్కృతి దామెర.** టెన్నిస్‌లో దూసుకుపోతోంది. హైదరాబాద్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ పోటీలు, మైసూరులో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ పోటీల్లో విజేతగా నిలిచింది. ఇండోనేషియాలో జరిగిన ఏసియన్ గేమ్స్‌లో టెన్నిస్ బాండ్స్ బహుమతి సాధించింది. భీమవరంలో 16, 18 సంవత్సరాల లోపు విభాగాల పోటీల్లో విజేతగా, హైదరాబాద్‌లో స్పోర్ట్స్ క్లబ్ పోటీల్లో విజయం సాధించింది. నేషనల్ సిరీస్‌లో పంచగనిలో 16 సంవత్సరాల లోపు పోటీల్లో ద్వితీయ స్థానం, నాందేడ్‌లో జరిగిన సూపర్‌సిరీస్‌లో విజేతగా నిలిచింది. తండ్రి రామకృష్ణ కోచ్ కావడంతో టెన్నిస్‌లో చిన్ననాటి నుంచే నేర్చుకుంది. ఒలింపిక్స్‌లో ఆడి పేరు తెచ్చుకోవడమే నా లక్ష్యమని ఈబాలిక చెబుతోంది.

### వింబుల్డన్ పోటీల్లో విజేతగా కావాలన్నదే లక్ష్యం



కడప జిల్లా పులివెందులకు చెందిన **లక్ష్మీ సాహితిరెడ్డి** టెన్నిస్‌లో రాకెట్‌లా దూసుకెళుతోంది. అంతర్జాతీయ క్రీడాకారిణిని సెరినా విలియమ్స్‌ను స్ఫూర్తిగా తీసుకుని టెన్నిస్‌లో సాధన చేస్తోంది. విశాఖపట్నంలోని ఎస్‌జీఎఫ్‌ఐ అండర్ 16, 18 సంవత్సరాల లోపు పోటీల్లో సింగిల్స్‌లో విజేతగా, డబుల్స్‌లో ద్వితీయ స్థానంలో నిలిచింది. పూనేలో సూపర్‌సిరీస్ అండర్-16లో ద్వితీయ స్థానం, కోయంబత్తూరులో సూపర్ సిరీస్ అండర్-18లో విజేతగా నిలిచింది. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన అండర్ సంవత్సరాల లోపు సింగిల్స్, డబుల్స్‌లో ద్వితీయ స్థానం సాధించింది. ఎప్పటికైనా వింబుల్డన్‌లో విజేతగా కావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు లక్ష్మీసాహితీరెడ్డి తెలిపింది.

### గ్రాండ్‌స్లామ్‌లో రాణిస్తా




విజయవాడకు చెందిన వెంకట నరిసింహారావు, దుర్గాభవాని కుమార్తె **టి.చంద్రకళ.** ప్రస్తుతం చెన్నైలో నివాసం ఉంటున్నారు. తమిళనాడు నుంచే ప్రాతినిధ్యం వహిస్తోంది. శ్రీలంక ఏషియన్ టోర్నమెంట్‌లో గెలుపు, రాయపూర్ ఏషియన్ టోర్నమెంట్‌లో అయిదో స్థానం, భీమవరంలో జరిగిన ఛాంపియన్‌షిప్ సిరీస్ 18 సంవత్సరాల లోపు పోటీల్లో సెమీస్ వరకు వెళ్లింది. చెన్నైలో జరిగిన ఛాంపియన్‌షిప్ సిరీస్ 18 సంవత్సరాల లోపు పోటీ, మైసూరులో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ పోటీలు, హైదరాబాద్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ పోటీల్లో విజేతగా నిలిచింది. పంచగని సూపర్ సిరీస్ 16 సంవత్సరాల లోపు పోటీల్లో సెమీస్ వరకు వెళ్లింది. గ్రాండ్‌స్లామ్ పోటీల్లో రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చంద్రకళ తెలుపుతోంది.

### అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటా




హైదరాబాద్‌కు చెందిన అజయ్‌కుమార్, దీపిక కుమార్తె **సంజన సిరివల్లి.** టెన్నిస్‌లో అంతర్జాతీయ క్రీడాకారిణి సెరినా విలియమ్స్ స్ఫూర్తితో క్రీడల్లో రాణిస్తోంది. రాయపూర్‌లో నిర్వహించిన ఏషియన్ గేమ్స్, అస్సోంలోని జోరాట్‌లో నిర్వహించిన నేషనల్ సరీస్‌లో విజేతగా నిలిచింది. ఏషియన్ గేమ్స్‌లో ద్వితీయ స్థానం, అస్సోంలోని గువాహటి సూపర్‌సిరీస్ 16 సంవత్సరాల లోపు విభాగంలో ద్వితీయ స్థానం, హైదరాబాద్‌లో జరిగిన ఛాంపియన్‌షిప్ సిరీస్ అండర్-18లో విజేతగా, ఔరంగాబాద్‌లో జాతీయస్థాయి పోటీల్లో డబుల్స్‌లో విజేతగా నిలిచింది. అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలనేది తన లక్ష్యమని సంజన సిరివల్లి చెబుతోంది.

### టాప్ 100 మంది క్రీడాకారుల్లో స్థానం దక్కాలని



హైదరాబాద్‌కు చెందిన జోగేష్, శృతి కుమార్తె **బి.స్మృతి.** టెన్నిస్ కోర్టులో దిగిదంటే ప్రత్యర్థి గుండెల్లో రైళ్లు పరుగెత్తాల్సిందే. కజికిస్తాన్‌లో జరిగిన పోటీల్లో క్వార్టర్స్ వరకు వెళ్లగలిగింది. బంగ్లాదేశ్, బహరిలో ఐటీఎఫ్ పోటీల్లో డబుల్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. హైదరాబాద్‌లోని నేషనల్ సిరీస్‌లో ద్వితీయ స్థానం, నాందేడ్‌లో జరిగిన సూపర్‌సిరీస్ అండర్-18లో విజేతగా, పంచగనిలో సూపర్ సిరీస్ 16సంవత్సరాల లోపు పోటీల్లో డబుల్స్‌లో విజేతగా, హైదరాబాద్‌లో ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో విజేతగా నిలిచింది. కోచ్ గణేష్ శిక్షణలో టెన్నిస్‌లో బాగా రాణించి అంతర్జాతీయంగా టెన్నిస్ క్రీడాకారులు 100 మంది జాబితాలో ఉండాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్మృతి తెలిపింది.

### టెన్నిస్ క్రీడను నిర్వహించే స్థాయికి ఎదుగుతా



నెల్లూరు జిల్లాకు చెందిన ప్రవీణ్, కవిత కుమారుడు **హితేష్.** తండ్రి ప్రవీణ్‌ది నెల్లూరు కాగా, తల్లి కవిత కావలి పట్టణ వాసి. వీరు చెన్నైలో స్థిరపడ్డారు. తమిళనాడు నుంచి టెన్నిస్ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భీమవరంలోని ఛాంపియన్‌షిప్ సిరీస్ 18 సంవత్సరాల లోపు పోటీల్లో విజేతగా, పంచగని సూపర్ సిరీస్‌లో 16 సంవత్సరాల లోపు పోటీల్లో ద్వితీయ స్థానం, బెంగళూరులో జరిగిన స్పోర్ట్స్ అకాడమీ 18 సంవత్సరాల లోపు పోటీల్లో ద్వితీయ స్థానం, కోయంబత్తూరులో జరిగిని ఛాంపియన్‌షిప్ సిరీస్ 16 సంవత్సరాల లోపు పోటీల్లో విజేతగా, చెన్నైలో అండర్16లో విజేతగా నిలిచాడు. కోచ్ రాజీవ్ శిక్షణలో టెన్నిస్‌లో బాగా రాణిస్తున్నాడు. ఎప్పటికైనా జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలను నిర్వహించే స్థాయికి ఎదగాలనేదే తన లక్ష్యమని చెబుతున్నాడు.

# అన్నారెడ్డిపాళెం నుంచి బుచ్చిరెడ్డిపాళెంకి దూరం 47.5 కి.మీ

**అన్నారెడ్డిపాళెం(సంగం), న్యూస్‌టుడే :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం, బుచ్చిరెడ్డిపాళెం గ్రామాలు అత్యంత సమీప గ్రామాలు. ఈ రెండింటి మధ్య కేవలం నాలుగు కి.మీ దూరం మాత్రమే ఉంటుంది. అయితే ఘనత వహించిన గనుల శాఖ అధికారులు మాత్రం వీటి మధ్య 47.59 కి.మీ దూరం ఉన్నట్లుగా నిర్ధరించారు. దీంతో గురువారం సంగం పోలీసులు విస్తు పోయారు. అన్నారెడ్డిపాళెంలో పోలేరమ్మ మాన్యం సమీపంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయనే సమాచారం రావడంతో గురువారం సంగం ఎస్సై వేణు తన సిబ్బందితో కలసి అన్నారెడ్డిపాళెంకి వెళ్లారు. అక్కడ మట్టి తవ్వకాలు చేస్తున్న జేసీబీని, నాలుగు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. అన్నారెడ్డిపాళెం నుంచి బుచ్చిరెడ్డిపాళెంలో ఇటుక బట్టీల తయారీకి ఈ మట్టిని తరలిస్తున్నారు. వీటిని ఎస్సై వేణు పోలీసుస్టేషన్‌కు తరలించారు. వాహనాలు తరలించిన తరువాత ట్రాక్టర్ల యజమానులు తమకు మట్టి తవ్వకాలు జరిపేందుకు అనుమతి ఉందంటూ కొన్ని అనుమతి పత్రాలు తీసుకువచ్చారు. గనుల శాఖ నుంచి ఈ పత్రాలు మంజూరయినట్లుగా ఇందులో వివరాలు ఉన్నాయి. అయితే అన్నారెడ్డిపాళెంలో మట్టిని తవ్వి తరలిస్తుంటే, గ్రావెల్ తరలింపునకు అనుమతి ఇచ్చినట్లుగా అనుమతి పత్రంలో ఉంది. నాలుగు కి.మీకి బదులు 47.59 కి.మీ దూరం! ఇదే సమయంలో ఈ అనుమతి పత్రాల్లో అన్నారెడ్డిపాళెం నుంచి బుచ్చిరెడ్డిపాళెంకి గ్రావెల్ తరలించేందుకు అనుమతించినట్లుగా ఉంది. ఈ



జాతీయ రహదారి మీద వస్తున్న జేసిబీ, ట్రాక్టర్లు

రెండు గ్రామాల మధ్య 47.59 కి.మీ దూరం ఉన్నట్లు నమోదయి ఉంది. కొన్ని పత్రాల్లో అన్నారెడ్డిపాళెం నుంచి జండాదిబ్బకు గ్రావెల్‌ను తరలించేందుకు అనుమతించినట్లుగా ఉంది. ఈ రెండు గ్రామాల మధ్య వాస్తవంగా రెండు కి.మీ దూరం ఉంటుంది. గనుల శాఖ మాత్రం 39 కి.మీ దూరం ఉన్నట్లుగా నమోదు చేసి ఉంది. ఇదే సమయంలో ట్రాక్టర్ల సిబ్బంది వద్ద ఖాళీ పత్రాలు కనిపించాయి. వీటిని కంప్యూటర్ కేంద్రాలకు తీసుకువెళ్లి అక్కడ అనుమతులు పొందుతామని వారు సమాధానం చెప్పారు.

అన్నారెడ్డిపాళెం, బుచ్చిరెడ్డిపాళెం, జండాదిబ్బల మధ్య ఊహకు అందని రీతిలో దూరాన్ని నమోదు చేయడం అనుమానంగా ఉందని, దీంతో గనుల శాఖ నుంచి పూర్తిస్థాయిలో అనుమతులు తీసుకు రావాలని ట్రాక్టర్ల సిబ్బందికి సూచించినట్లు ఎస్సై వేణు తెలిపారు. అప్పటివరకు మట్టి తవ్వకాలకు అనుమతించేదిలేదని తెలిపారు.

# చంద్రన్న ప్రిస్కూల్‌గా అంగన్‌వాడీ కేంద్రాలు : మంత్రి నారాయణ

**నెల్లూరు (సంక్షేమం) ,** న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను త్వరలో చంద్రన్న ప్రిస్కూల్‌గా నామకరణం చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు అనిల్‌గార్డెన్‌లో అంగన్‌వాడీ టీచర్లతో గురువారం మంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, ఉన్నతస్థాయిలో ఎదగాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాలను గతేడాది విలీనం చేశామన్నారు. ప్రాథమిక విద్య అనేది 0 నుంచి 3 సంవత్సరాల వరకు నర్సరీ, 3 నుంచి 4 సంవత్సరాల వరకు ఎల్.కె.జి., 4నుంచి అయిదు సంవత్సరాల వరకు యు.కె.జి. చదివించాలన్నారు. అయితే అంగన్‌వాడీ కేంద్రంలో గతంలో అందరికి ఒకే బోధనా విధానం ఉండేదన్నారు. దీంతో నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రయోగాత్మకంగా అంగన్‌వాడీ కేంద్రాలను కలిపి బోధన అందిస్తున్నామన్నారు. ఈ కేంద్రాలను అధునాతన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ విజయవంతం కావడంతో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని 110 మున్సిపాల్టీలలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామీణ మండలాల్లో కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కొందరు ప్రతిపక్ష రాజకీయ నాయకులకు తాము చేస్తున్నా విధానం చూసి వారికేమి అర్థం కావడం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రిస్కూల్‌గా మారిస్తే, తమ విద్యాసంస్థల వ్యాపారం దెబ్బతింటుంది కదా? ఎందుకు తాము ఈ విధానం అమలుచేస్తున్నామో వారికి అర్థం కావడం లేదన్నారు. తాము పేదరికం నుంచి వచ్చామని, అందుకే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు, ఇంగ్లిషు బోధన చేసేలా



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పిల్లలు, అంగన్‌వాడీ టీచర్లు వివిధ రెయిమ్స్ పాడి వినిపించారు. ఈకార్యక్రమంలో పి.డి. ప్రశాంతి, ఆసుపత్రి అభివృద్ధి సంస్త ఛైర్మన్ చాట్ల నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనురాధ, కన్సెల్టెంట్ ప్రసన్న, సి.డి.పి.ఒ.లు, సూపర్‌వైజర్లు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హోరీహోరీగా టెన్నిస్ పోటీలు

**కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని విట్స్ కళాశాలలో జాతీయ టెన్నిస్ పోటీల క్వార్టర్స్ ఫైనల్స్ గురువారం హోరాహోరీగా సాగాయి. డీఆర్ మెమోరియల్ 16 సంవత్సరాల లోపు టెన్నిస్ పోటీలు నాలుగో రోజు క్వార్టర్స్ ఫైనల్స్ జరిగాయి. నాలుగో రోజు బాల బాలికల సింగిల్స్, డబుల్స్ పోటీలు జరిగాయి. శుక్రవారం బాలికల సింగిల్స్ సెమీఫైనల్స్ ఉదయం తొమ్మిది గంటలకు, బాలుర సింగిల్స్ సెమీఫైనల్స్ ఉదయం 10.30 గంటలకు, బాలికల డబుల్స్ ఫైనల్స్ పోటీలు మధ్యాహ్నం 1.30 గంటలకు, బాలుర డబుల్స్ ఫైనల్స్ 2.30 గంటలకు పోటీలు జరగనున్నాయి. ఈపోటీలను చీఫ్ రెఫరీ సోమనాథ్, టోర్నమెంటు ఛైర్మన్ విద్యాధర్‌రెడ్డి, విశ్వోదయ రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి, టోర్నమెంటు అధ్యక్షులు లక్ష్మీనరసారెడ్డి, డైరెక్టర్ లిఖిత్‌రెడ్డి, కార్యనిర్వాహకులు అనుమలశెట్టి రామకృష్ణ, విజయ్‌శంకర్‌రెడ్డి పర్యవేక్షించారు. టెక్నికల్ కమిటీ పీడీలు ఆర్.మాల్యాద్రి, పి.ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

# పంట ఎండిపోయిందని ప్రాణం పోయింది

**గొట్టుప్రోలు (నాయుడుపేటపట్టణం), న్యూస్‌టుడే:** నాయుడుపేట మండలం గొట్టుప్రోలు గ్రామ పంచాయతీ రాచర్ల వారి కండ్రిగకు చెందిన రైతు యనమల అంకులయ్య (52) గురువారం మృతి చెందారు. స్థానిక రైతులు తెలిపిన వివరాల మేరకు అంకులయ్యకు స్థానికంగా ఐదెకరాల పొలం ఉంది. అందులో కొన్ని రోజుల కిందట వరి నాటారు. పొలాల్లోని బావిలో ఫిల్టర్‌పాయింటులో నీరు అయిపోవడంతో పంట ఎండుముఖం పట్టింది. దీంతో రూ.50 వేలకు పైగా పెట్టిన పెట్టుబడితో పంట నిలువునా ఎండిపోయింది. పంట ఎండిందని స్థానిక రైతులతో వాపోతూ వారం పది రోజులుగా అంకులయ్య సరిగా ఆహారం తీసుకోలేదు. అప్పులు ఎలా తీర్చాలని ఆవేదన చెందాడు. గురువారం ఉదయం ఒక్కసారిగా ఆయన వాంతులు చేసుకుని పడిపోవడంతో నాయుడుపేటలోని రామసుబ్బయ్య ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు నరాలు దెబ్బతిన్నాయని, చెన్నై వెళ్లాలని తెలడపంతో అంబులెన్సులో తీసుకెళ్తుండగా తడ వద్ద మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అంకులయ్య మృతిపై స్థానిక సర్పంచి, మండల మాజీ తెదేపా అధ్యక్షుడు పల్లమాల రాజారెడ్డి రెవెన్యూ అధికారులకు తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగినేని కృష్ణయ్య చేరుకుని మృతదేహాన్ని సందర్శించారు. చంద్రన్న బీమాద్వారా నగదు పొందేందుకు సమాచారం చేరవేశారు.

# వీఆర్‌ఏపై దాడి కేసులో వ్యక్తి అరెస్ట్

**పెళ్లకూరు, న్యూస్‌టుడే:** పెళ్లకూరు మండలం పునబాక గ్రామ రెవెన్యూ సహాయకుడిపై దాడి కేసులో ఇదే గ్రామానికి చెందిన యాగాని బెన్నీని పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల మేరకు.. పెళ్లకూరు గ్రామంలో శ్మశాన స్థలం విషయమై వివాదం నెలకొంది. ఇందులో కొంత భాగం బెన్నీ ఆక్రమిస్తున్నట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో స్థానికంగా ఉన్న వీఆర్‌ఏ ప్రసాద్, వీఆర్‌వో ఖలీల్ గ్రామంలో బుధవారం విచారణ కోసం వెళ్లారు. అక్కడే ఉన్న బెన్నీ వీఆర్‌ఏపై దాడి చేశాడు. ఈ ఘటనపై బాధితుడు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై హనీఫ్ కేసు నమోదు చేసి గురువారం నిందితుడిని అదుపులోకి తీసుకుని నాయుడుపేట కోర్టులో హాజరుపరిచారు.

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

**మధ్యాహ్నం**

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

## ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 కిర్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పులిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవీ – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవీ – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవీ – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

## ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

**SVBC — ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

**భక్తి TV — ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

**ZEE తెలుగు — ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

**maa — ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

**GEMINI — ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

**HBO — ఉదయం:** 06-00 ది నెక్ట్స్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్పూక్స్: ది గ్రేటర్ గుడ్.



# నువ్వు సాగులో మెలకువలు



నూనె గింజల పంటల్లో నువ్వు ప్రధాన పంట. రబీ సీజన్లో జలవనరుల ఆధారంగా విస్తారంగా సాగు చేసేందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. విత్తనం ఎంపిక, సాగులో పాటించాల్సిన మెలకువలను ఊటుకూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఇ.అరుణ, జి.కరుణాసాగర్ సూచించారు.

**నేలలు:** మురుగు నీరు నిలవని తేలికపాటి నేలలు శ్రేష్ఠం. ఆమ్ల, క్షార గుణాలున్న నేలలు సాగుకు అనువు కాదు.

**విత్తనం, విత్తే పద్ధతి:** ఎకరాకు 2.5 కిలోల విత్తనం కావాలి. విత్తనానికి మూడింతల ఇసుక కలిపి గొర్రుతో వరుసల్లో విత్తుకోవాలి.

**విత్తనశుద్ధి:** కిలో విత్తనానికి 3 గ్రాములు థైరమ్ లేదా కాప్టాన్ లేదా మాంకోజెబ్‌తో విత్తనశుద్ధి చేయాలి.

**విత్తే దూరం:** వరుసల మధ్య 30 సెం.మీ, మొక్కల మధ్య 10 సెం.మీ. ఉంచి విత్తుకోవాలి.

**రకాలు:** నల్లగింజ రకాలు గౌరి, మాధవి, వైఎల్ఎం-11, వైఎల్ఎం-17, వైఎల్ఎం-66, తెల్ల గింజ రకాలు రాజేశ్వరి, శ్వేతాతిల్, హిమ.

**ఎరువులు:** ఎకరాకు 24 కిలోలు నత్రజని (54 కిలోలు యూరియా), 8 కిలోలు భాస్వరం, (50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్), 8 కిలోలు పొటాష్ (14 కిలోలు మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. నత్రజని సగ భాగం, పూర్తి భాస్వరం, పొటాష్ ఎరువులను ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి. మిగతా సగభాగం నత్రజని ఎరువును విత్తిన నెల రోజులకు కలుపు తీసిన తరువాత వేసుకోవాలి. భాస్వరం ఎరువును సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో వాడినప్పుడు అదనంగా కాల్షియం, గంధకం లభించి దిగుబడి పెరుగుతుంది.

**నీటి యాజమాన్యం:** విత్తిన వెంటనే మొదటి తడిఇవ్వాలి. విత్తిన 35-40రోజుల నుంచి 65-70 రోజుల వరకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి.

**కలుపు నివారణ, అంతరకృషి:** పెండిమిథాలిన్ ఎకరాకు ఒక లీటరు చొప్పున విత్తిన వెంటనే లేదా మరుసటి రోజు పిచికారి చేయాలి. మొక్కలు మొలిచిన 15 రోజులకు అదనపు మొక్కలను తీసివేయాలి. విత్తిన 20-25 రోజులకు గొర్రుతో అంతరకృషి చేయాలి.

**పంట కోత:** ఆకులు పసుపు రంగులోకి మారి రాలటం ప్రారంభమైన తరువాత 75 శాతం కాయలు లేత పసుపు వర్ణంలోకి వచ్చినప్పుడు పైరు కోయాలి. కోసిన పంటను కట్టలుగా కట్టి తల్లకిందులుగా పెట్టాలి. 5 లేదా 6 రోజులు ఎండిన తరువాత కట్టెలతో కొట్టి నూర్పిడి చేయాలి. గింజల్లో తేమ తగ్గే వరకు ఎండలో ఆరబెట్టాలి. గోనె సంచుల్లో నిల్వ చేయాలి. సంచులపై మలాథియాన్ పొడి చల్లాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

# ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జళ్ళు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.
★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.
★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.
★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

# మైనార్టీ విద్యార్థులకు జూనియర్ కళాశాల

## రూ.21 కోట్ల వ్యయంతో వాటర్‌ప్లాంట్: మంత్రి నారాయణ



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

**నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే:** మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి నగరంలోని జెండావీధిలోని పీఎస్ఎం పాఠశాల ఆవరణలో రానున్న విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కళాశాలను ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 7 లక్షల మంది ప్రజలకు కేవలం రూ.2కే 20 లీటర్ల మినరల్ వాటర్‌ను అందజేస్తామని, ఇందుకు రూ.21 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ పనులు కేవలం నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గురువారం నగరంలోని 43వ డివిజన్ కోటమిట్టలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'జన్మభూమి-మాఊరు' ద్వారా ప్రజల వద్దకు అధికారులు వచ్చి వెంటనే సమస్యలను పరిష్కరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కోటమిట్టలో రూ.4 కోట్లతో నిర్మించనున్న షాదీమంజల్‌ను రానున్న రంజాన్‌కు ప్రారంభించేలా తక్షణం పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నగర మేయర్ అభ్యర్థన మేరకు అవసరమైతే మరో రూ.50 లక్షలు లేదా రూ.కోటి అదనంగా అందజేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ, తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇమాములు, మౌజాములకు నెలవారీ గౌరవేతనం ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. నగర ఇన్‌చార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలో అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు చేస్తామన్నారు. నగర మేయరు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం రూ.840 కోట్లు మంజూరు చేసిందన్నారు. అనంతరం కోటమిట్టలో నిర్మించనున్న షాదీమంజిల్ నమూనా చిత్రాన్ని మంత్రి, బీద, మేయరు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర పాలకసంస్థ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనురాధ, కమిషనర్ అలీంబాషా, జీహెచ్ఎంసీ ఛైర్మన్ చాట్ల నరసింహారావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత, జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు మొయినుద్దీన్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, నాయకులు మునాఫ్, కువ్వారపు బాలాజీ, జాఫర్, జరీనాసుల్తానా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సర్టిఫికెట్ ఇస్తేనే నిజమైన సంక్రాంతి: ముద్రగడ

**కోవూరు, న్యూస్‌టుడే:** కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల వారికి బీసీ సర్టిఫికెట్ ఇస్తేనే నిజమైన సంక్రాంతి అని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం తెలిపారు. పట్టణంలోని జిల్లా లారీ యజమానుల సంఘం కార్యాలయానికి గురువారం ఆయన వచ్చారు. ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిన్నారెడ్డి, నారాయణ స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు చంద్రన్న కానుకలు ఇస్తున్నారని ఈ సంక్రాంతి నుంచి బీసీ రిజర్వేషన్లు అమలయ్యేలా కాపులకు కానుక ప్రకటించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ముద్రగడ

కాపు రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపాల్సిన అవసరం లేదన్న వంకతో మభ్య పెట్టడంతోపాటు కాపు జాతిని అణగదొక్కాలని కొందరు చూస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని చెప్పినా అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి రిజర్వేషన్ బిల్లును కేంద్రాన్ని ఒప్పించి అమలు చేయాలని కోరారు.

# యువతి అపహరణకు యత్నం

**స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు :** తాళ్లతో చేతులు కట్టేసి.. నోట్లో గుడ్డలు కుక్కేసి ఉన్న ఓ యువతి రోడ్డుపై పరుగులు తీస్తోంది. తన చేతులకున్న కట్లు విప్పాలని మూగ సైగలు చేస్తూ కనిపించిన వారిని అడుగుతోంది.. ఇదేదో సినిమాలో సంఘటన కాదు.. నగరంలోని పప్పులవీధి కంసాలి వీధిలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. ఎక్కడ నుంచి వచ్చిందో. . ఎలా వచ్చిందో తెలియదుగానీ.. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఉన్న ఓ యువతి మధ్యాహ్నం 2 గంటల సమయంలో కంసాలివీధిలో ఓ సోడా బండి వద్ద ఉన్న యువకుడి వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చి తాళ్లకట్లను విప్పాలని మూగసైగలతో ప్రాధేయపడింది. అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామం నుంచి తేరుకున్న ఆ యువకుడు భయపడిపోయి ఆ చుట్టుపక్కల ఉన్న పెద్ద వారికి విషయాన్ని తెలిపాడు. వారు వచ్చి ఆ యువతి చేతికి ఉన్న కట్లు విప్పి నోటిలో ఉన్న గుడ్డలు తీసివేశారు. ఆ యువతిని వివరాలు అడుగగా ఎంతో ఒత్తిడిలో భయపడిపోయిన ఆమె తన వివరాలను సైతం చెప్పలేకపోయింది. చుట్టుపక్కల మహిళలు, కొందరు పెద్దవారు యువతిని పక్కనే ఉన్న అరుగుపై కూర్చొనిబెట్టి నీరు తాగించారు. కొంత సేపటికి ఆ అమ్మాయి తేరుకుంది. ఇంతలో ఆమెకు సంబంధించి ఏమైనా ఆధారాలు వెతకగా. . అక్కడే పక్కనే ఓ ద్విచక్రవాహనం కనిపించింది. ఆ యువతి మెడలో ఉన్న ఐడెంటెంటీ కార్డు, వాహనంలో ఉన్న కొన్ని పత్రాలపై ఉన్న ఫోన్ నెంబర్లకు స్థానికులు ఫోన్ చేయగా ఆ యువతికి సంబంధించిన ఓ మహిళ అక్కడకు వచ్చారు. తాను ఆ యువతికి పెద్దమ్మనని, బాలాజీనగర్‌లో ఉంటామని తెలిపారు. యువతి నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతోందని, ఆమెది చిత్తూరు జిల్లాలోని ఓ నగరమని పేర్కొన్నారు. తనను కొందరు తలపై కొట్టి తీసుకుపోవాలని చూశారని, వారి నుంచి తప్పించుకున్నాని ఆ యువతి చెప్పింది. మరి ఆ యువతి ఎలా వచ్చింది, ఆ ద్విచక్ర వాహనం ఎవరిది.. ఇలా స్థానికుల మదిలో అనేక ప్రశ్నలు రేగినప్పటికీ యువతి వచ్చిన మహిళ తన బంధువేనని చెప్పడంతో వారు ఆమెతో పంపించారు. ఓ యువతిని కిడ్నాప్ చేయబోయారంటూ ఆప్రాంతమంతా కలకలం రేగింది. దీంతో ఎక్కడ చూసిన ఇదే చర్చ జరిగింది.

# హత్య కేసులో వీడిన చిక్కుముడి

**చిట్టేడు(కోట), న్యూస్‌టుడే:** మండలం చిట్టేడు పంచాయతీ పరిధిలోని రామాపురంలో బుధవారం రాత్రి జరిగిన శ్రీనివాసులు హత్య కేసులో నిందితుడైన సోదరుడు చెంగయ్య పోలీసులు ఎదుట లొంగిపోయాడు. చెంగయ్య, శ్రీనివాసులు అన్నదమ్ముల పిల్లలు. వీరు రామాపురంలో కాపురం ఉంటున్నారు. చెంగయ్యకు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. శ్రీనివాసులుకు వివాహం కాలేదు. ఈ క్రమంలోనే శ్రీనివాసులుకు తన భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానం చెంగయ్యను పీడిస్తోంది. ఈ విషయమై ఎన్నో పర్యాయాలు వివాదాలు జరిగాయి. చివరికి శ్రీనివాసులును హత మార్చాలని పథకం పన్నాడు. అందులో భాగంగానే బుధవారం రాత్రి చిట్టేడులో శ్రీనివాసులు, మరో వ్యక్తితో కలిసి మద్యం తాగడాన్ని చెంగయ్య గుర్తించాడు. వెంటనే చెంగయ్య రామాపురం పొలిమేరలో కాపు కాశాడు. ఇంటికి వస్తున్న శ్రీనివాసులును గొడ్డలితో చెంగయ్య దారుణంగా నరికి హత్య చేశాడు. వెంటనే చెంగయ్య కాలినడకన హత్యకు వినియోగించిన గొడ్డలితో కోటకు వచ్చి పోలీసులకు లొంగిపోయాడు. హత్యకు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు. అనుమానంతోనే శ్రీనివాసులును హత్య చేశానని నిందితుడు చెంగయ్య పోలీసులకు వెల్లడించాడు. ఈ విషయమై సీఐ సత్యనారాయణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సమగ్ర విచారణ జరుపుతున్నామన్నారు. శ్రీనివాసులు శవాన్ని బాలిరెడ్డిపాళేనికి తరలించి మరణానంతర పరీక్షలు నిర్వహించి కుటుంబీలకు అప్పగించారు.

# సీఐపై ఫేస్‌బుక్‌లో అనుచిత వ్యాఖ్యలు

**కావలి, న్యూస్‌టుడే:** ఒకటో పట్టణ సీఐ రోశయ్యపై అనుచిత వ్యాఖ్యలతో రాజ్ రాజ్ అనే తప్పుడు ఫేస్‌బుక్ ఖాతాలో పెట్టడడం పట్టణంలో సంచలనంగా మారింది. విషయం తెలుసుకున్న ఒకటో పట్టణ సీఐ రోశయ్య విచారణ చేపట్టగా వైకుంఠపురంలోని భాజపా పట్టణ అధ్యక్షులు రంగారెడ్డి సోదరుడు కుమారుడు శ్రీనివాసులురెడ్డి ఖాతాగా గుర్తించారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తనకు సంబంధం లేదని, ఫేస్‌బుక్‌లో పెట్టిన ఫోను నంబరు ఆధారంగా విచారణ చేయాలని కోరారు. దీంతో పోలీసులు ఆదిశగా విచారణ చేపట్టారు. పెట్టిన పోస్ట్ ఆధారంగా పరిశీలించగా పట్టణంలోని వైకుంఠపురంలో నివసిస్తున్న బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ప్రసన్నకుమార్ ఫోను నుంచి పెట్టినట్లు నిర్ధారించారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ప్రసన్నకుమార్ ఇంటికి వెళ్లగా అతను లేకపోవడంతో తల్లిదండ్రులను తీసుకెళ్లి విచారించారు. ప్రసన్నకుమార్ ఎక్కడ ఉన్నాడో తెలపాలంటూ వారిని విచారించి సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. ప్రసన్న కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# పంటల పరిరక్షణకు చర్యలు: కలెక్టరు



రైతులతో మాట్లాడుతున్న కలెక్టరు

**దగదర్తి,న్యూస్‌టుడే:** పంటలు సక్రమంగా పండేందుకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టరు ముత్యాలరాజు రైతులకు భరోసా ఇచ్చారు. గురువారం దగదర్తి డీఎం కాలువకు సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎం కాలువ పరిధిలోని రైతులకు సాగునీటి సమస్యలు తీర్చేందుకు నీరు- చెట్టు పథకంలో తొమ్మిది పనులకు రూ.1.29 లక్షలు మంజూరు చేశామన్నారు. డీఆర్ కాలువ ద్వారా దగదర్తి, బోగోలు, కావలి మండలాల్లోని 17 చెరువుల ద్వారా 16,230 ఎకరాలు సాగవుతుందని తెలిపారు. నీరు-చెట్టు పథకంలో 3200 పనులకు రూ.455 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లాలో సాగునీటి కాలువల పెండింగు పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు. నెల్లూరు బ్యారేజీ నిర్మాణాన్ని మార్చికి, సంగం బ్యారేజీ పనులను జూన్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. సోమశిల, కండలేరు జలాశయాల పరిధిలో రైతులకు అవసరమైన సాగునీరు ఉందన్నారు. నీటిని మోటార్లతో తోడే వారిని కట్టడి చేసేందుకు అధికారులతో బృందాలను ఏర్పాటుచేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ డీఎం కాలువకు నీరు విడుదలతో 10 రోజుల ముందే సంక్రాంతి వచ్చిందన్నారు. డీఎం కాలువకు సాగునీరు విడుదల చేయడంతో రైతులు టపాసులు పేల్చి సందడి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు డైరక్టరు రవీంద్రనాయుడు, పెన్నార్ డెల్టా ఆయకట్టు ఉపాధ్యక్షులు సుబ్బానాయుడు , ఇరిగేషన్ శాఖ అధికారులు, బోగోలు, కావలి, దగదర్తి మండలాల రైతులు పాల్గొన్నారు.

# రుణాల మంజూరుపై కంట్రోల్ రూం ఏర్పాటు



వివిధ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడుతున్న జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి

**నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే:** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌లకు 2015-16, 2016-17, 2017-18 రుణాలు గ్రౌండింగ్ కాకుండా పెండింగ్‌లో ఉన్న యూనిట్లు మంజూరయ్యేలా జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందుకు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌హాలులో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. దీనిలో వివిధ కార్పొరేషన్ల అధికారులు 4వ తేదీ నుంచి ఈనెల 11వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు. లబ్ధిదారుల ఆయా బ్యాంకులకు వెళ్లి యూనిట్ల గ్రౌండ్ చేయుటకు అవసరమైన దరఖాస్తులు పూర్తిచేసుకోవాలని, లబ్ధిదారులకు ఏవైనా సమస్యలుంటే కంట్రోల్ రూంలో అందుబాటులో ఉండే అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఎస్సీ కార్పొరేషన్ కె.శ్రావణి(8074019535), శిల్ప(9000097330), కాపు కార్పొరేషన్ జి.సౌజన్య(8555856155), కె.ఆదినారాయణ(9440203000), బీసీ కార్పొరేషన్ పి.సరస్వతి(9949881280), ఐటీడీఏ కె.కిషోర్ బాబు(7036670251), పి.శాంతి స్వరూప్(9848832817)లను నేరుగా కలిసినా, ఫోన్‌చేసి లబ్ధిదారుల రుణాల వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులతో జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి సమావేశమై తగిన సూచనలు, సలహాలిచ్చారు.

# తల్లిదండ్రులు మందలించారని యువకుడి ఆత్మహత్య

**వరకవిపూడి(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే:** వ్యసనాలకు లోనుకావద్దని తల్లితండ్రులు మందలించినందుకు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన తోటపల్లిగూడూరు మండలంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వరకవిపూడి పంచాయతీ శివరాంపురం గ్రామానికి చెందిన పేడూరు గణేష్ (19) వ్యసనాలకు బానిసయ్యాడు. దీంతో తల్లితండ్రులు దురలవాట్లు మానుకోవాలని మందలించడంతో మనస్తాపంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకృష్ణారెడ్డి తెలిపారు.

# ఇసుక అక్రమరవాణా కేసులో ఏడుగురి అరెస్టు



డ్రైవర్లను చూపుతున్న ఎస్సై వెంకటేశ్వరరావు

**తడ, న్యూస్‌టుడే:** తమిళనాడుకు అక్రమంగా ఇసుక తరలించిన కేసులో ఏడుగురు డ్రైవర్లను తడ ఎస్సై వెంకటేశ్వరరావు గురువారం అరెస్టు చేశారు. నెల్లూరు నుంచి తమిళనాడు పరిధిలోని ఆరంబాకానికి ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్‌లను కారూరు చెక్‌పోస్టు వద్ద, ఇసుక డంప్ వద్ద లోడింగుకు సిద్ధంగా ఉన్న లారీని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఎక్కడైనా అక్రమంగా ఇసుక గుట్టల నిల్వ ఉన్నట్టు, తమిళనాడుకు రవాణా చేస్తున్నట్టు గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. తడ అవతలి వైపు గ్రామాలకు ఇసుక తీసుకెళ్లేందుకు తహసీల్దారు అనుమతి తప్పనిసరన్నారు. అక్రమ రవాణా సాగిస్తూ తొలిసారి పట్టుబడితే రూ.1లక్ష , ఒకసారికి మించి దొరికితే వాహనాలు వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆయనతోపాటు ఏఎస్సై సుబ్రమణ్యంరాజు, కానిస్టేబుల్ అల్లాభాషా తదితరులున్నారు.




One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithams & square root based calculations for excellent score.

ప్రతిభ

# What is 'Compressibility factor'?

## States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

### 2 Marks Questions

**Q:** Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

**A:** $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

**Q:** Calculate Kinetic energy of 5 moles of $N_2$ at 27°C.

**A:** $K.E. = \frac{3}{2}\ nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

**Q:** Which of the gases diffuses faster among $N_2$, $O_2$ and $CH_4$? Why?

**A:** At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. $CH_4$ diffuses faster as it has least molecular mass (16 g/ mole).

**Q:** Calculate RMS speed, most probable speed of $CO_2$ gas at 27°C.

**A:** $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2 = 3.36 \times 10^2$ m/sec

**Q:** State Dalton's law of partial pressures.

**A:** At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases ($P_1$, $P_2$)

$P_{total} = P_1 + P_2$

**Q:** What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

**A:** 298.15 K temperature & 1 bar Pressure.

**Q:** Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

**A:** $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

**Q:** What is critical temperature? Give its value for $CO_2$.

**A:** The temperature above which any gas can not be liquified by applying any pressure.

$T_C$ of $CO_2$ = 30.98°C

**Q:** What is Surface tension? Give its units in SI System.

**A:** The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : $Nm^{-1}$

**Q:** What is coefficient of viscosity? Give its units in SI system.

**A:** The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS $m^{-2}$

$F = n.A.\frac{du}{dz}$

**Q:** What is "Compressibility factor"?

**A:** The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

Z = 1. $Z = \frac{PV}{nTR}$

**Q:** What is "Boyle's temperature"?

**A:** The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

**Q:** Give Vander Waals equation of state.

**A:** $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume, T = absolute temp., R = Universal gas constant

**Q:** What is "disproportionation reaction"? Give 1 example.

**A:** The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

**Q:** State the "Law of multiple proportions".

**A:** When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & $CO_2$

**Q:** Give 2 redox reactions related to environment.

**A:** ★ Use of liquid $H_2$ as fuel

★ Development of OZONE hole by CFCs.

**Q:** What do you mean by "Significant figures"?

**A:** Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

**Q:** Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

**A:** (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

**Q:** The empirical formula (E.F.) of a compound is $CH_2O$. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

**A:** E.F. = $CH_2O$

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

**Q:** Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

**A:** a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O_2}$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x + 4 (–2 ) = 0

∴ x = +6

**Q:** Calculate normality of $H_2SO_4$ solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

**A:** $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N





**Q:** Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of $H_2SO_4$?

**A:** 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

**Q:** What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

**A:** a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

**Q:** What are "intensive" and "extensive" properties?

**A:** **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

**Extensive property:** The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

**Q:** The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

**A:** $\Delta G° = -2.303\ RT\log K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

**Q:** State 3rd law of thermodynamics.

**A:** The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

**Q:** Define "Enthalpy".

**A:** The total heat content of a system at constant pressure & temperature.

**Q:** Define "Entropy", "Standard molar entropy".

**A:** **Entropy:** The degree of disorderness of molecules of the system.

**Standard molar entropy:** The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

**Q:** What is "Gibbs energy"?

**A:** The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

**Q:** Enthalpies of formation of CO, $CO_2$, $N_2O$ and $N_2O_4$ are –110, –393, 81 and 9.7 K.J $mol^{-1}$ respectively. Find the value of $\Delta_rH$ for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

**A:** $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

= –778 K.J

**Q:** What is "homogeneous equilibrium"?

**A:** The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer:

ANS Sankara Rao

Subject Expert

**Q:** What is "heterogeneous equilibrium"?

**A:** The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

**Q:** What is meant by "dynamic equilibrium"?

**A:** The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

**Q:** Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

**A:** $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

$pH = -\log [5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

= –[0.6990 – 2] = 1.3010

**Q:** Calculate pH of $10^{-8}$ M NaOH.

**A:** $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

**Q:** Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

**A:** $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

**Q:** Define pH.

**A:** Negative logarithm of $H^+$ ion concentration pH = –log [H+]

**Q:** What is "Solubility Product"?

**A:** The product of concentration of Cations & Anions present in saturated salt solution.

**Units:** $(moles/lit)^n$

**Q:** 50 ml of $NH_4OH$ & 25 ml of 2M $NH_4Cl$ were mixed to make a buffer. What is its pH if its $Pk_b$ is 4.8

**A:** $pOH = pk_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

**Q:** All the bronsted bases are Lewis bases. Explain.

**A:** Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where $NH_3$ can accept a proton ($H^+$) and donates lone pair of electrons to $H^+$ ion. So $NH_3$ is Bronsted base as well as Lewis base.

**Q:** Classify the following solutions of salts into acidic and basic A*l*$Cl_3$, $Na_2CO_3$, $CuSO_4$, $CH_3COONa$.

**A:** **Acidic:** $CuSO_4$ & A*l*$Cl_3$

**Basic:** $CH_3COONa$ & $Na_2CO_3$

**Q:** What are 'London Forces'?

**A:** Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

# 'yap lap map' would mean...?

*In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).*

ప్రతిభ

## BANK EXAMS
### REASONING

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

### CODED INEQUALITIES

**(Old Pattern):**

**Model-I:**

Some statements given followed by two or three conclusions. For example:

**1.** Statement: E > A = B ≥ C ≤ H > N

**Conclusions:** I. E > N  II. C < E

**Solution:**

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

**Model-II:**

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

**For example:**

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

**1. Statements:** E$V, K#V, K©P, W@P, W#X

**Conclusions:** (i) X ★ V  (ii) W # K

**Solution:**

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

**Statements:** E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

**Conclusions:** (i) X < V  (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

### New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

**For example:**

**1.** Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F  2) F, B, E, C, A, D


3) C, D, E, B, F, A  4) D, C, B, E, A, F

5) D, C, E, F, B, A

**Solution:**

For these type of questions students should always go through each choice, making it time consuming.





Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

*Ans: Choice (3)*

**2.** Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤  2) ≤, <, =, ≥, <

3) ≥, >, =, ≤, <  4) <, ≤, =, ≥, <

5) =, ≤, <, ≥, >

**Solution:**

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

*Ans: Choice (3)*

**3.** Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, =  2) ≥, >  3) <, ≥

4) ≥, =  5) None

**Solution:**

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

*Ans: Choice (1)*

### Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

**For example:**

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

**1.** Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) #  2) %  3) $  4) ★  5) @

**Solution:**

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

*Ans: Choice (3)*

**2.** In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D

2) D $ F # A $ L # K % B

3) M $ F @ D @ B # K ★ A

4) D % Q $ F # A @ B @ T

5) None of these

**Solution:**

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

*Ans: Choice (2)*

### CODING & DECODING

**(Old Pattern):**

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

**For example:**

According to a certain code,

| | Sentences | Codes |
|---|---|---|
| 1 | focus on your goal | lap tap cap gap |
| 2 | successful people have goal | sap pap lap zap |
| 3 | people depends on happiness | gap sap yap map |
| 4 | your happiness have memories | pap nap tap yap |

**1.** 'Focus have memories' would be written as

1) sap pap tap  2) cap lap yap

3) pap map cap  4) map zap nap

5) pap nap cap

**Solution:**

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

*Ans: Choice (5)*

**2.** 'yap lap map' would mean

1) happiness on goal

2) people goal happiness

3) successful depends focus

4) goal depends happiness

5) None of these

**Solution:**

'yap lap map' is the code for 'happiness goal depends'.

*Ans: Choice (4)*

**Condition based:**

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

| Digit | 4 | 7 | 1 | 8 | 2 | 6 | 0 | 9 | 3 | 5 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Code | W | R | Q | M | D | U | K | E | Z | I |

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

**Note:**

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

**1.** 20375826

1) #KZRIMD©  2) U★ZRIMDD

3) UKZRIMDD  4) D★ZRIMDU  5) None

**Solution:**

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

*Ans: Choice (2)*

**2.** 35724910

1) ZIRDWEQ&  2) @IRDWEQ&

3) &IRDWEQ@  4) &IRDWEQK  5) None

**Solution:**

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

*Ans: Choice (3)*

*(To be continued...)*

# స్వచ్ఛ లోపం..!

**దేశవ్యాప్త పోటీలో పుర, నగరపాలక సంస్థ పాఠశాలల ఉత్తీర్ణత ప్రశ్నార్థకం**

**శుద్ధినీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ బాగున్నా నివేదిక జారీ చేయని అధికారులు**

**విద్యాశాఖ పరిధిలో అర్హత సాధించింది 48 మాత్రమే**

**కామన్ పరీక్షలకు మూడునెలల ముందు నుంచే విద్యార్థులను సన్నద్ధం చేస్తుంటారు ఉపాధ్యాయులు. అదే పాఠశాలలకు పరీక్ష పెడితే.. వారు ఎంత ముందచూపుతో వ్యవహరించాలో పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. వారి ఏమరపాటుకు ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'స్వచ్ఛ విద్యాలయ 2017-18' పోటీలో పుర, నగరపాలక సంస్థ పాఠశాలల ఉత్తీర్ణత ప్రశ్నార్థకంగా మారింది. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా అటు పుర, నగరపాలక సంస్థ అధికారులు, ఇటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ పోటీపై దృష్టి నిలపకపోడంతో ఆశలు సన్నగిల్లాయి. పోటీలో అర్హత అంశాలైన శుద్ధినీరు, మరుగుదొడ్ల నిర్వహణ బాగున్నా.. వీటికి ఆయా అధికారులు ప్రధానంగా నీటిపరీక్షల నివేదికలు జారీ చేయలేదు. ఈ దిశగా ప్రధానోపాధ్యాయులు సైతం అప్రమత్తం కాలేదు.**

– న్యూస్‌టుడే, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు(విద్య)


తాగేందుకు గ్లాసులు లేవు..

◆ వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి వసతి ఉంది. అందులోనూ శుద్ధి నీరు. విద్యార్థులకు ఎలాంటి తాగునీటి అవస్థలు లేవు. మరుగుదొడ్ల నిర్వహణ బాగుంటుంది. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు సొంత డబ్బులు వెచ్చించి ఓ వ్యక్తిని నియమించుకొని మరుగుదొడ్లు శుభ్రం చేయిస్తున్నారు. ఈ రెండు ప్రమాణాలే స్వచ్ఛ విద్యాలయకు అర్హతలు. కానీ ఈ పాఠశాల ఎంపిక కాని పరిస్థితి. ఇందుకు ప్రధాన కారణం ఏంటంటే.. ఆ పాఠశాలలో తాగునీరు స్వచ్ఛత నీటి ప్రమాణాల పత్రాన్ని నగరపాలక సంస్థ అధికారులు జారీ చేయకపోవడం.

◆ రామ్మూర్తినగర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల్లోని తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ బాగుంటుంది. ఈ పాఠశాల కూడా స్వచ్ఛ విద్యాలయ పోటీలో ఉన్నా ఎంపికయ్యేది మాత్రం అనుమానాస్పదమే. దీనికి కూడా నగరపాలక సంస్థ అధికారులు నీటి పరీక్షల నివేదికలు జారీ చేయలేదు.

◆ నగరంలోని కేఎన్ఆర్ పాఠశాల విద్యా ప్రమాణాలు, సత్ఫలితాలను సాధించడంలోనే కాకుండా మౌలిక వసతుల్లోనూ ముందంజలో ఉంది. ఇక్కడ విద్యార్థులకు శుద్ధి నీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయి. మరుగుదొడ్ల నిర్వహణ బాగుంటోంది. ఈ పాఠశాల కూడా స్వచ్ఛ విద్యాలయ పోటీలో ఉంది. మరి గెలుస్తోందో, లేదో వేచిచూడాల్సిందే.


కొళాయిల వద్ద అపరిశుభ్రత

### ఎంపిక ఇలా..

స్వచ్ఛభారత్, స్వచ్ఛవిద్యాలయ పురస్కార 2017-2018ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఈ పురస్కారం ఎంపికకు దరఖాస్తు చేసుకోవచ్చు. పాఠశాలలో తాగునీరు, నీటి వసతి, మరుగుదొడ్లు, సబ్బుతో చేతులు పరిశుభ్రం చేసుకోవడం, తాగునీటిని అందించే పథకాల నిర్వహణ, తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని స్వచ్ఛ విద్యాలయకు ఎంపిక చేస్తారు. దీనికోసం ప్రభుత్వం స్వచ్ఛవిద్యాలయ యాప్‌ను ప్రవేశపెట్టింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అందులో పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ, శుద్ధి చేసిన తాగునీటి అందజేత ఫొటోలతో వివరాలు నమోదు చేయాలి. శుద్ధి నీటిని విద్యార్థులకు అందజేస్తున్న క్రమంలో ఆ నీటిని పరీక్షించి పత్రాలను నమోదు చేయాల్సి ఉంటుంది. జిల్లా స్థాయి పాఠశాలల ఎంపిక, అనంతరం రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ ఎంపికలుంటాయి. మొత్తంగా జాతీయ స్థాయిలో 100 పాఠశాలలను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన పాఠశాలకు రూ.50 వేలు నగదు ప్రోత్సాహక బహుమతితో పాటు ప్రశంసాపత్రాలను అందజేస్తారు.



నగరంలోని ఓ పాఠశాలలో మరుగుదొడ్ల వద్ద అపరిశుభ్రత

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో 50 ప్రాథమిక పాఠశాలల్లో తొమ్మిది ఉర్దూ, 15 ఉన్నత, రెండు ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. వీటిలో దాదాపు 10 వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వ బడులంటేనే లోపించిన పారిశుద్ధ్యం, తాగేందుకు నీరు లేని దుస్థితి ఉంటాయని ప్రచారం కొనసాగుతుండేది. కొంత కాలంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో ఆ పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది. రాజీవ్ విద్యామిషన్ ద్వారా అన్ని బడుల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగి ఉన్నాయి. స్థానిక సంస్థలు, ప్రభుత్వ నిధులతో పాటు స్వచ్ఛంద సంస్థలు, పూర్వవిద్యార్థులు, దాతల సహకారం, తదితర వాటితో పాఠశాలలో శుద్ధి చేసిన తాగునీటిని అందించే మోటార్లు, ప్లాంట్లు అందుబాటులోకి వచ్చాయి. అయితే పలుచోట్ల నిర్వహణ లోపం.. కార్పొరేషన్ చర్యలు చేపట్టకపోవడం, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. తాగునీటి ప్లాంట్లు మరమ్మతులకు నోచుకోక మరుగున పడ్డాయి. దాంతో విద్యార్థులకు శుద్ధిచేసిన తాగునీరు అందని పరిస్థితి నెలకొంది.

### మన పాఠశాలలు ఎంపికయ్యేనా..

జిల్లా వ్యాప్తంగా నెల్లూరు కార్పొరేషన్‌తో పాటు అన్ని మున్సిపాలిటీల్లో 156 ప్రాథమిక, 64 హైస్కూల్ పాఠశాలలున్నాయి. ఒక్క నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోనే 50 ప్రాథమిక, 15 వరకు ఉన్నత పాఠశాలున్నాయి. వీటిలో విద్యార్థులకు అందజేస్తున్న తాగునీటి పరీక్షలు నిర్వహించలేదు. అవి లేకుండానే మరుగుదొడ్ల ఫొటోలు, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకుంటున్న ఫొటోలతో పాటు నీటి పరీక్ష వివరాలు లేకుండానే యాప్‌లో వివరాలను పాఠశాలల ఉద్యోగ సిబ్బంది నమోదు చేశారు. నీటి పరీక్ష వివరాలు లేకుంటే స్వచ్ఛ విద్యాలయకు అర్హత కోల్పోయినట్లేనని కొందరు ఉపాధ్యాయులు చెబుతున్నారు. నీటి పరీక్ష చేసి నివేదిక పత్రాన్ని కార్పొరేషన్ అధికారులు ఇవ్వకపోవడంతో నామమాత్రంగా వివరాలను యాప్‌లో నమోదు చేసినట్లు కొంత మంది పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. అనేక పాఠశాలల ఉపాధ్యాయులు స్వచ్ఛ విద్యాలయపై అసలు శ్రద్ధ చూపలేదనే ఆరోపణలు ఉన్నాయి.

### హవ్వ.. నవ్విపోదురు!

జాతీయ స్థాయిలో పాఠశాలలకు అందిస్తున్న స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలకు జిల్లాలోని 2,817 పాఠశాలలు అర్హతకు నోచుకోలేదు. పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, విద్యార్థులకు తాగునీటి వసతి, మరుగుదొడ్లు, తదితర వసతులు ఉంటే అవి ఈ పురస్కారాలకు అర్హత ఉంటుంది. కనీస వసతులు లేక అసలు పోటీకి అర్హత సాధించనివి 500లకు పైగానే ఉన్నాయి. పోటీకి అర్హత సాధించినా.. తాగునీటి పరీక్షల నివేదికలను దరఖాస్తుతో పొందుపరచకపోవడంతో 2,817 పాఠశాలలు అర్హత సాధించలేదు. నివేదికలు జోడించాల్సిన విషయాన్ని ఇటు ప్రధానోపాధ్యాయులు, అటు సంబంధిత అధికారులు దృష్టిసారించలేదు. ఫలితంగా పోటీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. కేవలం 48 పాఠశాలలు మాత్రమే పోటీకి ఎంపికయ్యాయి. ఈ విషయమై సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి కె.విశ్వనాథ్ మాట్లాడుతూ జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కార పోటీలో జిల్లాకు చెందిన 48 పాఠశాలలే ఎంపికయ్యాయని చెప్పారు.



# ఆకట్టుకునేలా పక్షుల పండగ ఏర్పాట్లు : జేసీ

**సూళ్లూరుపేట, న్యూస్‌టుడే :** సూళ్లూరుపేట వేదికగా ఈనెల 7 నుంచి మూడురోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌లో సందర్శకులను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ఇంతియాజ్ పేర్కొన్నారు. సూళ్లూరుపేటలో పండగ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆయన గురువారం రాత్రి విచ్చేశారు. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పండగ ఏర్పాట్లను పరిశీలించి, జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, ఫెస్టివల్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ పరసా రత్నం, తదితరులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్‌కు సంబంధించిన పనులు పూర్తి కావచ్చయని చెప్పారు. సూళ్లూరుపేటతోపాటు అటకానితిప్ప, నేలపట్టు, భీమునివారిపాళెంలో పండగను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సూళ్లూరుపేటలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. స్థానిక కళాకారులకు కూడా ఇందులో అవకాశం కల్పిస్తామని చెప్పారు. పండగ నిర్వహించే కళాశాల మైదానంలో ప్రభుత్వ, ప్రైవేటు స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.


ఏర్పాట్లపై చర్చిస్తున్న జేసీ ఇంతియాజ్, వాకాటి, పరసా, తదితరులు

### సందడి చేయనున్న సినీ, టీవీ కళాకారులు

సాంస్కృతిక కార్యక్రమాలకు సినీ, టీవీ కళాకారులు వస్తున్నారని జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్లు కోటి, తమన్ హేమచంద్ర, భార్గవి, హన్సిక తదితరులు వస్తారన్నారు. భీమునివారిపాళెంలో బోటు షికారుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. నేలపట్టులో గతేడాది కన్నా ఈ దఫా సందర్శకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా చిన్నారి ల్లలను ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. అటకానితిప్ప వద్ద కూడా సందర్శకులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సూళ్లూరుపేట నుంచి నేలపట్టు, అటకానితిప్ప, భీమునివారిపాళెం వెళ్లేందుకు సందర్శకులకు ఉచితంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని వివరించారు. శుక్రవారం నుంచి జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, అధికారులు సూళ్లూరుపేటలో అందుబాటులో ఉంటారని తెలిపారు. సూళ్లూరుపేటలో పక్షుల పండగ నిర్వహిస్తున్న దృష్ట్యా దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాల్లో 7, 8, 9వ తేదీల్లో పాఠశాలలకు సెలవులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

### ఐదుగురు మంత్రుల రాక

ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ఐదుగురు మంత్రులు రానున్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. పర్యటక శాఖ మంత్రి అఖిలప్రియ, ఇన్‌ఛార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి, వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పురపాలక మంత్రి పొంగూరు నారాయణ, అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు వచ్చే అవకాశం ఉన్నట్లు ఆయన వివరించారు. ఆయన వెంట ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, పురపాలక ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, నాయుడుపేట ఆర్డీవో శీనానాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు, డీఎస్పీ రాంబాబు, తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరు

## సంగంలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

**సంగం, న్యూస్‌టుడే :** సంగంలో ఈ నెల 11, 12 తేదీల్లో జిల్లా స్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు ఎం.తేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వింజం శ్రీహరి జ్ఞాపకార్థం ఈ పోటీలు తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ జట్లను నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు.

# అసాధ్యాలు సీఎం చంద్రబాబుతోనే సుసాధ్యం : ఆనం


చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న ఆనం, అధికారులు, నాయకులు

**ఆత్మకూరు, న్యూస్‌టుడే :** అసాధ్యాలు సుసాధ్యం చేయగల శక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంతమని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి గోదావరి-పెన్నారుల అనుసంధానానికి పూనుకున్నట్లు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం అందుకు ఉదాహరణ అన్నారు. గోదావరి జలాలు కృష్ణానదికి తెచ్చి, కృష్ణా జలాలు సోమశిలకు తరలించి వర్షాభావం ఉన్నా జిల్లాలో పంటలు పండేలా చేసినట్లు తెలిపారు. గోదావరిలో వృథాగా పోయే మూడువేల టీఎంసీలలో కనీసం 300 టీఎంసీలు తరలించడం ద్వారా రాష్ట్రం కరవురహితంగా మారుతుందని తెలిపారు. జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా ఆయన ఆత్మకూరు మండలంలోని పడకండ్ల, ఎన్నువాడ గ్రామసభల్లో పాల్గొన్నారు. పడకండ్లలో 251 పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. పడకండ్లకు తారురోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. పొదుపు గ్రూపులకు పెట్టుబడి నిధి ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. పడకండ్లలోని గ్రూపులకే ఇప్పటి వరకు రూ. 25 లక్షలు అందజేశామన్నారు. నియోజకవర్గంలో 3,780 ఇళ్లు మంజూరు చేశామని మరో 500 ఇళ్లు చేయనున్నట్లు తెలిపారు. గతంలో రుణమాఫీ చేసినపుడు ఉమ్మడి రాష్ట్రంలో రైతుల అప్పులు రూ. 11,600 కోట్లు మాత్రమేనని తెలిపారు. నేడు రాష్ట్రంలోని 13 జిల్లాల్లోనే రూ. 24 వేల కోట్ల రుణాలు మాఫీ అయినట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నా అన్న మాట ప్రకారం రుణమాఫీ చేశారని, రైతుల అప్పులకు రూ. 10 శాతం వడ్డీ కూడా చెల్లిస్తున్నట్లు తెలిపారు. గతంలో రుణమాఫీ కేంద్రప్రభుత్వం చేయగా ప్రస్తుతం కేవలం రాష్ట్రం మాత్రమే ఆ భారం భరించాల్సి వచ్చిందని తెలిపారు. చంద్రన్న బీమాతో కుటుంబాలకు బాసటగా నిలిచినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వమే రూ. 397 కోట్ల ప్రీమియం చెల్లించి ఈ పథకం రూ. 15కే ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చేస్తోందన్నారు. ఈ సమావేశంలో ఏపీఐడీసీ ఛైర్మన్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజలను చైతన్యం చేసేందుకే జన్మభూమి కార్యక్రమమని తెలిపారు. సమస్యలు గ్రామసభల దృష్టికి తీసుకువచ్చేలా అధికారులను, నాయకులను ప్రభుత్వం పంపిందని తెలిపారు. ఈ అవకాశం ఉపయోగించుకోవాలన్నారు. ఎన్‌డీసీసీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. మాజీ ఎమ్మెల్యే శ్రీహరినాయుడు, ఆర్డీవో బాపిరెడ్డి, సర్పంచి రాములమ్మ మాట్లాడారు. ఆత్మకూరు పట్టణం, రూరల్ మండలాల తెదేపా అధ్యక్షులు పెంచల చౌదరి, డాక్టర్ ఆదిశేషయ్య, ప్రధానకార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఐ.వి రమణారెడ్డి, నాయకుల నరసయ్య, మల్లిక్‌రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు, తహశీల్దారు. ఎంపీడీవో ఇతర అధికారులు పాల్గొన్నారు. చంద్రన్న కానుక, రుణమాఫీ పత్రాలు, చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు.

### జన్మభూమితో సంక్షేమ పథకాలు చేరువ

**చేజర్ల :** జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతాయని ప్రజలు ఆదాయాన్ని పెంచుకొనేందుకు వెసలుబాటు కలుగుతుందని తహశీల్దారు ఎస్ఎం హమీద్ అన్నారు. చేజర్ల మండలం బోడిపాడులో గురువారం నిర్వహించిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఆత్మగౌరవం, విద్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేకాధికారి సుధాభారతి సమీక్షించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ పత్రాలు. పెట్టుబడి రాయితీ, చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషనుకార్డులు అందజేశారు. శాఖల వారీగా అధికారులు పథకాల గురించి వివరించారు. తూర్పుకంభంపాడు, బోడిపాడు గొల్లపల్లి, గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు సల్మాషిరీన్, ఎంపీడీవో మాణిక్యం, తహశీల్దారు ఎస్ఎం హమీద్, డీటీ రామకృష్ణ, కొమ్మి అరుణ, రావి రాజ్యలక్ష్మి, మండల అధికారులు పాల్గొన్నారు.

### పక్షపాతం వద్దు : ఎమ్మెల్యే

**గుంపర్లపాడు, జమ్మవరం(అనుమసముద్రంపేట) :** అధికారులు ప్రజలకు ఏ పార్టీ వారైనా సేవలు అందించాల్సి ఉంది. అధికార పార్టీ వారికి ఒక విధంగా, ఇతర పార్టీల వారికి మరోలా పక్షపాతంగా విధులు నిర్వహించరాదని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి అన్నారు. ఏఎస్.పేట మండలం జమ్మవరం, గుంపర్లపాడు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరిగాయి. గుంపర్లపాడు గ్రామసభకు ఎమ్మెల్యే హాజరయ్యారు. సమావేశంలో పథకాలను ఎంపీడీవో రమణయ్య వివరించారు. పలు శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను వివరించారు. ఆ సమయంలో జడ్పీటీసీ సభ్యురాలు హాజరత్తమ్మ మాట్లాడుతూ మండలంలో తమ పార్టీ వారికి ఏ పనులు జరగడం లేదన్నారు. ఒక్క పేద కుటుంబానికి రుణం మంజూరు చేయించుకోలేకపోయామన్నారు. అధికార పార్టీలో మాత్రమే పేదలు ఉన్నారా, తమ పార్టీ తరపున పలు దఫాలు వినతిపత్రాలు ఇచ్చినా ఏ పథకం మంజూరు కావడం లేదని ఆరోపించారు. అదే సమయంలో మండల వైకాపా అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు పి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్క పనీ తమ వారికి చేయడం లేదన్నారు. కనీసం పింఛన్లు అర్హులైన వారున్నా ఇవ్వడం లేదని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు సమన్యాయం చేయాలన్నారు. ఒకపైపే పనిచేస్తే రాబోయే రోజుల్లో ఇబ్బంది పడతారని హెచ్చరించారు. ఉన్న నీటిని పెన్నా డెల్టా వారికి ఒప్పందం మేరకు సరఫరా చేస్తుండటం వల్ల మెట్ట ప్రాంత రైతులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతోందన్నారు. రాబోయే రోజుల్లో వైకాపా అధికారంలోకి వస్తుందని, మన రైతులకు పూర్తిస్థాయిలో నీరిచ్చి న్యాయం జరిగేలా చేస్తామని అన్నారు. అనంతరం గ్రామరైతులు తమ చెరువుకు సోమశిల ఉత్తర కాలువ నీటిని ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామానికి కె.ఎస్ రోడ్డు నుంచి తారురోడ్డు మంజూరు చేయించాలని కోరారు. సర్పంచి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ సభ్యురాలు హాజరత్తమ్మ, మండల ప్రత్యేకాధికారిణి నారాయణమ్మ, ఎంపీడీవో రమణయ్య, తహశీల్దారు నాగరాజు, డాక్టరు గోపీనాథ్, మంజుల, అన్ని శాఖల అధికారులు, ఏఈలు, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


అధికారులతో వాగ్వాదం చేస్తున్న సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు హాజరత్తమ్మ

**మర్రిపాడు :** మర్రిపాడు మండలం కంపసముద్రం, ఏపిలగుంట, పల్లవోలులో గురువారం జన్మభూమి-మావూరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలను వినియోగదారులకు అధికారులు పంపిణీ చేశారు. పలు సమస్యలపై అర్జీల రూపంలో ప్రజలు అధికారులకు విన్నవించారు. పింఛన్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులలో తప్పులున్నా వాటిని సరిచేయాలని అధికారులను కోరారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చారు. కాలనీలకు, మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు రాక అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. తిక్కవరం, కంపసముద్రం, ఏపిలగుంటలలో తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మండల ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యంరెడ్డి, తహశీల్దారు పద్మావతి, ఎంపీడీవో చంద్రశేఖర్, సర్పంచి, హజరత్తయ్య, ఉప సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వలసల నుంచి రక్షించండి

## నాలుగు గ్రామాల ప్రజల విన్నపం

**ఆత్మకూరు, న్యూస్‌టుడే :** ఐదేళ్లుగా చెరువులోకి సాగునీరు చేరలేదు. సజావుగా పంటలూ లేవు. ఇన్నాళ్లూ ఎలాగోలా కాలం వెళ్లదీశాం. ఇక ఈ కష్టాలు ఎదుర్కొనలేం. ఇప్పటికే కూలీలు వలసపోతున్నారు. ఇక మా వంతు వస్తోంది. సాగునీరు అందించి మా కష్టాలు తీర్చండి. జన్మభూమి- మావూరు గ్రామసభకు వచ్చిన మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, అధికారులకు బొటికర్లపాడు రైతుల విన్నపమిది. దాంతో అధికారులు రైతులతో కలసి ఆనం గండ్లవీడు చెరువు పరిశీలించారు. 2,300 ఎకరాల పైనే ఆయకట్టు అవసరాలు తీర్చగల ఈ చెరువు గత నాలుగేళ్లుగా నిండలేదు. దాంతో పంటల సాగు లేదు. అరకొర వర్షాలకు పంటలు సాగు చేసినా చేతికందింది లేదు. దాంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ఈ చెరువుకు 3 కిలోమీటర్ల దూరంలో ఉత్తరకాలువ ఉంది. ఈ కాలువపై ఎత్తిపోతల ఏర్పాటు చేయడం ద్వారా తమ సమస్య పరిష్కరించాలని రైతులు కోరారు. చెరువును పరిశీలించిన అనంతరం ఆనం అధికారులతో సమాలోచనలు చేశారు. ఈ చెరువుతో పాటు వెంగంపల్లి, పల్లిపాడు, రామానాయుడుపల్లి చెరువులకు శాశ్వత సాగునీటి వసతి అందుబాటులోకి తెచ్చేందుకు మేలైన మార్గం పరిశీలన చేయాలని సూచించారు. తగిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి సమస్య తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా రైతుల అవసరాలు తీర్చిన గండ్లవీడు చెరువుకు ఆధారమైన కావేరి వాగు నీరు పై ప్రాంతంలో వినియోగిస్తుండడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని తెలిపారు. రైతులతో సంక్రాంతి అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఏపీఐడీసీ ఛైర్మన్ కృష్ణయ్య, ఆర్డీవో బాపిరెడ్డి, సోమశిల ఉత్తరకాలువ, నీటిపారుదల ఈఈలు దేశ్‌నాయక్, శ్రీనివాసరావు, ఎన్‌డీసీసీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, నాయకులు ఐ.వి రమణారెడ్డి, డాక్టర్ ఆదిశేషయ్య, పెంచల చౌదరి, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీరాములునాయుడు, నరసయ్య, సర్పంచి రాములమ్మ, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు సన్నాహాలు

**సోమశిల, న్యూస్‌టుడే :** దీర్ఘకాలంగా ప్రయాణికులతోపాటు పర్యాటకులను అవస్థలు పెడుతున్న సోమశిల జలాశయం రోడ్డు పనులు చేపట్టేందుకు ఎట్టకేలకు అధికారులు పనులు చేపట్టారు. సోమశిల గురుకుల పాఠశాల వద్ద నుంచి అటవీశాఖ తనిఖీ కేంద్రం వరకు సిమెంటు రోడ్డు పనులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈమేరకు పనులను చేసేందుకు గుత్తేదారు సన్నాహాలు చేస్తున్నారు. సోమేశ్వరస్వామి ఆలయం వద్ద నుంచి పరమానందస్వామి ఆశ్రమం వరకు తారురోడ్డు పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. త్వరలోనే తారు రోడ్డు పనులు చేపట్టే అవకాశాలు ఉన్నట్లు అధికారులు చెప్పారు. దాంతో ఎంతో కాలంగా దెబ్బతిన్న రోడ్డుపై ప్రయాణాలు సాగిస్తున్న వారికి మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుంది.

## కబడ్డీ విజేతలకు అభినందన

**దువ్వూరు(సంగం), న్యూస్‌టుడే :** సంగం మండలం దువ్వూరులోని జి.ప. ఉన్నత పాఠశాలలో గురువారం కబడ్డీ విజేతలకు అభినందన సమావేశం జరిగింది. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన ఆత్మకూరు జోన్ గ్రిగ్ పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచారు. వీరిని గురువారం ప్రవాసభారతీయుడు దువ్వూరు కిశోర్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు కె.శ్రీనివాసులు కలసి అభినందించారు. జాతీయ స్థాయి వరకు వీరు ప్రతిభ చూపి విజయాలు సాధించాలని కోరారు.


విజేతలను అభినందిస్తున్న కిశోర్‌బాబు తదితరులు

## తెదేపా మండల అధ్యక్షునికి రోడ్డు ప్రమాదంలో గాయాలు

**హసనాపురం(అనుమసముద్రంపేట), న్యూస్‌టుడే :** ఎ.ఎస్.పేట మండల తెదేపా అధ్యక్షులు ఏలూరు మాల్యాద్రినాయుడు బుధవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. బుధవారం రాత్రి జన్మభూమి కార్యక్రమంలో దూబగుంట, రాజవోలు గ్రామాలలో ఆయన మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెంట జన్మభూమి సమావేశాల్లో పాల్గొన్నారు. రాత్రి ఎంపీపీ నంది ప్రభావతి, తెదేపా సీనియర్ నాయకులు వివేకానందరెడ్డితో కలసి కారులో సొంత గ్రామమైన కావలిఎడవల్లికి వెళుతూ మార్గం మధ్యలో రోడ్డు పక్కన తవ్వి ఉన్న గుంతల వల్ల మట్టికుప్పపైకి కారు వెళ్లడంతో ప్రమాదం జరిగింది. కారులో ఉన్న మాల్యాద్రినాయుడికి చెయ్యి విరిగింది. ఎంపీపీ నంది ప్రభావతి, తెదేనా నాయకులు వివేకనందరెడ్డి ప్రమాదం నుంచి బయటపడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే పలువురు తెదేపా నాయకులు, ప్రజాప్రతినిధులు ఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ మాల్యాద్రినాయుడిని నెల్లూరు చికిత్స కోసం తరలించారు.

## విద్యార్థులకు పోటీలు

**ఎల్‌ఆర్ పల్లి(ఆత్మకూరు గ్రామీణం), న్యూస్‌టుడే :** ఎల్‌ఆర్‌పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛ భారత్ పోటీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు గురువారం స్వచ్ఛభారత్‌పై చిత్రలేఖనం పోటీలు, యోగాసనాలలో పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే స్వచ్ఛభారత్‌పై అవగాహన కలిగి ఉండాలని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమతి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

## గురుబ్రహ్మ అవార్డుకు ఉపాధ్యాయుని ఎంపిక

**అనంతసాగరం(సోమశిల), న్యూస్‌టుడే :** అనంతసాగరంలోని ప్రాథమిక(ఎస్సీ)పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న వేము పెంచలయ్య గురుబ్రహ్మ అవార్డుకు ఎంపికయ్యారు. విజయవాడలోని మదర్ థెరిసా సంక్షేమ సంఘం నిర్వాహకులు ఈ నెల 12న విజయవాడలో జరిగే ప్రత్యేక సమావేశంలో అవార్డు ప్రదానం చేస్తారని తెలిపారు. పెంచలయ్య గత ఏడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు.


వేము పెంచలయ్య

# ఆత్మకూరు

## మంద కృష్ణ అరెస్ట్‌ను ఖండించిన ఎమ్మార్పీఎస్

**మర్రిపాడు, న్యూస్‌టుడే :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం దారుణమని మర్రిపాడు మండల అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వర్లు మాదిగ, నేతలు ఖండించారు. వారు మండల కేంద్రం మర్రిపాడులో గురువారం విలేకర్లతో మాట్లాడారు. మండల ప్రధాన కార్యదర్శి కె తిరుపతి, జయరాజ్, మహేష్‌కుమార్, చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## IIన రుణ మంజూరు ఎంపికలు

**సంగం, న్యూస్‌టుడే :** బాగా వెనుకబడిన వర్గాల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు సంగంలోని ఎంపీడీవో కార్యాలయంలో తమ వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలు తీసుకుని ఎంపిక కార్యక్రమానికి హాజరుకావాలని సంగం ఎంపీడీవో రఫీఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పథకం గొప్పది.. ఫలితం లేకున్నది!

### పురపాలక నీటిపై అనవసర రాజకీయం ● రూ. 70 కోట్ల పథకానికి గ్రహణం పట్టించే ఎత్తుగడ

**'మంచి గడప దాటక ముందే చెడు ఊరంతా చుట్టి వచ్చేస్తుంది'.. ప్రజలను ప్రభావితం చేయడంలో మంచి చెడుల ప్రభావస్థాయిని చెప్పే సూక్తిది. ఈ సూక్తి ఆత్మకూరు పురపాలకం తాగునీటికి చక్కగా సరిపోతుంది. ఆత్మకూరు పురపాలక తాగునీటి పథకం అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేసిన రూ. 70 కోట్ల విలువైన పథకం. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే పంపిణీ వ్యవస్థ. ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్షం నీటి ఆధారిత శుద్ధి పథకాలే శ్రేష్టమైనవని పరిశోధనలతో తేల్చింది. బోర్ల ఆధారంగా ఏర్పాటు చేసే సాధారణ మినరల్ వాటర్ (రూ. 2 లక్షలతో ఏర్పాటు చేయవచ్చు) ఆరోగ్యానికి సరైనవి కావని తేల్చింది. అయితే చిత్రంగా ఆత్మకూరు పురపాలకంలో రాజకీయ క్రీడలో వీటినే ప్రోత్సహిస్తున్నారు. పైగా సాధారణ శుద్ధినీటి పథకాల ఏర్పాటుకు అనుమతులు ఇస్తూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారు. ఇలా నిధులు వృథా చేస్తున్నారు..**

**ఈ చిత్రంలోని పైపు ద్వారా నీటిలో కలుస్తున్నది ఆలం. ఇలా ఆలం నిరంతరం కలిసేలా చేశారు. ఆలం కలిసిన నీటిని ఫ్లాష్‌మిక్సర్ బాగా కలిసేలా చేస్తుంది. ఈ ఆలం నీటిలోని మలినాలను, వ్యర్థాలను వేటికవి విడివడేలా చేస్తుంది. వ్యర్థాలు విడివడి నీరు తేరేలా చేసేందుకు దీనిని ఉపయోగిస్తారు.**



**ఇది క్లోరిన్ గ్యాస్ విభాగం. శుద్ధి చేసిన నీటిలో ఈ గ్యాస్‌ను తగిన మోతాదులో కలిసేలా చేస్తారు. దాంతో ఈ నీరు స్వచ్ఛంగా మారుతుంది. ఇలా శుద్ధి చేసిన నీరు ఈ ఆవరణలోని నేలట్యాంక్‌లోకి చేరుతుంది. ఈ నేల ట్యాంకు నుంచి మోటార్లతో నీటిని ఆర్డీవో కార్యాలయం చుట్టుపక్కల ఉన్న ట్యాంకులకు సరఫరా చేస్తారు.**



**ఈ చిత్రంలోని భారీ తొట్టె మధ్యలో అమరికలు చూశారా.. దీనిని క్లారిఫాక్యులేటర్ అంటారు. ఆలం కలిసిన నీరు ఇక్కడికే వస్తుంది. ఈ తొట్టెలోని యంత్రం చుట్టూ తిరుగుతూ దాన్ని కలియబెడుతుంది. దాంతో నీటిలోని వ్యర్థాలు, మలినాలు ఇక్కడ కిందికి చేరుతాయి.**



**న్యూస్‌టుడే, ఆత్మకూరు**

సోమశిల వద్ద పంపుహౌస్, 42 కిలోమీటర్ల పైపులైను, నీటి శుద్ధి ప్లాంట్, కెమికల్ హౌస్, మోటార్లతో క్రమబద్ధంగా ఉండే నీటిశుద్ధి విభాగం పంపిణీ చేసే నీటికి ప్రతిరోజూ పరీక్షలు చేస్తారు. మినరల్స్ క్రమబద్ధంగా ఉండేలా చూస్తారు. ఇలా ఇన్ని చర్యలతో ఈ పథకం ద్వారా తాగు నీరు సరఫరా అవుతోంది.

### శుద్ధి నీటి ప్లాంట్లు ఇలా..

ఆత్మకూరులో ప్రభుత్వ, ప్రైవేటు శుద్ధి నీటి మినీ ప్లాంట్లు చాలానే ఉన్నాయి. రూ. 2 లక్షల వ్యయంతో ఈ ప్లాంట్ పెట్టేయవచ్చు. ఫ్లోరిన్ ఉన్న ప్రాంతాలకు, స్వచ్ఛమైన తాగు నీటి పథకాలు లేని ప్రాంతాలకు ఎన్‌టీఆర్ సుజల కింద ఈ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు.

ఈ శుద్ధి నీటి (ఆర్‌వో) ప్లాంట్లలో శాస్త్రీయత అంతంత మాత్రమే. బోరునీళ్లను ఒక సిలిండర్ వంటి దాంతో వడపోస్తారు. దాన్ని రసాయనాలతో శుద్ధి చేస్తారు. దాంతో శరీరానికి అవసరమైన మినరల్స్ ఏవీ ఇందులో ఉండవు. ఈ ప్లాంట్లకు జీవం పోసింది ఆత్మకూరు పురపాలకమే. ఒక వైపు రూ. 70 కోట్ల విలువైన పథకాన్ని నిర్వహిస్తూ మరో వైపు ఎన్‌టీఆర్ సుజల పథకాలు ఏర్పాటు చేస్తోంది. అంటే సోమశిల జలాల పథకంపై అనుమానాలు కలిగేలా వ్యవహరిస్తోంది. పురపాలకంకు పెన్నానది నుంచి నేరుగా నీటిని సరఫరా చేసే మరో రెండు పథకాలు ఉన్నాయి. వీటినీ కొనసాగిస్తోంది. ఇవి అంతర్జాతీయ ప్రమాణాలకు అనువైనవి కావు. అయినా అవే ఇక్కడ సరైనవిగా ప్రచారం నెలకొంది. ఈ ప్రభావం సోమశిల జలాల పథకంపై పడుతోంది. శుద్ధినీటి ప్లాంట్లే అవసరమనుకొంటే ఆత్మకూరులోని 23 వార్డులకు రూ. 46 లక్షలతో వాటిని ఏర్పాటు చేస్తే సరిపోతుంది. కాని రూ. 70 కోట్లతో సోమశిల తాగునీటి పథకం, పెన్నా నదిపై రూ. 2 కోట్లతో తాగు నీటి పథకం, గతంలో రూ. 40 లక్షలతో నిర్మించిన పెన్నా నది తాగునీటి పథకం ఎందుకు నిర్మించినట్లు.. దాదాపు రూ. 72.5 కోట్లతో నిర్మించిన ఈ పథకాలు ఆ లెక్కన వ్యర్థమైనవే అన్నట్లు పరిస్థితి ఉంది.

### నాయకులది రాజకీయ స్వార్థమే..

నాయకులు సమాజానికి మార్గదర్శనం చేయాలి. సమాజం సరైన బాటలో నడిచేలా చూడాలి. ఆత్మకూరు రాజకీయ పక్షాలు ఇవేమీ చేయడం లేదు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన సోమశిల నీటి పథకం నీటిలో ఏవైనా తేడాలు ఉంటే నిర్వహణ లోపాల వల్ల వచ్చేవే. నాయకులు ఆ లోపాలను సరిచేయిస్తే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చేది. వీరు అలా చేయడం లేదు. తమ స్వార్థం కోసం వార్డుకో మినీ శుద్ధి ప్లాంటు కావాలని కోరతారు. అంతటితో ఆగరు.. అసలు సోమశిల జలాల పథకమే సరైనది కాదని, ఆ నీరు తాగటానికి యోగ్యం కాదని అంటారు. వారి అనుచరులు వంత పాడుతారు. ఇలా మినీ పథకాలతో రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూడటమే ఈ సమస్యలకు కారణం.

**ఈ బోరు చూశారా ఆత్మకూరు పురపాలక పాతకార్యాలయంలో వేసిన బోరిది. ఈ బోరుకు ఎన్‌టీఆర్ సుజల ప్లాంట్‌కు కనెక్షన్ ఇచ్చారు. పురపాలకానికి రూ. 70 కోట్ల పథకం అందుబాటులోకి రాని సమయంలో దీన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు పురపాలక భవనం పగలగొట్టినా బస్టాండ్ భవనంలోకి ఈ పథకం మార్చారు. ఇక్కడ రూ. 2కు 20 లీటర్ల నీరు సరఫరా చేస్తున్నారు. సత్రం, వెంకట్రావుపల్లి ప్రాంతాల్లో మరో రెండు ప్లాంట్‌లు పెట్టారు. ఆత్మకూరులో ప్రైవేటు వ్యక్తులు ఇలాంటి ప్లాంట్లు ఐదు ఏర్పాటు చేసి క్యాన్ రూ.10కి సరఫరా చేస్తున్నారు.**



### అందరూ తాగుతున్నారు

**శ్రీనివాసరావు, కమిషనర్, ఆత్మకూరు**

సోమశిల పథకం నీటిని పురపాలక ప్రజలందరూ తాగుతున్నారు. పురపాలకంలో రెండు వార్డుల్లో(పాతూరు) ఈ నీటిపై అపోహలు ఉన్నాయి. వారూ మారుతున్నారు. ఎన్‌టీఆర్ సుజల ప్రభుత్వ పథకంగా అమలు చేశామే తప్ప. సోమశిల నీటికి ఇవి ప్రత్యామ్నాయం కాదు. నెల్లూరుపాళెం, పేరారెడ్డిపల్లి, వెంకట్రావుపల్లి, నరసాపురం తదితర ప్రాంతాల ప్రజలు కూడా సోమశిల నీటినే తాగుతున్నారు. పంపిణీలోని ఆఖరి పాయింట్లలో నీటిని సేకరించి ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తున్నాం.

### సోమశిల నీరే శ్రేష్టం

**సందాని, మాజీ వైస్‌ఛైర్మన్, జేవీవీ నాయకుడు**

సోమశిల పథకం ద్వారా పంపిణీ చేసే నీరే శ్రేష్టమైనది. ఈ నీరు ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాలకు అనుగుణంగా ఉంది. ఈ నీటి ప్రాధాన్యం ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాం. ఇంకా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. శుద్ధినీటికంటే సోమశిల జలాలే సురక్షితం. శరీరానికి అవసరమైన ఖనిజాలు ఈ నీటిలో ఉండటమే అందుకు కారణం.

### బాగున్నాయి : మధు, ఆత్మకూరు



సోమశిల పథకం నీటినే రోజు తాగుతాం. ఈ నీరు ఆరోగ్యకరంగా ఉంది. ఎలాంటి తేడాలు లేవు. ఇవే బాగున్నాయని నిపుణులు అంటున్నారు. నిర్వహణ సమస్యలు లేకుంటే ఈ నీరే సురక్షితం.

### తాగేది ఈ నీరే : పి. అనిల్, ఆత్మకూరు



మేం తాగేది సోమశిల నీటినే. నిత్యం వాటినే ఉపయోగిస్తాం. ఈ నీరు బాగానే ఉన్నాయి. ఈ పథకం ప్రారంభంలో సరఫరాలో, నాణ్యతలో సమస్యలు ఉండేవి. ఇప్పుడు అవేమీ లేవు. బాగున్నాయి. అందుకే వీటిని తాగుతున్నాం.

## చెంబుకు శవయాత్ర

**సంగం, న్యూస్‌టుడే :** సంగంలో గురువారం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల (నార్త్) విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు ఆధ్వర్యంలో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఆత్మగౌరవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చెంబుకు పాడె కట్టి ఊరేగించారు. ప్రతీ ఒక్కరు మరుగుదొడ్లు వినియోగించాలంటూ నినాదాలు చేశారు.

**జమ్మవరం(అనుమసముద్రంపేట) :** ఎ.ఎస్. పేట మండలం జమ్మవరంలో గురువారం ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు నాగరాజు ఆధ్వర్యంలో వైద్యులు మంజుల, గోపీనాథ్ హాజరయ్యారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఆత్మగౌరవం కాపాడుదాం అని నినాదాలు చేశారు. నిర్మించిన మరుగుదొడ్లను ఉపయోగించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం, ఆరోగ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామమోహన్‌రావు

**ముక్తాపురం(సంగం) :** మరుగుదొడ్లను నిర్మించుకున్న వారందరూ వాటిని సక్రమంగా వినియోగించాలని జిల్లా అటవీశాఖాధికారి రామమోహనరావు సూచించారు. సంగం మండలం ముక్తాపురం గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామ సభకు ఆత్మకూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మరుగుదొడ్ల వినియోగంతో గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం లభిస్తుందని అన్నారు. సర్పంచి ఆర్. బుజ్జమ్మ, ఉపసర్పంచి వెంకయ్య, ఎంపీడీవో రఫీఖాన్, వీఆర్వో ప్రసాద్, ఇతర అధికారులు హాజరయ్యారు. పడమటిపాళెంలో జరిగిన గ్రామసభలో తహశీల్దారు షఫీమాలిక్ తదితరులు హాజరయ్యారు.

## పచ్చదనం, పరిశుభ్రత పాటించాలి

**మర్రిపాడు, న్యూస్‌టుడే :** పాఠశాలల్లో పచ్చదనం, పరిశుభ్రత పాటించాలని తెదేపా లీగల్‌సెల్ అధ్యక్షులు పాఠశాల పూర్వ విద్యార్థి ఎల్.వి రమణయ్య అన్నారు. మర్రిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వేప, కానుగ, నేరేడు, టేకు వంటి పలు రకాల మొక్కలను నాటారు. నెలకొక పాఠశాలలో మొక్కలు నాటుతున్నామని అసోసియేషన్ సభ్యులు ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శివజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థిర లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**ఆదూరుపల్లి(చేజర్ల), న్యూస్‌టుడే :** మంచి భవిష్యత్ కోసం విద్యార్థులు స్థిర లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు సాగాలని విద్యుత్తు శాఖ ఏఈ ప్రభాకర్ రావు సూచించారు. చేజర్ల మండలం ఆదూరుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిపుణుల సలహాలు, సూచనల కోసం గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి చదివే విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రాథమికోన్నత పాఠశాలగా ఉర్దూ పాఠశాల

**అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే :** ఎ.ఎస్. పేటలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను గురువారం ప్రాథమికోన్నత పాఠశాలగా ఉన్నతీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు ఒ. వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎస్ఎస్ఏ ఏఎంవో అబ్దుల్ హమీద్, అసిస్టెంట్ ఏఎంవో ఖాజా మొహిద్దీన్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు షబ్బీర్, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్‌బాష, సీఆర్పీ రఫీ, విద్యాకమిటీ ఛైర్మన్ గయాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. త్వరలోనే 3 భవనాలు, వలంటీర్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

## కుటీర పరిశ్రమలపై అవగాహన

**ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే :** మహిళలు కుటీర పరిశ్రమలపై అవగాహన పెంచుకోవడం వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందని స్వర్ణభారత్‌ట్రస్ట్ సైరెడ్ సంస్థ ప్రతినిధి కె. శ్రీనివాసులు తెలిపారు. స్త్రీశక్తిభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీడీ పనులు చేసే కార్మికులకు ఇతర పనులలో శిక్షణ ఇచ్చేందుకు తమసంస్థ ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. దీనికి కార్మికశాఖ, ఆరోగ్యశాఖ, స్వర్ణభారత్ ట్రస్ట్ వారు అవగాహన సదస్సులు, శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీనికిగాను 18 నుంచి 40 వయస్సులోపు గల మహిళలందరికీ ప్రధానమంత్రి కౌశల వికాస్ యోజన ద్వారా ఉచిత శిక్షణ ఇస్తూ వారి స్వయంసమృద్ధికి తోడ్పడుతున్నట్లు తెలిపారు. కార్మికశాఖ వైద్యాధికారి సీహెచ్. శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులు పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గూడూరు

## రామాపురానికి తారురోడ్డు నిర్మించాలని వినతి

**చిట్టేడు(కోట), న్యూస్‌టుడే:** కోట మండలం చిట్టేడు పంచాయతీ పరిధిలోని రామాపురానికి తారురోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలో వెళ్లే గ్రావెల్ రోడ్డు గుంతలమయమై ఛిద్రంగా మారింది. ఈ క్రమంలోనే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. వర్షం వస్తే స్థానికులు మరింతగా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తారురోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

## రోడ్డు పనులను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయాలి

**చిట్టేడు(కోట), న్యూస్‌టుడే :** కోట మండలం చిట్టేడులో రూ.కోట్లతో జరుగుతున్న సిమెంటు రోడ్డు పనులు సక్రమంగా జరగడంలేదని, విజిలెన్స్ అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని కోట ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, వైకాపా కోట మండల అధ్యక్షుడు సంపత్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వారు చిట్టేడులో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు నాసిరకంగా జరుగుతున్నాయన్నారు. క్యూరింగ్ కూడా సక్రమంగా చేయడం లేదన్నారు. నాసికరంగా మెటీరియల్ వాడుతున్నారని వారు ఆరోపించారు. రోడ్డు మార్జిన్లో నిర్మిస్తున్న మురుగు కాలువలు నిబంధనల ప్రకారం చేయడం లేదని ఆరోపించారు. ఈ క్రమంలో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని వాపోయారు. రోడ్డుమార్జిన్లో వ్యాపారాలు చేస్తున్న వారికి న్యాయం చేయలేదన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా పాలనాధికారి కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. వారి వెంట పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# అలరించిన పక్షుల పండగ పాటలు

## వాకాడు, సూళ్లూరుపేట ఎంఈవోలను అభినందించిన డీఈవో



నెల్లూరులో సూళ్లూరుపేట పక్షుల పండుగ ఆడియో క్యాసెట్లను విడుదల చేసిన జిల్లా విద్యాధికారి శ్యాముల్

**వాకాడు, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేటలో ఈ నెల 7వ తేదీ నుంచి జరగనున్న పక్షుల పండగ సందర్భంగా, ప్రస్తుతం నెల్లూరులో జరుగుతున్న రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను పురస్కరించుకొని గీతాలను జిల్లాలోని సూళ్లూరుపేట ఎంఈవో కటారి ఉదయ్‌కుమార్ రచించారు. ఆ పాటలను వాకాడు ఎంఈవో ఎన్.బాబు, కోట మండలం కొత్తపాలెంకు చెందిన ఉపాధ్యాయిని పి.నాగరత్నమ్మ కలిసి పాడారు. ఈ పాటలకు సంగీతాన్ని వాకాడు చర్చి కాంపౌండ్‌కు చెందిన చిట్టమూరు మండలం మెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బి.రాజ్‌కుమార్, వాకాడుకు చెందిన కిషోర్ సమకూర్చారు. ఈ ఆడియో క్యాసెట్లను ఇటీవల డీఈవో శ్యాముల్ చేతుల మీదుగా విడుదల చేయించారు. పక్షుల పండగ సందర్భంగా 'వెళుదామా.. సూళ్లూరుపేట ఫ్లెమింగో సంబరాలు చూడడానికి అంటూ పాడగా, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా 'చిట్టి బుర్రల ఆలోచనలు..చిన్ని పిల్లలు విన్యాసాలు అంటూ పాటలను చక్కగా పాడారు.

### పక్షుల పండగను విజయవంతం చేయాలి

**గూడూరుగ్రామీణం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను(పక్షుల పండగను) ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని గూడూరు డీఎస్పీ రాంబాబు పిలుపునిచ్చారు. నేలపట్టు, సూళ్లూరుపేటలలో ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం గూడూరు పట్టణంలో ఆర్డీవో అరుణ్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలోనే సూళ్లూరుపేట, నేలపట్టు, బీవీ పాళెం, అటకానితిప్ప ప్రాంతాల్లో పక్షుల పండగను చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశవిదేశాల నుంచి పక్షులు వలసలు వచ్చి ఇక్కడ పర్యాటకులను ఆనందింపజేస్తాయని, ప్రతిఒక్కరు తరలివచ్చి చూడాలని కోరారు.





గూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్పీ రాంబాబు, ఆర్డీవో అరుణ్‌బాబు.. పురవీధుల్లో ర్యాలీ చేస్తున్న విద్యార్థినులు

## బంధువులకు మృతదేహం అప్పగింత



ఆసుపత్రి వద్ద గుమిగూడిన బంధువులు

**గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే:** గూడూరు పట్టణం సాధుపేట ప్రాంతంలో అరుంధతీయవాడకు చెందిన చిట్టమూరు రత్నం అనే వ్యక్తిని పాత కక్షల నేపథ్యంలో అతి కిరాతకంగా హత్య చేసిన సంగతి విధితమే. గూడూరు పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో హతుడి మృతదేహానికి మరణానంతర పరీక్షలు నిర్వహించి పోలీసులు మృతుడి బంధువులకు అప్పగించారు. గురువారం ఆసుపత్రి వద్ద రత్నం మృతదేహాన్ని చూసేందుకు భార్య చిట్టెమ్మ రావడంతో అక్కడ ఉన్న వారందరూ కన్నీరుపెట్టుకున్నారు. చిట్టెమ్మ దుఖంలో మునిగిపోయారు. స్థానికులు శోకసముద్రంలో మునిగిపోయారు. అనంతరం రత్నం అంత్యక్రియలను బంధువులు నిర్వహించారు.

## ఆలయ ప్రవేశం లేదంటూ ఆందోళన



ఆలయ ప్రవేశంపై ర్యాలీగా వెళుతున్న ఎంపీపీ, తహసీల్దార్, దళితులు

**ఆలేటిపాడు (చిట్టమూరు), న్యూస్‌టుడే :** చిట్టమూరు మండలం ఆలేటిపాడులోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలోకి గ్రామంలోని దళితులను ప్రవేశించనివ్వడంలేదని ఆ గ్రామంలోని దళితులు గురువారం గ్రామంలో జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో అధికారుల ఎదుట వాపోయారు. దాంతో వెంటనే ఎంపీపీ మంజులమ్మ, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎస్సై వేణుగోపాల్, తెదేపా మండల నాయకులు కలిసి దళితులను వెంట బెట్టుకొని ర్యాలీగా ఆలయం వద్దకు వెళ్లి ఆలయం తలుపులు తీయించి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించారు. దళితులను ఆలయంలోకి ప్రవేశించకుండా ఉండడం నిషేధం, నేరమని తహసీల్దార్, ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.చిన్నారావు, ఉపాధ్యక్షుడు సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిలికా తవ్వకాల అడ్డగింత



తవ్వకాలను అడ్డుకొనేందుకు తరలివచ్చిన స్థానికులు

**ఏరూరు, (చిల్లకూరు), న్యూస్‌టుడే :** మండలంలోని ఏరూరు సమీపాన మోమిడి రెవెన్యూ పరిధిలో చేపట్టిన సిలికా తవ్వకాలను గురువారం స్థానికులు అడ్డుకొన్నారు. గ్రామంలోని దళితులు శ్మశానం కోసం వినియోగించుకొనే స్థలంలో కొందరు యంత్రాలను వినియోగించి అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని గ్రామస్థులు తెలిపారు. పలుమార్లు హెచ్చరించినా ఏమాత్రం ఖాతరు చేయకుండా తమపని కానిస్తున్నారని వివరించారు. ఈ క్రమంలోనే తవ్వకాలను అడ్డుకొని ఖనిజాని రవాణా చేసేందుకు వీల్లేకుండా రోడ్డును తవ్వేశామని చెప్పారు. యంత్రాలను ఉపయోగించి తవ్వకాలు చేపట్టడం వల్ల గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. అధికారుల స్పందించి చర్యలు చేపట్టకపోతే ఎట్టి పరిస్థితుల్లోనూ తవ్వకాలకు ఒప్పుకోబోమని తెగేసి చెప్పారు.

# శుద్ధజలం.. గగనం

## నిరుపయోగంగా సుజల స్రవంతి బోరు బావి

**కోట, న్యూస్‌టుడే:** కోట ప్రజలకు శుద్ధజలం అందిచేందుకు రెండేళ్ల క్రితం ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద శ్యాంసుందరపురం వద్ద వేసిన బోరు నిరుపయోగంగా మారింది. దీంతో రూ. 90 వేల నిధులు బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. మేజర్ పంచాయతీ కోటలో 15 వేల జనాబా ఉన్నారు. వీరందరికి శుద్ధజలాలను అతి తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని పొదుపు సంఘాలకు అప్పగించారు. ఈ క్రమంలోనే పంచాయతీ బోరు, విద్యుత్తు సౌకర్యం కల్పించాల్సి ఉంది. పంచాయతీ వారు ముందుకు వచ్చి రూ.90 వేలు వెచ్చించి శ్యాంసుందరపురం వద్ద బోరు వేశారు. విద్యుత్ సౌకర్యం కల్పించారు. జలాలను శుద్ధి చేసేందుకు యంత్రాలను ఐకేపీ ఆధ్వర్యాన అందించాల్సి ఉంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. దాతలు ముందుకు వచ్చి నిధులు ఇస్తే ఏర్పాటు చేసుకోవచ్చునని అధికారులు ప్రకటించారు. దాతలు ముందుకు రాలేదు. ఫలితంగా శుద్ధజలం ప్రజలకు అందలేదు. ఈక్రమంలోనే ప్రజలు విధిలేని పరిస్థితుల్లో 20 లీటర్ల నీటిని రూ.20 పెట్టి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కేంద్రాన్ని ప్రారంభించి సేవలు అందించాలని కోట ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై సర్పంచి రాఘవయ్యను వివరణ కోరగా పంచాయతీ తరపున రూ.90 వేలుతో బోరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామన్నారు. దాతలు ముందుకు వస్తే మిగతా పనులు చేపట్టి అతి తక్కువ ధరకు శుద్ధజలం అందిస్తామన్నారు.



శ్యాంసుందరపురంలో నిరుపయోగంగా బోరుబావి

# వాడవాడలా ఆత్మగౌరవ ర్యాలీ





గూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే:** ఆత్మగౌరవం ప్రతి ఒక్కరు పాటించి ఆరోగ్యంగా ఉండాలని గూడూరు మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ఎలిమెంటరీ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులు ఆత్మగౌరవ ర్యాలీ, అవగాహన సదస్సులను గురువారం నిర్వహించారు. పల్లెల్లో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. గూడూరు పట్టణంలోని మాలవ్యానగర్‌లో ఉన్న స్వర్ణాంధ్రభారతి కళాశాల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధి శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

**కోట, న్యూస్‌టుడే:** కోటలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు గురువారం ఆత్మగౌరవదీక్ష ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినులు మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరిస్తూ నినాదాలు చేశారు. ప్రతిఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రాంగణం నుంచి వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఖాజాన ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినుల ర్యాలీ




**కోట**

**అరుణ :** ఒక్క క్షణం
**రామ్‌రాజ్ :** స్పైడర్
**ఆర్ఆర్‌టి :** ఎంసీఏ

## మహిళలకు ఆటల పోటీలు

**గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దల కాలం నుంచి పెద్దపీట వేస్తున్నామని సునీతా సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి సారంగం సులక్ష్మీ అన్నారు. గూడూరు పట్టణం రాజావీధిలోని సునీతా సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు గురువారం ఆటల పోటీలను ఆమె నిర్వహించారు. ప్రతి ఒక్కరు సంస్కృతిని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు సారంగం శ్రీనివాసులు, మహిళలు పాల్గొన్నారు.



పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

# గూడూరు

## బాబాకు అఖండ పూజలు

**కోట, న్యూస్‌టుడే:** కోట మండలంలోని కోట, విద్యానగర్, శ్యాంసుందరపురం, తదితర గ్రామాల్లోని సాయిబాబా మందిరాల్లో గురువారం అఖండ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేశారు. సామూహిక సాయిలీలామృతం పారాయణం చేశారు. భక్తుల సాయినామ సంకీర్తనలతో పల్లకీ ఉత్సవం నిర్వహించారు. పూజల అనంతరం ప్రసాదాలు పంచిపెట్టారు.

## రేపు రెడ్డి వివాహ ఉచిత పరిచయ వేదిక

**సాంస్కృతికం, న్యూస్‌టుడే:** టౌన్‌హాల్ ప్రాంగణంలోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి ఉచిత రెడ్డి వివాహ పరిచయవేదికను నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన కార్యక్రమ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్గొనేవారు వధూవరుల ఫొటో, బయోడేటాతో హాజరుకావాలన్నారు.


లబ్ధిదారుకు బీమా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్..


ఎగువరాజుపాలెంలో సరకులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ..


కొండూరులో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు మధురెడ్డి, తహసీల్దార్ లావణ్య..


తూపిలిలో ఆత్మగౌరవ దీక్షపై ర్యాలీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

**ముత్యాలపాడు, కడివేడు, ఎగువరాజుపాలెం, బూదనం(చిల్లకూరు), న్యూస్‌టుడే :** అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలన్నదే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. చిల్లకూరు మండలంలోని ముత్యాలపాడు ప్రాథమిక పాఠశాలలో తహశీల్దార్ కేవీ రమణయ్య ఆధ్వర్యాన నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పకుండా సీఎం చంద్రబాబునాయుడు ఒక్కొక్కటీ నెరవేస్తున్నారని వివరించారు. అర్హులైన ప్రతి పేదవాడికి పింఛను, రేషన్‌కార్డు, పక్కాఇల్లు మంజూరు కావాలన్న సదుద్దేశంతో ముందుకెళ్తున్నారన్నారు. నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.8 కోట్లు మంజూరయ్యాయన్నారు. అందులో చిల్లకూరు మండలానికి రూ.1.60 కోట్లు సిమెంటురోడ్ల నిర్మాణానికి కేటాయించనున్నామన్నారు. ఎమ్మెల్యేకు స్థానికులు సమస్యలను ఏకరవు పెట్టారు. చంద్రన్నబీమా పత్రాలు అందలేదని, మరుగుదొడ్లు నిర్మించుకొన్న వారికి చేయి తడిపితేగానీ పంచాయతీ కార్యదర్శి బిల్లులు మంజూరు చేయడంలేదని పలువురు ఫిర్యాదు చేశారు. పక్కాఇళ్లను మంజూరు చేయాలని అభ్యర్థించారు. వివిధ సమస్యలపై ఎమ్మెల్యేను చుట్టుముట్టి తమ వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరబోయిన రమాదేవి, మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు జానకిరామిరెడ్డి, సురేష్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు దొడ్ల నాగరాజు, అన్నం మునిశేఖర్, అమృత లక్ష్మి, స్థానిక సర్పంచి మన్నె శీనయ్య, ఓడూరు సర్పంచి పి.శ్రీరామచంద్రయ్య, తెదేపా నాయకులు పెజ్జాయి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ఎగువరాజుపాలెం(చిల్లకూరు):** మండలంలోని ఎగువరాజుపాలెంలో గురువారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ వీరబోయిన రమాదేవి తెల్లరేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ప్రజల వద్ద నుంచి పలు సమస్యలపై వినతులను స్వీకరించారు.

## కడివేడులో గందరగోళం

**కడివేడు(చిల్లకూరు) :** మండలంలోని కడివేడులో వ్యవసాయశాఖాధికారి ఇ.వెంకటరమణ ఆధ్వర్యాన గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. భూ సమస్యలపై రైతులు గతంలో ఇచ్చిన వినతులకు మోక్షం లేనప్పుడు సభలు నిర్వహించి ప్రయోజనమేమిటని పలువురు ప్రశ్నించారు. ఇక్కడ దాదాపు రెండు గంటలపాటు సభను నిర్వహించకుండా స్థానికులు అడ్డుకొన్నారు. పరిస్థితి విషమించడంతో ఎస్సై కె.శ్రీనివాసరావుకు సమాచారం ఇచ్చారు. ఆయన సంఘటనా స్థలానికి చేరుకొని సమీక్షించారు. దీంతో యథావిధిగా సభ కొనసాగింది. భూ సమస్యలు అధికంగా ఉన్న గ్రామాలకు తహశీల్దార్‌ను పంపి పరిష్కరించాల్సి ఉన్నా ఉద్దేశపూర్వకంగా ఆయన్ను సభలకు రానీయకుండా తప్పించారంటూ బాధితులు ఆరోపించారు. మండలంలోని బూదనంలో నిర్వహించిన సభలో ఎంపీడీవో ఎన్.విజయేంద్రకుమార్ ఆధ్వర్యాన అధికారులు వినతులను స్వీకరించారు.

**కొండూరు(వాకాడు) :** తూపిలి ఆయకట్టులోని తమ పంటలకు సాగునీరు అందక వేసిన పైర్లు ఎండిపోతున్నాయని, ముందు తమ సాగునీటి కష్టాలు తీర్చండంటూ ఆయకట్టు రైతులు గురువారం మండలంలోని కొండూరులో జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో అధికారుల ఎదుట ఆందోళన చేశారు. ప్రస్తుతం వేసిన పంటలకు సాగునీరు చాలవని తాము వేసిన పంటలు ఎలా బతకాలంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు అక్కడే ఉన్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వూరు మధురెడ్డి కలుగజేసుకొని బ్యారేజీకి తెలుగుగంగ జలాలను తీసుకొని వచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, త్వరలో వస్తాయని రైతులకు నచ్చజెప్పారు. పంచాయతీలో తాగునీటి సమస్యను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్


గూడూరు: జన్మభూమిలో పాల్గొన్న ప్రత్యేకాధికారి శ్రీకంఠనాథ్‌రెడ్డి

కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలకు ముగ్గుల పోటీలు, పాఠశాల చిన్నారుల నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మునెమ్మ, తహసీల్దార్ లావణ్య, నిడిగుర్తి ఎంపీటీసీ సభ్యుడు కడూరు భాస్కర్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, తూపిలి ఆయకట్టు అధ్యక్షుడు తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, పలు శాఖల అధికారులు, అంగన్‌వాడీ అధికారులు, కార్యకర్తలు, వీఆర్వో, కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

**తూపిలిలో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ :** తూపిలిలో గురువారం జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో పాలకులు, అధికారులు, గ్రామస్థులు కలిసి ఆత్మగౌరవ దీక్ష ర్యాలీని నిర్వహించారు. స్థానిక సర్పంచి విన్నమాల ద్వారకానాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై అర్జీలను ప్రజలు అధికారులకు అందించారు. పంచాయతీ కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనం అంటూ లేదని భవనం నిర్మించాలని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లేఖ రాసినట్లు ఎంపీడీవో ప్రమీలారాణికి సర్పంచి తెలియజేశారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీని నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎన్.బాబు, పలు శాఖల అధికారులు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమి సభల్లో అర్జీల స్వీకరణ

**పెళ్లకూరు, అలేటిపాడు, ఎల్లసిరి(చిట్టమూరు) :** చిట్టమూరు మండలం పెళ్లకూరు, అలేటిపాడు, ఎల్లసిరి గ్రామాల్లో గురువారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలను అధికారులు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు పలు సమస్యలపై అర్జీలను అధికారులకు సమర్పించారు. ఈ సభల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వెలుగు అధికారులు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజులమ్మ, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో సురేష్‌బాబు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గూడూరుగ్రామీణం :** జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుంటే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని గూడూరు మున్సిపల్ జన్మభూమి మాఊరు ప్రత్యేకాధికారి, విజిలెన్స్ ఎస్పీ శ్రీకంఠనాథ్‌రెడ్డి తెలిపారు. గూడూరు పురపాలక సంఘంలోని షాజిమందిలో గురువారం 8, 9, 10, 11 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనక దేవసేన, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేకాధికారి మాట్లాడారు. కార్యక్రమంలో అర్బన్ సీడీపీవో ఉమామహేశ్వరీ, ఆర్డీవో అరుణ్‌బాబు, కౌన్సిలర్లు పులిమి శ్రీనివాసులు, రాజేశ్వరమ్మ, భానుప్రకాష్, భారతి, రమేష్, కల్పన, డాక్టర్ జెట్టి రమేష్ పాల్గొన్నారు.

**సంతదాసుపల్లి, రామలింగాపురం(గూడూరు గ్రామీణం) :** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమా మాఊరు కార్యక్రమం వేదిక అని సంతదాసుపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సుకన్య తెలిపారు. గూడూరు మండలంలోని సంతదాసుపల్లి గ్రామంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో కరిముల్లా ఆధ్వర్యంలో గురవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ చేతుల మీదుగా చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ఏఈ చంద్రశేఖర్‌రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ● గూడూరు మండలంలోని కాంద్ర గ్రామంలో డి.టి శైలకుమారి ఆధ్వర్యంలో, రామలింగాపురం గ్రామంలో ఈవోపీఆర్డీ శశిఇంద్రాణి ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**కొత్తపాళెం, పుచ్చలపల్లి(కోట) :** కోట మండలం కొత్తపాళెం, పుచ్చలపల్లి గ్రామాల్లో గురువారం జన్మభూమి- మా ఊరు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ప్రజలు పలు సమ్యలపై అర్జీలు ఇచ్చారు. పరిశీలించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. గ్రామంలో ముగ్గులు, ఆటలు పోటీలు నిర్వహించారు. కొత్త రేషనుకార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను నాయకులు, అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దారు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో బ్రహ్మయ్య, పలుశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## అబ్కారీ ఉప కమిషనర్ కార్యాలయంలో గొలుసు పంచాయితీ

**నెల్లూరు(ఎక్సైజు), న్యూస్‌టుడే:** మద్యం గొలుసు దుకాణాలు ఏ గ్రామంలో ఎన్ని పెట్టాలి.. వాటి ధర.. మామూళ్లు.. దుకాణాలకు నెల మామూళ్లు అన్నీ సీఐ నేతృత్వంలో చేశామని రాపూరు ప్రాంతానికి చెందిన పలువురు వ్యాపారులు గురువారం రాత్రి నెల్లూరు అబ్కారీ ఉప కమిషనర్ కార్యాలయంలో పంచాయితీ పెట్టారు. దుకాణాల నుంచి మామూళ్లు, వ్యాపారుల నుంచి నగదు తీసుకున్నారనే అభియోగాలపై నాలుగు నెలల క్రితం సస్పెండ్ అయిన రాపూరు ఎక్సైజు సీఐ ఖాజామోహిద్దీన్ తమకు లక్షల్లో నగదు ఇవ్వాల్సి ఉందని వ్యాపారులు ఆరోపించారు. రాపూరు ఎక్సైజు సీఐగా పని చేస్తున్న సమయంలో సర్కిల్ పరిధిలో మద్యం దుకాణం ఏర్పాటు చేసుకునే దగ్గర నుంచి గొలుసు దుకాణాల నిర్వహణ వరకు సీఐ తమ నుంచి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేశాడని ఆరోపించారు. ఆ సమయంలో సీఐకి రూ.12లక్షల నగదు ఇచ్చామని, వాటిని తమకు తిరిగి ఇప్పించాలని వ్యాపారులు పట్టుబట్టారు. దీనికి సంబంధించిన లెక్కల పుస్తకాలు నమోదు చేసిన వ్యక్తులతో నెల్లూరు భక్తవత్సనగర్ అబ్కారీ కార్యాలయంలో అసోసియేషన్ నాయకులు సీఐకు మద్దతుగా పంచాయతీ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, పలువురు నాయకుల నడుమ జరిగిన పంచాయితీ తీవ్ర గందరగోళంగా మారింది. వీరితోపాటు సస్పెండ్ అయిన సీఐ వ్యాపారులతో పంచాయితీ నిర్వహిడం.. అదీ కమిషనర్ కార్యాలయంలో ఎక్సైజు అసోసియేషన్ నాయకుల సమక్షంలో జరగడం సంచలనం రేపింది.

# కోవూరు

## రోడ్ల తనిఖీ

**పోతిరెడ్డిపాళెం(కోవూరుగ్రామీణం), న్యూస్‌టుడే:** మండలంలోని పోతిరెడ్డిపాళెం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, ఉపాధి హామీ నిధుల ద్వారా రూ.80 లక్షల సిమెంటు రోడ్లు నిర్మించారు. ఈ రోడ్లను క్వాలిటీ కంట్రోల్ అధికారులు డీఈ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ప్రస్తుతం బాగా అవగాహన పెరిగిందన్నారు. ఏమాత్రం నాణ్యత తగ్గినా వెంటనే వాట్సాప్‌ల ద్వారా సమాచారం అందిస్తున్నారన్నారు. ఆయన వెంట జేఈలు సుబ్బారెడ్డి, రత్నప్రసాద్ తదితరులు ఉన్నారు.

## 7న పింఛనుదారుల సంఘం ఎన్నికలు

**కోవూరు, న్యూస్‌టుడే:** పట్టణ పరిధిలోని బైనాసన్న కల్యాణ మండపంలో ఈనెల ఏడో తేదీన మధ్యాహ్నం 3.30 గంటలకు మండల ప్రభుత్వ విశ్రాంత సభ్యత్వ ఉద్యోగుల సంఘ ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షుడు వనం సుబ్రహ్మణ్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యత్వం ఉన్న సభ్యులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## పశువైద్యాధికారిపై ఎమ్మెల్యే ఆగ్రహం



గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పోలంరెడ్డి

**తలమంచి(కొడవలూరు), న్యూస్‌టుడే:** కొడవలూరు పశువైద్యాధికారి రఘునాథ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని తలమంచి గ్రామంలో గురువారం జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన సొసైటీ డైరక్టరు జొన్నా శివకుమార్ మాట్లాడుతూ ఎంపీడీవో వసుంధర కృషితో తమ గ్రామంలో ఎంతో మంది నిరుపేదలకు రుణాలు లభించాయన్నారు. కానీ కొడవలూరు పశువైద్యాధికారి రఘునాథ్ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయన నిర్లక్ష్యంతో ఎంతో మంది అర్హులకు సకాలంలో బ్యాంకు రుణాలు అందక పశువులను కొనుగోలు చేసుకోలేకపోయారన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని స్వయంగా కోరినా ఒక ప్రజాప్రతినిధినే గౌరవం కూడా లేకుండా నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని, ఇలాంటి అధికారిపై ఎమ్మెల్యే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తమ గ్రామపంచాయతీలో ఆయన సేవలు అవసరం లేదని పంచాయతీలో తీర్మానం చేసి కలెక్టరుకు పంపుతున్నామని బహిరంగవేదికపైనే చెప్పారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పశువైద్యాధికారి రఘనాథ్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి ఒకరిద్దరు నిర్లక్ష్యపు అధికారులతో మిగతా అధికారులందరికీ చెడ్డపేరు వస్తుందన్నారు. తలమంచి గ్రామ సమగ్రాభివృద్ధికి తన ఎమ్మెల్యే నిధులతో పాటు, ఎస్సీ, ఎస్టీ ,బీసీ ఉప ప్రణాళిక నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల తహశీల్దారు షేక్ బషీర్, ఎంపీడీవో వసుంధర, సొసైటీ ఛైర్మన్ కొల్లు శ్రీనివాసులు, తెదేపా మండలాధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాశిన ప్రసాద్, గరికపాటి రాజేంద్ర, మాజీ సర్పంచి మణి, నాయకులు కొట్టె మల్లికార్జున, ఏ.మోహనకృష్ణ, కొంజేటి శేషగిరిరావు పాల్గొన్నారు.

**రామతీర్థం(విడవలూరు) :** రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. గురువారం రామతీర్థంలో సర్పంచి చిమటా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి తప్పక నిర్మించుకోవాలని కోరారు. గ్రామాల్లో చెత్త సేకరించి వాటి నుంచి ఆదాయం వచ్చేలా చెత్తసంపద తయారీ కేంద్రాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రామతీర్థం గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చిమటా రమాదేవి, కోవూరు ఏయంసీ ఛైర్మన్ భానురెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు వంశీకృష్ణారెడ్డి, తహసీల్దారు బాలమురళి, ఎంపీడీవో నాగరాజు, ఎంపీపీ అలివేలమ్మ, నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పురిణి నాగేంద్ర, ఆలయ ఛైర్మన్ నాటారు విజయకుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి నాటారు వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ దాసరి అరుణ, నాటారు శీనయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**పల్లిపాడు(ఇందుకూరుపేట) :** అర్హులందరికీ పార్టీలతో సంబంధం లేకుండా పింఛన్లు మంజూరుచేస్తామని ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. పల్లిపాడు గ్రామంలో జన్మభూమి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అపార అనుభవంతో అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని చక్కదిద్దుతున్నారన్నారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్సు అధికారిణి రాజేశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణారెడ్డి, ఓడీఎఫ్ సమన్వయకర్త సుస్మిత, తహశీల్దారు మధుసూదన్‌రావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు వీరేంద్ర నాయుడు, బొద్దుకూరు సుధాకర్, ఎంపీటీసీ వెంకటరమణయ్య, గ్రామనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**నాగాయగుంట,మునులపూడి(బుచ్చిరెడ్డిపాళెం):** ప్రతి ఒక్కరూ తప్పని సరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంపీడీవో పి.సుజాత పేర్కొన్నారు. గురువారం నాగాయగుంట గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే కట్టుకున్నవారు తప్పని సరిగా మరుగుదొడ్డిని ఉపయోగించాలన్నారు. ఎవరైనా ఉపయోగించకపోతే భవిష్యత్తులో వారికి ప్రభుత్వ రాయితీలు గ్యాస్, రేషన్ కార్డులు నిలిపివేస్తామన్నారు. పారిశుద్ధ్యంపై ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచి రాజశేఖర్, పలువురు అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చిన్నారికి అన్న ప్రాసన చేస్తున్న జడ్పీటీసీ చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి



నాగాయగుంటలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో తదితరులు

మునులపూడిలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా తహసీల్దారు రవీంద్రబాబు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచి బాబు తదితరులు పాల్గొన్నారు.

**పోతిరెడ్డిపాళెం(కోవూరుగ్రామీణం):** ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని దేశంలోనే ఎక్కడా లేనన్ని సిమెంటు రోడ్లు ఒక్క రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేయించారని జడ్పీటీసీ సభ్యులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. మండలంలోని పోతిరెడ్డిపాళెం గ్రామంలో జన్మభూమి కార్యక్రమం గురువారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు దేశస్థాయిలో రాష్ట్రానికి 11 అవార్డులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు శీలం రామలింగేశ్వరరావు, ఎంపీడీవో జాలిరెడ్డి, గ్రామ దత్తత నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి, సర్పంచి కృష్ణప్రసాద్, ఎంపీటీసీ నాగరాజు, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, ఎంఈవో జగన్నాథశర్మ, వీఆర్వో ప్రసాద్‌రెడ్డి, వైద్యురాలు హరిత, ఏపీఎం అక్కిశెట్టి సుజాత, సీసీ మమత పాల్గొన్నారు.

### నేడు ఇనమడుగులో

కోవూరు మండలంలోని ఇనమడుగు గ్రామంలో శుక్రవారం జన్మభూమి-మావూరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో జాలిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.

**రేగడిచెలిక(కొడవలూరు) :** మండలంలోని రేగడిచెలికలో శుక్రవారం జరిగే జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొంటారని తెదేపా మండలాధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి గురువారం తెలిపారు.

**చెల్లాయపాళెం(బుచ్చిరెడ్డిపాళెం) :** మండలంలోని చెల్లాయపాళెం గ్రామంలో శుక్రవారం జరిగే జన్మభూమి మావూరు కార్యక్రమంలో సాయంత్రం 4గంటలకు శాసన సభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షులు బత్తల హరికృష్ణ గురువారం పేర్కొన్నారు.

## కార్మిక నాయకుడి మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న రాజగోపాల్ తదితరులు

**కొడవలూరు, న్యూస్‌టుడే:** మండల కేంద్రమైన కొడవలూరు గ్రామానికి చెందిన సీఐటీయూ కార్మిక సంఘ నాయకుడు గుర్రం కృష్ణయ్య గురువారం మృతి చెందారు. దీంతో సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర రాజగోపాల్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, మోహనరావు క్రిష్ణయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కార్మిక సంఘానికి అందించిన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించినవారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోని దయాకర్, శామ్యూల్, దేవానంద్, నర్శింహ తదితరులున్నారు.

## ఆర్య వైశ్య సంఘం మండలాధ్యక్షుడిగా నాగేశ్వరావు



**నార్తురాజుపాళెం(కొడవలూరు), న్యూస్‌టుడే:** మండల ఆర్యవైశ్య సంఘ మండలాధ్యక్షుడిగా గండవరం గ్రామానికి చెందిన ఆర్వేటి నాగేశ్వరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకులు పేరకం వేణుగోపాల్ తెలిపారు. మండలంలోని నార్తురాజుపాళెంలోని గాంధీ స్మారక కేంద్రంలో గురువారం ఆర్యవైశ్య సంఘం మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు, ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మాముడూరు బాలాజీ పర్యవేక్షణలో మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆసంఘం నాయకులు పాల్గొని నూతన అధ్యక్షుడిని అభినందించారు.

## అంగన్‌వాడీలకు చేయూత



అంగన్‌వాడీ టీచర్లకు నగదు అందజేస్తున్న సర్పంచి వెంకటేశ్వర్లు

**రామతీర్థం(విడవలూరు),న్యూస్‌టుడే:** మండలంలోని రామతీర్థం పంచాయతీ పరిధిలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక వసతులకల్పనలో భాగంగా గురువారం సర్పంచి చిమటా వెంకటేశ్వర్లు రూ.25 వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పనకు సర్పంచులు ఒక్కో కేంద్రానికి రూ.5 వేలు ఇవ్వాలని ఆదేశించిందని అందులో భాగంగా నగదు ఇచ్చామన్నారు. ఈనగదును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.




**ఎస్-2 : స్క్రీన్-1** హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-1** 2 కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ ( 12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** 2 కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1** - 2 కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం ( 12.05, 3.20, 6.45, 10.05)

**కోవూరు**

**మైథిలి-** ఒక్కక్షణం
**శ్రీనివాస-** ఎంసీఏ

**బుచ్చిరెడ్డిపాళెం**

**రాజ్‌కిషోర్..** ఎంసీఏ
**జమీలామహల్..** హలో
**నాజ్..** 2కంట్రీస్

## క్రీడలతో ఉత్తమ భవిష్యత్తు



విజేతలను అభినందిస్తున్న హెచ్ఎం నున్నా హేమసుందరరావు

**పాటూరు(కోవూరుగ్రామీణం), న్యూస్‌టుడే:** క్రీడలు బాగా ఆడితే ఉత్తమమైన భవిష్యత్తు సొంతమవుతుందని ప్రధానోపాధ్యాయులు నున్నా హేమసుందరరావు తెలిపారు. మండలంలోని పాటూరు జడ్పీహెచ్ఎస్‌లో పల్లిపాడులో జరిగిన 96వ గ్రిగ్స్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అభినందన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైజంప్‌లో అభినయ ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. 100 మీటర్ల పరుగు పందెంలో సుస్మిత ద్వితీయ స్థానం, జావెలిన్‌త్రో పోటీల్లో నాగరాజు ప్రథమ స్థానం, గోపీ తృతీయ స్థానం, హైజంప్‌లో రమేష్ తృతీయ స్థానం సాధించారన్నారు. బాల్ బ్యాడ్మింటన్‌లో పాఠశాల బృందం కిరణ్, హరికృష్ణ, ప్రశాంత్, వేణు, అనిల్, విష్ణు, నాగరాజు, విల్సన్‌పాల్, తదితరుల జట్టు ద్వితీయ స్థానం సాధించిందన్నారు. వీరికి తర్ఫీదునిచ్చిన పీఈటీ చంద్రావతిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోవూరు

## అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

**బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే :** బుచ్చిరెడ్డిపాళెంలో నమోదైన అట్రాసిటీ కేసుపై ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ సుధాకర్ గురువారం విచారణ చేపట్టారు. బుచ్చిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు సర్టిఫికెట్లు అడిగినందుకు ఇవ్వకుండా రేబాలకు చెందిన పెంచల ప్రసాద్‌ను కులం పేరుతో దూషించినట్లు కేసు నమోదైంది. ఈ విషయమై ఇరువర్గాలను డీఎస్పీ విచారించారు. కేసుకు సంబంధించి సాక్షులను విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆయన వెంట బుచ్చి ఎస్సై నాగశివారెడ్డి ఉన్నారు.

# ఉత్తమ బోధన + క్రమశిక్షణ = గురుకులం

### ప్రతిభ పోటీల్లో రాణిస్తున్న చిన్నారులు ❖ రెసిడెన్షియల్‌కు మార్పుతో క్రమశిక్షణ

**అది గిరిపుత్రులకు ఆశ్రయం కల్పించే వసతి గృహం.. ఇందులోని వారంతా నాగరికత తెలియని వారే. పైగా పేద కుటుంబాలకు చెందిన వారు. అయితేనేం క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారు. వీరు ఆశ్రయం పొందుతున్న వసతిగృహానికే పేరు తెస్తున్నారు. చక్కగా చదువుకుంటూ క్రీడల్లో ప్రతిభ చూపుతున్నారు. యోగా తదితర విద్యల్లో ఆరితేరుతున్నారు. దీంతో ఈ వసతిగృహం ఆదర్శంగా నిలుస్తోంది. అదే మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంలో ఉన్న ఎస్టీ బాలుర వసతిగృహం.**

**న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం**

కొన్ని మార్పులు కొన్ని మంచి పనులకు శ్రీకారం చుడతాయి. భవిష్యత్తుకు పునాదులవుతాయి. బుచ్చిరెడ్డిపాళెంలోని గిరిజన సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుతో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ప్రయోజనకరంగా మారింది. అవకాశాలను అందిపుచ్చుకొని చక్కని క్రమశిక్షణతో అన్నింటా ముందంజ వేస్తున్నారు. బుచ్చిరెడ్డిపాళెంలోని రాఘవరెడ్డి కాలనీలో ఎస్టీ బాలుర వసతి గృహం ఉంది. 2015 వరకు ఇది వసతిగృహంగా ఉండేది.



యోగా నేర్చుకుంటున్న చిన్నారులు

ఆతర్వాత దీనిని రెసిడెన్షియల్‌గా మార్పు చేశారు. 2016-17 విద్యా సంవత్సరం నుంచి గురుకుల పాఠశాల మారి అక్కడే చదువులు, భోజన వసతి కల్పిస్తున్నారు. ఈ మార్పుతో విద్యార్థుల్లో ఎంతో పరిణితి కనిపిస్తోంది. గతంలో సాదాసీదాగా ఉండే పిల్లలు ఇప్పుడు క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణానికి అలవాటు పడ్డారు. ఇక్కడ వాతావరణం చూస్తుంటే కార్పొరేట్ విద్యాలయాల మాదిరిగా ఉంటుంది. ప్రధానోపాధ్యాయులు జనార్దన్, వార్డెన్ పెంచలయ్య పర్యవేక్షణలో ఆదర్శంగా రాణిస్తున్నారు.

### చిన్నతనం నుంచే యోగాలో శిక్షణ

ప్రభుత్వ పాఠశాలల్లో ఒకనాడు యోగా తరగతులు నిర్వహించేవారు. కానీ కొన్నాళ్లుగా వీటికి స్వస్తి చెప్పారు. అయితే నేడు యోగాకు ప్రాధాన్యం పెరిగింది. పట్టణాల్లో అయితే ఇందుకు ప్రత్యేకంగా శిక్షణ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ముందుచూపుతో వీరికి గురుకులంలోనే యోగాసనాలు నేర్పుతున్నారు. ప్రత్యేక వ్యాయామ ఉపాధ్యాయులు నాగమోహన్ చిన్నారులకు యోగా తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు విద్యార్థులకు ఆటల్లో తర్ఫీదు ఇస్తున్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు యోగాసనాలు చేయిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం రెండు గంటల పాటు వ్యాయామంలో సాధన చేయిస్తున్నారు.

### స్వచ్ఛతకు పెద్దపీట

విద్యార్థులకు స్వచ్ఛతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు. దీనివల్ల కలిగే ఉపయోగాలను ప్రయోగపూర్వకంగా ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు. ఇందుకు ప్రత్యేకంగా ప్రతి శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులే పరిసరాలు శుభ్రంగా తీర్చిదిద్దుతున్నారు.

### పెరిగిన విద్యార్థుల హాజరు

ఈ పాఠశాలలో మూడు నుంచి ఆరు తరగతుల వరకు గురుకులంగా ఉంది. వీరికి అక్కడే వసతి, చదువు బోధిస్తున్నారు. ఏడు నుంచి పదోతరగతి వరకు విద్యార్థులు 30 మంది ఉన్నారు. మొత్తం 150 మంది చిన్నారులు చదువుతున్నారు. గతంలో 80 మంది ఉంటే గురుకులం అయిన తర్వాత మరో 70 మంది విద్యార్థులు పెరిగారు.

### ఆటపాటల్లో రాణింపు

పాఠశాలలో వసతులు మెరుగ్గా ఉండడమే కాకుండా విద్యార్థులను క్రీడలతో పాటు ఇతర రంగాల్లో కూడా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారు. దీంతో వీరు ఆటల పోటీల్లో రాణిస్తున్నారు.



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న విద్యార్థులు

## మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ

**కోవూరు, న్యూస్‌టుడే:** అయిదో విడత జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా కోవూరును మలవిసర్జన రహిత పంచాయతీగా రూపుదిద్దుకునేలా నినదిస్తూ టీఎన్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. కళాశాల నుంచి మందబయలు ప్రాంతం వరకు ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు ఆర్‌జేడీ పరంధామయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. మరుగుదొడ్లను నిర్మించుకోవడమే కాదు, వాటిని వినియోగించుకుని స్వచ్ఛభారత్‌వైపు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేష్‌బాబు, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘర్షణపై కేసుల నమోదు

**యల్లాయపాళెం(కొడవలూరు),న్యూస్‌టుడే:** మండలంలోని యల్లాయపాళెం గ్రామానికి చెందిన చాంద్‌బాషా, ఖలీల్‌ల మధ్య ఈనెల రెండో తేదీ జరిగిన ఘర్షణపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘర్షణలో గాయపడిన వీరిద్దరు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరడంతో అక్కడ నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజిరెడ్డి తేలిపారు.

## కోళ్లఫారాలను తొలగించాలని వేడుకోలు



కోళ్లఫారాలను తొలగించాలని విన్నవిస్తున్న గ్రామస్థులు

**దామేగుంట( కొడవలూరు), న్యూస్‌టుడే:** మండలంలోని దామేగుంట సమీపంలో ఉన్న కోళ్లఫారాలతో నిత్యం దుర్గంధం, ఈగల మోతతో భరించలేకున్నామని స్థానికులు గురువారం ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఉన్నతాధికారులకు తెలిపి కోళ్ల పారాలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తెదేపా మండలాధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి ఉన్నారు.

## సీపీఎం జిల్లా సభలకు తరలిరండి

**యల్లాయపాళెం(కొడవలూరు), న్యూస్‌టుడే:** విడవలూరు మండలంలో ఈనెల 6,7 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలకు భారీగా జనం తరలిరావాలని ఆ పార్టీ నాయకులు భూలోకం కాంతారావు తెలిపారు. మండలంలోని యల్లాయపాళెం తేళ్లమిట్ట గిరిజన కాలనీ, రామాపురం గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తేళ్లమిట్ట కాలనీలో గృహాలు అసంపూర్తిగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ాార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాళ్లు, స్థానికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూలోకం కాంతారావు

# నెల్లూరు


## ఉచిత కాల్స్ మాట్లాడుకునే సమయం కుదింపు

**స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే:** బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, కాంబో, తదితర వినియోగదారులకు రాత్రి పూట ఉచిత కాలింగ్ సౌకర్యం రాత్రి 9 నుంచి ఉదయం 7 గంటల వరకు ఉండేదని, దాన్ని మార్చామని ఆ సంస్థ జిల్లా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రవిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల ఒకటో తేదీ నుంచి ఉచిత కాలింగ్ సౌకర్యం రాత్రి 10.30 నుంచి ఉదయం 6 గంటల వరకు మార్చామని, వినియోగదారులు ఈ మార్పును గమనించగలరని ఆయన కోరారు.

## ఈ నెల 6న పరుగు

**నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే:** ఈనెల 6న నగరంలో ఓవెల్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీ క్రీడా మైదానం నుంచి బొల్లినేని ఆసుపత్రి, కేవీఆర్ పెట్రోల్ బంకు, పోలీసు కవాతు మైదానం, డీకే మహిళా కళాశాల, బారా షహీద్ వరకు సాగుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులకు పలు పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం



### సేవా కార్యక్రమాల్లో రాణిస్తున్న విద్యార్థులు ● తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహమందిస్తే సత్ఫలితాలు

న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ)

కళ్ల ముందే రోడ్డుప్రమాదం జరిగి చివరి క్షణాల్లో వైద్యం కోసం ప్రాణం విలవిల్లాడుతున్నా.. చూస్తూ మనకెందుకులే అనుకొని వెళ్లేవారిని మనం చూస్తుంటారు. అలాంటి వారికి స్ఫూర్తిదాతలుగా నిలుస్తున్నారు ఈ బుడతలు. వయస్సుకు చిన్నవారైనా మనసులో మాత్రం పెద్దవారు. సేవాగుణంతో సుమధుర పరిమళాలను వెదజల్లుతున్నారు. నగరంలోని మూలాపేటకు చెందిన ఈఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో వారికి వారే సాటిగా నిలుస్తున్నారు. వీరి సేవలను చూసిన పెద్దలు సైతం మెచ్చుకుంటున్నారు.

### వృద్ధులకు సాయం చేస్తున్నా..

– వీర వెంకటేశ్వర్లు, 6వ తరగతి



నిత్యం రోడ్డు దాటలేక అవస్థలు పడుతున్న వృద్ధులకు చేయందించి రోడ్డు దాటిస్తాను.. వారిని జాగ్రత్తగా నడిపిస్తూ ముందుకు తీసుకెళతాను. ఇది ఒక అలవాటుగా మార్చుకున్నాను. ఆ సమయంలో వారు నవ్వుతూ చల్లగా ఉండు నాయనా అని దీవిస్తారు. అప్పుడు నాకెంతో ఆనందంగా ఉంటుంది. ఆ దీవెనలు నాకు చక్కటి మార్గాన్ని చూపుతాయని ఆశిస్తున్నాను.

### ఆకలి తీరుస్తున్నా..

– టి.ఈశ్వర్, తొమ్మిదో తరగతి



పండుగ రోజుల్లో ఒకరిద్దరు స్నేహితులతో కలిసి వారివారి ఇళ్లల్లోంచి తీసుకొచ్చిన వంట పదార్థాలను పొట్లాలు కట్టి తోడునీడ లేని అభాగ్యులకు అందించి ఆకలి తీరుస్తున్నాను. ఇప్పటికి నాలుగైదు సార్లు ఇలా చేశాం. పండుగ రోజుల్లో కూడా కడుపు నిండా మంచి ఆహార పదార్థాలు తినలేని వారెందరో ఉన్నారు. వారికోసం అందరూ ముందుకు రావాలి.

### వృద్ధుల ఆశ్రమాలకు వెళతాను

– యశ్వంత్, ఎనిమిదో తరగతి



ఎందుకో ఏమో నాకు తెలియదు. ఒకసారి మా వీధిలో పెద్దవాళ్లతో వృద్ధుల ఆశ్రమాలకు వెళ్లి సహాయం చేసినప్పటి నుంచి నా మనసులో ఎక్కడ వృద్ధులు కనిపించినా జాలి వేస్తుంది. అప్పటి నుంచి ఒకటికి రెండు పర్యాయాలు వృద్ధుల ఆశ్రమాలకు వెళ్లి వారికి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు ఇచ్చి వచ్చాను. ఈ సేవలను ఇలాగే కొనసాగిస్తా.

### పేదలకు అన్నం పొట్లాలిచ్చాం

– ఎస్‌డీ నవాజ్, పదో తరగతి



నా స్నేహితులందరం కలిసి డబ్బులు పోగుచేసి అన్నం పొట్లాలు కొనుగోలు చేసి సైకిళ్లపై వెళుతూ ఏ తోడు, గూడు లేని పేదలకు అందజేశాం. చాలా ఆనందమేసింది. ఈ కార్యక్రమం మళ్లీమళ్లీ చేయాలని ఉంది. మరోసారి డబ్బులు పోగుచేసి ఈ సేవలు చేస్తాం. మమ్మల్ని ప్రోత్సహించే వారు ఉంటే తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం.

### జేబు ఖర్చుల్లోనే.. : ఎస్‌కే నౌషాద్, పదో తరగతి



రోడ్డుపైన వస్తున్నపుడు ఎందరో పేదలు బిచ్చం అడుగుతుంటారు. అందరికీ సాయం చేయలేకపోయినా కేవలం ప్రతిరోజు ఒకరిద్దరికైనా నా శక్తి కొద్దీ డబ్బులు ఇస్తాను. దీన్ని అలవాటుగా చేసుకున్నాను. మా పెద్దలు ఇచ్చిన జేబు ఖర్చుల్లోంచే పేదలకు సహాయం చేస్తున్నా. నా తోటి విద్యార్థులకు కూడా ఇదే భావన ఉండాలని కోరుకుంటున్నాను.

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెబితే.. : డాక్టర్ రజనీష్



పసితనం నుంచే పదిమందికి సహాయం చేయాలనే భావన రావడం ఎంతో గొప్పతనం. ఇది వారి పెద్దలు చేసుకున్న అదృష్టం. ఇలాంటి పిల్లలను పెద్దలు ప్రోత్సహించాలి. ప్రతి పాఠశాలల్లోనూ పిల్లలను ఉపాధ్యాయులు ఇలా చైతన్యపరచాలి. సేవాభావం, ఇతరులకు సాయం అందించడం వంటి కార్యక్రమాలు చేయాల్సిన తీరును వివరించాలి. సమాజసేవ ఆవశ్యకతను ఉపాధ్యాయులు తరగతి గదుల్లో వివరించాలి. అప్పుడే చిన్నారులు గొప్పవ్యక్తులుగా, ఉన్నతవంతులుగా ఎదుగుతారు.

## మేఘనను ఆదర్శంగా తీసుకోవాలి

**స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే:** జాతీయ భాషను అధ్యయనం చేయాలనే తలంపు ఉండటం గొప్ప విషయమని, కావలి మేఘనను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆర్ఐవో జాకబ్ తెలిపారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మేఘన, ఆమెకు హిందీని నేర్పిస్తూ తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయురాలు వాణిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మేఘన మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి డి.జయప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత మేధస్సు పరిణతి చెందిన ప్రతిభను ప్రదర్శిస్తున్నారనేందుకు నిదర్శనం మేఘనని తెలిపారు. ఇప్పటివరకు పదో తరగతి విద్యార్థిని పట్టభద్రత సాధించగా.. అతిచిన్న వయస్సులో మేఘన 9వ తరగతిలో సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, బి.రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్కారీ ఉప కమిషనర్ కార్యాలయంలో గొలుసు పంచాయితీ

**నెల్లూరు(ఎక్సైజు), న్యూస్‌టుడే:** మద్యం గొలుసు దుకాణాలు ఏ గ్రామంలో ఎన్ని పెట్టాలి.. వాటి ధర.. మామూళ్లు.. దుకాణాలకు నెల మామూళ్లు అన్నీ సీఐ నేతృత్వంలో చేశామని రాపూరు ప్రాంతానికి చెందిన పలువురు వ్యాపారులు గురువారం రాత్రి నెల్లూరు అబ్కారీ ఉప కమిషనర్ కార్యాలయంలో పంచాయితీ పెట్టారు. దుకాణాల నుంచి మామూళ్లు, వ్యాపారుల నుంచి నగదు తీసుకున్నారనే అభియోగాలపై నాలుగు నెలల క్రితం సస్పెండ్ అయిన రాపూరు ఎక్సైజు సీఐ ఖాజామొహిద్దీన్ తమకు లక్షల్లో నగదు ఇవ్వాల్సి ఉందని వ్యాపారులు ఆరోపించారు. రాపూరు ఎక్సైజు సీఐగా పని చేస్తున్న సమయంలో సర్కిల్ పరిధిలో మద్యం దుకాణం ఏర్పాటు చేసుకునే దగ్గర నుంచి గొలుసు దుకాణాల నిర్వహణ వరకు సీఐ తమ నుంచి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేశాడని ఆరోపించారు. ఆ సమయంలో సీఐకి రూ. 12లక్షల నగదు ఇచ్చామని, వాటిని తమకు తిరిగి ఇప్పించాలని వ్యాపారులు పట్టుబట్టారు. దీనికి సంబంధించిన లెక్కల పుస్తకాలు నమోదు చేసిన వ్యక్తులతో నెల్లూరు భక్తవత్సనగర్ అబ్కారీ కార్యాలయంలో అసోసియేషన్ నాయకులు సీఐకు మధ్యవర్తిగా పంచాయితీ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, పలువురు నాయకుల నడుమ జరిగిన పంచాయితీ తీవ్ర గందరగోళంగా మారింది. వీరితోపాటు సస్పెండ్ అయిన సీఐ వ్యాపారులతో పంచాయితీ నిర్వహిడం.. అదీ కమిషనర్ కార్యాలయంలో ఎక్సైజు అసోసియేషన్ నాయకుల సమక్షంలో జరగడం సంచలనం రేపింది.

## అనాథ పిల్లలకు కోటంరెడ్డి చేయూత



దుస్తులు కొనిస్తున్న కోటంరెడ్డి, చిత్రంలో బాలకృష్ణ అభిమానులు, నాయకులు

**నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే:** అనాథాశ్రమంలో చదువుకుంటున్న పేద పిల్లలు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో వారందరికీ కొత్త దుస్తులు అందజేశామని, వారితో తాను, నందమూరి అభిమానులు సంక్రాంతి పండుగను జరుపుకుంటామని నుడా ఛైర్మన్ అధ్యక్షుడు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. నందమూరి బాలకృష్ణ పేరుతో ఆయన నగరంలోని సింహపురి చిల్డ్రన్ హోమ్‌లోని 40 మంది అనాథ బాలబాలికలకు సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో వారు ఇష్టపడిన దుస్తులను కొనుగోలు చేసి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా తమ అభిమాన నటుడు, రాజకీయ నాయకులు నందమూరి బాలకృష్ణ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమాన సంఘం కన్వీనర్, రంగనాథ ఆలయ కమిటీ ఛైర్మన్ మంచికంటి సుధాకర్, ఎన్‌బీకే ఫ్యాన్స్ రూరల్ అధ్యక్షుడు జలదంకి సుధాకర్, బాషా, మాదిశెట్టిపల్లి వెంకటేశ్వర్లునాయుడు, నందు, నాయకులు కువ్వారపు బాలాజీ, జహీర్, మహేంద్రరెడ్డి, సీఎంఆర్ షాపింగ్‌మాల్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు రెడ్డి వివాహ ఉచిత పరిచయవేదిక

**సాంస్కృతికం, న్యూస్‌టుడే:** టౌన్‌హాల్ ప్రాంగణంలోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి ఉచిత రెడ్డి వివాహ పరిచయవేదికను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన కార్యక్రమ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్గొనేవారు వధూవరుల ఫొటో, బయోడేటాతో హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసులురెడ్డి, దేగా రామచంద్రారెడ్డి, గళం రవీంద్రారెడ్డి, పి.చంద్రమోహన్‌రెడ్డి, బి.మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు టౌన్‌హాల్‌లో పౌరాణిక పద్యనాటకాల ప్రదర్శన

**సాంస్కృతికం, న్యూస్‌టుడే :** టౌన్‌హాల్‌లో శనివారం రాత్రి కల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో ఐదు పద్యనాటకాల ప్రదర్శన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పద్య నాటకాల ఆహ్వాన పత్రికల విడుదల కార్యక్రమం పొగతోటలోని చెన్నై ఆసుపత్రుల సమాచార కేంద్రం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పద్యనాటక కళాకారుల సంఘం అధ్యక్షుడు పిన్ను గంగాధర్‌రెడ్డి ప్రదర్శిస్తున్న నాటకాల వివరాలను తెలిపారు. గయోపాఖ్యానం (యుద్ధసన్నివేశం), సత్యహరిశ్చంద్ర (వారణాసి సన్నివేశం), బాలనాగమ్మ (ఉద్యానవన సన్నివేశం), చింతామణి (కనువిప్పు సన్నివేశం), సత్యహరిశ్చంద్ర (కాటి సీను)లను ప్రదర్శించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సుధాకర్, పవిత్ర చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు గాలి కిరణ్‌కుమార్, ఎస్.వి.రమేష్‌బాబు, మురళీమోహన్‌రాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**ఎస్-2 : స్క్రీన్-I** ఇన్‌సైడ్ ది లాస్ట్ కే (10.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (7.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.25, 3.35 తెలుగు) **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - హలో (11.50, 3.00, 6.35, 9.50) **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - ఇన్‌సైడ్ ది లాస్ట్ కే (12.00, 3.10, 6.55, 10.00), **అర్చన**- ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్ట్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజిబి) : స్క్రీన్-I** - ఇన్‌సైడ్ ది లాస్ట్ కే (6.50), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.00, 3.25, 10.00) **స్క్రీన్-2** - ఒక్కక్షణం (12.00, 3.20, 10.05), పిచ్ పర్ ఫెక్ట్ -3 (ఇం 6.40), **స్క్రీన్-3** - హలో (12.10, 3.10 6.40), టైగర్ జిందాహై (10.15) **స్క్రీన్- 4** అమెజాన్ అడ్వెంచర్ (12.00, 3.25), ఇన్‌సైడ్ ది లాస్ట్ కే (10.15), టైగర్ జిందాహై (6.45) **స్క్రీన్- 5** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.05, 3.20, 6.45, 10.05)

## విజేతలకు బహుమతుల ప్రదానం

**నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే:** విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రిగ్ పోటీలు గురువారంతో ముగిశాయి. స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో పోటీలు జరిగాయి. తొలుత నెల్లూరు గ్రామీణ పరిధిలోని పాఠశాలలకు పోటీలు కోడూరుపాడు, వీఆర్సీ మైదానంలో జరిగాయి. మూడు రోజుల నుంచి నెల్లూరు నగరం పరిధిలోని పాఠశాలలకు పోటీలు జరుగుతున్నాయి. సాఫ్ట్‌బాల్, ఖోఖో, త్రో బాల్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, తదితర క్రీడల పోటీలు జరిగాయి. ఇందులో వ్యక్తిగత, ఓవరాల్, బాలుర, బాలికల విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వైవీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుమలరాజు క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల హెచ్ఎం

# నెల్లూరు

## ఉచిత వైద్యసేవలు

**నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే :** గ్రామీణ నియోజకవర్గ పరిధి మాగుంట లేఅవుట్ గోమతినగర్‌లో ఉన్న భవానీ రెసెడెన్సీలో గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సింహపురి ఆసుపత్రిలో ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సాయి వినుత పాల్గొని రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. విరివిగా నిర్వహించే ఈ వైద్య శిబిరాల్లో రోగులు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఆదాల

**కొండాయపాళెం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే :** నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలోని కొండాయపాళెంలో గురువారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్లను మంజూరు చేస్తున్నట్లు తెలి

## కుంగిన రోడ్డు.. రోడ్డంతా మట్టి



భూమి కుంగిపోతూ ఏర్పడిన గుంత

నగరంలోని బాలాజీనగర్ వేపదొరువు వద్ద రోడ్డు కుంగింది. భూగర్భ మురుగు వ్యవస్థ పనుల్లో భాగంగా ఇక్కడ పనులు జరుగుతున్నాయి. భూమిలో పైపులు అమర్చి పైన ఇసుక వేసేశారు. అయితే లోపల పైపు లీకేజీ కావడంతో తవ్విన గుంత మొత్తం కుంగిపోయింది. దాదాపు 50 అడుగుల పొడవు రోడ్డు మొత్తం గుంటలో ఇసుక మొత్తం కుంగిపోయింది. దీంతో గుంట బయటికి కనపడుతూ ప్రమాదకరంగా మారింది. స్థానికులు అధికారులకు సమాచారం అందించడంతో మరమ్మతులు నిర్వహించారు. పైపు లైనుకు భారీ లీకేజీ కావడంతో తాగునీరు వృథా అయింది.

**న్యూస్‌టుడే, నెల్లూరు (వీఆర్సీ సెంటరు)**



పైపులైను పగిలి వృథా అవుతున్న తాగునీరు

## ఇంట్లో చోరీ

### రూ.57 వేలు విలువ చేసే బంగారం, వెండి, నగదు అపహరణ

**స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే:** ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని దొంగలు ప్రవేశించి బంగారు, వెండి వస్తువులతో పాటు రూ.18 వేలు దొంగతనం చేశారని నగరంలోని నవాబుపేట, పుల్లమ్మసత్రం, దామవరపు శంకరమ్మ 1వ వీధిలో నివసిస్తున్న ఆటోడ్రైవర్ కనుపూరి నాగరాజు గురువారం రెండో నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, బాధితుడి కథనం మేరకు.. నాగరాజు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. వారం కిందట నాగరాజు భార్యాబిడ్డలను తీసుకుని హైదరాబాదులోని పుట్టింటికి వెళ్లింది. భార్యాబిడ్డలు తిరిగి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌కు తిరిగి వస్తున్నామని సమాచారం ఇచ్చారు. దీంతో నాగరాజు బుధవారం రాత్రి ఆటోను బాడుగకు తిప్పుకుని రైల్వేస్టేషన్‌కు చేరుకుని అక్కడే నిద్రించాడు. రైలు వచ్చిన తర్వాత భార్యాబిడ్డలను ఆటోలో ఇంటికి తీసుకెళ్లారు. ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా బీరువా తలుపులు పగలకొట్టి ఉన్నాయి. అందులో చూడగా రెండున్నర సవర్ల బంగారు ఉంగారులు రెండు, చైనుతో పాటు 300 గ్రాముల వెండి వస్తువులు, రూ.18 వేలు మొత్తంగా రూ.57 వేల విలువ చేసే సొత్తును దొంగలు చోరీ చేశారని బాధితుడు రెండో నగర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసి రెండో నగర పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రిజర్వేషన్‌తోనే మహిళల అభివృద్ధి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య

**నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే:** చట్టసభలలో మహిళల రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, అమలు చేస్తేనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య పేర్కొన్నారు. నెల్లూరు కరెంటాఫీసు వద్ద ఆ సంఘం కార్యాలయంలో కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో లైంగిక దాడులు ఎక్కువయ్యాయని, ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా విద్యార్థులకు కేజీ నుంచి పీజీ స్థాయి వరకు ఉచిత విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో వెంకటరమణ, అమృత, సుజాత, దొరబాబు, అంజయ్య, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ అరెస్టు దారుణం

**నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే:** శాంతియుతంగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఉపవాస దీక్షలను భగ్నం చేసి అరెస్టు చేయడం దారుణమని సీపీఐ నాయకులు రామరాజు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రఘురామ్ ముదిరాజ్ పేర్కొన్నారు. నెల్లూరు అంబేడ్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మందా పెంచలయ్య మాదిగ ఆధ్వర్యంలో గురువారం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఎన్నో అరాచకాలు చేసి శాంతి భద్రతలకు భంగం కలిగించినా అప్పటి సమైఖ్య ప్రభుత్వాలు అరెస్టు చేయలేదన్నారు. గాంధేయ మార్గంలో అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకుపోవాలని ఉపవాస దీక్ష చేస్తున్న మందకృష్ణను అక్రమంగా అరెస్టు చేసి చెంచలగూడ జైలుకు తరలించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. జిల్లా అధ్యక్షుడు మందా పెంచలయ్య మాదిగ మాట్లాడుతూ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసేలా ప్రభుత్వాలు ప్రవర్తిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు షేక్ సందానిబాష, నాయకులు శివాజీబోది, చంద్రశేఖర్‌రాజు, అరవ పూర్ణప్రకాష్ పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే:** నగరంలోని 19వ డివిజన్ పరిధిలోని ముత్యాలపాళెం, తదితర ప్రాంతాల్లో స్థానిక సమస్యలను పరిష్కరించాలని భాజపా నగర కార్యదర్శి చిలకపాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని 19వ డివిజన్‌లో జన్మభూమి- మన ఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హాజరైన అధికారులు, తెదేపా నాయకురాలు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అనురాధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలపాళెంలో పార్కును అభివృద్ధి చేయాలని, పాఠశాలలోని వాటర్ ట్యాంకుకు మరమ్మతులు చేయించాలని, తదితర సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక భాజపా నాయకులు సుబ్బారావు, శివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కేపీసీ అధ్యాపకులు

## ఓడీఎఫ్‌పై అధ్యాపకుల అవగాహన ర్యాలీ

**నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవని ఇంటర్ విద్య ఆర్‌జేడీ వై.పరంధామయ్య పేర్కొన్నారు. గురువారం నగరంలోని కేపీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరులో భాగంగా ఓడీఎఫ్‌పై స్థానిక స్టోన్ హౌస్ పేటలోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల మూత్ర విసర్జన బహిరంగ ప్రదేశాల్లో చేయడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతారన్నారు. కార్యక్రమంలో డీవీఈవో భీమా వెంకయ్య, ఆర్ఐవో బాబు జాకబ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చంద్రన్న సంక్రాంతి కానుకల అందజేత

**నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, కార్పొరేటర్ నూనె మల్లిఖార్జునయాదవ్ గురువారం స్థానిక 21వ డివిజన్‌లోని అర్హులైన పేదలకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలంతా చంద్రన్న సంక్రాంతి కానుక ద్వారా సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీవేదగిరి నరసింహస్వామి ట్రస్టు బోర్డు సభ్యుడు మధు, నాయకులు నవీన్, పుష్పలత, రమా, విఠల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు అందజేస్తున్న మల్లిఖార్జునయాదవ్

## రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే:** ఇటీవల నిర్వహించిన రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో మాగుంట లే అవుట్‌లోని డాక్టర్ కేకేఆర్ గౌతమ్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. విద్యార్థులను గురువారం పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో క్యాంపస్ ఇన్‌ఛార్జి రమేష్‌బాబు, మురళి పాల్గొన్నారు.

## జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి

**సాంస్కృతం, న్యూస్‌టుడే:** జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని జనసేన సేవాదళ్ సమన్వయకర్త టోనీబాబు పేర్కొన్నారు. టౌన్‌హాల్‌లోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనం జిల్లా జనసేన పార్టీ సేవాదళ్, పవన్ కల్యాణ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో గురువారం కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతులను చేసి జనసేన పార్టీ ప్రత్యేకతను ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.రమేష్, మురళి, సురేంద్ర, ఆదిత్య, మనోహర్, రవి, ఆసిఫ్, జిలాని, మహిళా కార్యకర్తలు విజయలక్ష్మి, కోలా, రోజారాణి, లక్ష్మి, దీపిక, పవిత్ర, మంజులవాణి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## యువత సమస్య పట్టాదా..?

**నెల్లూరు(ఇరిగేషన్), న్యూస్‌టుడే:** చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. కానీ నేటికి యువత సమస్యలపై పట్టించుకోలేదని వైకాపా యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేఘనాధ్‌సింగ్ అన్నారు. గురువారం గ్రామీణ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మేఘనాధ్ మాట్లాడుతూ ఎన్నికలో యువత హామీలు అమలు కాకపోవడంపై నెల్లూరులో జగనన్న కోసం కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ నిరుద్యోగికి భృతి ఇవ్వలేదని, డిగ్రీలు చేతపట్టుకుని వేల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.



కళాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

## సుమధురంగా నాసికా వేణుగానం

**నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే:** సుమధురంగా సాయి హేమంతక్రిష్ణ నాసిక వేణుగానం సాగింది. నెల్లూరు పాత జడ్పీ సమావేశ మందిరంలో జన్మభూమి సందర్భంగా బాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు గురువారం జరిగాయి. ఈసందర్భంగా సాయిహేమంత క్రిష్ణ బృందం నాసిక వేణుగానం, పి.వి.క్రిష్ణవాసు బృందం కోలాటాలు నిర్వహించారు. కళాకారులకు సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపల్ సియాబాబు అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా జన్మభూమి కల్చరల్ కోఆర్డినేటర్ దొర్నాల హరిబాబు, ఐ.ఎం.పి.ఆర్.డి.. లాల్‌జాన్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థులకు జూనియర్‌ కళాశాల

## రూ.21 కోట్ల వ్యయంతో వాటర్‌ప్లాంట్‌: మంత్రి నారాయణ



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

**నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే:** మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి నగరంలోని జెండావీధిలోని పీఎన్‌ఎం పాఠశాల ఆవరణలో రానున్న విద్యా సంవత్సరం నుంచి జూనియర్‌ కళాశాలను ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. కార్పొరేషన్‌ పరిధిలోని 7 లక్షల మంది ప్రజలకు కేవలం రూ.2కే 20 లీటర్ల మినరల్‌ వాటర్‌ను అందజేస్తామని, ఇందుకు రూ.21 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ పనులు కేవలం నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గురువారం నగరంలోని 43వ డివిజన్‌ కోటమిట్టలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'జన్మభూమి-మాఊరు' ద్వారా ప్రజల వద్దకు అధికారులు వచ్చి వెంటనే సమస్యలను పరిష్కరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కోటమిట్టలో రూ.4 కోట్లతో నిర్మించనున్న షాదీమంజిల్‌ను రానున్న రంజాన్‌కు ప్రారంభించేలా తక్షణం పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నగర మేయర్‌ అభ్యర్థన మేరకు అవసరమైతే మరో రూ.50 లక్షలు లేదా రూ.కోటి అదనంగా అందజేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ, తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇమాములు, మౌజాములకు నెలవారీ గౌరవేతనం ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్‌ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలో అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు చేస్తామన్నారు. నగర మేయరు అబ్దుల్‌ అజీజ్‌ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం రూ.840 కోట్లు మంజూరు చేసిందన్నారు. అనంతరం కోటమిట్టలో నిర్మించనున్న షాదీమంజిల్‌ నమూనా చిత్రాన్ని మంత్రి, బీద, మేయరు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర పాలకసంస్థ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనురాధ, కమిషనర్‌ అలీంబాషా, జీహెచ్‌ఎంసీ ఛైర్మన్‌ చాట్ల నరసింహారావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత, జిల్లా మైనార్టీ సెల్‌ అధ్యక్షుడు మొయినుద్దీన్‌, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, నాయకులు మునాఫ్‌, కువ్వారపు బాలాజీ, జాఫర్‌, జరీనాసుల్తానా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి

## జన్మభూమి ఒత్తి ఆర్భాటమే : కాకాణి

**నెల్లూరు(ఇరిగేషన్‌)న్యూస్‌టుడే:** జన్మభూమిలో పింఛను, రేషన్‌ కార్డులిస్తామని తెలిపారు. కానీ ప్రజలకు సంబంధించి మేలు ఎక్కడ ఏమీ కనిపించడం లేదని వైకాపా జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక విజ్ఞప్తుల కార్యక్రమాలు నియోజకవర్గాల్లో నిర్వహించి రేషన్‌, పింఛను, ఇళ్లు లేని వివరాలు నమోదు చేసుకుని జన్మభూమి కార్యక్రమంలో ఇస్తామని ప్రకటించారు. కానీ రేషన్‌, పింఛన్ల కోసం వెళితే ప్రజలకు మొండి చేయి చూపిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. మరుగుదొడ్ల పేరుతో దోచుకున్నారని కాకాణి వెల్లడించారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక, పేదలకు పథకాలు అందక, నిరుద్యోగులకు భృతి ఇవ్వక అనేక ఇబ్బందులు పడుతుంటే అధికార పక్ష నాయకులు ప్రచారంలో మునిగితేలుతున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ఆత్మగౌరం నవ్వుల పాలైందన్నారు.

**నాపై దావానా:** తనపై పరువు నష్టం దావా వేసేందుకు ఆయనకు పరువు ఎక్కడ ఉందని వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. తను చేసిన ఆరోపణలపై చర్చకు వస్తే అన్ని తెలిపోతాయని మంత్రి చంద్రమోహన్‌రెడ్డి ఎన్నికేసులు వేసినా భయపడేది లేదని ప్రకటించారు.

## యువతి అపహరణకు యత్నం

**స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు :** తాళ్లతో చేతులు కట్టేసి.. నోట్లో గుడ్డలు కుక్కేసి ఉన్న ఓ యువతి రోడ్డుపై పరుగులు తీస్తోంది. తన చేతులకున్న కట్లు విప్పాలని మూగ సైగలు చేస్తూ కనిపించిన వారిని అడుగుతోంది.. ఇదేదో సినిమాలో సంఘటన కాదు.. నగరంలోని పప్పులవీధి కంసాలి వీధిలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. ఎక్కడ నుంచి వచ్చిందో.. ఎలా వచ్చిందో తెలియదుగానీ.. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఉన్న ఓ యువతి మధ్యాహ్నం 2 గంటల సమయంలో కంసాలివీధిలో ఓ సోడా బండి వద్ద ఉన్న యువకుడి వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చి తాళ్లకట్లను విప్పాలని మూగసైగలతో ప్రాధేయపడింది. అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామం నుంచి తేరుకున్న ఆ యువకుడు భయపడిపోయి ఆ చుట్టుపక్కల ఉన్న పెద్దవారికి విషయాన్ని తెలిపాడు. వారు వచ్చి ఆ యువతి చేతికి ఉన్న కట్లు విప్పి నోటిలో ఉన్న గుడ్డలు తీసివేశారు. ఆ యువతిని వివరాలు అడుగగా ఎంతో ఒత్తిడిలో భయపడిపోయిన ఆమె తన వివరాలను సైతం చెప్పలేకపోయింది. చుట్టుపక్కల మహిళలు, కొందరు పెద్దవారు యువతిని పక్కనే ఉన్న అరుగుపై కూర్చొనిబెట్టి నీరు తాగించారు. కొంత సేపటికి ఆ అమ్మాయి తేరుకుంది. ఇంతలో ఆమెకు సంబంధించి ఏమైనా ఆధారాలు వెతకగా.. అక్కడే పక్కనే ఓ ద్విచక్రవాహనం కనిపించింది. ఆ యువతి మెడలో ఉన్న ఐడెంటిటీ కార్డు, వాహనంలో ఉన్న కొన్ని పత్రాలపై ఉన్న ఫోన్‌ నెంబర్లకు స్థానికులు ఫోన్‌ చేయగా ఆ యువతికి సంబంధించిన ఓ మహిళ అక్కడకు వచ్చారు. తాను ఆ యువతికి పెద్దమ్మనని, బాలాజీనగర్‌లో ఉంటామని తెలిపారు. యువతి నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతోందని, ఆమెది చిత్తూరు జిల్లాలోని ఓ నగరమని పేర్కొన్నారు. తనను కొందరు తలపై కొట్టి తీసుకుపోవాలని చూశారని, వారి నుంచి తప్పించుకున్నాని ఆ యువతి చెప్పింది. మరి ఆ యువతి ఎలా వచ్చింది, ఆ ద్విచక్ర వాహనం ఎవరిది.. ఇలా స్థానికుల మదిలో అనేక ప్రశ్నలు రేగినప్పటికీ యువతి వచ్చిన మహిళ తన బంధువేనని చెప్పడంతో వారు ఆమెతో పంపించారు. ఓ యువతిని కిడ్నాప్‌ చేయబోయారంటూ ఆ ప్రాంతమంతా కలకలం రేగింది. దీంతో ఎక్కడ చూసిన ఇదే చర్చ జరిగింది.

## హత్యకేసులో వీడిన చిక్కుముడి

**చిట్టేడు(కోట), న్యూస్‌టుడే:** మండలం చిట్టేడు పంచాయతీ పరిధిలోని రామాపురంలో బుధవారం రాత్రి జరిగిన శ్రీనివాసులు హత్య కేసులో నిందితుడైన సోదరుడు చెంగయ్య పోలీసులు ఎదుట లొంగిపోయాడు. చెంగయ్య, శ్రీనివాసులు అన్నదమ్ముల పిల్లలు. వీరు రామాపురంలో కాపురం ఉంటున్నారు. చెంగయ్యకు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. శ్రీనివాసులుకు వివాహం కాలేదు. ఈ క్రమంలోనే శ్రీనివాసులుకు తన భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానం చెంగయ్యను పీడిస్తోంది. ఈ విషయమై ఎన్నో పర్యాయాలు వివాదాలు జరిగాయి. చివరికి శ్రీనివాసులును హత మార్చాలని పథకం పన్నాడు. అందులో భాగంగానే బుధవారం రాత్రి చిట్టేడులో శ్రీనివాసులు, మరో వ్యక్తితో కలిసి మద్యం తాగడాన్ని చెంగయ్య గుర్తించాడు. వెంటనే చెంగయ్య రామాపురం పొలిమేరలో కాపు కాశాడు. ఇంటికి వస్తున్న శ్రీనివాసులును గొడ్డలితో చెంగయ్య దారుణంగా నరికి హత్య చేశాడు. వెంటనే చెంగయ్య కాలినడకన హత్యకు వినియోగించిన గొడ్డలితో కోటకు వచ్చి పోలీసులకు లొంగిపోయాడు. హత్యకు సంబంధించిన పలు వివరాలను వెల్లడించాడు. అనుమానంతోనే శ్రీనివాసులును హత్య చేశానని నిందితుడు చెంగయ్య పోలీసులకు వెల్లడించాడు. ఈ విషయమై సీఐ సత్యనారాయణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సమగ్ర విచారణ జరుపుతున్నామన్నారు. శ్రీనివాసులు శవాన్ని బాలిరెడ్డిపాళేనికి తరలించి మరణానంతర పరీక్షలు నిర్వహించి కుటుంబీలకు అప్పగించారు.

## ఫుట్‌బాల్‌ ఛాంపియన్‌ నెల్లూరు

**మైలవరం, న్యూస్‌టుడే:** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజులుగా కృష్ణా ఫుట్‌బాల్‌ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర జిల్లాల సీనియర్‌ ఫుట్‌బాల్‌ పోటీలో నెల్లూరు ఛాంపియన్‌గా అవతరించింది. రాష్ట్రం నుంచి మొత్తం పది జిల్లాల జట్లు పాల్గొన్నాయి. గురువారం సాయంత్రం జరిగిన తుది పోరులో నెల్లూరు, కృష్ణా జట్టుపై 3-1 గోల్స్‌ తేడాతో ఘన విజయం సాధించి విజేతగా ఆవిర్భవించింది. కృష్ణా జట్టు రెండో స్థానంతో సంతృప్తి చెందింది. మూడో స్థానం కోసం జరిగిన పోటీలో చిత్తూరు, తూర్పుగోదావరి జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. టైగా ముగియడంతో ఇరు జట్లను తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. ముగింపు సభకు లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్‌ కళాశాల ఛైర్మన్‌ బాలిరెడ్డి, డైరెక్టర్‌ తిమ్మారెడ్డి, అప్పా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, సీనియర్‌ ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వరరావు, పూర్వ డీఎస్‌డీవో సుధాకర్‌ హాజరై విజేతలకు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పోటీల రిఫరీలకు మెమెంటోలు బహూకరించారు.

## వృద్ధురాలికి తుంటి ఎముక శస్త్రచికిత్స

**నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే :** 103 ఏళ్ల వృద్ధురాలికి తుంటి ఎముక శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు అపోలో ఆసుపత్రి వైద్యులు. నగరంలోని అపోలో ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి ఆర్థోపెడిక్‌ సర్జన్‌ డాక్టర్‌ వివేకానందరెడ్డి మాట్లాడుతూ.. టీపీగూడూరు మండలం సౌత్‌ ఆములూరు గ్రామానికి చెందిన సుబ్బమ్మ(103) అనే వృద్ధురాలికి తుంటి ఎముక విరిగిపోవడంతో నడవడం కష్టసాధ్యంగా మారిందన్నారు. కుటుంబ సభ్యులు పలుచోట్ల చూపించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. దీంతో తమను సంప్రదించగా ఆమెకు అవసరమైన పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. గత నెల 19న ఆమెకు హిప్‌ ఆపరేషన్‌ను నిర్వహించి తుంటి ఎముక శస్త్ర చికిత్సను విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. అనస్థీషియా నిపుణులు ఎంపీఎస్‌ చైతన్య సహకారంతో వృద్ధురాలికి శస్త్రచికిత్సను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు మోడల్‌ పేపర్ల పంపిణీ

**నవలాకులతోట (నెల్లూరు-వైద్యం), న్యూస్‌టుడే :** నెల్లూరు గ్రామీణ మండలం నవలాకులతోటలోని నాలుగోమైలు వద్ద ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌ వన్‌ మోడల్‌ పేపర్ల పుస్తకాలను పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదువుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక మాజీ సర్పంచి గూడూరు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర గీత కార్మిక సంఘం కన్వీనర్‌ మారుబోయిన శ్రీనివాసులు, భాజపా గ్రామీణ మండలం ఇన్‌ఛార్జి మస్తాన్‌గౌడ్‌, వినాయకరావు, మాజీ ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఈనాడు

● ఉదయం 7.30 గంటల నుంచి భిక్షాటన పూర్వక త్యాగరాజ స్వరణోత్సవాల నిర్వహణకు రంగనాయకులపేటలోని రంగనాథస్వామి దేవస్థానం గోపురం నుంచి తూర్పువైపు వీధిలో భిక్షాటన ● సాయంత్రం 6 గంటల నుంచి జన్మభూమి మా ఊరు కార్యక్రమాలలో భాగంగా పాత జిల్లా పరిషత్‌ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు● సాయంత్రం 6 గంటలకు రంగనాయకులపేటలోని శ్రీ రంగనాథస్వామి దేవస్థానంలో జరుగుతున్న రాపత్తు ఉత్సవాలలో వైకుంఠ ద్వారంలో స్వామివారి దర్శనం ● సాయంత్రం 6 గంటలకు మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ధనుర్మాస వేడుకలలో గోదాదేవికి ఉంజల్‌సేవ, దీపోత్సవం, తిరుప్పావై పాశుర ప్రవచనం. అధ్యయనోత్సవాల రాపత్తు వేడుకలలో వేణుగోపాల స్వామి ఉత్సవం.

– సాంస్కృతికం, న్యూస్‌టుడే

## రుణాల మంజూరుపై కంట్రోల్‌ రూం ఏర్పాటు



వివిధ కార్పొరేషన్‌ అధికారులతో మాట్లాడుతున్న జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి

**నెల్లూరు(కలెక్టరేట్‌), న్యూస్‌టుడే:** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌లకు 2015-16, 2016-17, 2017-18 రుణాలు గ్రౌండింగ్‌ కాకుండా పెండింగ్‌లో ఉన్న యూనిట్లు మంజూరయ్యేలా జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందుకు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌హాలులో ప్రత్యేక కంట్రోల్‌ రూమ్‌ను ఏర్పాటు చేశారు. దీనిలో వివిధ కార్పొరేషన్ల అధికారులు 4వ తేదీ నుంచి ఈనెల 11వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు. లబ్ధిదారుల ఆయా బ్యాంకులకు వెళ్లి యూనిట్ల గ్రౌండ్‌ చేయుటకు అవసరమైన దరఖాస్తులు పూర్తిచేసుకోవాలని, లబ్ధిదారులకు ఏవైనా సమస్యలుంటే కంట్రోల్‌ రూంలో అందుబాటులో ఉండే అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఎస్సీ కార్పొరేషన్‌ కె.శ్రావణి(8074019535), శిల్ప(9000097330), కాపు కార్పొరేషన్‌ జి.సౌజన్య(8555856155), కె.ఆదినారాయణ(9440203000), బీసీ కార్పొరేషన్‌ పి.సరస్వతి(9949881280), ఐటీడీఏ కె.కిషోర్‌బాబు(7036670251), పి.శాంతి స్వరూప్‌(9848832817)లను నేరుగా కలిసినా, ఫోన్‌చేసి లబ్ధిదారుల రుణాల వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులతో జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి సమావేశమై తగిన సూచనలు, సలహాలిచ్చారు.

## తల్లిదండ్రులు మందలించారని యువకుడి ఆత్మహత్య

**వరకవిపూడి(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే:** వ్యసనాలకు లోనుకావద్దని తల్లితండ్రులు మందలించినందుకు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన తోటపల్లిగూడూరు మండలంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వరకవిపూడి పంచాయతీ శివరాంపురం గ్రామానికి చెందిన పేడూరు గణేష్‌ (19) వ్యసనాలకు బానిసయ్యాడు. దీంతో తల్లితండ్రులు దురలవాట్లు మానుకోవాలని మందలించడంతో మనస్తాపంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకృష్ణారెడ్డి తెలిపారు.

## సీఐపై ఫేస్‌బుక్‌లో అనుచిత వ్యాఖ్యలు

**కావలి, న్యూస్‌టుడే:** ఒకటో పట్టణ సీఐ రోశయ్యపై అనుచిత వ్యాఖ్యలతో రాజ్‌ రాజ్‌ అనే తప్పుడు ఫేస్‌బుక్‌ ఖాతాలో పెట్టడడం పట్టణంలో సంచలనంగా మారింది. విషయం తెలుసుకున్న ఒకటో పట్టణ సీఐ రోశయ్య విచారణ చేపట్టగా వైకుంఠపురంలోని భాజపా పట్టణ అధ్యక్షులు రంగారెడ్డి సోదరుడు కుమారుడు శ్రీనివాసులురెడ్డి ఖాతాగా గుర్తించారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తనకు సంబంధం లేదని, ఫేస్‌బుక్‌లో పెట్టిన ఫోను నంబరు ఆధారంగా విచారణ చేయాలని కోరారు. దీంతో పోలీసులు ఆదిశగా విచారణ చేపట్టారు. పెట్టిన పోస్ట్‌ ఆధారంగా పరిశీలించగా పట్టణంలోని వైకుంఠపురంలో నివసిస్తున్న బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ప్రసన్నకుమార్‌ ఫోను నుంచి పెట్టినట్లు నిర్ధారించారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ప్రసన్నకుమార్‌ ఇంటికి వెళ్లగా అతను లేకపోవడంతో తల్లిదండ్రులను తీసుకెళ్లి విచారించారు. ప్రసన్నకుమార్‌ ఎక్కడ ఉన్నాడో తెలపాలంటూ వారిని విచారించి సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు.

# నెల్లూరు గ్రామీణం

## ఉచిత కాల్స్ మాట్లాడుకునే సమయం కుదింపు

**స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే:** బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, కాంబో, తదితర వినియోగదారులకు రాత్రి పూట ఉచిత కాలింగ్ సౌకర్యం రాత్రి 9 నుంచి ఉదయం 7 గంటల వరకు ఉండేదని, దాన్ని మార్చామని ఆ సంస్థ జిల్లా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రవిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల ఒకటో తేదీ నుంచి ఉచిత కాలింగ్ సౌకర్యం రాత్రి 10.30 నుంచి ఉదయం 6 గంటల వరకు మార్చామని, వినియోగదారులు ఈ మార్పును గమనించగలరని ఆయన కోరారు.

## ఈ నెల 6న పరుగు

**నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే:** ఈనెల 6న నగరంలో ఓవెల్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో వీ2కే రన్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీ క్రీడా మైదానం నుంచి బొల్లినేని ఆసుపత్రి, కేవీఆర్ పెట్రోల్ బంకు, పోలీసు కవాతు మైదానం, డీకే మహిళా కళాశాల, బారా షహీద్ వరకు సాగుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులకు పలు పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం



### సేవా కార్యక్రమాల్లో రాణిస్తున్న విద్యార్థులు ● తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహమందిస్తే సత్ఫలితాలు

న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ)

కళ్ల ముందే రోడ్డుప్రమాదం జరిగి చివరి క్షణాల్లో వైద్యం కోసం ప్రాణం విలవిల్లాడుతున్నా.. చూస్తూ మనకెందుకులే అనుకొని వెళ్లేవారిని మనం చూస్తుంటాం. అలాంటి వారికి స్ఫూర్తిదాతలుగా నిలుస్తున్నారు ఈ బుడతలు. వయస్సుకు చిన్నవారైనా మనసులో మాత్రం పెద్దవారు. సేవాగుణంతో సుమధుర పరిమళాలను వెదజల్లుతున్నారు. నగరంలోని మూలాపేటకు చెందిన ఈఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో వారికి వారే సాటిగా నిలుస్తున్నారు. వీరి సేవలను చూసిన పెద్దలు సైతం మెచ్చుకుంటున్నారు.

### వృద్ధులకు సాయం చేస్తున్నా..

– వీర వెంకటేశ్వర్లు, ఏడో తరగతి



నిత్యం రోడ్డు దాటలేక అవస్థలు పడుతున్న వృద్ధులకు చేయందించి రోడ్డు దాటిస్తాను.. వారిని జాగ్రత్తగా నడిపిస్తూ ముందుకు తీసుకెళతాను. ఇది ఒక అలవాటుగా మార్చుకున్నాను. ఆ సమయంలో వారు నవ్వుతూ చల్లగా ఉండు నాయనా అని దీవిస్తారు. అప్పుడు నాకెంతో ఆనందంగా ఉంటుంది. ఆ దీవెనలు నాకు చక్కటి మార్గాన్ని చూపుతాయని ఆశిస్తున్నాను.

### ఆకలి తీరుస్తున్నా..

– టి.ఈశ్వర్, తొమ్మిదో తరగతి



పండుగ రోజుల్లో ఒకరిద్దరు స్నేహితులతో కలిసి వారివారి ఇళ్లల్లోంచి తీసుకొచ్చిన వంట పదార్థాలను పొట్లాలు కట్టి తోడునీడా లేని అభాగ్యులకు అందించి ఆకలి తీరుస్తున్నాను. ఇప్పటికి నాలుగైదు సార్లు ఇలా చేశాం. పండుగ రోజుల్లో కూడా కడుపు నిండా మంచి ఆహార పదార్థాలు తినలేని వారెందరో ఉన్నారు. వారికోసం అందరూ ముందుకు రావాలి.

### వృద్ధుల ఆశ్రమాలకు వెళతాను

– యశ్వంత్, ఎనిమిదో తరగతి



ఎందుకో ఏమో నాకు తెలియదు. .ఒకసారి మా వీధిలో పెద్దవాళ్లతో వృద్ధుల ఆశ్రమాలకు వెళ్లి సహాయం చేసినప్పటి నుంచి నా మనసులో ఎక్కడ వృద్ధులు కనిపించినా జాలి వేస్తుంది. అప్పటి నుంచి ఒకటికి రెండు పర్యాయాలు వృద్ధుల ఆశ్రమాలకు వెళ్లి వారికి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు ఇచ్చి వచ్చాను. ఈ సేవలను ఇలాగే కొనసాగిస్తా.

### పేదలకు అన్నం పొట్లాలిచ్చాం

– ఎస్‌డీ నవాజ్, పదో తరగతి



నా స్నేహితుందరం కలిసి డబ్బులు పోగుచేసి అన్నం పొట్లాలు కొనుగోలు చేసి సైకిళ్లపై వెళుతూ ఏ తోడు, గూడు లేని పేదలకు అందజేశాం. చాలా ఆనందమేసింది. ఈ కార్యక్రమం మళ్లీమళ్లీ చేయాలని ఉంది. మరోసారి డబ్బులు పోగుచేసి ఈ సేవలు చేస్తాం. మమ్మల్ని ప్రోత్సహించే వారు ఉంటే తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం.

### జేబు ఖర్చుల్లోనే.. : ఎస్‌కే నౌషాద్, పదో తరగతి



రోడ్డుపైన వస్తున్నపుడు ఎందరో పేదలు బిచ్చం అడుగుతుంటారు. అందరికీ సాయం చేయలేకపోయినా కేవలం ప్రతిరోజు ఒకరిద్దరికైనా నా శక్తి కొద్దీ డబ్బులు ఇస్తాను. దీన్ని అలవాటుగా చేసుకున్నాను. మా పెద్దలు ఇచ్చిన జేబు ఖర్చుల్లోంచే పేదలకు సహాయం చేస్తున్నా. నా తోటి విద్యార్థులకు కూడా ఇదే భావన ఉండాలని కోరుకుంటున్నాను.

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెబితే.. : డాక్టర్ రజనీష్



పసితనం నుంచే పదిమందికి సహాయం చేయాలనే భావన రావడం ఎంతో గొప్పతనం. ఇది వారి పెద్దలు చేసుకున్న అదృష్టం. ఇలాంటి పిల్లలను పెద్దలు ప్రోత్సహించాలి. ప్రతి పాఠశాలల్లోనూ పిల్లలను ఉపాధ్యాయులు ఇలా చైతన్యపరచాలి. సేవాభావం, ఇతరులకు సాయం అందించడం వంటి కార్యక్రమాలు చేయాల్సిన తీరును వివరించాలి. సమాజసేవ ఆవశ్యకతను ఉపాధ్యాయులు తరగతి గదుల్లో వివరించాలి. అప్పుడే చిన్నారులు గొప్పవ్యక్తులుగా, ఉన్నతవంతులుగా ఎదుగుతారు.

## మేఘనను ఆదర్శంగా తీసుకోవాలి

**స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే:** జాతీయ భాషను అధ్యయనం చేయాలనే తలంపు ఉండటం గొప్ప విషయమని, కావలి మేఘనను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆర్ఐవో జాకబ్ తెలిపారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మేఘన, ఆమెకు హిందీని నేర్పిస్తూ తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయురాలు వాణిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మేఘన మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి డి.జయప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత మేధస్సు పరిణతి చెందిన ప్రతిభను ప్రదర్శిస్తున్నారనేందుకు నిదర్శనం మేఘనని తెలిపారు. ఇప్పటివరకు పదో తరగతి విద్యార్థిని పట్టభద్రత సాధించగా.. అతిచిన్న వయస్సులో మేఘన 9వ తరగతిలో సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, బి.రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్కారీ ఉప కమిషనర్ కార్యాలయంలో గొలుసు పంచాయితీ

**నెల్లూరు(ఎక్సైజు), న్యూస్‌టుడే:** మద్యం గొలుసు దుకాణాలు ఏ గ్రామంలో ఎన్ని పెట్టాలి.. వాటి ధర.. మామూళ్లు.. దుకాణాలకు నెల మామూళ్లు అన్నీ సీఐ నేతృత్వంలో చేశామని రాపూరు ప్రాంతానికి చెందిన పలువురు వ్యాపారులు గురువారం రాత్రి నెల్లూరు అబ్కారీ ఉప కమిషనర్ కార్యాలయంలో పంచాయితీ పెట్టారు. దుకాణాల నుంచి మామూళ్లు, వ్యాపారుల నుంచి నగదు తీసుకున్నారనే అభియోగాలపై నాలుగు నెలల క్రితం సస్పెండ్ అయిన రాపూరు ఎక్సైజు సీఐ ఖాజామోహిద్దీన్ తమకు లక్షల్లో నగదు ఇవ్వాల్సి ఉందని వ్యాపారులు ఆరోపించారు. రాపూరు ఎక్సైజు సీఐగా పని చేస్తున్న సమయంలో సర్కిల్ పరిధిలో మద్యం దుకాణం ఏర్పాటు చేసుకునే దగ్గర నుంచి గొలుసు దుకాణాల నిర్వహణ వరకు సీఐ తమ నుంచి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేశాడని ఆరోపించారు. ఆ సమయంలో సీఐకి రూ.12లక్షల నగదు ఇచ్చామని, వాటిని తమకు తిరిగి ఇప్పించాలని వ్యాపారులు పట్టుబట్టారు. దీనికి సంబంధించిన లెక్కల పుస్తకాలు నమోదు చేసిన వ్యక్తులతో నెల్లూరు భక్తవత్సనగర్ అబ్కారీ కార్యాలయంలో అసోసియేషన్ నాయకులు సీఐకు మద్దతుగా పంచాయతీ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, పలువురు నాయకుల నడుమ జరిగిన పంచాయితీ తీవ్ర గందరగోళంగా మారింది. వీరితోపాటు సస్పెండ్ అయిన సీఐ వ్యాపారులతో పంచాయితీ నిర్వహిడం.. అదీ కమిషనర్ కార్యాలయంలో ఎక్సైజు అసోసియేషన్ నాయకుల సమక్షంలో జరగడం సంచలనం రేపింది.

## రేపు రెడ్డి వివాహ ఉచిత పరిచయవేదిక

**సాంస్కృతికం, న్యూస్‌టుడే:** టౌన్‌హాల్ ప్రాంగణంలోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి ఉచిత రెడ్డి వివాహ పరిచయవేదికను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన కార్యక్రమ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్గొనేవారు వధూవరుల ఫొటో, బయోడేటాతో హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసులురెడ్డి, డేగా రామచంద్రారెడ్డి, గళం రవీంద్రారెడ్డి, పి.చంద్రమోహన్‌రెడ్డి, బి.మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు టౌన్‌హాల్‌లో పౌరాణిక పద్యనాటకాల ప్రదర్శన

**సాంస్కృతికం, న్యూస్‌టుడే :** టౌన్‌హాల్‌లో శనివారం రాత్రి కల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో ఐదు పద్యనాటకాల ప్రదర్శన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పద్య నాటకాల ఆహ్వాన పత్రికల విడుదల కార్యక్రమం పొగతోటలోని చెన్నై ఆసుపత్రుల సమాచార కేంద్రం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పద్యనాటక కళాకారుల సంఘం అధ్యక్షుడు పిన్ను గంగాధర్‌రెడ్డి ప్రదర్శిస్తున్న నాటకాల వివరాలను తెలిపారు. గయోపాఖ్యానం (యుద్ధసన్నివేశం), సత్యహరిశ్చంద్ర (వారణాసి సన్నివేశం), బాలనాగమ్మ (ఉద్యానవన సన్నివేశం), చింతామణి (కనువిప్పు సన్నివేశం), సత్యహరిశ్చంద్ర (కాటి సీను)లను ప్రదర్శించటం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సుధాకర్, పవిత్ర చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు గాలి కిరణ్‌కుమార్, ఎస్.వి.రమేష్‌బాబు, మురళీమోహన్‌రాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు కోటంరెడ్డి చేయూత



దుస్తులు కొనిస్తున్న కోటంరెడ్డి, చిత్రంలో బాలకృష్ణ అభిమానులు, నాయకులు

**నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే:** అనాథాశ్రమంలో చదువుకుంటున్న పేద పిల్లలు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో వారందరికీ కొత్త దుస్తులు అందజేశామని, వారితో తాను, నందమూరి అభిమానులు సంక్రాంతి పండుగను జరుపుకుంటామని నుడా ఛైర్మన్ అధ్యక్షుడు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. నందమూరి బాలకృష్ణ పేరుతో ఆయన నగరంలోని సింహపురి చిల్డ్రన్స్ హోమ్‌లోని 40 మంది అనాథ బాలబాలికలకు సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో వారు ఇష్టపడిన దుస్తులను కొనుగోలు చేసి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా తమ అభిమాన నటుడు, రాజకీయ నాయకులు నందమూరి బాలకృష్ణ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమాన సంఘం కన్వీనర్, రంగనాథ ఆలయ కమిటీ ఛైర్మన్ మంచికంటి సుధాకర్, ఎన్‌బీకే ఫ్యాన్స్ రూరల్ అధ్యక్షుడు జలదంకి సుధాకర్, భాషా, మావిళ్లపల్లి వెంకటేశ్వర్లునాయుడు, నందు, నాయకులు కువ్వారపు బాలాజీ, జహీర్, మహేంద్రరెడ్డి, సీఎంఆర్ షాపింగ్‌మాల్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.




**ఎస్-2 : స్క్రీన్-1** ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (7.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.25, 3.35 తెలుగు) **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - హలో (11.50, 3.00, 6.35, 9.50) **సిరి-1** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ ( 12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (12.00, 3.10, 6.55, 10.00), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (6.50 ), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.00, 3.25, 10.00) **స్క్రీన్-2** - ఒక్కక్షణం (12.00, 3.20, 10.05), పిచ్ ఫర్ పెక్ట్ -3 (ఇ॥ 6.40), **స్క్రీన్-3** - హలో (12.10, 3.10 6.40), టైగర్ జిందాహై (10.15) **స్క్రీన్- 4** అమెజాన్ అడ్వేన్చర్ (12.00, 3.25), ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.15), టైగర్ జిందాహై (6.45) **స్క్రీన్- 5** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.05, 3.20, 6.45, 10.05)

## విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల హెచ్‌ఎం

**నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే:** విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రిగ్ పోటీలు గురువారంతో ముగిశాయి. స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో పోటీలు జరిగాయి. తొలుత నెల్లూరు గ్రామీణ పరిధిలోని పాఠశాలలకు పోటీలు కోడూరుపాడు, వీఆర్సీ మైదానంలో జరిగాయి. మూడు రోజుల నుంచి నెల్లూరు నగరం పరిధిలోని పాఠశాలలకు పోటీలు జరుగుతున్నాయి. సాఫ్ట్‌బాల్, ఖోఖో, త్రో బాల్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, తదితర క్రీడల పోటీలు జరిగాయి. ఇందులో వ్యక్తిగత, ఓవరాల్, బాలుర, బాలికల విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వైవీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుమలరాజు క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నెల్లూరు గ్రామీణం

## ఉచిత వైద్యసేవలు

**నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే :** గ్రామీణ నియోజకవర్గ పరిధి మాగుంట లేఅవుట్ గోమతినగర్‌లో ఉన్న భవానీ రెసెడెన్సీలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సింహపురి ఆసుపత్రిలో ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యు రాలు డాక్టర్ సాయి వినుత పాల్గొని రోగులకు ఉచిత వైద్యసేవలు అందించారు. విరివిగా నిర్వహించే ఈ వైద్య శిబిరాల్లో రోగులు పాల్గొని వైద్యసేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.

# సమస్యల్లో సరస్వతీ నిలయం

## ప్రహరీ లేక విద్యార్థుల ఇబ్బందులు ◆ వర్షం వస్తే జలమయం

**వేదాయపాళెం, న్యూస్‌టుడే**

నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం వేదాయపాళెం డ్రైవర్స్‌కాలనీ (బిట్-2)లోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల సమస్యల్లో కొట్టుమిట్టాడుతోంది. దీన్ని ఆంగ్ల మధ్యమ పాఠశాలగా మార్పుచేసినా కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫమయ్యారు. ఆపాఠశాలకు ప్రహరీ లేకపోవడం, విద్యుత్తు మీటరు ఏర్పటు చేయకపోవడం తదితర సమస్యలు అక్కడి విద్యార్థులకు తలనొప్పిగా తయారయ్యాయి. ప్రహరీని మంజూరు చేసినా దాన్ని నిర్మాణాన్ని మరిచిపోయారు. పాఠశాల చుట్టు ఉన్న పొదలు, పిచ్చిమొక్కల నుంచి విషపురుగులు ప్రాంగణంలోకి వచ్చేస్తున్నాయి. ఇటీవల ఒక పెద్దపాము పాఠశాల ఆవరణ వద్దకు రావడంతో విద్యార్థులు హడలిపోయారు. అదే ప్రహరీ ఉంటే ఈ సమస్య ఉండదని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. 1 నుంచి 5 తరగతుల్లో 44 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులే ఇక్కడ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఈపాఠశాలకు ఇద్దరు విద్యావలంటర్లను ఏర్పాటుచేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. తొలుత ఈపాఠశాల నగరంలోని కొత్తహాలు కూడలి వద్ద ఉండేది. 2002లో ఇక్కడకు తరలించారు. ప్రధానోపాధ్యాయులు కిరణ్‌కుమార్, మరో ఉపాధ్యాయుడు వెంకటనాగరాజు శేఖర్ ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు పాటుపడుతున్నారు. విద్యార్థుల తాగునీటి కోసం ఆయనే పాఠశాలకు రెండు వాటర్ క్యాన్లను వేయిస్తున్నారు. దాతలు సహకారం ఉంటే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్న పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. పాఠశాలను ఆంగ్లమధ్యమంగా మార్చడంతో ఇద్దరు ఉపాధ్యాయులు నిత్యం సాధనచేస్తూ వారికి ఆంగ్ల మధ్యమాన్ని నేర్పుతున్నారు. ఇక్కడ ఐదుతరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నందున.. ఒక్కరు సెలవు పెట్టినా.. మొత్తం ఐదుతరగతులను ఒక్క ఉపాధ్యాయుడే చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో ఈ పాఠశాల చుట్టు నీరు నిండిపోతోంది. ఈ పాఠశాలకు విద్యుత్తు వైరింగ్ చేసినా ఇంతవరకు మీటరు ఏర్పాటు చేయలేదు. పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత పీడిస్తోంది. వర్షం కురిస్తే నీరంతా ఆవరణలోకి చేరుతుంది. చెరువులా తయారవుతుంది. అవసరమైన కనీస సౌకర్యాలు కల్పిస్తే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. సంబంధిత కార్పొరేషన్ అధికారులు, పాలకులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విద్యాబోధన



ప్రహరీలేని నగరపాలకసంస్థ ప్రాథమిక పాఠశాల

### పాఠశాలకు కనీస సదుపాయాలు అవసరం

**– కిరణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు, డ్రైవర్స్‌కాలనీ, నెల్లూరు**



*పాఠశాలలో విద్యార్థుల విద్యావికాసానికి మేము పాటుపడుతున్నాము. ఈపాఠశాలను ఆంగ్ల మధ్యమంగా మార్పుచేశారు. దీంతో విద్యార్థులకు ఆంగ్ల మాధ్యంలోనే బోధనచేస్తూ వివిధ అంశాల్లో పిల్లలు రాణించేలా పాటుపడుతున్నాం. పాఠశాలకు ప్రహరీ మంజూరైనా నిర్మాణం జరగాల్సి ఉంది. విద్యుత్తుమీటరు కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. వర్షాకాలంలో పాఠశాల చుట్టూ నీరు నిలిచిపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దాతలు, పాలకులు స్పందించి పాఠశాలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తే బాగుంటుంది.*

## పాతవెల్లంటిలో జన్మభూమి

**పాత వెల్లంటి(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే :** నెల్లూరు గ్రామీణ మండలం పాతవెల్లంటి గ్రామంలో గురువారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, అధికారులు పాల్గొని.. నూతన రేషన్‌కార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి అధికారులు వివరించారు. ప్రతి ఒక్కరూ.. ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### ఆదాల ప్రభాకర్‌రెడ్డి



జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

**కొండాయపాళెం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే :** నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలోని కొండాయపాళెంలో గురువారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మల్లికార్జునయాదవ్, దాసరి రాజేష్, హరిబాబుయాదవ్, స్వర్ణ వెంకయ్య, దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ



కానుకలను పంపిణీ చేస్తున్న నూనె మల్లికార్జునయాదవ్

***నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే:*** *నెల్లూరునగరంలోని 21వ డివిజన్‌లో గురువారం స్థానిక కార్పొరేటర్ నూనె మల్లికార్జున యాదవ్ చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వం సంక్రాంతి కానుకలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, నవీన్, పుష్పలత, రమా, విఠల్ తదితరులు పాల్గొన్నారు.*

## వలస కూలీలకు ప్రత్యేక కాలనీ ఏర్పాటుకు కృషి: గ్రామీణ ఎమ్మెల్యే

**నెల్లూరు(ఇరిగేషన్)న్యూస్‌టుడే:** శ్రీకాకుళం నుంచి వచ్చిన వలస కూలీలకు ప్రత్యేక కాలనీ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. గురువారం మన ఎమ్మెల్యే మన ఇంటికి కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి క్రాంతినగర్, రామ్‌నగర్ వేమల శెట్టి బావి సంఘం ప్రాంతంలో ప్రజా బాట నిర్వహించారు. 30 సంవత్సరాలుగా వలసకూలీలుగా జిల్లాకు వచ్చిన జీవనం సాగిస్తున్న వీరు పేదరికంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రత్యేక కాలనీ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అదేసమయంలో మీరు నివసిస్తున్న కాలనీలో సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అనంతరం వేలచెట్టు బావిసంఘం ప్రాంతంలో 500మందితో కలిసి సామూహిక సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి

## ఆత్మగౌరవంపై ర్యాలీ

**నెల్లూరు (సంక్షేమం) , న్యూస్‌టుడే:** నెల్లూరు పొదలకూరు రోడ్డులోని సర్వేపల్లి గిరిజన బాలుర గురుకుల విద్యార్థులు జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. బహిరంగ మాల మూత్ర విసర్జన నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు నిప్పో సెంటర్ నుంచి క్యాన్సర్ ఆసుపత్రి వరకు ప్రదరద్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సి. హెచ్. వి. రమణ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేత

**బుజబుజనెల్లూరు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే :**నెల్లూరు గ్రామీణ మండలం బుజబుజ నెల్లూరులోని 164వ రేషన్‌దుకాణంలో గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. స్థానిక తెదేపా నాయకురాలు బీబీజాన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలు చంద్రబాబునాయుడుకే సాధ్యమని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పండగలను సంతోషంగా నిర్వహించుకొనేందుకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మహిళా నాయకురాలు ఆదిలక్ష్మమ్మ, ఖాదరబీ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి

## 8 నుంచి క్రికెట్ పోటీలు

**పొదలకూరు, న్యూస్‌టుడే:** కోవూరు పిచ్చినాయుడు, నరసమ్మల జ్ఞాపకార్థం పొదలకూరు నర్సారెడ్డి కాలనీ గణపతి యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 15 వరకు పది మండలాల స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 94919 17151, 81424 30041 నంబర్లను సంప్రదించాలని కోరారు.



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

## ఆకట్టుకొన్న రంగవల్లులు

**పొదలకూరు, న్యూస్‌టుడే:** నెల్లూరు చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో గురువారం పొదలకూరు షిర్డీసాయిబాబా మందిర ఆవరణలో నిర్వహించిన సంక్రాంతి రంగవల్లుల పోటీల్లో భారీసంఖ్యలో మహిళలు, బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిషన్ అధ్యక్షుడు చీమకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ధనుర్మాసంలో లక్ష్మీనారాయణస్వాముల అనుగ్రహం కోసం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందుకు స్థానిక షిర్డీసాయి సేవా సమితి సొసైటీ నిర్వాహకులు సహకారం అందించారని తెలిపారు. విజేతలతోపాటు అందరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బాలభవన్ డైరెక్టరు సుభద్రాదేవి, చిన్మయ మిషన్ సభ్యులు వెంకటరెడ్డి, సుధాకర్‌రావు, ప్రేమశంకర్, పద్మానాయుడు, రాంప్రసాద్, పొదలకూరు షిర్డీ సాయిబాబా నిర్వాహకులు చీమకుర్తి కృష్ణయ్య, దామోదర్‌రావు, తరుగు ప్రభాకర్, లక్కాకుల ఆనందరావు, పంగులూరు సుబ్బానాయుడు, కేతు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

# అంతరంగం.. ఆవిష్కరణ

### దైనందినితో ప్రయోజనాలెన్నో ● వాయిదా వీడి ఉపక్రమిస్తే మేలు

**తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే:**

దైనందిని.. మన ఆలోచనలకు ప్రతిరూపం. అనుభవాల సమాహారం. వెన్నంటి ఉండే ఆత్మీయ నేస్తం. అంతరంగానికి నిలువెత్తు ప్రతిబింబం. మన గమ్యేమేమిటి? ఎక్కడున్నాం? తదితర కోణాలను ఎప్పటికప్పుడు ఆవిష్కరించుకోవచ్చు. అందుకే డైరీ రాయమని పెద్దలు పదేపదే సూచిస్తుంటారు. కొత్త సంవత్సరం ఆరంభంలో ఉన్నాం. చాలామంది ఇప్పటికే డైరీలు కొనుగోలు చేశారు. ఇంకొందరు మిత్రుల నుంచి కానుకలుగా అందుకున్నారు. దైనందిని రాయడం వల్ల ప్రయోజనాలతోపాటు కొన్ని మంచి అలవాట్లు అలవడతాయి. కొత్త ఏడాదిలో అవి చేయాలి, ఇవి చేయాలంటూ కొన్ని తీర్మానాలు చేసుకుంటాం. ఈ తీర్మానాల్లో దైనందిని రాయాలన్న సంకల్పం కూడా ఒకటి.



### మనకు మనమే సమీక్ష:

డైరీ.. చేసిన మంచి పనులనే కాదు చెడు గురించీ చెబుతుంది. అప్పుడప్పుడు దీనిని తిరగేస్తే తెలియక చేసిన తప్పొప్పులను సమీక్షించుకునేందుకు అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో మళ్లీ అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవచ్చు. మన తప్పుల్ని ఇతరులు ఎత్తి చూపే పరిస్థితి ఉండదు. సానుకూల దృక్పథం అలవడుతుంది. ఇతరులకు ఉపకారం చేయడం, బాధ్యతగా మెలగడం వంటి సద్గుణాలు అలవడతాయి.

### కొన్ని రోజులకే పరిమితం కావద్దు:

కొంతమంది కొన్ని రోజులు బాగానే డైరీ రాస్తారు. ఎక్కువ సమయం కేటాయిస్తారు. అన్ని విషయాలను గుర్తుకుతెచ్చుకుని మరీ కలం పెడతారు. తర్వాత వేర్వేరు కారణాలతో వాయిదా వేస్తుంటారు. చివరకు అది అలానే ఉండిపోతుంది. నిద్రించే ముందు పది నిమిషాలు డైరీ రాసేందుకు వెచ్చించవచ్చు.

### వృథా ఖర్చులకు కళ్లెం:

చాలా మంది రోజువారీ ఖర్చులను కూడా రాస్తుంటారు. ఇది మంచి పద్ధతే. దీనివల్ల పొదుపు చేసే గుణం ఏర్పడుతుంది. నెల చివర్లో ఎంత ఆదాయం వచ్చింది. ఎంత ఖర్చు పెట్టామనే అంశంపై స్పష్టత వస్తుంది. ఒక వేళ ఆదాయం కంటే ఖర్చే ఎక్కువగా ఉంటే.. ఎక్కడ వృథా చేశామో, అనవసర వస్తువులు ఏం కొన్నామో విశ్లేషించుకోవచ్చు.





### రచనా సామర్థ్యం..

రోజూ జీవితంలో జరిగిన మంచి చెడు, మధుర జ్ఞాపకాలు, తదితరాలను రాసుకుంటాం. క్రమం తప్పకుండా డైరీ రాస్తే భావవ్యక్తీకరణ నైపుణ్యాలు మెరుగుపడతాయి. రోజువారి ఎదురైన అనుభవాల గురించి వీలైనంత స్పష్టంగా రాయడానికే అందరూ ప్రాధాన్యమిస్తారు. ఫలితంగా ఏకాగ్రతతో పాటు పదజాలం, జ్ఞాపకశక్తి కూడా వృద్ధి చెందుతాయి.

### మంచి ఆహారానికి దోహదం

డైరీకి, ఆహారానికి సంబంధమేంటని ఆలోచిస్తున్నారా? అక్కడికే వచ్చేస్తున్నాం. ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్న కొందరు వారు తినే ఆహార పదార్థాలను రాసుకుంటారు. ఓ వారం తర్వాత ఆ జాబితాను చూసుకుంటారు. అందులో మంచి, చేటు చేసే పదార్థాల జాబితాను వేర్వేరుగా రూపొందించుకుంటారు. అధిక నూనెలు, కొవ్వు శాతం ఎక్కువగా ఉన్న పదార్థాలుంటే మరుసటి వారం వాటికి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. తద్వారా చక్కటి సమీకృత ఆహారం తీసుకోవడానికి ప్రాధాన్యం పెరుగుతుంది.

### సమయం ఆదా..

అందరికీ రోజులో 24 గంటలు మాత్రమే ఉండేది. కొందరేమో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారు. మరి కొందరు అసలు తమకు సమయం సరిపోవడం లేదు. ఇంకా ఎక్కువ గంటలు ఉంటే బాగుంటుందని వ్యాఖ్యానిస్తుంటారు. ఇలాంటి వారు డైరీ రాయడం వల్ల సమస్యను అధిగమించవచ్చు.

## బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలకండి



గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**మనుబోలు, న్యూస్‌టుడే:** ప్రతిఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకుని బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలకాలని జన్మభూమి కమిటీ సభ్యుడు కలికి రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం మండలాన్ని ఓడీఎఫ్‌గా తీర్చిదిద్ది ప్రతి ఇంట్లో మరుగుదొడ్లను నిర్మించిందన్నారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్లను తప్పక వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వో నాగార్జునరెడ్డి, ఏఎన్ఎంలు సుభాషిణి, షరేఖ, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దొంగలు తిరుగుతున్నారని కలకలం

**మనుబోలు, న్యూస్‌టుడే:** తమ వీధిలో దొంగలు తిరుగుతున్నారని కలకలం సృష్టించడంతో పోలీసులు మొహరిల్లారు. మనుబోలులో వరుస దొంగతనాలతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. దీంతో రాత్రివేళ గస్తీని పెంచారు. వీధుల్లో ఎవరైనా అనుమానంగా తిరుగుతుంటే వెంటనే సమాచారం అందించాలని పోలీసులు కోరారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి కోదండరామపురానికి చెందిన ఒకరు తమ వీధిలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లల్లో చొరబడటానికి ప్రయత్నిస్తున్నారని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్సై శ్రీనివాసరెడ్డి, ఏఎస్సై సుబ్బారావు, సిబ్బంది హుటాహుటినా ఈ ప్రాంతానికి చేరుకుని ప్రతి ఇంటి వద్ద పరిశీలించగా ఎవ్వరూ కనిపించలేదు. దాంతో సమాచారం అందించిన వారిని ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్పారు. తప్పుడు సమాచారంగా గుర్తించి ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తప్పుడు సమాచారం అందించి ప్రజలను, పోలీసులను ఇబ్బందులు పెట్టవద్దని కోరారు.





**ఎస్-2 : స్క్రీన్-1** ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (7.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.25, 3.35 తెలుగు) **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - హలో (11.50, 3.00, 6.35, 9.50) **సిరి-1** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ ( 12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (12.00, 3.10, 6.55, 10.00), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (6.50 ), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.00, 3.25, 10.00) **స్క్రీన్-2** - ఒక్కక్షణం (12.00, 3.20, 10.05), పిచ్ ఫర్ పెక్ట్ -3 (ఇ॥ 6.40), **స్క్రీన్-3** - హలో (12.10, 3.10 6.40), టైగర్ జిందాహై (10.15) **స్క్రీన్- 4** అమెజాన్ అడ్వేంచర్ (12.00, 3.25), ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.15), టైగర్ జిందాహై (6.45) **స్క్రీన్- 5** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.05, 3.20, 6.45, 10.05)

**పొదలకూరు**

**జమున :** ఎంసీఏ

**ముత్తుకూరు**

**నవరంగ్ :** ఎంసీఏ

## సావిత్రిబాయి సేవలు ఆదర్శం



మాట్లాడుతున్న నవకోటేశ్వరరావు

**పొదలకూరు, న్యూస్‌టుడే:** ఆనాడే సమాజంలో మహిళా చైతన్యవతిగా సావిత్రీబాయి పూలే పేరు తెచ్చుకొన్నారని జిల్లా ఐక్య ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి నవకోటేశ్వరావు అన్నారు. గురువారం పొదలకూరు యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో సావిత్రీబాయిపూలే వారోత్సవాల్లో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.సుభాషిణి మాట్లాడారు. కార్యక్రమంలో బిరదవోలు పాఠశాల ప్రధానోపాధ్యాయని జులేఖాబీ, జిల్లా కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, పొదలకూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకటేశ్వర్లు, నాగయ్య, విక్టోరియారాణి, షమీమ్, రజనీబాబు, వెంకటేశ్వర్లు, వనమాలి, జయరామయ్య, పుల్లయ్య, రవి, సుధాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.





ర్యాలీ నిర్వహిస్తున్న తాటిపర్తి పాఠశాల విద్యార్థులు.. పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల జన్మభూమి ర్యాలీ

## విద్యార్థుల ఆత్మగౌరవ ర్యాలీ

**తాటిపర్తి(పొదలకూరు), న్యూస్‌టుడే:** జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పొదలకూరు మండలం తాటిపర్తి గ్రామ వైకెకె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ నిర్వహించారు. గురువారం పాఠశాలలో విద్యార్థుల చేత ఆత్మగౌరవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవిప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించాలని కోరారు. అనంతరం బస్టాండు ప్రాంతంలో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ఓడీఎఫ్ సమన్వయకర్త సాజిదాబేగం, శ్రీనివాసులు, రమణయ్య, ప్రభాకర్, మస్తాన్‌బాబు, కనకలక్ష్మి, హిమబిందు, హజరత్‌బాబు, శిరీషా, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

● పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు కలిసి గురువారం జన్మభూమి-మాఊరు ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి స్ఫూర్తితో గ్రామీణ ప్రాంతాలు అన్నీవిధాల అభివృద్ధి జరగాలని స్థానిక జూనియర్ కళాశాల నుంచి బస్టాండు వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రసన్న, అధ్యాపకులు పెంచలయ్య, జనార్దన్, పెంచలయ్య, కార్యాలయ సహాయకులు మురళీ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పల్లెనిద్ర

**పొదలకూరు, న్యూస్‌టుడే:** పొదలకూరు మండలం దుగ్గుంట పంచాయతీ పరిధిలోని కోనగలూరు గ్రామంలో శుక్రవారం రాత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

# సర్వేపల్లి

## నేడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాక

**కృష్ణపట్నంపోర్టు(ముత్తుకూరు), న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ కృష్ణపట్నం ఓడరేవుకు రానున్నట్లు కోస్ట్‌గార్డు అధికారులు గురువారం తెలిపారు. కోస్ట్‌గార్డు గస్తీ బోటు ప్రారంభోత్సవంలో ఆయనతోపాటు ఉన్నతాధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# సాగునీటి కోసం రూ.46 వేల కోట్ల పనులు : సోమిరెడ్డి



ముత్తుకూరు: వినతులు పరిశీలిస్తున్న మంత్రి

**తాళ్లపూడి(ముత్తుకూరు), న్యూస్‌టుడే:** రాష్ట్రంలో సాగునీటి కోసం ప్రభుత్వం రూ.46వేల కోట్ల పనులు చేపట్టిందని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాళ్లపూడి, మామిడిపూడి పంచాయతీల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తాళ్లపూడి సమీపంలో ఇతర రాష్ట్రాల కూలీలతో వేసిన వరినాట్లను స్థానిక రైతు బూడిద పద్మాకర్ పొలాలను పరిశీలించారు. అనంతరం కార్యక్రమంలో బలిజపాలెం అంగన్‌వాడీ పిల్లలు చేసిన నృత్యం మంత్రిని ఆకట్టుకుంది. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. లబ్ధిదారులకు చంద్రన్న పండగ కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్వేపల్లి నీటి పంపిణీ ఛైర్మన్ ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, నెల్లూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ మునుకూరు బాబిరెడ్డి, తెదెపా మండల అధ్యక్షుడు దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి, ఆలయాల ధర్మకర్త వేణుంబాక శేషాద్రిరెడ్డి, సర్పంచులు నిమ్మా సుభాషిణి, పేట కుమారి, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు నీలం మల్లికార్జునయాదవ్, జన్మభూమి కమిటీ సభ్యుడు శ్రీధర్‌రెడ్డి, తెదెపా జిల్లా అధికార ప్రతినిధి రమేష్‌కుమార్, సాగునీటి సంఘ అధ్యక్షులు దాసరి శీనయ్య, కోటారెడ్డి, తహసీల్దార్ చెన్నయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రతిఒక్కరూ అభివృద్ధి చెందాలి

**మల్లికార్జునపురం(తోటపల్లిగూడూరు):** ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందాలన్నదే తమ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. తోటపల్లిగూడూరు మండలం మల్లికార్జునపురం గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను దత్తత తీసుకున్న సమయంలో గ్రామంలో గిరిజనుల పరిస్థితి దుర్భరంగా ఉండేదని, వారి పిల్లలను పాఠశాలకు వెళ్లేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గ్రామంలో రూ.1.60 కోట్లతో 37 సిమెంటు రోడ్లు నిర్మించామని, 101 పక్కా ఇళ్లు మంజూరు చేయగా 90 గృహాలు పూర్తియ్యే దశలో ఉన్నాయని చెప్పారు. ఈదూరు- కోడూరు రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. నెల్లూరు- నరుకూరు రోడ్డు నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. స్థానిక చిన్నారి పుట్టినరోజు సందర్భంగా మంత్రి కేకు కోసి చిన్నారికి తినిపించారు. మరుగుదొడ్లు నిర్మించుకుని ఉయోగించుకోవాలని సూచించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. నెల్లూరుకు చెందిన జగన్‌మోహన్‌రావు అనే దాత అందజేసిన యూనిఫాం దుస్తులు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ బొమ్మి సురేంద్ర, సర్వేపల్లి తేదేపా సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు చినబాబిరెడ్డి, మాజీ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ దువ్వూరు సురేంద్రనాథ్‌రెడ్డి, సర్పంచి వెంకటరమణయ్య, ఎంపీడీవో హేమలత, ఉపతహశీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పాకం వెంకయ్య, తెదేపా ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొణతం రఘుబాబు, తెలుగుయువత అధ్యక్షుడు జితేంద్రగౌడ్, కావల్‌రెడ్డి మహేష్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి జన్మభూమి

**అట్రంవారికండ్రిగ(వెంకటాచలం) :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెంకటాచలం తహసీల్దార్ సోమ్లానాయక్ తెలిపారు. వెంకటాచలం మండలంలోని అట్రవారి కండ్రిగ గ్రామంలో గురువారం జరిగిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. ఇటీవల వెంకటాచలంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమంలో రేషన్‌కార్డులు, పింఛన్లు, దీపం కనెక్షన్‌లు మంజూరుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం, పశువైద్య శిబిరాలు నిర్వహించారు. అర్హులకు రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి దువ్వూరు అనురాధ, వైద్యాధికారి రమేష్, పీఆర్ ఏఈ శ్యామ్, ఆర్ఐ మంజుల, వీఆర్వో సాధిక్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, దువ్వూరు దయాకర్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

● వెంకటాచలం మండలంలోని కనుపూరులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరుగుపందెం, కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి వెంకటేశ్వర్లునాయుడు, ఎంపీడీవో మధుసూదన్‌రావు పాల్గొన్నారు. పాలిచెర్లపాడులో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి రవీంద్రబాబు పాల్గొన్నారు.

**చెర్లోపల్లి, కాగితాలపూరు(మనుబోలు) :** మనుబోలు మండలంలోని చెర్లోపల్లి, కాగితాలపూరు గ్రామాల్లో గురువారం 'జన్మభూమి-మా ఊరు' నిర్వహించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి, తహసీల్దారు లీలారాణి, ఈవోపీఆర్డీ శేఖర్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**మనుబోలు :** పంచాయతీలు ఆర్థిక పరిపుష్టి సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని డీఎల్పీవో వీరయ్యచౌదరి తెలిపారు. గురువారం మండలంలోని కాగితాలపూరు గ్రామంలో సర్పంచి శైలజ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తహసీల్దారు లీలారాణి అంగన్‌వాడీ చిన్నారులకు పలకలు, కుర్చీలు అందజేశారు.

**విరువూరు(పొదలకూరు) :** జన్మభూమి ఫలాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పొదలకూరు మండలం విరువూరు గ్రామ సర్పంచి బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి కోరారు. గురువారం గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ పరిధిలోని విరువూరు- ఎర్రబల్లి వరకు తారు రోడ్డు, గ్రామంలో డ్రైనేజీ కోసం కాలువలు నిర్మించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను మండల అధికారులతో కలిసి పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు, బాలింతలకు పౌష్టికాహారం, పసిపిల్లలకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రబాబు, మండల పశువైద్యులు మంజునాథ్‌సింగ్, వ్యవసాయాధికారిణి గీతాకుమారి, హెచ్‌వో ప్రేమలతా, గ్రామ తెదేపా నాయకులు దశకంఠాద్రిశర్మ, అనిల్ వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● చాటగోట్ల గ్రామంలో తహసీల్దారు నిర్మలానందబాబా ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించి రేషన్‌కార్డులు, పింఛన్లు, అందజేశారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు.

**మర్రిపల్లి(పొదలకూరు) :** జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలని జన్మభూమి అధికారి, ఈఓఆర్డీ నారాయణరెడ్డి కోరారు. గురువారం పొదలకూరు మండలం మర్రిపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మర్రిపల్లి పంచాయతీలో శ్మశాన వాటిక, చెరువు ఆక్రమణలపై రాపూరు మార్కెట్ కమిటీ డైరెక్టరు, తెలుగుదేశంపార్టీ మాజీ మండల అధ్యక్షుడు పుల్లయ్యగౌడ్ జన్మభూమి అధికారులకు ఫిర్యాదు చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుక, కొత్త రేషన్‌కార్డులు, పసిపిల్లలకు అన్నప్రాసన, బాలింతలకు సర్పంచి కోసూరు అంకమ్మ అందించిన పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీపీవో విజయలక్ష్మి, ఏపీఎం రాధా, ఉపాధ్యాయులు దుర్గారెడ్డి, బీసీ వసతిగృహ సంక్షేమాధికారిణి, గ్రామ నాయకులు శంకరయ్య, సుబ్రహ్మణ్యం, రమణయ్యగౌడ్, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జన్మభూమి.. సమస్యల కొలిమి

**కోడూరు(తోటపల్లిగూడూరు) :** తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీలో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమం ప్రజా సమస్యలపై దద్దరిల్లింది. కోడూరు మేజరు పంచాయతీ కావడంతో సహజంగానే సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో అధికారులకు ప్రజల నుంచి సమస్యలు ఎక్కువయ్యాయి. వీటికి సమాధానం చెప్పలేక నానా ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం ఇస్తున్న బియ్యం చాలడం లేదని, ఏఏవై కార్డు మంజూరు చేయాలని కోరుతూ ఓ వృద్ధురాలు అధికారులు, నేతల ముందు కన్నీటి పర్యంతమయ్యారు. అదేవిదంగా పాతపాళెంకు చెందిన సుధాకర్ అనే వ్యక్తి తన కుటుంబంలో నలుగురు ఉంటే ఇద్దరికే బియ్యం ఇస్తున్నారని, ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ దువ్వూరు సురేంద్రనాథ్‌రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ బొమ్మి సురేంద్ర, జిల్లా తెదేపా నాయకులు మద్దిన గోపాలయ్యనాయుడు, విశ్వనాథరెడ్డి, సర్పంచి రాములమ్మ, ఎంపీటీసీ సభ్యులు బైనబోయిన శ్రీనివాసులు, రొయ్యల రమణయ్య, నీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్, తహసీల్దారు పుల్లయ్య పాల్గొన్నారు.

### నేడు జన్మభూమి గ్రామసభలు

**మనుబోలు :** మనుబోలు మండలంలో శుక్రవారం నిర్వహించే 5వ విడత జన్మభూమి కార్యక్రమాలకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరవుతారని తెదేపా మండలాధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, మండల అధికార ప్రతినిధి మానుగుంట సుధాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. శుక్రవారం మండలంలోని పిడూరుపాలెం, వీరంపల్లి గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలను నిర్వహిస్తారని, మంత్రి సోమిరెడ్డి పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకొంటారని చెప్పారు.

**ముత్తుకూరు :** మండలంలోని దొరువులపాలెం, కృష్ణపట్నం పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు శుక్రవారం జరుగుతాయని ఎంపీడీవో వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు.

**తోటపల్లిగూడూరు :** మండలంలోని సౌత్‌ఆములూరు, వెంకన్నపాళెం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో హేమలత గురువారం తెలిపారు.



వెంకటాచలం: రేషన్‌కార్డులను అందజేస్తున్న తహసీల్దార్



కోడూరులో బియ్యం కావాలని కన్నీరు పెడుతున్న వృద్ధురాలు



టీపీగూడూరు: చిన్నారికి కేక్ తినిపిస్తున్న మంత్రి సోమిరెడ్డి



టీపీగూడూరు: ముగ్గులు వేసిన స్థానిక మహిళలు







మనుబోలు: సామూహిక సీమంతాలు చేస్తున్న అధికారులు.. పొదలకూరు : గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న సర్పంచి బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి.. పొదలకూరు: రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు

## లూయీ బ్రెయిలీ జయంతి

**సూళ్లూరుపేట, న్యూస్‌టుడే :** సూళ్లూరుపేటలోని భవిత కేంద్రంలో గురువారం అంధుల ఆశాజ్యోతి లూయీ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను దివ్యాంగుల జాతీయ హక్కుల వేదిక ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు దుప్పట్లు, పిల్లలకు పండ్లు, బిస్కట్లు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు సాయిబాబా, ఎన్‌పీఆర్డీ అధ్యక్షురాలు నాదెళ్ల శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట

## నేడు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సూళ్లూరుపేట, న్యూస్‌టుడే :** స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకుని శుక్రవారం విద్యార్థులకు ఆయన జీవితంపై రోటరీ క్లబ్ ఆధ్వర్యాన వ్యాసరచన, వక్తృత్వ పోటీలను స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు ఆదిశేషారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా సంక్షేమమే తెదేపా ధ్యేయం


నాయుడుపేటపట్టణం: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఛైర్‌పర్సన్ శోభారాణి

**సూళ్లూరుపేట, న్యూస్‌టుడే :** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని 11, 12వ వార్డుల్లోనూ, గ్రామీణ మండలంలోని కోటపోలూరు, ఇలుపూరు, దామానెల్లూరు పంచాయతీల్లో జన్మభూమిలో ఆయన మాట్లాడారు. చంద్రన్న బాట కింద గ్రామాల్లో సిమెంటు రహదారులు వేయించామన్నారు. కార్యక్రమంలో చెంగాళమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, పురపాలక వార్డు సభ్యులు అలవల హైమావతి, అలవల అర్చన, సర్పంచులు కవిత, కల్లిపూడి ప్రమీల, ఎంపీడీవో శివప్రసాద్, వినీల్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, తెదేపా మండల అధ్యక్షుడు కొక్కు శంకరయ్య, కార్యదర్శి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.


**సూళ్లూరుపేట :** సూళ్లూరుపేట పురపాలక సంఘంలో మూడేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి పేర్కొన్నారు. పురపాలక సంఘం పరిధిలోని 9, 10 వార్డుల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. స్థానికులకు ఆమె చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు పాలా మురళీ, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**నాయుడుపేటపట్టణం:** ఎన్నికల నాడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి


తడ: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వాకాటి

అన్నారు. నాయుడుపేట నగర పంచాయతీ అగ్రహారపేటలోని పాఠశాల ఆవరణలో గురువారం జన్మభూమి మాఊరు సభ నిర్వహించారు. ముందుగా స్థానిక ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. తర్వాత ఎమ్మెల్సీ మాట్లాడుతూ నగర పంచాయతీకి శాశ్వత తాగునీటి సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తామన్నారు. మాజీ మంత్రి పరసారత్నం రూ.7 కోట్లతో నగర పంచాయతీలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి మాట్లాడుతూ నగర పంచాయతీలో 18 వేల మందికి చంద్రన్న బీమా బాండ్లు ఇస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శంగా చేశామని, పాఠశాలల్లోనూ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పొదుపు మహిళలకు వడ్డీ రాయితీ నగదు, ఉపకారవేతనాలు కేటాయించామన్నారు. ఎన్‌డీసీసీబీ డైరెక్టరు కలికి మాధవరెడ్డి, పట్టణాధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక కౌన్సిలర్లు వెంకటలక్ష్మి, కె.రాజేశ్వరమ్మ, రేవతి, కె.లీలావతి, లోకనాథం, ఇన్‌ఛార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, సీడీపీవో ప్రమీలారాణి, సూపర్‌వైజర్





**సూళ్లూరుపేట**

**శ్రీలక్ష్మి :** ఎంసీఏ

**ఎన్‌వీఆర్ :** హలో

**నాయుడుపేట**

**మురారి :** ఒక్క క్షణం

**శ్రీవెంకటేశ్వర :** ఎంసీఏ

**సీఎస్‌తేజా:** టూ కంట్రీస్

### సంక్షేమ పథకాల అమలు తెదేపాకే సాధ్యం

**తడకండ్రిగ(తడ):** సంక్షేమ పథకాలు అమలు చేయడంలో, లబ్ధిదారులకు వాటిని చేరువ చేయడం తెదేపాకే సాధ్యమని ఎమ్మెల్సీ, జన్మభూమి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వాకాటి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తడకండ్రిగలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పలువురు సన్నకారు రైతులకు సీఎం రైతురథం కింద ట్రాక్టర్‌లను అందజేశారని పేర్కొన్నారు. తడను పురపాలక సంఘంగా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయన్నారు. మాజీ ఎంపీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ 2008లో అనపగుంట వద్ద నిరుపేదల నివేశన స్థలాల కోసం ఎనిమిదెకరాలు సిద్ధంచేసి ఉంచామని అందులో జీ ప్లస్3 కట్టించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వేనాటి పరంధామరెడ్డి, మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరసారత్నం, సర్పంచి బి.గుణసుందరి, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి మురళిరెడ్డి, వైస్ ఎంపీపీ కె.రామకృష్ణ, తహసీల్దారు ఏడుకొండలు ఎంపీటీసీ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరి, ఆర్ఐ శిరీష, ఆయకట్టు అధ్యక్షుడు విజయశేఖర్‌రెడ్డి, తెదేపా నాయకులు మునిరాజా, శశికుమార్, కరీం, బాబు, వేణురెడ్డి, మెప్మా సమన్వయకర్త జయరాం, స్థానికులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. వైద్యురాలు సుజాత రోగులకు పరీక్షలు చేశారు.

**చిగురుపాడు, కాపులూరు(నాయుడుపేటపట్టణం):** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని మాజీ ఎంపీ, రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి నెలవల సుబ్రమణ్యం అన్నారు. నాయుడుపేట మండలంలోని చిగురుపాడు, కాపులూరు గ్రామాల్లో గురువారం జన్మభూమి మాఊరు గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. నగదు లోటు ఉన్నా పొదుపు మహిళలకు వడ్డీ రాయితీ ఇస్తున్నారన్నారు.


సూళ్లూరుపేట : మాట్లాడుతున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ వేనాటి

పింఛన్ల పెంచారన్నారు. జడ్పీటీసీ సభ్యుడు పి.శ్రీరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పని చేస్తోందన్నారు. ఎంపీపీ కన్నెమ్మ, జువ్వలపాలెం ఎంపీటీసీ సభ్యురాలు, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పనబాక భూలక్ష్మి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆర్డీవో శీనానాయక్, మండల తెదేపా అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడారు. గ్రామంలో మహిళలకు ముగ్గులు, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. పొదుపు మహిళలకు వడ్డీ రాయితీ పత్రాలు, రైతులకు రుణమాఫీ, చంద్రన్నబీమా కార్డులు అందించారు. కార్యక్రమంలో సర్పంచి ఆనం కృష్ణయ్య, తహసీల్దారు మైత్రేయ, ఎంపీడీవో శివయ్య, ఎంఈవో శ్రీనివాసులు, ఏవో కవిత, ఏఈ భవాని, ఎంపీటీసీ సభ్యులు ఏసుదాసు, విశ్రాంత బ్యాంకు మేనేజరు హనుమంతురావు, నాయకులు ఆనం మస్తానయ్య, ఆయకట్టు అధ్యక్షుడు సుబ్రమణ్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తనయాలి(దొరవారిసత్రం, నాయుడుపేటపట్టణం):** సీఎం చంద్రబాబునాయుడు ప్రజాభిప్రాయం మేరకు పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నారు. దొరవారిసత్రం మండలం తనియాలి, ఆనేపూడి, పూలతోట, కల్లూరు గ్రామాల్లో గురువారం జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి పూలతోట, కల్లూరు జన్మభూమి సభల్లో


సూళ్లూరుపేట: పింఛన్లు అందజేస్తున్న పరసా


సూళ్లూరుపేట: చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఛైర్‌ఫర్సన్ నూలేటి

పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ విజేత, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, తెదేపా నాయకులు షబ్బీర్, వెంకటేశ్వర్లు, రవీంద్రనాయుడు, శేఖర్‌రెడ్డి, సర్పంచులు ప్రమీలమ్మ, విజయభాస్కర్‌నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాంబట్టు(తడ):** మండలంలోని మాంబట్టులో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సర్పంచి వేనాటి రాజారెడ్డి, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వేనాటి పరంధామరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు కామిరెడ్డి మురళిరెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు వేనాటి జనార్దన్‌రెడ్డితో పాటు ఎంపీడీవో రమణయ్య పలువురు అధికారులు పాల్గొన్నారు.

**పున్నేపల్లి(ఓజిలి):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెదేపా సీనియర్ నాయకుడు వల్లూరు సూర్యప్రకాశ్‌రావు అన్నారు. ఓజిలి మండలంలోని పున్నేపల్లి, నెమళ్లపూడి, భువనగిరిపాలెం గ్రామాల్లో గురువారం 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలను నిర్వహించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక సరకులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం పలు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, తెదేపా మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్‌నాయుడు, ఎంపీడీవో నారాయణ, తహసీల్దారు సత్యవతి, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ బాలాజీరావు, పలుశాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

**పెళ్లకూరు:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందివ్వడమే లక్ష్యంగా ఐదో విడత జన్మభూమి నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పరసా రత్నం పేర్కొన్నారు. మండలంలోని చావలిలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సామాజిక భద్రత పింఛన్లు రాని వారి అందరికీ పింఛన్లు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగజ్యోతి, ఎంపీడీవో నాగప్రసాద్, తెదేపా నాయకులు రామకృష్ణయ్య, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పుల్లూరులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో స్థానికులు పాల్గొని అంగన్‌వాడీ కేంద్రానికి స్థానికంగా ఖాళీగా ఉన్న బడిని కేటాయించాలని కోరారు. ఇందుకు ఎంఈవో సుబ్రహ్మణ్యం సమాధానం ఇస్తూ ఎంపీడీవోకి భవనాన్ని అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నాగరాజలక్ష్మి, ఏఈ పీఆర్ కృష్ణారావు, ఇతర శాఖల అధికారులు, తెదేపా నాయకులు శ్రీనివాసులురెడ్డి, గురవారెడ్డి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.


కాపులూరు: లబ్ధిదారుకు రాయితీ పత్రాలు అందిస్తున్న నెలవల, తదితరులు



ఓజిలి: మాట్లాడుతున్న సూర్యప్రకాశ్‌రావు


పెళ్లకూరు: మాట్లాడుతున్న మాజీమంత్రి పరసా రత్నం

# సూళ్లూరుపేట

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**సూళ్లూరుపేట, న్యూస్‌టుడే :** బిట్రగుంట నుంచి చెన్నై వెళ్లే ప్యాసింజర్ రైలు బండిలోని మూడో బోగీలో గుర్తుతెలియని మృతదేహం ఉండటాన్ని సూళ్లూరుపేట రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుని వయస్సు 70 ఏళ్లు ఉంటాయని, వివరాలు ఏమీ లేవని, అతని జేబులో ఉన్న వైద్యుని స్లిప్‌లో కృష్ణారెడ్డి అని ఉందని తెలిపారు. మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

**తడకండ్రిగ(తడ), న్యూస్‌టుడే:** తడకండ్రిగ పంచాయతీ నడిమికుప్పం ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీ, వంటగది నిర్మాణానికి పానసోనిక్ కార్బన్ ఇండియా కో లిమిటెడ్ (పీసీఐఎన్) సంస్థ ఉదారంగా ముందుకొచ్చింది. ఆ సంస్థ ఎండీ ఆర్. సెంథిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీధర్, ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఎస్ఎంసీ ఛైర్మన్ సంతానం తదితరులు పాల్గొన్నారు.

## పక్కాఇళ్ల నిర్మాణానికి ప్రోత్సాహం

### గిరిజనుల గూడు కోసం పాలకుల ప్రత్యేక చొరవ


ఎల్ఏసాగరంలో బేస్‌మెంట్‌లు వేస్తున్న గిరిజనులు

**నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: పగుళ్లు బారిన ఇళ్లలో బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. 30 ఏళ్ల కిందట నిర్మించిన పక్కా ఇళ్లు. అవి దెబ్బతిని వర్షం కురిస్తే నీరంతా ఇళ్లలోకి చేరుతుది. ప్రాంతాలు లోతట్టుగా మారిపోయి నివాసాలకు అనువుగా లేవు. దినదిన గండంగా గిరిజనులు కాలం గడుపుతున్నారు. తల దాచుకునేందుకు గూడు సదుపాయం సరిగా లేక తిప్పలు పడుతున్న గిరిజనులకు ప్రభుత్వం పక్కాఇళ్లను మంజూరు చేసింది. ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు రాని గిరిజనులకు స్థానిక రాజకీయ నాయకులు పక్కా ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు.**

నియోజకవర్గంలోని సూళ్లూరుపేట పురపాలక సంఘం, నాయుడుపేట నగర పంచాయతీల్లోని నిరుపేదలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి పాలకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. మూడేళ్లపాటుగా ప్రభుత్వం పక్కాఇళ్లను కేటాయించకపోవడంతో పేదలు ఇళ్ల కోసం ఎదురుచూసేవారు. తాజాగా సూళ్లూరుపేట పురపాలక సంఘానికి 971, నాయుడుపేట నగర పంచాయతీకి 600 ఇళ్లను మంజూరు చేశారు. ప్రస్తుతం మొదటి దశలో స్థలాలు ఉండి ఇళ్లు కట్టుకునే వారికి అధికారులు మంజూరు చేశారు. ఒక్కో ఇంటికి రూ. 3.50 లక్షలు లబ్ధిదారు ఖాతాల్లో వేయనున్నారు. ఇందులో రూ. లక్ష బ్యాంకు రుణం, రూ. 2.50 లక్షలు సబ్సిడీగా ఇవ్వనున్నారు. నాయుడుపేట నగర పంచాయతీ ఎల్ఏసాగరం, భూపయ్య కాలనీ, బీడీకాలనీ, అమరాగార్డెన్, తుమ్మూరులోని సంజయ్‌గాంధీ కాలనీ, పలు ప్రాంతాల్లో ఎన్టీరామారావు హయాంలో పక్కాగృహాలను నిర్మించారు. 1982లో నిర్మించిన ఈ ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. 1993కు ముందు నిర్మించిన ఇళ్లు దెబ్బతిని ఉంటే వారికి కొత్త పక్కాఇళ్లను మంజూరు చేసేందుకు అవకాశం కల్పించడం ఉండటంతో రాజకీయ నాయకులు, అధికారులు కలిసి కాలనీలకు చేరుకుని ఈ విషయం తెలిపారు. దీంతో గిరిజనులు తమ పాత ఇళ్లను కూల్చేసి కొత్త ఇళ్ల నిర్మాణానికి పనులు మొదలుపెట్టారు. ఎల్ఏసాగరంలో 10 నుంచి 20 ఇళ్లవరకూ బేస్‌మెంట్ పనులు చేస్తున్నారు. భూపయ్యకాలనీ, తుమ్మూరు కాలనీల్లోనూ కొత్తవి కట్టుకుంటున్నారు.

### పనులు ప్రారంభించాం: చెంగయ్య



ఎల్ఏసాగరంలోని పాత పక్కా ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాపురాలు ఉండటం కష్టంగా మారింది. పిల్లలతో బయట పడుకునేవాళ్లం వర్షం కురిస్తే ఇబ్బంది చెప్పతరం కాదు. కొన్ని రోజుల కిందట స్థానిక రాజకీయ నాయకులు వచ్చి పక్కాఇళ్లు కట్టుకోవాలని ధైర్యం చెప్పారు. తొందరగా బిల్లులు అయ్యేలా చూస్తామని, రెవెన్యూ అధికారుల నుంచి పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పిస్తామని, రూ. 3.50 లక్షలు ఇస్తామని తెలిపారు. కొత్తవి కట్టేందుకు బేస్‌మెంట్ వేసేందుకు గోతులు తీశాం.

### బేస్‌మెంట్ వరకూ రూ.25 వేలు: వెంకటేశ్వర్లు



పక్కా ఇంటికి బేస్‌మెంట్ వరకూ రూ. 25 వేలు ఇస్తే సరిపోతుంది. తక్కువగా ఇస్తే ఇబ్బంది పడతాం. మాకు ఎటువంటి దిక్కు లేదు. ఇక్కడి నాయకులు ఇళ్లు కట్టుకోమని చెబితే పాత ఇళ్లలో ఉండలేక కొత్తవి కడుతున్నాం. మాకు రాజకీయ నాయకులు ఏ పనికైనా తొందరగా అయ్యేలా సహాయం చేయాలని కోరుకుంటున్నాం.

## పక్షుల సహజత్వాన్ని పోగొట్టొద్దు : ఎమ్మెల్సీ


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

**దొరవారిసత్రం(నాయుడుపేటపట్టణం), న్యూస్‌టుడే:** నేలపట్టు పక్షుల సంతతి కేంద్రం సహజత్వాన్ని అభివృద్ధి పనుల పేరుతో పోగొట్టొద్దని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. దొరవారిసత్రం మండలం నేలపట్టు పక్షుల సంతతి కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పక్షుల సంతతి పెరిగేలా చేయాలని, ఇక్కడున్న సహజత్వం కోల్పోకుండా చూడాలని కోరారు. పక్షులకు ఆహారం కొరత ఉందని, పులికాట్ సరస్సు ముఖద్వారాలను పూడిక తీస్తే సరస్సులో మత్స్య సంపద పెరిగి పక్షుల రాక పెరుగుతుందని సూచించారు. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట యూటీఎఫ్ నాయకులు సుబ్బారావు, రాధయ్య, రేంజర్ రాంకొండారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## గ్రిగ్స్ కబడ్డీ విజేతలు వీరే


కబడ్డీ విజేతలతో ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయురాలు


సూర్య

**వాటంబేడు(తడ), న్యూస్‌టుడే:** ఇటీవల నాయుడుపేటలో జరిగిన గ్రిగ్స్ పోటీల్లో మండల పరిధిలోని వాటంబేడు జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు సత్తాచాటారు. జూనియర్ బాలికల విభాగంలో కబడ్డీ పోటీలో విజేతలుగా నిలిచారు. కబడ్డీలో పాల్గొన్న దేశరాణి, ప్రియాంక, ఐశ్వర్య, మధుమిత, సౌమ్య, హంసవల్లిలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రశాంతి తదితరులు అభినందించారు. తొమ్మిదో తరగతి విద్యార్థి సూర్య జూనియర్ షాట్‌పుట్ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించాడు.

## మరుగుదొడ్డి వాడకంపై అవగాహన ర్యాలీ


చేనిగుంట: ర్యాలీ చేపడుతున్న విద్యార్థులు

**చేనిగుంట(తడ), న్యూస్‌టుడే:** చేనిగుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి మరుగుదొడ్డి వాడదాం- ఆరోగ్యంగా ఉందాం, ఆరుబయట మలవిసర్జన ఆరోగ్యానికి హానికరం అంటూ గ్రామ వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి, పంచాయతీ ప్రత్యేకాధికారిణి జ్యోతిర్మయి, ప్రధానోపాధ్యాయుడు రామయ్య, స్థానిక యువతమనోజ్‌కుమార్,అంగన్‌వాడీసిబ్బందిపాల్గొన్నారు.


గొట్టుప్రోలు: దీక్ష చేపడుతున్న విద్యార్థులు

### గొట్టుప్రోలులో ఆత్మగౌరవ దీక్ష

**గొట్టుప్రోలు(నాయుడుపేటపట్టణం) :** నాయుడుపేట మండలం గొట్టుప్రోలు గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు గురువారం ఆత్మగౌరవ దీక్షపై ప్రదర్శన చేపట్టారు. వీధుల్లో తిరుగుతూ మరుగుదొడ్ల వినియోగంపై ప్రయోజనాలను తెలిపారు. మరుగుదొడ్లు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సూళ్లూరుపేట :** సూళ్లూరుపేట పురపాలక సంఘంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయినులు ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మరుగుదొడ్ల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థినులు, ఉపాధ్యాయినులు ర్యాలీగా బయలుదేరి, నినాదాలు చేసుకుంటూ బజారు వీధుల మీదుగా ప్రధాన రహదారి, ఆర్టీసీ బస్టాండు వరకు కొనసాగారు. ప్రజలకు వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయిని ఫనివేణి పాల్గొన్నారు.


సూళ్లూరుపేట: ర్యాలీగా వస్తున్న విద్యార్థినులు, ఉపాధ్యాయినులు

### చెంబుకు శవయాత్ర

**కడపట్ర(సూళ్లూరుపేట) :** సూళ్లూరుపేట మండలంలోని పులికాట్ తీరప్రాంత గ్రామమైన దామరాయ పంచాయతీలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నియోజకవర్గ డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యాన జరిగింది. సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా చెంబుకు శవయాత్ర నిర్వహించారు. సర్పంచ్ వరలక్ష్మి, గజేంద్ర, తిరుపాలు, గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు.


శవయాత్ర నిర్వహిస్తున్న డీటీ రవికుమార్, తదితరులు

## విద్యార్థులకు అభినందనలు


క్రీడాకారులతో ఇసనాక, హెచ్ఎం వెంకటేశ్వర్లు

**కోటపోలూరు, న్యూస్‌టుడే :** సూళ్లూరుపేట సమీపంలోని కోటపోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాయుడుపేటలో జరిగిన 96వ గ్రిగ్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. సాఫ్ట్‌బాల్ జూనియర్స్, సీనియర్స్‌లో విన్నర్‌గా, జూనియర్ వాలీబాల్‌లో విన్నర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను గురువారం చెంగాళమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ చంద్రజిత్తు యాదవ్ అభినందించారు

# మైనార్టీ విద్యార్థులకు జూనియర్ కళాశాల

## రూ.21 కోట్ల వ్యయంతో వాటర్‌ప్లాంట్: మంత్రి నారాయణ



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

**నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే:** మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి నగరంలోని జెండావీధిలోని పీఎస్ఎం పాఠశాల ఆవరణలో రానున్న విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కళాశాలను ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 7 లక్షల మంది ప్రజలకు కేవలం రూ.2కే 20 లీటర్ల మినరల్ వాటర్‌ను అందజేస్తామని, ఇందుకు రూ.21 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ పనులు కేవలం నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గురువారం నగరంలోని 43వ డివిజన్ కోటమిట్టలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'జన్మభూమి-మాఊరు' ద్వారా ప్రజల వద్దకు అధికారులు వచ్చి వెంటనే సమస్యలను పరిష్కరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కోటమిట్టలో రూ.4 కోట్లతో నిర్మించనున్న షాదీమంజల్‌ను రానున్న రంజాన్‌కు ప్రారంభించేలా తక్షణం పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నగర మేయర్ అభ్యర్థన మేరకు అవసరమైతే మరో రూ.50 లక్షలు లేదా రూ.కోటి అదనంగా అందజేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ, తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇమాములు, మౌజాములకు నెలవారీ గౌరవేతనం ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలో అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు చేస్తామన్నారు. నగర మేయరు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం రూ.840 కోట్లు మంజూరు చేసిందన్నారు. అనంతరం కోటమిట్టలో నిర్మించనున్న షాదీమంజిల్ నమూనా చిత్రాన్ని మంత్రి, బీద, మేయరు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర పాలకసంస్థ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనురాధ, కమిషనర్ అలీంబాషా, జీహెచ్ఎంసీ ఛైర్మన్ చాట్ల నరసింహారావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మొయినుద్దీన్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, నాయకులు మునాఫ్, కువ్వారపు బాలాజీ, జాఫర్, జరీనాసుల్తానా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# కాళంగికి శాశ్వత గ్రోయెన్ ఏర్పాటుకు వినతి

**వాటంబేడు(తడ), న్యూస్‌టుడే:** కాళంగి నదికి శాశ్వత గ్రోయెన్ ఏర్పాటు చేసి ఆయకట్టును ఆదుకోవాలని వాటంబేడు రైతులు జన్మభూమి ప్రత్యేక అధికారి, ఉప తహసీల్దారు జేజేరావుకు వినతిపత్రం అందించారు. మండలంలోని వాటంబేడులో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో రైతులు తమ గోడెళ్లబోసుకున్నారు. గతేడాది రూ.35 లక్షలతో ఒక గుత్తేదారు నిర్మించిన గ్రోయెన్ చిన్నపాటి వర్షానికే కొట్టుకుపోయిందని, పనులు నాసిరకంగా జరగడం వల్లే ఇలా జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా అధికారులకు, వ్యవసాయశాఖమంత్రికి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యల్లేవని వాపోయారు. గండి పడిన ప్రదేశం నుంచి పులికాట్ ఉప్పునీరు వెనక్కు మళ్లే ప్రమాదం ఉందని, తద్వారా కాళంగి నది కింద సాగవుతున్న దాదాపు 5వేల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు వివరించారు. కార్యక్రమంలో సర్పంచి బొమ్మన ఏకాంబరం, జడ్పీటీసీ బొమ్మన శ్రీధర్, తెదేపా జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు బొమ్మన పళని, జిల్లా రైతు కార్యనిర్వాహక కార్యదర్శి కామిరెడ్డి మునిరెడ్డి, పులికాట్ మత్స్యకారుల సంఘ అధ్యక్షుడు బొమ్మన ధనుంజయ, ఉప సర్పంచి మోహన్‌రెడ్డి, గ్రామ రైతులు నాగరాజారెడ్డి, దొరరెడ్డి, కోదండ రామిరెడ్డి, కాశీవిశ్వేశ్వరాలయం ఛైర్మన్ చంద్రమోహన్‌రెడ్డి, వీఆర్వో సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామయ్య, పలుశాఖల మండల అధికారులు పాల్గొన్నారు.



జేజేరావుకు వినతిపత్రం అందజేస్తున్న జడ్పీటీసీ శ్రీధర్, రైతులు

# నేడు భీమవరంలో జన్మభూమి

**పెళ్లకూరు ,న్యూస్‌టుడే:** పెళ్లకూరు మండలం నెలబల్లి పంచాయతీ భీమవరంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జన్మభూమి గ్రామసభ నిర్వహించనున్నట్లు స్థానిక సర్పంచి దామెర లక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానికులు తమ సమస్యలపై సభ దృష్టికి తీసుకురావచ్చన్నారు.

# రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు: నెలవల

**తడకండ్రిగ(తడ), న్యూస్‌టుడే:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు బలంగా ఉండాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తుంటే కొందరు భాజపా నాయకులు రెచ్చగొట్టే చర్యలకు దిగడం సమంజసం కాదని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నెలవల సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని తడకండ్రిగలో గురువారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులను కేంద్రం తిరిగి నిధుల రూపంలో అందజేస్తుందే తప్ప ఊరకే ఇవ్వదన్నారు. ఆ విషయం భాజపా నాయకులు గుర్తించాలన్నారు.

# యువతి అపహరణకు యత్నం

**స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు :** తాళ్లతో చేతులు కట్టేసి.. నోట్లో గుడ్డలు కుక్కేసి ఉన్న ఓ యువతి రోడ్డుపై పరుగులు తీస్తోంది. తన చేతులకున్న కట్లు విప్పాలని మూగ సైగలు చేస్తూ కనిపించిన వారిని అడుగుతోంది.. ఇదేదో సినిమాలో సంఘటన కాదు.. నగరంలోని పప్పులవీధి కంసాలి వీధిలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. ఎక్కడ నుంచి వచ్చిందో.. ఎలా వచ్చిందో తెలియదుగానీ.. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఉన్న ఓ యువతి మధ్యాహ్నం 2 గంటల సమయంలో కంసాలివీధిలో ఓ సోడా బండి వద్ద ఉన్న యువకుడి వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చి తాళ్లకట్లను విప్పాలని మూగసైగలతో ప్రాధేయపడింది. అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామం నుంచి తేరుకున్న ఆ యువకుడు భయపడిపోయి ఆ చుట్టుపక్కల ఉన్న పెద్ద వారికి విషయాన్ని తెలిపాడు. వారు వచ్చి ఆ యువతి చేతికి ఉన్న కట్లు విప్పి నోటిలో ఉన్న గుడ్డలు తీసివేశారు. ఆ యువతిని వివరాలు అడుగగా ఎంతో ఒత్తిడిలో భయపడిపోయిన ఆమె తన వివరాలను సైతం చెప్పలేకపోయింది. చుట్టుపక్కల మహిళలు, కొందరు పెద్దవారు యువతిని పక్కనే ఉన్న అరుగుపై కూర్చొనిబెట్టి నీరు తాగించారు. కొంత సేపటికి ఆ అమ్మాయి తేరుకుంది. ఇంతలో ఆమెకు సంబంధించి ఏమైనా ఆధారాలు వెతకగా. . అక్కడే పక్కనే ఓ ద్విచక్రవాహనం కనిపించింది. ఆ యువతి మెడలో ఉన్న ఐడెంటెంటీ కార్డు, వాహనంలో ఉన్న కొన్ని పత్రాలపై ఉన్న ఫోన్ నెంబర్లకు స్థానికులు ఫోన్ చేయగా ఆ యువతికి సంబంధించిన ఓ మహిళ అక్కడకు వచ్చారు. తాను ఆ యువతికి పెద్దమ్మనని, బాలాజీనగర్‌లో ఉంటామని తెలిపారు. యువతి నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతోందని, ఆమెది చిత్తూరు జిల్లాలోని ఓ నగరమని పేర్కొన్నారు. తనను కొందరు తలపై కొట్టి తీసుకుపోవాలని చూశారని, వారి నుంచి తప్పించుకున్నాని ఆ యువతి చెప్పింది. మరి ఆ యువతి ఎలా వచ్చింది, ఆ ద్విచక్ర వాహనం ఎవరిది.. ఇలా స్థానికుల మదిలో అనేక ప్రశ్నలు రేగినప్పటికీ యువతి వచ్చిన మహిళ తన బంధువేనని చెప్పడంతో వారు ఆమెతో పంపించారు. ఓ యువతిని కిడ్నాప్ చేయబోయారంటూ ఆప్రాంతమంతా కలకలం రేగింది. దీంతో ఎక్కడ చూసిన ఇదే చర్చ జరిగింది.

# హత్య కేసులో వీడిన చిక్కుముడి

**చిట్టేడు(కోట), న్యూస్‌టుడే:** మండలం చిట్టేడు పంచాయతీ పరిధిలోని రామాపురంలో బుధవారం రాత్రి జరిగిన శ్రీనివాసులు హత్య కేసులో నిందితుడైన సోదరుడు చెంగయ్య పోలీసులు ఎదుట లొంగిపోయాడు. చెంగయ్య, శ్రీనివాసులు అన్నదమ్ముల పిల్లలు. వీరు రామాపురంలో కాపురం ఉంటున్నారు. చెంగయ్యకు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. శ్రీనివాసులుకు వివాహం కాలేదు. ఈ క్రమంలోనే శ్రీనివాసులుకు తన భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానం చెంగయ్యను పీడిస్తోంది. ఈ విషయమై ఎన్నో పర్యాయాలు వివాదాలు జరిగాయి. చివరికి శ్రీనివాసులును హత మార్చాలని పథకం పన్నాడు. అందులో భాగంగానే బుధవారం రాత్రి చిట్టేడులో శ్రీనివాసులు, మరో వ్యక్తితో కలిసి మద్యం తాగడాన్ని చెంగయ్య గుర్తించాడు. వెంటనే చెంగయ్య రామాపురం పొలిమేరలో కాపు కాశాడు. ఇంటికి వస్తున్న శ్రీనివాసులును గొడ్డలితో చెంగయ్య దారుణంగా నరికి హత్య చేశాడు. వెంటనే చెంగయ్య కాలినడకన హత్యకు వినియోగించిన గొడ్డలితో కోటకు వచ్చి పోలీసులకు లొంగిపోయాడు. హత్యకు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు. అనుమానంతోనే శ్రీనివాసులును హత్య చేశానని నిందితుడు చెంగయ్య పోలీసులకు వెల్లడించాడు. ఈ విషయమై సీఐ సత్యనారాయణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సమగ్ర విచారణ జరుపుతున్నామన్నారు. శ్రీనివాసులు శవాన్ని బాలిరెడ్డిపాళేనికి తరలించి మరణానంతర పరీక్షలు నిర్వహించి కుటుంబీలకు అప్పగించారు.

# సీఐపై ఫేస్‌బుక్‌లో అనుచిత వ్యాఖ్యలు

**కావలి, న్యూస్‌టుడే:** ఒకటో పట్టణ సీఐ రోశయ్యపై అనుచిత వ్యాఖ్యలతో రాజ్ రాజ్ అనే తప్పుడు ఫేస్‌బుక్ ఖాతాలో పెట్టడడం పట్టణంలో సంచలనంగా మారింది. విషయం తెలుసుకున్న ఒకటో పట్టణ సీఐ రోశయ్య విచారణ చేపట్టగా వైకుంఠపురంలోని భాజపా పట్టణ అధ్యక్షులు రంగారెడ్డి సోదరుడు కుమారుడు శ్రీనివాసులురెడ్డి ఖాతాగా గుర్తించారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తనకు సంబంధం లేదని, ఫేస్‌బుక్‌లో పెట్టిన ఫోను నంబరు ఆధారంగా విచారణ చేయాలని కోరారు. దీంతో పోలీసులు ఆదిశగా విచారణ చేపట్టారు. పెట్టిన పోస్ట్ ఆధారంగా పరిశీలించగా పట్టణంలోని వైకుంఠపురంలో నివసిస్తున్న బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ప్రసన్నకుమార్ ఫోను నుంచి పెట్టినట్లు నిర్ధారించారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ప్రసన్నకుమార్ ఇంటికి వెళ్లగా అతను లేకపోవడంతో తల్లిదండ్రులను తీసుకెళ్లి విచారించారు. ప్రసన్నకుమార్ ఎక్కడ ఉన్నాడో తెలపాలంటూ వారిని విచారించి సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. ప్రసన్న కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# గ్రామాల్లో స్వచ్ఛతే ర్యాలీలు

**పెళ్లకూరు ,న్యూస్‌టుడే:** మరుగుదొడ్డి ఉన్న వారంతా వినియోగించాలని కోరుతూ అధికారులు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. గురువారం మండలంలోని చావలి, పుల్లూరు గ్రామాల్లో అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీగా మరుగుదొడ్ల వాడకంపై ప్రచారం చేశారు. 'తలుపులు మూయండి, ఆరోగ్యంగా ఉండండి' అంటూ నినాదాలు చేశారు. ఆయా కార్యాక్రమాల్లో ఏఈ మనోజ్‌కుమార్, వ్యవసాయాధికారి శశిధర్, డాక్టర్ వికాస్, సీహెచ్‌వో పురుషోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి నాగజ్యోతి

# ఇసుక అక్రమరవాణా కేసులో ఏడుగురి అరెస్టు



డ్రైవర్లను చూపుతున్న ఎస్సై వెంకటేశ్వరరావు

**తడ, న్యూస్‌టుడే:** తమిళనాడుకు అక్రమంగా ఇసుక తరలించిన కేసులో ఏడుగురు డ్రైవర్లను తడ ఎస్సై వెంకటేశ్వరరావు గురువారం అరెస్టు చేశారు. నెల్లూరు నుంచి తమిళనాడు పరిధిలోని ఆరంబాకానికి ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్‌లను కారూరు చెక్‌పోస్టు వద్ద, ఇసుక డంప్ వద్ద లోడింగుకు సిద్ధంగా ఉన్న లారీని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఎక్కడైనా అక్రమంగా ఇసుక గుట్టల నిల్వ ఉన్నట్టు, తమిళనాడుకు రవాణా చేస్తున్నట్టు గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. తడ అవతలి వైపు గ్రామాలకు ఇసుక తీసుకెళ్లేందుకు తహసీల్దారు అనుమతి తప్పనిసరన్నారు. అక్రమ రవాణా సాగిస్తూ తొలిసారి పట్టుబడితే రూ.1లక్ష , ఒకసారికి మించి దొరికితే వాహనాలు వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆయనతోపాటు ఏఎస్సై సుబ్రమణ్యంరాజు, కానిస్టేబుల్ అల్లాభాషా తదితరులున్నారు.

# రుణాల మంజూరుపై కంట్రోల్ రూం ఏర్పాటు



వివిధ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడుతున్న జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి

**నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే:** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌లకు 2015-16, 2016-17, 2017-18 రుణాలు గ్రౌండింగ్ కాకుండా పెండింగ్‌లో ఉన్న యూనిట్లు మంజూరయ్యేలా జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందుకు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌హాలులో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. దీనిలో వివిధ కార్పొరేషన్ల అధికారులు 4వ తేదీ నుంచి ఈనెల 11వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు. లబ్ధిదారుల ఆయా బ్యాంకులకు వెళ్లి యూనిట్ల గ్రౌండ్ చేయుటకు అవసరమైన దరఖాస్తులు పూర్తిచేసుకోవాలని, లబ్ధిదారులకు ఏవైనా సమస్యలుంటే కంట్రోల్ రూంలో అందుబాటులో ఉండే అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఎస్సీ కార్పొరేషన్ కె.శ్రావణి(8074019535), శిల్ప(9000097330), కాపు కార్పొరేషన్ జి.సౌజన్య(8555856155), కె.ఆదినారాయణ(9440203000), బీసీ కార్పొరేషన్ పి.సరస్వతి(9949881280), ఐటీడీఏ కె.కిషోర్ బాబు(7036670251), పి.శాంతి స్వరూప్(9848832817)లను నేరుగా కలిసినా, ఫోన్‌చేసి లబ్ధిదారుల రుణాల వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులతో జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి సమావేశమై తగిన సూచనలు, సలహాలిచ్చారు.

# తల్లిదండ్రులు మందలించారని యువకుడి ఆత్మహత్య

**వరకవిపూడి(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే:** వ్యసనాలకు లోనుకావద్దని తల్లితండ్రులు మందలించినందుకు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన తోటపల్లిగూడూరు మండలంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వరకవిపూడి పంచాయతీ శివరాంపురం గ్రామానికి చెందిన పేడూరు గణేష్ (19) వ్యసనాలకు బానిసయ్యాడు. దీంతో తల్లితండ్రులు దురలవాట్లు మానుకోవాలని మందలించడంతో మనస్తాపంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకృష్ణారెడ్డి తెలిపారు.

# వెంకటగిరి

## గొలుసు దుకాణం కేసులో ఒకరి అరెస్టు

**ఏపూరు(రాపూరు), న్యూస్‌టుడే :** రాపూరు మండలం ఏపూరులో అక్రమ మద్యం గొలుసు దుకాణంపై బుధవారం రాత్రి టాస్కుఫోర్సు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి వారి సిబ్బంది కలిసి దాడులు చేశారు. 20 మద్యం సీసాలను సీజ్ చేశారు. వ్యాపారి పరారు కావడంతో గురువారం మద్దెలమడుగు వద్ద అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని రాపూరు ఇన్‌ఛార్జి ఎక్సైజ్ సీఐ మల్లికార్జునరావు తెలిపారు.

# సభలను సద్వినియోగం చేసుకోవాలి

**జయంపు(బాలాయపల్లి), న్యూస్‌టుడే :** జన్మభూమి గ్రామ సభలను సాయంత్రం వరకు నిర్వహించి ప్రజల విజ్ఞాపనలు తీసుకోవాలని ఈ కార్యక్రమ నియోజకవర్గ నోడల్ అధికారి శ్రీమన్నారాయణ సూచించారు. రహదారులు, భవనాల శాఖ చీఫ్ ఇంజినీరు అయిన ఆయన నోడల్ అధికారి హోదాలో జయంపు సభను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు జన్మభూమి బృందం కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలపై విజ్ఞాపనలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ సభల్లో ప్రజల నుంచి అందే ప్రతి విజ్ఞాపన సీఎం దృష్టికి వెళ్తుందని ఈ దృష్ట్యా ప్రజలు విరివిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహశీల్దారు కె. శ్రీనివాసులు, మండల తెదేపా అధ్యక్షులు రాయి మస్తానయ్య నాయుడు పాల్గొన్నారు. అంతకు ముందు నిడిగల్లు కార్యక్రమంలో రైతులు చెరువుల ఆక్రమణలపై సభలో నిలదీశారు. ఈ పరిధిలోని నిడిగల్లు, గాజులపల్లి చెరువులను పరిసర గ్రామాలైన కాలగంధ, ఊట్లపల్లి, పెట్లూరు గ్రామాల వారు యథేచ్ఛగా ఆక్రమించుకుని పంటలు సాగు చేసుకోవడం వల్ల తమకు నీటి సమస్య ఉత్పన్నమైందని ఆరోపించారు. గతంలో పలు సార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యమని తెలిపారు. నోడల్ అధికారి జోక్యం చేసుకుని జలవనరుల విభాగం ఏఈని ప్రశ్నించారు. త్వరితగతిన రెవెన్యూ, జలవనరుల శాఖలు సంయుక్తంగా ఆక్రమణలను తొలగించాలని ఆయన ఆదేశించారు. నిడిగల్లు ప్రధాన ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సరస్వతి శ్రీనివాసులు చొరవతో ఏర్పాటు చేసిన శుద్ధినీటి పథకం, దీనికి అనుబంధంగా ఏర్పాటు చేసిన మోటారును మండల ప్రత్యేక అధికారి రమేష్‌కుమార్ ఆధ్వర్యాన బృందం వెళ్లి ప్రారంభించి, ఉపాధ్యాయుల కృషిని అభినందించింది. జయంపులో చెంబుకు స్వస్తి పలికి ఆత్మగౌరవాన్ని చాటుకోవాలని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నినాదాలతో హోరెత్తించారు. ప్రధానోపాధ్యాయిని మస్తానమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి ర్యాలీగా ప్రధాన వీధుల్లో తిరిగారు. అనంతరం గాంధీబొమ్మ కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం జన్మభూమి సభ వద్దకు చేరుకుని 2014 తరువాత ఉద్యోగంలో చేరిన వారికి కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని తొలగించి పాత విధానంలో పింఛను పునరుద్ధరించాలని విజ్ఞాపన చేశారు. గొట్టికాడులో ఉపతహశీల్దారు అఫ్జల్‌ఖాన్ ఆధ్వర్యాన కార్యక్రమం నిర్వహించారు.



జయంపులో ప్రసంగిస్తున్న నియోజకవర్గ నోడల్ అధికారి శ్రీమన్నారాయణ

### పార్టీలకతీతంగా ప్రభుత్వ ఫలాలు : ఎమ్మెల్యే

**వెంకటగిరి, న్యూస్‌టుడే :** నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని కోళ్లఫారం కేంద్రం, పెరియవరం, ఉపాధ్యాయనగర్ ప్రాంతంలో గురువారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఒక్కటే ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విదేశాలకు వెళ్లి రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తుంటే ప్రతిపక్ష నేత విహారయాత్రకు వెళ్లారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వెంకటగిరిలో ఆధునిక పరిజ్ఞానం వినియోగించి షేర్‌వాల్ పద్ధతిలో గృహ నిర్మాణాలు చేపడుతామన్నారు. వెంకటగిరిలోనే 5 వేల గృహాలు నిర్మిస్తామన్నారు. అంతేగాక ఉపాధ్యాయనగర్‌లోని నాలుగు వీధుల్లో నూతన పైపులైన్ల నిర్మాణం చేపట్టి తాగునీరు అందిస్తామన్నారు. రూ. 45 కోట్లతో వెంకటగిరిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ముఖ్యమంత్రికి అందజేయడం జరిగిందన్నారు. ఉగాదికి అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలు, బీమా పత్రాలు అందజేశారు. కోళ్లఫారం కేంద్రం వద్ద బోరుకు భూమి పూజ చేసి ప్రారంభించారు. పుర అధ్యక్షురాలు దొంతు శారద, ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు, యువత ప్రతినిధి ప్రసాద్, కౌన్సిలర్లు మునిలక్ష్మి, కల్యాణి, పుర కమిషనర్ నరేంద్రకుమార్, నేతలు ఆనంద్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**సైదాపురం, న్యూస్‌టుడే :** సైదాపురం మండలంలో జరుగుతున్న జన్మభూమి-మావూరు గ్రామసభల తీరుపై రాష్ట్ర పరిశీలకులు శ్రీమన్నారాయణ గురువారం పరిశీలించారు. మండలంలోని తురిమెర్ల గ్రామంలో జరుగుతున్న జన్మభూమి గ్రామసభ, ప్రజలనుంచి అందుతున్న అర్జీలు, పరిష్కారంపై ఆయన పరిశీలించారు.

**మాధవాయపాళెం, ఆముదూరు, దగ్గవోలు(డక్కిలి-బాలాయపల్లి), న్యూస్‌టుడే :** డక్కిలి మండలం ఆముదూరు, మాధవాయపాళెం, దగ్గవోలు గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. మండలాధ్యక్షులు పోలంరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్యనాయుడు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందివ్వడంతోపాటు వారికి సంక్రాంతి కానుక సరకులను ఇచ్చారు. పలువురు అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

**తురిమెర్ల, ఆర్‌వైజీపాళెం(సైదాపురం), న్యూస్‌టుడే :** గ్రామాల్లో ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమం ఒక పండుగలా నిర్వహించుకోవాలని వక్తలు పేర్కొన్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తురిమెర్ల, ఆర్‌వైజీపాళెం, కృష్ణారెడ్డిపల్లి, తోచాం గ్రామాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అధికారుల బృందం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూపరాణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ముందువచ్చే జన్మభూమి గ్రామసభలను ఒక పండుగలా జరుపుకోవాలన్నారు. సంక్రాంతి కానుకల్ని ప్రజలు అందుకుని పండుగ చేసుకోవాలని తహశీల్దారు ముని లక్ష్మి కోరారు. తురిమెర్ల గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌వైజీపాళెం గ్రామంలో తహశీల్దారు ముని లక్ష్మి, మండల తెదేపా నాయకుల ఆధ్వర్యంలో పేదలకు చంద్రన్న సంక్రాతి కానుక సంచులను అందించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు తమ సమస్యలపై అధికారులకు విన్నవించుకున్నారు.

**కంభాలపల్లి, చెర్లోపల్లి(రాపూరు), న్యూస్‌టుడే :** రాపూరు మండలం బొజ్జనపల్లి, శానాయపాళెంలో గురువారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు బృందం శానాయపాళెం, బొజ్జనపల్లిలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనురాధ బృందం ఈ సభలు నిర్వహించాయి. రాపూరు ఏఎంసీ ఛైర్మన్ కండే రమణయ్య ఈ సభలకు హాజరయ్యారు. ఈ సభల ద్వారా పలువురికి రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే వైద్యశిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బొజ్జనపల్లి, శానాయపాళెం సర్పంచులు ఆవుల పెంచలనరసయ్య, శానాయపాళెం సర్పంచి గోళి రాజేశ్వరమ్మ, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు పచ్చిగర్ల రత్నం, మండల తెదేపా అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, మండల టాస్కుఫోర్సు అధికారి గోపీచంద్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

**కలువాయి, న్యూస్‌టుడే :** మండలంలోని తోపుగుంట, బాలాజీరావుపేట గ్రామాలలో గురువారం తహశీల్దార్ రవీంద్రనాథ్, ఎంపీడీవో సుగుణమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ శాఖల వివరాలను తెలియజేశారు. తోపుగుంట గ్రామంలో ఎవరికి మూడోవిడత రుణమాఫీ జరగలేదని రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సకాలంలో పంటరుణాలు చెల్లించినా వడ్డీ రాయితీ జమ కావడం లేదని తెలిపారు. బాలాజీరావుపేటలో సర్పంచి వెంకటేశ్వర్లునాయుడు, ఎంపీడీవో రేషన్ లబ్ధిదారులకు చంద్రన్న కానుకను అందజేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. తోపుగుంట సర్పంచి రమణయ్యనాయుడు, పొదలకూరు ఏఎస్‌డబ్ల్యూ నరసింహారెడ్డి, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యార్థుల ఆత్మహత్యలపై సమావేశం

**వెంకటగిరి, న్యూస్‌టుడే :** వెంకటగిరి పట్టణంలో శుక్రవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆత్మహత్యలకు మూలాలెక్కడ అనే అంశంపై జిల్లాస్థాయిలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాఘవ తెలిపారు. పట్టణంలోని త్రిభువని కూడలి సమీపంలో ఉన్న నాగేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరుగుతుందన్నారు. విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

## చర్యలు చేపట్టాలంటూ నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న భాజపా నాయకులు

**సైదాపురం, న్యూస్‌టుడే :** సైదాపురం మండలంలో కేంద్రప్రభుత్వ పథకాల్ని పక్కదోవ పట్టించిన వారిపై తగు చర్యలు చేపట్టాలని కోరుతూ భాజపా ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడి బస్టాండు వద్ద రాస్తారోకో నిర్వహించారు. మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో చోటు చేసుకున్న అవినీతి అందుకు కారకులైన వారిపై తగు చర్యలు చేపట్టాలంటూ ఎంపీడీవో కార్యాలయం ముందు నినదించారు. మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు, పాలకులు కలిసి నిధులు పక్కదారి పట్టించారని వారు ఆరోపించారు. ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సురేష్‌రెడ్డి, కోటేశ్వరరావు, చాంద్‌ఖాసీం, రమేష్, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనందలహరి పాఠశాలకు అభ్యసన సామగ్రి

**కలువాయి, న్యూస్‌టుడే :** మండలంలోని రాజుపాలెం ఎస్టీ కాలనీలో ఉన్న, వెంకటరామరాజు పేటలోని అనందలహరి పాఠశాలలకు గురువారం అభ్యసన సామగ్రి చేరాయి. విద్యార్థులు సాంకేతిక విద్యను పొందేందుకు వీలుగా తయారైన ట్యాట్‌లు, టేబుళ్లు, అలమరలు, ట్రేలు అందజేసిన వాటిలో ఉన్నాయని రాజుపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 1, 2 తరగతులకు ఈ విధానంలో బోధన జరుగుతుందన్నారు.

## తెదేపాతోనే మహిళాభివృద్ధి సాధ్యం




మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

**వెంకటగిరి, న్యూస్‌టుడే :** తెలుగుదేశం పార్టీతోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కాపు మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాపుల అభివృద్ధికి తమ పార్టీ ఎనలేని కృషి చేస్తుందన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ప్రతి నెలా రూ. 10 వేలు సంపాదించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చేతి వృత్తులు నేర్చుకోవడం మహిళలకు ఎంతో ఉపయోగమన్నారు. 231 మంది కాపు మహిళలకు ఈ కుట్టుమిషన్లు అందజేస్తున్నామన్నారు. వెంకటగిరితో 134, డక్కిలి మండలలో 97 మందికి వీటిని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా కుట్టు మిషన్ వద్ద కూర్చుని మిషన్ కుట్టారు. ఈ కార్యక్రమంలో పుర అధ్యక్షురాలు దొంతు శారద, ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు, మహిళా ప్రాంగణం మేనేజర్ విజయకుమారి, నవీన్‌తేజ, ఎంపీడీవో నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**సూళ్లూరుపేట, న్యూస్‌టుడే :** బిట్రగుంట నుంచి చెన్నై వెళ్లే ప్యాసింజర్ రైలు బండిలోని మూడో బోగీలో గుర్తుతెలియని మృతదేహం ఉండటాన్ని సూళ్లూరుపేట రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుని వయస్సు 70 ఏళ్లు ఉంటాయని, వివరాలు ఏమీ లేవని, అతని జేబులో ఉన్న వైద్యుని స్లిప్‌లో కృష్ణారెడ్డి అని ఉందని తెలిపారు. మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.




వెంకటగిరి

**త్రిభువని :** ఎంసీఏ

**జ్యోతిమహల్ :** 2 కంట్రీస్

రాపూరు

**శ్రీనివాస :** ఒక్క క్షణం

**వెంకటేశ్వర :** హలో

## చంద్రన్న బీమా సాయం పంపిణీ

**శానాయపాళెం(రాపూరు), న్యూస్‌టుడే :** రాపూరు మండలం శానాయపాళెంలో చంద్రన్న బీమా పథకంలో రెండు కుటుంబాలకు కలిపి రూ. 5.30 లక్షల వెలుగు అధికారులు ప్రభుత్వ సాయం కింద అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్లి హనుమంతయ్యకు కుటుంబసభ్యులకు రూ. 5 లక్షలు కాగా సహజ మరణం చెందిన జలగం జయమ్మ కుటుంబసభ్యులకు రూ.30 వేల లెక్కన బ్యాంకుల్లో జమ చేశారు. ఈమేరకు బాధిత కుటుంబాలకు హామీ పత్రాలు అందజేశారు. సర్పంచి రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



హామీ పత్రాలు అందజేస్తున్న ఏపీఎం

# వెంకటగిరి

## నేడు కొలితోటలో పూజలు

**ఆముదూరు(డక్కిలి-బాలాయపల్లి), న్యూస్‌టుడే :** డక్కిలి మండలం ఆముదూరు సమీపంలోని కొలితోట చెంచమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాదాయశాఖ పేర్కొంది. నవంబరు నెలలో అమ్మవారి మాలధారణ చేసిన భక్తులు వెంకటగిరిలోని హరిహర క్షేత్రంలో ఇరుముడులు ధరించి అక్కడి నుంచి కొలితోటకు నడిచి రానున్నట్లు వివరించారు.

# క్రీడల్లో మెరికలు

## పలు పోటీల్లో బాలాయపల్లి విద్యార్థుల ప్రతిభ

**16వ గ్రిగ్స్‌లో మండలంలోని బాలలు సత్తా చాటారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల నుంచి తలపడిన వారిలో అగ్రస్థానంలో నిలిచి పలువురు బాలబాలికలు శెభాష్ అనిపించుకున్నారు. వెంకటగిరి ఆదర్శ పాఠశాలలో గత నెలాఖరులో వరుసగా మూడు రోజులు గ్రిగ్స్ పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రీడల రణంలో బాలాయపల్లి మండలంలోని పలు పాఠశాలల నుంచి గ్రిగ్స్‌లో ప్రతిభ కనపరిచి ఉనికిని చాటుకున్నారు. వీరు చూపిన ప్రతిభకు స్థానికంగా ప్రశంసలు ఎదురవుతున్నాయి. పిగిలాం ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఒక్కో క్రీడలో తమదే పైచేయిగా సత్తా చాటారు.**



త్రోబాల్ విజేతలైన నిడిగల్లు బాలికలకు ఉపాధ్యాయుల అభినందనలు

**న్యూస్‌టుడే, బాలాయపల్లి**



జయంపు గ్రామానికి చెందిన పల్లిపాటి రమణయ్య, రమణమ్మ దంపతులు కుమారుడు వెంకటేశ్వర్లు. పిగిలాం సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ 9వ తరగతి చదువుతున్నారు. సీనియర్స్ లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సొంతం చేసుకున్నారు.

### పరుగుల వీరుడు



పిగిలాం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మాతంగి విశాఖ సీనియర్స్ విభాగంలో పరుగుపందేల్లో సత్తా చాటాడు. జార్లపాడు గ్రామానికి చెందిన కృపారావు, దయామణి దంపతుల కుమారుడైన విశాఖ 200 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానంతో బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. 100 మీటర్ల పరుగులోనూ మూడు దశల్లో గెలిచి చివరి జావితాలో నిలిచాడు. ఈ పాఠశాలలో పీఈటీ లేకపోయినా ఇద్దరు విద్యార్థులు ప్రథమ స్థానాల్లో నిలవడం ఉపాధ్యాయులకు ఎంతో సంతృప్తినిస్తుంది.

### గిరిధర్ అధరహో..



నిడిగల్లు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి నిడిగింటి గిరిధర్ షాట్‌పుట్‌లో సీనియర్ బాలుర తరపున ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఆటల్లో రాణించాలనే ఆశలు రేకెత్తినట్లు ఈ బాలుడు చెబుతున్నాడు.

### కబడ్డీలో రెండో స్థానం

బాలాయపల్లి ఉన్నత పాఠశాల నుంచి సీనియర్ బాలికల కబడ్డీలో రన్నర్స్‌గా నిలిచి రెండో స్థానం కాపాడుకున్నారు. శ్రీవల్లి, శ్రీదేవి, ఓసూరమ్మ, లోకేశ్వరి, హరిత, రోజా, మమత, కీర్తితో పాటు మరో ఐదుగురు అదనపు సభ్యులు కలిపి 12 మందిగల జట్టు గ్రిగ్స్‌లో తలపడింది. అయితే వీరు వరుసగా వెంకటగిరి కేంద్రీయ విద్యాలయం, డక్కిలి జడ్పీ, బాలాయపల్లి మండలం నిడిగల్లు విద్యార్థినులతో ముందంజవేసి ఆఖరున వెంకటగిరి మండలం అమ్మపాళెం ఉన్నత పాఠశాలల విద్యార్థినుల చేతిలో ఓడి రన్నర్స్‌గా నిలిచారు.



బాలాయపల్లి నుంచి రన్నర్లుగా నిలిచిన బాలికలు

### త్రోబాల్‌లో నిడిగల్లు బాలికలదే పైచేయి



నిడిగల్లు ఉన్నత పాఠశాలకు చెందిన మమత, మాధురి త్రోబాల్ కెప్టెన్, వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించారు. వీరితోపాటు అనూష, రేవతి, లావణ్య, కల్పన, వి.లావణ్య, స్వప్న మరికొందరి బృందం త్రోబాల్‌లో పాల్గొన్నారు. తొలుత అమ్మపాళెం విద్యార్థినులతో పోటీపడిన ఈ బృందం తరువాత వెంకటగిరిలోని ఓ ప్రైవేటు విద్యాసంస్థ, చివరిలో బాలాయపల్లి మండలం వెంగమాంబాపురం బాలికల నుంచి విజేతలయ్యారు.

## రాపూరులో ముగ్గుల పోటీలు



రాపూరులో ఆత్మగౌరవంపై ర్యాలీ చేస్తున్న చిన్నారులు

**రాపూరు, న్యూస్‌టుడే :** రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జన్మభూమి-మాఊరు సందర్భంగా నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలంటూ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుధాకర్, అధ్యాపకులు కేశవకుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. రాపూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం(ఆత్మగౌరవం)చేపట్టాలంటూ ఎంఈవో శ్రీనివాసులు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

## బీసీలకు కల్యాణ పథకం వరం



కుట్టుమిషన్లు పరిశీలిస్తున్న మల్లి నిర్మల

**వెంకటగిరి, న్యూస్‌టుడే :** రాష్ట్రంలో బీసీలకు కల్యాణ పథకం పెద్ద వరమని రాష్ట్ర మహిళ ఆర్థిక సహకార సంస్థ డైరెక్టర్ మల్లి నిర్మల పేర్కొన్నారు. పట్టణంలోని పొదుపు కార్యాలయంలో కాపు కార్పొరేషన్ ద్వారా అందజేసే కుట్టుమిషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లి నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 147 బీసీ కులాల ప్రయోజనాల కోసం కల్యాణ పథకం ప్రవేశపెట్టారన్నారు. పేదింటి బిడ్డకు కల్యాణం చేస్తే అందుకు సంబంధించిన వివరాలు అందజేస్తే వారికి రూ. 50 వేల నగదు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కాపు మహిళలు స్వయంగా జీవనం సాగించేందుకు కుట్టుపై తర్ఫీదు ఇవ్వడమే కాకుండా వారికి మిషన్లు ఉచితంగా ఇస్తూ, రూ. రెండు వేల ఉపకారవేతనం ఇస్తున్నట్లు చెప్పారు. మహిళా ప్రాంగణం మేనేజర్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ వద్దు

**బొజ్జనపల్లి(రాపూరు), న్యూస్‌టుడే :** మండలంలోని రావిగుంటపల్లి సమీపంలో ఏర్పాటు చేయబోతున్న కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమ పనులు ఆపాలంటూ గురువారం బొజ్జనపల్లిలో జరిగిన జన్మభూమి-మాఊరు సభలో రావిగుంటపల్లి వీరాయపాళెంకి చెందిన కొందరు యువకులు ఫిర్యాదు చేశారు. ఈ పరిశ్రమ పెడితే కాలుష్యం పెరిగి వ్యాధులు పెరుగుతాయన్నారు. ఈమేరకు అధికారులతో కాసేపు చర్చించారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకెళతామని అధికారులు చెప్పడంతో వారు వెనుదిరిగారు.

## నేడు డక్కిలిలో ఎమ్మెల్యే పర్యటన

**డక్కిలి-బాలాయపల్లి, న్యూస్‌టుడే :** డక్కిలి మండలం చాపలపల్లి, దందవోలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించే జన్మభూమి గ్రామ సభల్లో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొంటారని మండల తెదేపా అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి తెలిపారు. బాలాయపల్లి మండలం హస్తకావేరి, కోటంబేడు, సంగవరం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తారు.

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**వెంకటగిరి, న్యూస్‌టుడే :** వెంకటగిరి పట్టణం రైల్వేస్టేషన్ నుంచి కైవల్య నది వంతెన వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని డిస్కం ఏఈ జయకృష్ణ తెలిపారు. ఇక్కడి రైల్వేస్టేషన్, ఏపీటీఎఫ్ కాలనీ, కోళ్లఫారం కేంద్రం, క్రాస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అంతరాయం ఉంటుందన్నారు.



# అభివృద్ధికి చిరునామా వెంకటగిరి



మాట్లాడుతున్న తెదేపా నేతలు

**వెంకటగిరి, న్యూస్‌టుడే :** అభివృద్ధికి చిరునామా వెంకటగిరి నియోజకవర్గం అని తెదేపా నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని ర.భ అతిథి గృహంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డక్కిలి ఎంపీపీ మాట్లాడుతూ జడ్పీ ఛైర్మన్ అభివృద్ధి జరగలేదని మాట్లాడడం అవివేకమన్నారు. ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ జడ్పీ ఛైర్మన్ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ఇటీవల తానే అభ్యర్థిని కాను, జగన్ ఆదేశాల మేరకు పనిచేస్తున్నానని చెప్పి ఇప్పుడు అభ్యర్థిని అంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ముందు జగన్‌పై వచ్చిన ఆరోపణలను అబద్ధం అని నిరూపించుకోవాలన్నారు. పుర ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు మాట్లాడుతూ రాఘవేంద్రరెడ్డి పరిస్థితి గురివింద సామెతను మైమరిపిస్తుందన్నారు. తెదేపా శ్రేణులు తనకే ఓటు వేస్తారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పుర అధ్యక్షురాలు దొంతు శారద మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని రీతిలో వెంకటగిరి అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. జడ్పీ ఛైర్మన్‌గా నియోజవర్గానికి ఎన్ని నిధులు ఇచ్చారు.. అలాగే చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. జడ్పీటీసీ సభ్యులు గుర్నాథం, రామచంద్రయ్య, తెదేపా పట్టణాధ్యక్షులు ఆనంద్, కామాక్షి, లాలాపేట సహకార సంఘం అధ్యక్షుడు వెంకటముని, బీసీ నేత దొంతు బాలకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు వెంకటాచలం, తెదేపా మండల కార్యదర్శి మస్తానయ్య, కౌన్సిలర్లు రమేష్, మంచి బాబు, నేతలు సుధాకర్, బాలకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**కలిగిరి, న్యూస్‌టుడే:** కలిగిరిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ సునీల్‌కుమార్ తెలిపారు. మెయిన్ రోడ్డుపై స్తంభాల మార్పిడి పనుల కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

**పాఠశాలలో పచ్చదనం పరిఢవిల్లేలా పసి హృదయాలు కృషి చేస్తున్నాయి. చెట్లను పెంచితే మానవ మనుగడ సాధ్యమని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విన్నారు. ప్రస్తుతం వాటిని ఆచరణలో పెడుతున్నారు. విద్యార్థులందరూ కమిటీగా ఏర్పడ్డారు. పాఠశాలల్లో మొక్కలను నాటారు. వాటిని దత్తత తీసుకున్నారు. రోజూ నీరు పోస్తూ సంరక్షిస్తున్నారు. పర్యావరణ ప్రియులుగా అందరి మన్ననలు అందుకుంటున్నారు ఉదయగిరిలోని దళితవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు.**

### పసి హృదయాలు..

# పచ్చదనం పరిఢవిల్లు

### మొక్కలు దత్తత తీసుకొని సంరక్షణ

### ఆదర్శం దళితవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

న్యూస్‌టుడే, ఉదయగిరి

ఉదయగిరి దళితవాడ ప్రాథమిక పాఠశాలలో మొత్తం 90 మంది విద్యార్థులున్నారు. 3,4,5 తరగతులు చదివే విద్యార్థులు 60 మంది వరకు ఉన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు చిన్నారులను భాగస్వామ్యం చేసి భవిష్యత్తరాలకు ఆదర్శంగా నిలవాలని ఉపాధ్యాయులు సంకల్పించారు. మొక్కల పెంపకంతో సమాజానికి కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. వారిలో మొక్కలను పెంచాలనే ఆశను చిగురింపజేశారు. చిన్నారులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. వాటి సంరక్షణకు 3,4,5 తరగతుల విద్యార్థులతో కమిటీని వేశారు. ఒక్కో విద్యార్థికి ఒక మొక్కను దత్తత ఇచ్చారు. వారు దీన్ని పెంచి పోషించే బాధ్యతను తీసుకున్నారు. ఖాళీ సమయంలో మొక్కలకు నీరు పోయటం, పాదులు చేయటం, పాదుల్లో పెరిగిన కలుపు తొలగించటం వంటి పనులను శ్రద్ధగా చేస్తున్నారు. మొక్కలు ఏపుగా పెరిగేందుకు పశువుల పేడను ఎరువుగా వినియోగిస్తున్నారు. ఒక్కో ఉపాధ్యాయుడు 5 చెట్లను సంరక్షించే బాధ్యతను తీసుకున్నారు. ప్రస్తుతం పాఠశాల ఆవరణలో చెట్లు పచ్చగా చిగురు వేస్తూ ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి. పాఠశాల లోపలికి అడుగు పెట్టే వారికి గదుల ముందు పచ్చని చెట్లు స్వాగతం పలుకుతాయి.



దత్తత తీసుకున్న మొక్కకు నీరు పోస్తున్న విద్యార్థులు



పాదుల్లో పెరిగిన కలుపును తొలగిస్తున్న పిల్లలు

### చెట్లు ఉంటే అన్ని విధాలా మేలు

షేక్ షబ్బీర్, ప్రధానోపాధ్యాయుడు



పాఠశాల ఆవరణ పచ్చని చెట్లతో నిండి ఉంటే ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరం. ప్రభుత్వం కూడా పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తుంది. అందుకనుగుణంగా ఉపాధ్యాయులందరూ పాఠశాలలో చెట్ల పెంపకానికి సంకల్పించాం. విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో చదువుతోపాటు సామాజిక దృక్పథం పట్ల ఆసక్తి పెంచేందుకు మొక్కల పెంపకం చేపట్టేలా ప్రోత్సహిస్తున్నాం. సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కల పెంపకంపై మక్కువ చూపాలి.

### పర్యావరణాన్ని రక్షించాలని..

దివ్య, 5వ తరగతి



చెట్లు పెంచడం ద్వారా కాలుష్యాన్ని అడ్డుకొని పర్యావరణాన్ని రక్షించవచ్చని ఉపాధ్యాయులు చెప్పారు. సమాజానికి నా వంతుగా తోడ్పాటునందించాలని మొక్కను దత్తత తీసుకొని సంరక్షిస్తున్నా. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అందరం పాఠశాలలో మొక్కలను నాటి సంరక్షిస్తున్నాం. ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షిస్తే భావి తరాలకు మేలు చేసినవారవుతారు.

### భావితరాలను కాపాడుదాం

– ఈశ్వర్, 5వ తరగతి



మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరం. ఉపాధ్యాయులు చెప్పిన విధంగా పాఠశాలలో మొక్కల పెంపకానికి అందరం నడుం బిగించాం. కమిటీని ఏర్పాటు చేసుకొని మొక్కలను దత్తత తీసుకొని పెంచుతున్నాం. భావితరాలను కాపాడుకునేందుకు చేస్తున్న ఈ కృషిలో నేను భాగస్వామ్యున్ని కావడం ఆనందంగా ఉంది.

## మెరిట్స్ కళాశాలలో యూత్ పెస్ట్ వేడుకలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

**ఉదయగిరి, న్యూస్‌టుడే:** స్థానిక మెరిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం యూత్ పెస్ట్ వేడుకలను నిర్వహించారు. అందులో భాగంగా రంగోలి, డిబెట్, గ్రూపు డ్యాన్స్, సింగింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారు శుక్రవారం నెల్లూరు గీతాంజలి కళాశాలలో జరిగే జిల్లా యూత్ పెస్ట్‌లో పాల్గొంటారని ప్రిన్సిపల్ డాక్టరు మనోజ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి విజయకుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## పక్షుల పండుగకు ప్రత్యేక బస్సులు

**ఉదయగిరి, న్యూస్‌టుడే:** ఈనెల 7వ తేదీన జరిగే పక్షుల పండుగకు ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి నేలపట్లు, అట్టకానితిప్ప, భీములవాపాళెంకు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు కోరితే మూడు ప్రదేశాలకు కలిపి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తామని డిపో మేనేజరు బి.ప్రతాప్ ప్రకటనలో తెలిపారు. రానుపోను ఒకరికి ఛార్జీ రూ.400 వసూలు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రతి నెలా అమావాస్య రోజున వేనాడు దర్గాకు భక్తుల సౌకర్యార్థం అద్దె ప్రాతిపదికన ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## గ్రిగ్స్ పోటీల్లో వింజమూరు విద్యార్థుల విజయం

**వింజమూరు, న్యూస్‌టుడే:** గ్రిగ్ పోటీల్లో స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని పోటీల నియోజకవర్గ సమన్వయకర్త ఎన్.ప్రభాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. రెజిలింగ్‌లో జూనియర్ బాలుర విభాగంలో విన్నర్స్, జూనియర్ వాలీబాల్‌లో రన్నర్స్, జూనియర్ బాలికల విభాగంలో కబడ్డీలో రన్నర్స్, సీనియర్ బాలికల బ్యాడ్మింటన్‌లో రన్నర్స్, సీనియర్ బాలికల విభాగంలో రన్నర్స్, సాఫ్ట్‌బాల్‌లో రన్నర్స్, జూనియర్ లాంగ్‌జంప్ ప్రథమ, సీనియర్ బాలికల విభాగంగా హైజంప్ ద్వితీయ, సీనియర్ బాలుర విభాగంలో రెజిలింగ్‌లో విన్నర్స్, సీనియర్ బాలుర విభాగంలో ట్రిపుల్ జంప్‌లో తృతీయ స్థానాలను విద్యార్థులు సాధించారని ఆయన వివరించారు. విజేతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## వెంకటకృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయం

**బ్రాహ్మణక్రాక (జలదంకి), న్యూస్‌టుడే:** దివంగత మేదరమెట్ల వెంకటకృష్ణారెడ్డి సర్పంచిగా, జిల్లా వైకాపా నాయకుడిగా పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని జడ్పీటీసీ సభ్యురాలు శివలీలా, ఎంపీపీ వంటేరు హైమావతి పేర్కొన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణక్రాక గ్రామంలో మేదరమెట్ల వెంకటకృష్ణారెడ్డి సంతాప సభ నిర్వహించారు. కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డితో కలసి పలువురు వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచి రమణయ్య, ఎంపీటీసీ సభ్యురాలు శేషమ్మ, జిల్లా వైకాపా యువజన ప్రధాన కార్యదర్శి వంటేరు రామచంద్రారెడ్డి, నాయకులు గుర్రం జగ్గయ్య, ప్రసాద్, మదన్‌మోహన్‌రెడ్డి, శేషారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి


**బ్రాహ్మణక్రాక (జలదంకి), న్యూస్‌టుడే:** మండలంలోని బ్రాహ్మణక్రాక ఉన్నత పాఠశాలలో గురువారం గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా కావలి, జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణితంలో క్విజ్, ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ మండలాలకు చెందిన 20 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు వంటేరు వరదారెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి నగదు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్రారెడ్డి, ఎంపీపీ హైమావతి, జడ్పీటీసీ సభ్యురాలు శివలీల, సర్పంచి రమణయ్య, జిల్లా వైకాపా నాయకులు వంటేరు రామచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శేషమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయూ పోరాటం

**సీతారామపురం, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీయూ పోరాటం చేస్తోందని యూనియన్ రాష్ట్ర నాయకులు కె.సుందరం అన్నారు. మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులచేత ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఆరోగ్య కార్డుల అమల్లో లోపాలను సవరించాలన్నారు. మూడు కరవు భత్యాలను వెంటనే ప్రకటించాలన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి.రాజు, ఏ.ఏడుకొండలు, జిల్లా కౌన్సిలర్లు శ్రీనివాసరాజు, బాలచంద్రుడు, సురేష్, జె.వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు ఖాసింపీరా, లక్ష్మయ్య, సురేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్లు సక్రమంగా వినియోగించుకోవాలి

**సీతారామపురం, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతురథం ట్రాక్టర్లను సక్రమంగా వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకటసుబ్బయ్య సూచించారు. మండలానికి ఏడు ట్రాక్టర్లు మంజూరు కాగా నలుగురు రైతులు డీడీలు చెల్లించి కొనుగోలు చేశారన్నారు. ట్రాక్టర్లు పొందిన రైతులు ఏడేళ్లవరకు వాటిని అమ్మరాదన్నారు. మిగిలిన రైతులు సైతం డీడీలు చెల్లించి ట్రాక్టర్లు కొనుగోలు చేయాలని కోరారు. ట్రాక్టర్లను ఎమ్మెల్యే బొల్లినేని రామారావు చేతుల మీదుగా త్వరలో పంపిణీ చేస్తామన్నారు.




**ఉదయగిరి**
**సికిందర్ :** ఎంసీఏ
**వింజమూరు**
**లక్ష్మీప్రియ -** హలో
**సూర్య :** ఒక్క క్షణం
**దేవతమహల్ :** ఎంసీఏ

## ఆరుబయట మలవిసర్జనను అవమానంగా భావించాలి

### ఆత్మగౌరవ దీక్షపై ర్యాలీలు



వింజమూరు వై.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

**ఉదయగిరి, న్యూస్‌టుడే:** ఆరుబయట మలవిసర్జన చేయటాన్ని సమాజంలో ప్రతి ఒక్కరు అవమానంగా భావించాలని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భిక్షాలు అన్నారు. ఆత్మ గౌరవదీక్ష కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లను వాడుకొనేలా చైతన్యం చెందాలన్నారు.

**వింజమూరు:** వింజమూరులోని పాఠశాలలు, కళాశాలల ఆధ్వర్యంలో గురువారం ఆత్మగౌరవ ర్యాలీలు నిర్వహించారు. బహిరంగ మల విసర్జన వల్ల కలిగే అంటువ్యాధులు, అనర్థాల గురించి విద్యార్థులు నినాదాలు చేశారు. జన్మభూమి కార్యక్రమ రాష్ట్ర పరిశీలకులు రాముడు వింజమూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వై.ఆర్.జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కేసీ కృష్ణయ్య, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శివకోటారెడ్డి, యల్లాల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీలు జరిగాయి.

**సీతారామపురం, న్యూస్‌టుడే:** ఆత్మగౌరవ దీక్షలో భాగంగా సీతారామపురం ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు బస్టాండ్ కూడలి వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన చేయరాదని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణమ్మ, ఉపాధ్యాయులు మౌలాలి, క్రిష్ణ, గెస్ట్‌టీచర్లు మాలకొండలురావు, ఖాజావలి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఉదయగిరి

## 13 నుంచి పుల్లాయపల్లిలో క్రికెట్ పోటీలు

**సీతారామపురం:** పుల్లాయపల్లిలో సంక్రాంతిని పురస్కరించుకుని కంచంరెడ్డి సూర్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఈనెల 13 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సీతారామపురం ఎల్వీఆర్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఆదినారాయణరెడ్డి తెలిపారు. పోటీల్లో విజేత జట్టుకు రూ.5,116, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3,116 నగదు బహుమతులు అందిస్తామన్నారు. ఆసక్తిగల వారు 94904 27488, 99636 75666 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

**వింజమూరు, న్యూస్‌టుడే:** స్థానిక బంగ్లా కూడలిలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అంబేడ్కర్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వి.కృష్ణయ్య, యస్.కొండస్వామి, వి.నరసింహులు, బి.నాగరాజు, ఎన్.వెంకటయ్య, బాలపెంచలయ్య పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు కోసమే జన్మభూమి- మాఊరు

**ఆర్లపడియ(ఉదయగిరి), న్యూస్‌టుడే:** ప్రజల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మండల ప్రత్యేకాధికారి నారాయణ అన్నారు. మండలంలోని ఆర్లపడియ పంచాయతీలో గురువారం సర్పంచి వాడకొప్పు రమణమ్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్, ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమాలను వివరించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఫణిపవన్‌కుమార్, తహసీల్దారు వెంకటసునీల్ మాట్లాడారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, పొదుపు మహిళలకు వడ్డీలేని రుణాల పత్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. ప్రజల నుంచి సమస్యలపై వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టరు వి.మాల్యాద్రి, డాక్టరు శ్రీకళ, వెలుగు ఏపీఎం కాంతారావు ప్రాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు, అధికారులు

### నియోజకవర్గాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతా

**రామవరప్పాడు, చోడవరం (జలదంకి), న్యూస్‌టుడే:** జిల్లాలో ఉదయగిరి నియోజకవర్గాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు అన్నారు. గురువారం మండలంలోని చోడవరం, రామవరప్పాడు గ్రామాల్లో సర్పంచులు మద్రి నాగవేణి, టి.కొండమ్మ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. చోడవరంలో జరిగిన



పరికోటలో రేషన్‌కార్డుల పంపిణీ

కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు, రైతు రుణమాఫీ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుధీర్‌బాబు, తహసీల్దారు రాంప్రసాద్, ఎంపీడీవో రవీంద్ర, సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్రారెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

**కలిగిరి, న్యూస్‌టుడే:** ప్రజా సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం లక్ష్యమని కలిగిరి ఎంపీపీ ఎం.వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి సాయిరాంనాయుడు తెలిపారు. మండలంలోని పరికోట, పడమరగుడ్లదొన, క్రాకుటూరు పంచాయతీల్లో గురువారం సర్పంచులు ప్రమీల, జమునాబాష, లక్ష్మమ్మ అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. క్రాకుటూరులో ఐసీడీఎస్ ఆధ్వర్యాన చిన్నారుల పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. చంద్రన్న సంక్రాంతి సరకులు, నూతన రేషన్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు, జాబ్‌కార్డులను లబ్ధిదారులకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యురాలు కట్టా పద్మావతి, తెదేపా కన్వీనర్ బి.నరసింహులునాయుడు, తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు బి.వి.రామారావు, నాయకులు ఎస్.కలిగిరయ్య, పి.సుబ్బారావు, ఎం.శ్రీనువాసులునాయుడు, పి.నాగిరెడ్డి, కట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**కొత్తపేట, రెడ్లదిన్నె(దుత్తలూరు), న్యూస్‌టుడే:** ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని, వారి సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, జడ్పీటీసీ సభ్యుడు చీదర్ల మల్లికార్జున తెలిపారు. మండలంలోని రెడ్లదిన్నె, కొత్తపేటలలో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభల్లో వారు మాట్లాడారు. ఆయా గ్రామాల్లో మంజూరైన రేషన్‌కార్డులు, పింఛను మంజూరు పత్రాలు, చంద్రన్న సంక్రాంతి సరకులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మెన్ పేలపూడి వెంకటరత్నం, మండల ఉపాధ్యక్షురాలు బండారు సుశీల, నందిపాడు సొసైటీ ఛైర్మెన్ కనసాని సుబ్బారెడ్డి, తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో నరసింహారావు, వ్యవసాయాధికారి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

**ఎన్.కృష్ణంరాజుపల్లె, ఎన్.కొండాయపాలెం (వరికుంటపాడు), న్యూస్‌టుడే:** అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని తెదేపా మండల కన్వీనర్ యర్రా చినబ్రహ్మయ్య, మాజీ ఏఎంసీ ఛైర్మన్ చండ్రా మధుసూదన్‌రావు పేర్కొన్నారు. వరికుంటపాడు మండలం నార్లకృష్ణంరాజుపల్లె, నార్తుకొండాయపాలెం గ్రామాల్లో తహసీల్దారు గొల్లపల్లి శ్రీనివాసులు, ఎంపీడీవో తోట గోపినాధ్ ఆధ్వర్యంలో సర్పంచులు కీర్తిపాటి విమల, చిందే పెదవెంకయ్య అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామసభలను గురువారం నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను, రుణమాఫీ బాండ్లు, విద్యార్థులకు ఉపకారవేతనాల పొజిషన్ పత్రాలను అందజేశారు. తెదేపా మండల కన్వీనర్ చండ్రా వెంకయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు పావులూరి రవీంద్రబాబు, ఎంపీటీసీ సభ్యులు నారాయణమ్మ, ఏఎంసీ డైరెక్టర్లు లోకసాని రవికుమార్, ముజ్జె లక్ష్మీనారాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కాకి ప్రసాదు, సీనియర్ నాయకులు చండ్రా వెంకయ్య, చండ్రా ఉమామహేశ్వరరావు, నూనె ప్రసాదు, కాకొల్లు వెంకటరత్నం, కొనిగిపోగు వెంగయ్య, ఎంఈవో షేక్ షావుద్దీన్, వైద్యాధికారిణి షేక్ రంతున్నీషాబేగం, వ్యవసాయాధికారి కె.రాధ, ఏపీవో బి.చంద్రయ్య, ఏపీఎం వెంకట్రావు పాల్గొన్నారు.

**దేవిశెట్టిపల్లి, పబ్బులేటిపల్లి(సీతారామపురం), న్యూస్‌టుడే:** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు కోటేశ్వరరావు, ఎంపీడీవో కిరణ్‌కుమార్ సూచించారు. మండలంలోని దేవిశెట్టిపల్లిలో సర్పంచి రేనాటి సుధాకర్‌నాయుడు అధ్యక్షతన, పబ్బులేటిపల్లిలో సర్పంచి మద్దినేని శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో మస్తాన్‌వలి, ఏవో వెంకటసుబ్బయ్య, ఈవోఆర్డీ రంగారెడ్డి, వెలుగు ఏపీఎం వైనారూతు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఏఈలు సుదర్శన్‌బాబు, శ్రీనివాసులురాజు పాల్గొన్నారు.

**గొట్టిగుండాల, గొట్టిగుండాలపాలెం(కొండాపురం), న్యూస్‌టుడే:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని తహసీల్దారు డి.ప్రమీల పేర్కొన్నారు. గురువారం మండలంలోని గొట్టిగుండాల, గొట్టిగుండాలపాలెం గ్రామాల్లో 5వ విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచులు వేమిరెడ్డి తిరుపాలురెడ్డి, ఎంపీడీవో జి.పిచ్చిబాబు, వీఆర్వోలు మాల్యాద్రి, మాలకొండయ్య, వైద్యాధికారి వినోద్‌కుమార్, తెదేపా మండలాధ్యక్షుడు బొట్లగుంట హరిబాబు, ఎండీసీసీ డైరెక్టర్ యారవ కృష్ణయ్య, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి పదర్ల తిమోతి, నాయకులు కోవి కొండలరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**వింజమూరు, న్యూస్‌టుడే:** సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీడీ సీహెచ్ శ్రీహరిరెడ్డి అన్నారు. మండలంలోని నందిగుంట, రావిపాడులలో గురువారం జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఏపీడీ, ఎంపీడీఓ ఆర్.పద్మ మాట్లాడారు. గ్రామసభలో వెంకటాద్రిపాలెం వద్ద క్వారీలో జరుపుతున్న బ్లాస్టింగ్ వల్ల పేలుడు శబ్దంతో ఇబ్బందులు పడుతున్నామని, నియంత్రించాలని గ్రామస్థులు అధికారులను కోరారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీవాణి, ప్రత్యేకాధికారి జీవీ రామిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గీర్వాణి, ఎం.చంద్రమోహన్‌రెడ్డి, ఎంఈఓ ఇ.మాలకొండరావు, ఏఓ సుబ్రహ్మణ్యం, రావిపాడు గ్రామసభలో తహసీల్దారు ఎన్.మస్తానయ్య, సర్పంచి హనుమంతరావు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు దంతులూరి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.



రెడ్లదిన్నెలో సరకుల పంపిణీ చేస్తున్న అధికారులు

## పరికోటలో జన్మభూమి-మాఊరు రసాభాస

**పరికోట(కలిగిరి), న్యూస్‌టుడే:** కలిగిరి మండలంలోని పరికోటలో గురువారం జన్మభూమి-మాఊరు సభ రసాభాసగా మారింది. మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి ఇందుకు కారణమైంది. "గ్రామంలోని లబ్ధిదారులకు సంబంధం లేకుండానే వారి పేర్లతో మరుగుదొడ్లు నిర్మించినట్లు చూపి నిధులు కాజేశారు. లబ్ధిదారులు ఇప్పుడు మరుగుదొడ్లు నిర్మించుకోవాలంటే మీ పేర్లతో నిధులు ఎప్పుడో ఇచ్చామని అధికారులు అంటున్నారు. ఆ సొమ్ము ఎవరు కాజేశారు. అవినీతి జరిగిందని అధికారుల విచారణలో కూడా నిర్ధారణ అయింది. కానీ సొమ్ము కాజేసిన వ్యక్తులపై చర్యలు లేవు.. ఎందుకిలా జరుగుతుంది. ఈ బాగోతంలో సంబంధం ఉన్న వ్యక్తులపై చర్యలు తీసుకోరా" అని స్థానికులు అధికారులను ప్రశ్నించారు. అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో కె.నర్మద, మండల ప్రత్యేకాధికారి సాయిరాంనాయుడు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామన్నారు. బిల్లుల మంజూరు తమ హయాంలో జరగలేదని స్పష్టం చేశారు.

☛ జన్మభూమి సభ జరుగుతున్న సమయంలో మరుగుదొడ్ల అవినీతిపై తాము మాట్లాడాలని స్థానికులు అధికారులను కోరారు. వారికి అవకాశం ఇచ్చే సమయానికి ఎంపీపీ ఎం.వెంకటేశ్వరరావు సభ నుంచి బయటకు వచ్చి నాయకులు, అధికారులతో మాట్లాడటం గమనార్హం. ఆ సమయంలోనే స్థానికులు అధికారులను నిలదీశారు. సభ రసాభాసగా ఉన్న సమయంలో ఎంపీపీ హోదాలో ఆయన ఏమీ మాట్లాడకుండా రోడ్డుపై నిలబడి చూస్తుండిపోవడం చర్చనీయాంశమైంది. ఎంపీపీ ఏమీ మాట్లాడకుండా ఉండటం పట్ల అధికార వర్గాల్లో అసంతృప్తి నెలకొంది.

## 108 వాహన సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి

**కొండాపురం, న్యూస్‌టుడే:** మండలంలోని గొట్టిగుండాల, పొట్టిపల్లి, గరిమెనపెంట, ఇస్కదామెర్ల, గొట్టిగుండాల గ్రామాల ప్రజలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్లాలంటే వాహన సదుపాయాలు లేవని గొట్టిగుండాలపాలెం గ్రామం మాజీ సర్పంచి శీలం మాల్యారెడ్డి తెలిపారు. గురువారం జన్మభూమి- మా ఊరు గ్రామసభకు వచ్చిన వైద్యాధికారి వినోద్‌కుమార్‌కు ఆయన వినతి పత్రం అందించారు. రోగులను దృష్టిలో పెట్టుకుని 108 వాహనాన్ని మండల కేంద్రంలో అందుబాటులో ఉండేట్లు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని కోరారు. ఇందుకు వైద్యాధికారి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం

**కొండాపురం, న్యూస్‌టుడే:** మండలంలోని గొట్టిగుండాల ఎంపీపీయస్ ప్రాథమిక పాఠశాలకు తూర్పుఎర్రబల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి చినరాఘవరెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు మాట్లాడుతూ తమ పాఠశాలలో దేశనాయకుల చిత్రపటాలను ఏర్పాటు చేసేవిధంగా చూడాలని కోరుతూ దాత ముందుకొచ్చి నగదు ఇవ్వడం సంతోషకరమన్నారు. అనంతరం దాతను ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, పద్మావతి, వి.వి రమణమ్మ, సీహెచ్ బ్రహ్మయ్య సన్మానించారు.

## పేద విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకాలు

**ఉదయగిరి, న్యూస్‌టుడే:** 2016-17 విద్యా సవంత్సరంలో పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన పేద విద్యార్థినిలకు హైదరాబాద్ జకాత్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలను గురువారం స్థానిక ట్రస్టు కార్యాలయంలో సంస్థ ప్రతినిధి షేక్ జమీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆడపిల్లలను విద్యాపరంగా ప్రోత్సాహించడానికి ఆర్థిక ప్రోత్సాహకాలను సంస్థ ఛైర్మన్ గాయాజుద్దీన్ బాబుఖాన్ అందిస్తున్నారని తెలిపారు. ఒక్కో విద్యార్థినికి రూ.10 వేల చొప్పున 20 మందికి చెక్కులను అందించామన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నడుస్తున్న హైద్రాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యా సంస్థలో బాలురకు ఇంటర్మీడియట్‌లో ఉచిత ప్రవేశాల కోసం ఈనెల 28న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు నమోదు చేసుకోవాలని కోరారు.

## కొమ్మిలో స్వచ్ఛభారత్‌పై అవగాహన

**కొమ్మి(కొండాపురం), న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరు స్వచ్ఛతవైపు అడుగులు వేయాలని కొమ్మి పంచాయతీ ప్రత్యేకాధికారి ఆర్.నాగశంకర్‌సింగ్ తెలిపారు. గురువారం మండలంలోని కొమ్మి జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలతో కలసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్నీ వీధుల్లో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరిగి మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లను వాడాలని కోరారు. వీధుల్లో స్వచ్ఛభారత్‌పై ప్రార్థనలు, అవగాహన, తదితర చైతన్య కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభావతి, తెదేపా నాయకులు చెరుకూరి వెంకటాద్రి, దేవినేని వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## చంద్రన్న కానుకల పంపిణీ

**వింజమూరు, న్యూస్‌టుడే:** మండలంలోని గుండెమడకలలో గురువారం చంద్రన్న కానుకలను తెదేపా నాయకులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గాలి నరసపనాయుడు, రామమోహన్‌రావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.